Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గురజాడ రచనలు
- మానవతావాదం

7994

డాక్టర్ బి. భారతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Foundation

Gurukul Ka

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గురజాడ రచనలు

- మానవతావాదం

DONATION

पुस्तकालय
पुस्तकालय
गुरुकुल कांगड़ी विश्वविद्यालय

7994

డా॥ బి. భారతి

[ఎం.ఏ (తె), ఎం.ఏ (ఇ), ఎం.ఎడ్, పి.హెచ్.డి.]

FORWARDED FREE OF COST
AND WITH THE COMPLIMENTS OF
THE DEPARTMENT OF EDUCATION
GOVERNMENT OF INDIA, NEW DELHI

సంఘమిత్ర ప్రచురణలు

విజయవాడ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Title : GURAJADA RACHANALU
— MANAVATAVADAM

Author : Dr. B. Bharathi;
M.A. (Tel), M.A. (Eng), M.Ed, Ph.D.

Cover design : Seelavi

First impression : Jan. 1991

Copy right : Author

Price : Rs. 25/-

For Copies : 1. Visalandhra Book House
Hyderabad, Vijayawada, Guntur,
Visakhapatnam, Tirupati, Kakinada,
Hanumakonda, Anantapur.

2. Navayuga Book House
Sultan Bazar, Hyderabad

3. Navodaya Publishers
Vijayawada, Guntur

4. Pragathi Book House
Museum Road, Vijayawada.

PUBLISHED WITH FINANCIAL ASSISTANCE
FROM TELUGU UNIVERSITY, HYDERABAD

Publishers : Sangha Mitra Publications, Vijayawada

Printers : Sankar Printers, Guntur.-522007

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అమ్మకు, నాన్నకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అభినందన

గ్రాంధిక వ్యావహారిక భాషావాదాలు తెలుగునాడంతటా కార్చిచ్చులా వ్యాపించిన రోజులవి. ఉభయవాదాలను "మాకొద్దీ తెల్లదొరతనం" వంటి గేయరాజం సృష్టించిన గరిమెళ్ళ సత్యనారాయణ గారు ఆదరించినట్లు పేర్కొనవచ్చు. కాని ఆయన వ్యావహారిక భాషవైపే మొగ్గు చూపాడు. వాడుకభాషకు బ్రహ్మరథం పట్టిన గురజాడ అప్పారావు గారు నిర్యాణం చెందినప్పుడు గరిమెళ్ళ కంట తడిపెట్టాడు. "వాడుక తెనుగు" అనే శీర్షికతో 80 చరణాల దీర్ఘగేయం సంతరించాడు అది 1915, డిసెంబరు 4వ తేదీన వెలువడిన కృష్ణా పత్రికలో చోటు చేసుకుంది.

"స్వర్గలోకము పోయినావా
నరగునను కన్నీళ్ళు దొరలుచు
నాదు చిత్తము కలియబెట్టగ
నాయనా! ఓ అప్పరావూ!"

అని ప్రారంభమయ్యే ఆ గీతంలో గరిమెళ్ళ ఒకచోట అంటాడు గదా :

"నరులనోళ్ళను నలిగి వుండిన
నాణెమైన పదాల లోపల
ఆడుచుండును ప్రకృతి యంటూ
అందరికి తెలిపితివి గదరా !"

వ్యావహారిక భాషామాధుర్యాన్ని తేటతెల్లం చేసిన కవిగా గురజాడ గరిమెళ్ళకు దర్శనమిచ్చాడు. బహుముఖమైన గురజాడ ప్రతిభలోని ఒక అంశాన్ని గరిమెళ్ళ గుర్తించాడు.

"గురజాడ రచనలన్నీ నష్టమై పోయి ఒక్క దేశభక్తి గీతం మిగిలినా చాలును. అతడు ప్రపంచ కవులలో ఒక్కడుగా లెక్కించదగిన మహాకవి అని ఋజువు కావడానికి." ఇది శ్రీశ్రీ అభిప్రాయం. శ్రీశ్రీకి గురజాడ ప్రపంచ మహాకవిగా దర్శన మిచ్చాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీతం ఆలపించినా, వ్యాసం వెలయించినా, నాటకంసృష్టించినా, కథ అల్లినా-గురజాడ రచనకు ప్రాణం పోసింది ఆయన ప్రదర్శించిన మానవతావాద దృక్పథం. కనుకనే ప్రముఖ మానవతావాదిగా గురజాడను నేను దర్శించాను. గురజాడ ప్రదర్శించిన మానవతావాద దృక్పథాన్ని గ్రంథస్థం చెయ్యాలని నా చిరకాలవాంఛ. నాకోరికను సఫలీకృతం చేసిన విదుషి శ్రీమతి భారతి. గురజాడకు సంబంధించిన యీ సిద్ధాంత వ్యాసం ప్రశస్తమైనదని నా అభిప్రాయం. గురజాడ సాహిత్యంలోని వైశిష్ట్యాన్ని సరిగా అవగాహన చేసుకోవడానికి ఈ పరిశోధిత వ్యాసం బహుధా ఉపకరిస్తుంది. సహృదయులైన పాఠకులు కనక ఈ అభిప్రాయాన్ని సమర్థిస్తే నా సంతోషం ద్విగుణీకృతమవుతుంది.

గురజాడ మహాకవి అనడం చర్వితచర్వణం. ఆయన వాల్మీకి అని వ్యవహరిస్తున్నాము కూడా. కాని ఏం లాభం? తెలుగు భాషా సాహిత్యాలకు ఆయన చేసిన వరివస్యను గురించి విశ్వ విద్యాలయాలలో జరగవలసినంత పరిశోధన జరగక పోవడం శోచనీయం. కనుకనే శ్రీమతి భారతి కృషిని మనస్ఫూర్తిగా కొనియాడుతున్నాను.

ఆంధ్రాంగ్లభాషలలో యం.యే. పట్టభద్రురాలైన శ్రీమతి భారతి గురజాడ రచనలలో కానవచ్చే మానవతావాద దృక్పథం గురించి పరిశోధన చెయ్యడానికి అర్హురాలని భావించాను. నా నమ్మకాన్ని ఆమె వమ్ముచెయ్యలేదు బహుగ్రంథ పరిశీలనం చేసి గ్రీకుతాత్త్వికుల అభిప్రాయాలు గుర్తించారు. ఫ్రెంచి తదితర భాషా రచయితల భావాలు సేకరించారు. పాల్కురికి సోమనాథాది తెలుగు కవులు భావించిన మానవతా దృష్టిని పరిశీలించారు. వివిధ రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలను విశ్లేషించి, ఆ తర్వాత గురజాడ రచనలలోని మానవతావాద దృష్టిని వివరించడానికి ఆమె ప్రయత్నించారు. అవాంతరాలు కొన్ని ఏర్పడినా, పట్టువదలని విక్రమార్కునిలా పరిశోధన సాగించి, పి. హెచ్.డి. పట్టం పొందినందుకు శ్రీమతి భారతిని అభినందిస్తున్నాను. పర్యవేక్షణలో సాగిన యీ సిద్ధాంతవ్యాసం గురించి ఇంతకంటె ఎక్కువగా చెప్పడం భావ్యం కాదనుకుంటాను. అయినా ఒక్క విషయం మాత్రం ప్రస్తావించక తప్పదు.

ఈ సిద్ధాంత వ్యాసానికి ప్రధాన న్యాయనిర్ణేతలు సహృదయులు ఆచార్య జి. యన్. రెడ్డిగారు. మౌఖిక పరీక్షనంతరం, "శర్మగారూ, మీరు చాలా మంచిపని చేశారు. పరిశోధనాంశం చాలా బాగుంది, గురజాడ వ్యక్తిత్వాన్ని గురజాడ రచనలను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరిశీలించవలసిన అవసరం ఎంతయినా ఉంది. భారతిగారి కృషిని కొనియాడుతు న్నాను. స్త్రీల సమస్యలను గురించి గురజాడ దృక్పథాన్ని చర్చించిన తీరు నాకు బాగా నచ్చింది." అంటూ నన్నూ, శ్రీమతి భారతిని అభినందించారు. ఆ తర్వాత "స్త్రీల సమస్యలకు సంబంధించిన ఏదైన ఒక అంశం గ్రహించి మీరు కృషి చెయ్యండి" — అని శ్రీమతి భారతికి ఆయన సూచించారు. ఈ పరిశోధిత వ్యాసం వెలుగు చూస్తున్న శుభ సమయంలో ఆచార్య జి.యన్. రెడ్డిగారు యశశ్శరీరులు కావడం దురదృష్టం.

పుత్రాదిచ్ఛేత్ పరాజయం — అని ఆర్యోక్తి. కాని నేను ఆశిస్తున్నది "శిష్యా దిచ్ఛేత్ పరాజయం" నలుగురికీ పనికివచ్చే సద్రచనలు చేసి శ్రీమతి భారతి గురువుని మించిన శిష్యురాలు కాగలదని నా నమ్మకం.

ఫిబ్రవరి 13, 1991 — చల్లా రాధాకృష్ణశర్మ

మదురై

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముందుమాట

ప్రతి కవికీ తనదైన దృక్పథం ఒకటుంటుంది. ఆ దృక్పథం ఏర్పడటానికి ప్రేరకమైన ఆలోచన లేదా తత్త్వం ఏదో ఒకటి ఉండి తీరుతుంది. ఆ తత్త్వాన్ని అర్థం చేసుకుంటే ఆ కవిని గురించి ఒక అవగాహనకు రావడం సులువవుతుంది. గురజాడను ప్రభావితం చేసిన తత్త్వం ఏమిటి? "జీవితాన్ని నూత్నదృక్పథంతో దర్శించి కథాకవితా రూపంలో దాని తత్త్వాన్ని అన్వయించడానికి పూనుకున్నాను" అన్నారు గురజాడ. ఆ నూత్న దృక్పథం ఏమిటి? మానవతావాదమా?

గురజాడను మానవతావాదిగా కొంతమంది విమర్శకులు గుర్తించారు. నార్ల "గురజాడ" అన్న పుస్తకంలో గురజాడ మానవతావాద దృక్పథాన్ని గురించి చర్చించారు. "గురజాడపై కామ్టే ప్రభావం" అనే వ్యాసంలో కామ్టే మానవతావాదం గురజాడను ప్రభావితం చేసిందనే అభిప్రాయం వెలిబుచ్చారు. సర్దేశాయి తిరుమలరావు "కన్యాశుల్కం నాటకకళ" అన్న పుస్తకంలో కన్యాశుల్క నాటకంలోని మానవతను గురించి వివరించారు. మానవతావాదపు వెలుగులో తెలుగు సాహిత్యాన్ని పరిశీలించడం విశ్వవిద్యాలయాల్లో ఇటీవలే మొదలైంది. ఆధునిక కవిత్వంలో మానవతావాదం (జి. వెంకటస్వామి, పిహెచ్. డి. సిద్ధాంత వ్యాసం, మద్రాసు విశ్వవిద్యాలయం, 1984), తెలుగు నవలలో నవ్యమానవవాదం (గవిని వెంకటస్వామి, పిహెచ్. డి. సిద్ధాంతవ్యాసం, నాగార్జున విశ్వవిద్యాలయం, 1984), ఆధునిక కవిత్వంలో మానవతావాదం - విభిన్న ధోరణులు (జి. అరుణకుమారి, పిహెచ్.డి. సిద్ధాంతవ్యాసం, హైదరాబాదు విశ్వవిద్యాలయం, 1985) - ఈ సిద్ధాంత వ్యాసాలలో గురజాడ మానవతావాదం గురించి రేఖామాత్రంగా పరిశీలించబడింది. "Comparative study of Goldsmith and Gurajada as humanists" (A. K. Govardhan, Ph. D. Thesis, Madras University, 1983) అన్న సిద్ధాంత వ్యాసంలో మానవతావాదులుగా గోల్డ్‌స్మిత్, గురజాడల తులనాత్మక పరిశీలన జరిగిందే తప్ప గురజాడ రచనలలో ప్రతిఫలించే మానవతావాదం గురించి సమగ్రంగా పరిశోధించబడలేదు. మతంకన్నా మనిషికి, ఆచారాలకన్నా ఆలోచనకు ప్రాధాన్యం ఇచ్చిన గురజాడ రచనలలో ప్రతిఫలించే మానవతావాదం గురించి లోతుగా పరిశోధించవలసిన ఆవశ్యకత వుందనిపించింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గురజాడ రచనలలోని మానవతావాదాన్ని పరిశీలించడానికి ముందు మానవతావాదం గురించి, మానవతావాదపు విలువలను గురించి ఒక అవగాహనకు రావలసి వుంటుంది. ఈ భూమికపై గురజాడకు పూర్వపు కవుల్లోనూ, సమకాలికుల్లోనూ మానవతావాద భావాలు ఏ మేరకు ప్రతిఫలించాయో పరిశీలించవలసి వుంటుంది. ఆ తరువాత ప్రధానాంశమైన గురజాడ రచనలలోని మానవతావాదం గురించి విశ్లేషించవలసి వుంటుంది.

మానవతావాదం అంటే ఏమిటి? మానవతావాదమనేది ఒక తత్త్వమా? మానవతావాదం అసలెప్పుడు తలెత్తింది? ఈ ప్రశ్నలకు సరైన వివరణ అంటూ ఇవ్వడం కొంచెం కష్టమే. దానికి కారణం మానవతావాదమనేది కొత్తగా, అకస్మాత్తుగా వచ్చింది కాదు. ప్రొటాగరస్ నుంచి ఎం. ఎన్. రాయ్ వరకు చాలామంది తత్త్వవేత్తలలో మానవతావాద భావాలు కన్పిస్తాయి. మానవతావాదమనేది కొత్త ఆలోచన కాదనీ, అన్ని యుగాల్లోనూ మానవతావాద ధోరణి ఉన్నదనీ, చారిత్రక సంధియుగాలన్నిటిలోనూ మానవతావాదం తలెత్తుతూనే ఉందనీ ఎం. ఎన్. రాయ్ అభిప్రాయం. ఈ పుస్తకంలోని మొదటి అధ్యాయంలో మానవతావాదం గురించి ఒక సమగ్రమైన వివరణ నివ్వడానికి ప్రయత్నించడం జరిగింది.

ఆంగ్లభాషా సాహిత్యాల పరిచయం ద్వారా పునరుజ్జీవనయుగ ప్రభావ ఫలితంగా మానవతావాద భావాలు మన సాహిత్యంలో చోటు చేసుకున్నాయనే అభిప్రాయముంది. భారతీయ చింతనలలో మానవతావాద భావాలు లేవనడం, భారతీయులకు మానవతావాద భావాలు అపరిచితాలనడం అసమంజసం. ఈ అభిప్రాయంతోనే గురజాడకు పూర్వపు తెలుగు సాహిత్యంలో మానవతావాదాన్ని గురించి రెండో అధ్యాయంలో చర్చించడం జరిగింది. తెలుగు సాహిత్యంలో తొలి మానవతావాద కవి వేమన అని నిర్ధారించబడింది.

గురజాడ ఆలోచనలను బట్టీ, అభిప్రాయాలను బట్టీ ఆయన దృక్పథంలో ఇమిడి ఉన్న మానవతావాద భావాలను గురించి మూడో అధ్యాయంలో విశ్లేషించటం జరిగింది. గురజాడ మానవతావాదం యూరపులో తలెత్తిన పునరుజ్జీవనయుగ ప్రభావితమైన దనడంలో సందేహం లేదు. అయితే ప్రాచ్య పాశ్చాత్యాలయిన వివిధ తాత్త్విక చింతనలలో తనకు నచ్చిన అంశాలన్నింటినీ ఆయన స్వీకరించారు. వివిధ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దృక్పథాలను విలీనం చేసుకుని తనదైన ఒక ఆలోచనా ధోరణిని రూపొందించు కున్నారు. అదే గురజాడ మానవతావాదం.

గురజాడ తన రచనల ద్వారా సమాజ రుగ్మతలను గురించి ప్రజలను ఆలోచింపచేయడానికి ప్రయత్నించారు. స్వేచ్ఛ, హేతువు, నీతి, ప్రేమ, సహనం, సాంఘిక న్యాయం, అహింస, విశ్వమానవ సౌభ్రాతృత్వం మొదలైన మానవతావాదపు విలువలన్నీ గురజాడ రచనలలో చోటుచేసుకున్నాయి. నాలుగో అధ్యాయంలో, గురజాడ రచనలను మానవతావాదపు వెలుగులో విశ్లేషించి వాటిలో నిష్పన్నమయిన మానవతావాదపు విలువలను వెలికితీసి చూపడం జరిగింది. గురజాడ రచనలలో విలక్షణంగా కనిపించే మానవతావాదపు విలువలు సహనమూ, ప్రేమా. మనిషిని అతని మంచి చెడ్డలన్నింటితో ఆయన అంగీకరించారు. ప్రేమించారు. ప్రేమించు, ప్రేమించబడు-అన్నది ఆయన సందేశం.

గురజాడ తర్వాత వచ్చిన భావకవులను (1910–1935) గురజాడ ప్రభావితం చేయలేక పోయారనే విమర్శ వుంది, నిజమే. వారిపై గురజాడ ముద్ర పడలేదు. దానికి కారణం ఆ కవులు కాల్పనిక వాదంతో ప్రభావితమైనంతగా మానవతావాదంతో ప్రభావితం కాకపోవడమే. 1935 తర్వాత తలెత్తిన అభ్యుదయ, విప్లవ కవులు గురజాడను మార్గదర్శిగ అంగీకరించడం గమనించవలసిన విషయం. భావరీత్యా గురజాడ తనకాలం కన్నా చాలా ముందుకు పయనించారనడానికి ఇది స్పష్టమైన నిదర్శనం.

— భారతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృతజ్ఞతలు

గురజాడ పట్ల నా అభిమానాన్ని గుర్తించి 'గురజాడ రచనలు - మానవ వాదం' అనే అంశంపై పరిశోధన చేయడం బాగుంటుందని సూచించి ఈ పరిశోధనను పర్యవేక్షించిన ప్రొఫెసర్ సి. ఆర్. శర్మగారికి,

ఆంధ్రదేశానికి దూరంగా మధురైలో నేను సాగించిన పరిశోధన నిరంటంకంగా సాగడానికి అవసరమైన ఎన్నో పుస్తకాలను, వ్యాసాల ప్రతులను శ్రమ అనుకోకుండా పంపించిన ఉపేంద్రా, చంద్రాలకు,

పరిశోధన సాగించడానికి అవకాశాన్ని, ఆర్థిక సహకారాన్ని అందించి మదురై కామరాజ్ విశ్వవిద్యాలయం వారికి,

పుస్తక ప్రచురణకు పాక్షికంగా ఆర్థిక సహకారాన్ని అందించిన తెలుగు విశ్వవిద్యాలయం వారికి,

అడిగీ అడగంగానే చక్కటి కవర్ డిజైన్ వేసిచ్చిన శీలా వీర్రాజుగారికి,

అతి తక్కువ వ్యవధిలో శ్రద్ధగా అందంగా ముద్రించిన శంకర్ ప్రింటర్స్, గుంటూరు వారికి,

ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ నా కృషికి దోహదం చేసిన వారందరికీ —

— భార

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయసూచిక

1. మానవతావాదం 1—15

మానవతావాద చరిత్ర

మానవతావాదం - వివరణ

మానవతావాదపు విలువలు

2. తెలుగు సాహిత్యంలో మానవతావాదం 16—49

భక్త కవులు

తత్త్వ కవులు

వేమన

సామినేని

కందుకూరి

గిడుగు

3. గురజాడ - మానవతావాదం 50—69

గురజాడ జీవిత వివరాలు

గురజాడపై వివిధ ప్రభావాలు

గురజాడ - మానవతావాదం

4. గురజాడ రచనలు - మానవతావాదం 70—152

కవితలు

కథలు

నాటకాలు

5. ముగింపు 153—156

జ్ఞాపికలు 157—174

ఉపయుక్త గ్రంథసూచి 175—179

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. మానవతావాదం

మానవతావాద చరిత్ర

యుగయుగాలుగా ప్రకృతిపై ఆధిపత్యానికి మానవుడు కృషి సాగిస్తూనే ఉన్నాడు. భౌతిక విషయాలలో మానవుడు సాధించిన విజయాలనేకం. అయితే అంతటితోనే మానవుని అంతరంగం తృప్తిపడలేకపోయింది. పరిపూర్ణమైన ఆనందం కోసం, శాంతికోసం అతని మనస్సు అన్వేషిస్తూనే వుంది. జీవన సార్థక్యం ఏమిటి? అనే ప్రశ్న అతనిని వేధిస్తూనే వుంది. ఈ అన్వేషణా పథంలో మనిషి వివిధ తత్త్వాలను రూపొందించుకున్నాడు. వాటిలో మానవతావాద తత్త్వాలూ, మానవతా వాద వ్యతిరేక తత్త్వాలూ కూడా ఉన్నాయి. మనిషి శక్తిమీద విశ్వాసంతో మానవ జీవితాన్ని సుఖవంతం చేయడానికి ప్రయత్నించినవి మానవతావాద తత్త్వాలు. లౌకిక జీవితాన్ని నిరసిస్తూ, పారలౌకిక జీవిత ప్రాముఖ్యాన్ని ప్రబోధిస్తూ, మానవ జీవితాన్ని శాసించే శక్తి వేరే ఏదో ఉన్నదని నొక్కి పక్కాణించే తత్త్వాలు మానవతా వాద వ్యతిరేక తత్త్వాలు.

మానవతావాదం ఒక తత్త్వంగా 20 వ శతాబ్దిలో రూపొందినా ఆ ఆలోచనా ధోరణి ప్రాచీన గ్రీకు తాత్త్వికుల భావధారలలోనే స్పష్టంగ ద్యోతకమౌతున్నది. ప్రారంభంలో గ్రీకుల ఆలోచన భౌతిక విషయాలకు పరిమితమైంది. వారు గణిత, ఖగోళ శాస్త్రాలను ఆసక్తితో అధ్యయనం చేశారు. సోఫిస్టుల* కాలంలో గ్రీకు దర్శనశాస్త్రం మనిషినీ, మానవత్వాన్నీ కేంద్రంగ చేసుకుని క్రొత్త పుంతలకు దారి తీసింది. అబ్దీరాకు చెందిన సోఫిస్టు తత్త్వవేత్త ప్రొటాగరస్ (485-415 B. C.) మానవతావాదానికి తొలి ప్రచారకుడుగా పేర్కొనబడుతున్నాడు. 'Man is the measure of all things, of things that are that they are, and of

---

* యువకులకు నిత్యజీవితంలో ఉపకరించే విజ్ఞానాన్ని బోధిస్తూ తద్వారా జీవికను సాగించుకునే వారిని సోఫిస్టులు అనేవారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

things that are not that they are not'[1] అన్న ప్రొటాగరస్ సిద్ధాంతం మానవతావాదానికి మూలసూత్రంగ పరిగణించబడుతున్నది. మనిషే అన్నింటికీ ప్రమాణమనే అతని ఆలోచన బహుధా చర్చించబడింది. ప్రొటాగరస్ ప్రయోగించిన 'మనిషి' అన్న పదం వ్యక్తి సూచకమా, లేక సమస్త మానవాళికి పర్యాయంగా ఉపయోగించబడినదా, అన్న చర్చ జరిగింది. 'మనిషి' వ్యక్తి సూచకమనే అర్థంతో ప్రొటాగరస్ సిద్ధాంతాన్ని ప్లేటో[1] వ్యాఖ్యానించి ప్రతి మనిషీ అన్నింటికీ ప్రమాణమైనపుడు మానవాళి కంతటికీ వర్తించే సత్యానికి తావుండదు, మంచీ-చెడూ అనే విచక్షణతకు చోటుండదు, అని అభిప్రాయపడ్డాడు. 'మనిషి' అంటే మానవ స్వభావము లేక మనుషులందరూ, కేవలం ఒక వ్యక్తి కాదు, అన్న భావాన్ని కాంప్రెజ్[2] అనే తత్త్వవేత్త వెలిబుచ్చారు. ఎఫ్. సి. ఎస్. షిల్లర్[2] కూడ ప్రొటాగరస్ మానవత్వ సిద్ధాంతము సమస్త మానవాళికీ చెందుతుందన్న అభిప్రాయాన్నే వ్యక్తపరిచారు.

సోక్రటీసు (క్రీ. పూ. 469-399) భౌతిక విషయాలకన్నా, ప్రకృతికన్నా మానవుణ్ణీ, మానవ అంతరంగాన్ని అధ్యయనం చేయటం పట్ల అమితమైన ఆసక్తిని కనబరిచారు. మనిషి ముఖ్య కర్తవ్యం తనను తాను తెలుసుకోవటమేనని సోక్రటీసు నొక్కి చెప్పారు. సోఫిస్టులవలె సోక్రటీసు కూడ సాంఘిక నియమాలకు, సాంప్రదాయాలకు అతీతంగా, స్వతంత్రంగా, ఆలోచించటానికి మనిషికి స్వేచ్ఛ ఉన్నదని అభిప్రాయపడ్డారు. అయితే సోక్రటీసు, సోఫిస్టుల ఆలోచనల సామ్యం ఇంతవరకే. సోఫిస్టులు ఆత్మవాదులు (Subjectivists). వారి దృష్టిలో మనిషికీ, అతని చుట్టూ వున్న వాతావరణానికీ, మారుతున్న సాంఘిక విలువలకూ అనుబంధం ఉన్నది. ఇది మంచీ, ఇది చెడూ అని మనిషి నిర్దేశించటం తప్ప ఏ విషయమూ స్వతస్సిద్ధంగా మంచికానీ, చెడుకానీ, కాదని వీరి అభిప్రాయం. అరాచకానికి దారితీస్తుందనే ఉద్దేశంతో, ఈ ధోరణిని సోక్రటీసు వ్యతిరేకించారు. మంచీ-చెడూ అన్న విచక్షణ అవసరమనీ అదే స్థిరమైన సాంఘిక వ్యవస్థను నిలబెట్టగలదనీ ఆయన అభిప్రాయం. మనిషికీ, మనిషికీ స్వభావంలో భేదం కనిపిస్తున్నా, ప్రతి మనిషీ ఎంత విలక్షణంగా ఉన్నా అంతరాంతరాలలో మనిషిని మనిషిగా నిలబెట్టేదేదో ప్రతి ఒక్కరిలోనూ ఉంది. మనుషుల్లో ఉండే విలక్షణమైన లక్షణాలను పరిహరిస్తే మౌలికంగా అందరిలోనూ మిగిలే లక్షణమే మానవత్వమని ఆయన భావన. మానవ జీవితంలో సాంఘిక, నైతిక విలువలకున్న అవసరాన్ని గుర్తించిన సోక్రటీసు న్యాయం, ప్రేమ,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేశభక్తి ఇత్యాది విలువలను గురించి చర్చించారు. జ్ఞానాన్వేషణను అతిముఖ్యమైన అంశంగా పరిగణించారు. జ్ఞానవంతుడైన మనిషి అపసవ్యంగా ప్రవర్తించలేడని సోక్రటీసు విశ్వాసం. మనుషులు పరిపూర్ణులు, సలక్షణవంతులు కావడానికి జ్ఞానం అవసరమని భావించారు. నీతి, జ్ఞానాలకు అవినావభావ సంబంధమున్నదన్న నమ్మకం సోక్రటీసు, ప్లేటోలలోని విలక్షణమైన అంశం. సోక్రటీసుకి భగవంతుడి పట్ల విశ్వాసం ఉన్నది. అయితే దైవంపట్ల, మతంపట్ల గల భయభక్తుల వల్ల ఉత్పన్నమయ్యే నైతిక ప్రవర్తన మీద ఆయనకు నమ్మకం లేదు. "శాశ్వతమైన నైతిక నియమాలు అనిశ్చితమైనటువంటి తాత్విక సిద్ధాంతాలపైన ఆధారపడి కొనసాగ లేవు. మత సిద్ధాంతాలపైన ఆధారపడనటువంటిదీ, నాస్తికునికీ ఆస్తికునికీ కూడా ఆమోదయోగ్యం కాగలిగినటువంటిదీ అయిన నైతిక వ్యవస్థను నిర్మించగలిగితే అప్పుడు ఎన్ని మతాలు, తత్వాలు వచ్చిపోయినా వ్యక్తుల్ని శాంతియుత పౌరులుగా చేయగల నైతికబంధం సడలిపోదు"[3] అని సోక్రటీసు అభిప్రాయం.

మానవునియందు, అతని శక్తియందు అపారమైన విశ్వాసం, మానవ సౌభాగ్యాన్ని పెంపొందించాలన్న ఆకాంక్ష గ్రీకు తాత్త్వికుల భావాల్లో స్పష్టంగ కని పిస్తోంది. ప్లేటో, అరిస్టోటిల్ కూడ సోక్రటీసు వలెనే విశ్వమానవ కల్యాణాన్ని దృష్టిలో ఉంచుకునే దార్శనిక గ్రంథాలను రచించారు. గ్రీకు సాహిత్యంలో ముఖ్యంగా సోఫోక్లిజ్ (Sophocles), ఎస్కిలస్ (Aeschylus), యురిపిడేజ్‌ల (Euripides) నాటకాలు మానవతావాద భావాలతో నిండి ఉన్నాయి.

రోమను సంస్కృతిలో కూడ మానవతావాద భావాలు కనిపిస్తున్నాయి. సిసిరో (Cicero), సెనెకా (Seneca), మార్కస్ (Marcus), ఆరిలియస్ తమ రచనలలో మానవ స్వభావాన్ని పట్టి యిచ్చే వివరణలు అనేకం చేశారు. మానవతా వాదులు తరచుగా ఉదాహరించే 'I am a man, and nothing human is foreign to me'[4] అనే వాక్యం రోమన్ నాటకకర్త టెరెన్స్ చెప్పినదే. స్థిత ప్రజ్ఞత్వాన్ని (Constancy) సాధించటం మానవ జీవిత ఆదర్శంగా సెనెకా భావిం చాడు. స్థితప్రజ్ఞత్వాన్ని సాధించిన మనిషి కష్టసుఖాలను సమదృష్టితో స్వీకరించు తాడు. కోరికలను అదుపులో పెట్టుకోవడం ద్వారా దుఃఖానికి, నిరాశకు చోటివ్వ కుండా జాగ్రత్తపడతాడని సెనెకా అభిప్రాయం. లూషియస్ జీవిత దృక్పథాన్ని రూపొందించుకోవడానికి 'స్వేచ్ఛాన్వేషణ'ను సాధనంగా ప్రచారం చేశాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాచీన గ్రీకు, రోమను విజ్ఞానులు మానవతావాద విలువలను నిర్వచించి వాటిని పెంపొందించడానికి ప్రయత్నించారు. విజ్ఞానానికి అపారమైన విలువ ఇచ్చారు. మానవుని యోగక్షేమాలే ప్రధానమనే ఉద్దేశంతో మతప్రసక్తియం లేని లౌకిక జీవిత విధానాన్ని ప్రతిపాదించారు.

ప్రపంచమంతటా, విభిన్న సంస్కృతులు ప్రభవించిన వివిధ దేశాలలో ఇంచుమించుగా ఒకే కాలంలో మానవతావాద దృక్పథం అంకురించింది. గ్రీకు, రోమను చింతనలలో స్పష్టంగానూ, భారతీయ సంప్రదాయంలో చెదురుమదురుగానూ మానవతావాదం కన్పిస్తున్నది. చైనీయుల ఆలోచనలలో, తర్క పాండిత్యాలతో సంబంధం లేని మానవతావాదం ద్యోతకమౌతున్నది.

ప్రాచీన చైనీయులది మానవతా దృష్టి. వారిలో అది భౌతిక విషయాలపట్ల విశ్వాసం, ఆసక్తి కనుపించవు. ప్రజాక్షేమం పైననే వారి దృష్టి కేంద్రీకృతమైనది. ప్రాచీన చైనా తత్త్వాలన్నీ మానవతాత్మకాలే. మతము అనేకములు కావచ్చును. కాని న్యాయము ఒకటే. న్యాయము, వివేకము లున్నచోట అసహనం ఉండదు. మతోద్రేకమను మాట అందు సత్తము కానే కాదని వారి అభిప్రాయము. చైనా తత్త్వశాస్త్రంలో క్రీ. పూ. 6-3 శతాబ్దుల మధ్య కాలంలో ప్రభవించిన కన్‌ఫ్యూషియనిజం, టావోయిజం, మోతుజుతత్త్వం పేర్కొనదగినవి. చైనీయుల భావనలలో సార్వజనీనత, ప్రజాపరత సుస్పష్టంగ కనిపిస్తాయి. ఈ భావాలకు కన్‌ఫ్యూషియస్ మానవత ఆధారం కాగా, చూయింగు తుబు సూత్రం - సర్వసమత, మోతుజు సూత్రం - విశ్వప్రేమ పరిపోషకాలయ్యాయి.[5]

కన్‌ఫ్యూషియస్ ముఖ్యంగా నైతిక బోధకుడు. అతని సిద్ధాంతంలో ప్రధానమైన భావం మానవత్వం. మానవుడు మానవుడనిపించుకోవడానికి సహృదయత, సత్ప్రవర్తన ఆవశ్యకములని, మానవుని లక్ష్యం పరిపూర్ణ మానవుడు కాగలగడానికి యత్నించడమే, అయివుండాలని కన్‌ఫ్యూషియస్ బోధిస్తాడు. మానవాతీత విషయాలను గురించిన చర్చ కన్‌ఫ్యూషియస్ తత్త్వంలో కనుపించదు. ప్రకృతిలో, సమాజంలో మానవుని స్థానాన్ని గురించిన చర్చ టావోయిజంలో కనిపిస్తుంది. మోతుజు తత్త్వంలో విశ్వప్రేమ ప్రతిపాదించబడింది. మానవలోక సౌఖ్యం కొరకే ప్రతి వ్యక్తి పాటుపడాలని మోతుజు బోధిస్తాడు. మోతుజు యుద్ధ వ్యతిరేకి. మానవ సంఘానికి పునాది శాంతి అని అతని అభిప్రాయం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భారతీయ తాత్త్విక చరిత్రలో కూడ మానవతావాద ధోరణి వున్నది. భారతీయ తత్త్వశాస్త్రంలో భావవాదంతోపాటు భౌతికవాదం కూడ కనిపిస్తున్నది. భౌతికవాదులకు, భావవాదులకు మధ్య సంఘర్షణ చాలా తీవ్రస్థాయిలో సాగినట్లు ఆధారాలు కన్పిస్తున్నాయి. భౌతికవాదులైన చార్వాకులను అణగద్రొక్కటానికి భావవాదులు తీవ్రంగ ప్రయత్నించినట్లు కనిపిస్తున్నది. చార్వాకులు మానవ జీవితానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. అయితే చార్వాక చింతన విస్మృతి పథంలో కలిసిపోయింది. చార్వాకుల వాదాన్ని వివరించే గ్రంథాలేవీ లభ్యం కాకపోవడంతో, చార్వాకుల ప్రత్యర్థుల గ్రంథాలలోని వివరణను ఆధారంగ చేసుకుని చార్వాకుల ఆలోచనా ధోరణిని అంచనా వేయవలసిన పరిస్థితి ఏర్పడింది. చార్వాకులు తప్ప మానవ జీవితానికి విలువ ఇచ్చిన భారతీయ దార్శనికుడు లేడనే అభిప్రాయం వుంది. అయితే,

'సర్వేజనా స్సుఖినో భవంతు
సమస్త సన్మంగళాని భవంతు' వంటి ఉపనిషద్వాక్యాలను

గమనిస్తే మానవ జీవితం పట్ల శ్రద్ధ భారతీయ తత్త్వశాస్త్రానికి క్రొత్త కాదనిపిస్తుంది. మత ప్రాబల్యం పెచ్చుమీరి ఇహాన్ని నిర్లక్ష్యం చేసి పరాన్ని గురించిన ఆలోచనను గాఢంగా పెంచుకున్నా 'న మనుష్యాత్ శ్రేష్ఠతరం హి కించిత్' వంటి భావాలను గమనిస్తే భారతీయ చింతనలో మానవతావాద భావాలకు చోటుందని అనిపిస్తుంది.

వైదిక మతాచారాలను, యజ్ఞ యాగాదులను, జంతు హింసను, కుల వ్యవస్థను ఖండిస్తూ మానవ దుఃఖానికి హేతువును సూచిస్తూ సాగిన బుద్ధుని బోధ మానవతా ప్రాతిపదికపై నిలిచినదే. జ్ఞానాన్ని, సహానుభూతిని, ప్రేమను బోధించే బుద్ధుని దృక్పథాన్ని కేవల కారుణ్య దృక్పథంగా లెక్కించకూడదు.

'బుద్ధం శరణం గచ్ఛామి
సంఘం శరణం గచ్ఛామి
ధర్మం శరణం గచ్ఛామి'

అన్న బౌద్ధ త్రిపిటకాలకు ఆధార సూత్రం మానవత్వమే. బుద్ధుని బోధనలకూ, తరువాతి కాలంలో ఏర్పడిన మహాయాన, హీనయాన, ఇత్యాది బౌద్ధమత శాఖలకు చాలా వ్యత్యాసమున్నదన్న విషయం విజ్ఞులందరూ అంగీకరించినదే. బుద్ధుని బోధనలో దైవం, పరలోకం వంటి విషయాలను గురించిన ప్రశంస లేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాచీన గ్రీకు సంస్కృతిలో, సభ్యతలో తలెత్తిన మానవతావాదం ఏథెన్సు నగర వినాశనంతో అంతరించిపోయింది. క్రైస్తవ మత ప్రభావంతో మాధ్యమిక యుగంలో మనిషికి ప్రాధాన్యం నశించింది. మానవ జన్మ పాప పంకిలమైనదిగా పరిగణించబడింది. మానవుడు నిరంతరమూ పాప ప్రక్షాళనకు, విముక్తిని పొందటానికి ప్రయత్నించాలని క్రైస్తవం బోధించింది. కోపర్నికస్ సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని ప్రతిపాదించడంతో క్రైస్తవమతం మానవుని జ్ఞాన నేత్రానికి కట్టిన మూఢనమ్మకాల తెరలు తొలగిపోయినాయి. క్రీ. శ. 13-15 శతాబ్దులలో ఇటలీలో తలెత్తిన పునరుజ్జీవనోద్యమానికి బీజం ప్రాచీన గ్రీకు, రోమను సంస్కృతులలో వున్నది. మాధ్యమిక యుగంలో మనిషి జన్మకు ఆపాదించబడిన పాపభారాన్ని పునరుజ్జీవన యుగపు మానవతావాదులు నిరసించారు. మనిషి జీవితాన్ని నూతన దృష్టితో అధ్యయనం చెయ్యడం ప్రారంభించారు. ఇటలీలో పునరుజ్జీవనోద్యమం ప్రారంభమై ఫ్రాన్సు, జర్మనీ, నెదర్లాండ్స్, ఇంగ్లాండు దేశాలకు వ్యాపించింది. మానవతావాద దృక్పథం పునరుజ్జీవన యుగానికి ప్రాణమైంది.

పునరుజ్జీవన యుగంలో మానవతావాదుల ఆలోచనకు కేంద్రం మనిషి. మానవక్షేమ దృష్టితో సాంఘిక నియమాలను కొత్తగా రూపొందించడానికి ప్రయత్నం జరిగింది. మానవతావాదులలో మతాలను, దైవ భావాలను అంగీకరించేవారూ, నిరసించేవారూ కూడా ఉన్నారు. దైవంతో, మతంతో నిమిత్తం లేకుండా ఆలోచించేవారూ ఉన్నారు. పునరుజ్జీవన మానవతావాదుల తాత్త్విక దృక్పథాలలో వైవిధ్యమున్నా వారందరిలోనూ కనిపించే మౌలిక లక్షణం మనిషిపట్ల శ్రద్ధాసక్తులే. వీరందరూ ఏకగ్రీవంగా తమ ఆలోచనలకు కేంద్రం 'మనిషే' అని అంగీకరిస్తారు.

పునరుజ్జీవన యుగంలో మానవతావాద రచయితలు తమ రచనలలో మనిషిని శక్తిమంతుడిగ, తన జీవితానికి తానే కర్తగా చిత్రించారు. మానవ జీవనంలోని ఔన్నత్యాన్ని ప్రశంసించారు. ప్రాచీన సంప్రదాయంలోని విలువైన విషయాలను స్వీకరించటం, పనికిరాని అంశాలను త్రోసివేయటం జరిగింది. "The praise of the human Condition was the theme of the De dignitate et excellentia hominis (1452) by Giannnojjo Manelli, a Florentine philologist and the Coratia de hominis dignitate (1486) by the young and brilliant humanist Giovann pico della Mirandole."[6]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉత్తర యూరోపియన్ దేశాలైన ఫ్రాన్సు, ఇంగ్లండు, జర్మనీలలో 16 వ శతాబ్దిలో పునర్జీవనయుగం ప్రారంభమైంది. ఇది ఇటలీలోని పునరుజ్జీవన యుగంలో ప్రతిఫలించినటువంటి అరాచకత్వానికి, అవినీతికి చోటివ్వకుండా పవిత్రతకూ, సమాజపు మేలుకూ ప్రాధాన్యం ఇచ్చింది. ఎరాస్మస్, థామస్ మూర్, మార్సిలో ఫెకినో మొదలైన మానవతావాదులు క్రైస్తవ మతస్థులైనా, మూఢనమ్మకాలకు దూరంగా మతానికి క్రొత్తరూపం ఇవ్వడానికి ప్రయత్నించారు.

పునరుజ్జీవన మానవతావాదం వికాసయుగంలో (Enlightenment period) ఉన్నత స్థాయికి చేరుకుంది. ఈ యుగంలో హేతువాద దృక్పథంతో మానవ సమస్యలు చర్చించబడ్డాయి. మతాన్ని పెనవేసుకుని ఉన్న మూఢనమ్మకాలు తెగడబడ్డాయి. ప్రఖ్యాత ఫ్రెంచి తత్త్వవేత్తలైన ఓల్టేరు, డిడిరాట్‌లు వికాసయుగానికి చెందినవారే. వీరు చర్చి అధికారుల నిరంకుశాభిప్రాయాలను, చర్యలను విమర్శించారు. అనుభవం నుండి జ్ఞానం నిష్పన్నమవుతుందనీ, జ్ఞానం యొక్క పరమావధి మానవుని ఆనందమనీ భావించే ఫ్రాన్సిస్ బేకన్, జాన్‌లాక్‌ల అభిప్రాయాలను ప్రాచుర్యంలోకి తేవడానికి ప్రయత్నించారు.[7]

ఓల్టేరుకు భగవంతుడిపట్ల విశ్వాసం పున్నది. దార్శనిక నిఘంటువులోని (Philosophie Dictionary) 'దైవం' (God) అనే వ్యాసంలో నాస్తికవాదియైన హాల్‌బాక్ నుద్దేశించి ఓల్టేరు వ్రాసిన మాటలు ఈ సందర్భంలో గమనించదగినవి. "దేవుని పట్ల విశ్వాసం కొంతమందిని నేరాలకు దూరంగా వుంచుతోందని మీరే అంటున్నారు. అది నాకు చాలును. దైవంపట్ల నమ్మిక పది హత్యలను ఆపగలిగినా ప్రపంచమంతటా దైవభావన పట్ల విశ్వాసం అలుముకోవడమే మంచిదని నా విశ్వాసం."[8]

ఓల్టేరు మానవుని స్వేచ్ఛకు ప్రాముఖ్యం ఇచ్చాడు. ఒక మనిషి అభిప్రాయాలను శాసించే అధికారం మరెవరికీ లేదని అతని ఉద్దేశం. తనకు రూసో 'సోషల్ కాంట్రాక్టు' పట్ల ఎలాంటి సదభిప్రాయం లేకపోయినా ఆ గ్రంథాన్ని స్విస్ అధికారులు దగ్ధం చేయడాన్ని నిరసించాడు. తన భావాలను వ్యక్తపరచడానికి రూసో

★ పునరుజ్జీవన యుగంలో మానవతావాద వికాసం గురించి వ్రాయడానికి Encyclopedia Britanica, World Book H 9, ఉపకరించినవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కున్న స్వేచ్ఛను పరిరక్షించడానికి ఆ మరణాంతమూ ప్రయత్నిస్తానన్నాడు. మానవులు మత రాజకీయ, తాత్త్విక అభిప్రాయ భేదాలపట్ల సహనం ప్రదర్శించడం నేర్చుకునేంతవరకు శాంతి నెలకొనడానికి ఆస్కారం లేదని ఓల్టేరు అభిప్రాయం. వ్యక్తికి స్వేచ్ఛ లభించినప్పుడు, సహనం అలవడినప్పుడు జ్ఞానం సిద్ధించినప్పుడు మాత్రమే మనుషుల మధ్య సహజీవనం సాధ్యమౌతుందని ఆయన విశ్వసించారు.

ఓల్టేరు సంకుచితమైన జాతీయభావం పట్ల విముఖత ప్రదర్శించారు. ఒక వ్యక్తి ఇతర దేశాలకు నష్టం కలగని విధంగా తన దేశాభివృద్ధిని కోరుకునేటట్లయితే అతడు ఏక కాలంలో దేశభక్తుడు, విశ్వమానవుడు కూడ కాగలడన్న అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. మానవుని శాంతి సౌఖ్యాలపట్ల అమితమైన శ్రద్ధ ఓల్టేరుకున్నది కనుకనే యుద్ధాన్ని ఆయన తీవ్రంగా ద్వేషించారు.

ఓల్టేరు సమకాలికుడైన రూసో ప్రతిపాదించిన 'స్వాభావికత పునరుద్ధరణవాదం' (Revolutionary Naturalism), మానవతావాదం పలువురు రచయితలను ప్రభావితులను చేసాయి. మానవుని కష్టాలకు, అశాంతికి కారణం మానవుడు సాధించిన నాగరికత, భౌతిక విషయాలలో అతడు సాధించిన ప్రగతి అంటూ నాగరికతను, విజ్ఞానశాస్త్రాన్నీ నిరసిస్తూ స్వాభావికత పునరుద్ధరణను రూసో ప్రతిపాదించాడు. ఈ సిద్ధాంతాన్ని ఓల్టేరు తీవ్రంగా వ్యతిరేకించాడు. ఓల్టేరు, రూసో ఇరువురూ మానవతావాదులే. ఐనాప్పటికీ ఓల్టేరు పరిస్థితులను మార్చుకుంటూ ముందుకు సాగిపోవాలనే సూచన నివ్వగా, రూసో అంతటినీ తిరస్కరించి మానవుడు మరల ప్రకృతి శిశువుగా మారాలని ప్రబోధించాడు.

జర్మన్ తత్త్వవేత్త ఇమ్మాన్యుయల్ కాంట్ కూడ వికాసయుగానికి చెందినవాడే. ప్రతి మనిషి యొక్క జీవిత పరమావధిగా ఆ మనిషి జీవితాన్నే పరిగణించాలనే కాంట్ సిద్ధాంతం మానవతావాదాన్ని సుసంపన్నం చేసింది. మానవతావాద విలువలైన స్వేచ్ఛ, హేతువు, నీతులకు కాంట్ ఇచ్చిన వివరణ ఎన్నదగినది. ఒక మనిషి చర్యలు వేరొకమనిషి ఇష్టానిష్టాలపై ఆధారపడి ఉండటం కన్న భయంకరమైన విషయం లేదనీ, వ్యక్తికి పరిపూర్ణమైన వ్యక్తిత్వం ఏర్పాడాలంటే స్వేచ్ఛ తప్పనిసరనీ కాంట్ అభిప్రాయం.[9] ఒక వ్యక్తిలోని నీతి, మంచితనాలకు సాపేక్షంగానే ఆ వ్యక్తి పొందే సుఖం, ఆనందం ఉండాలని కాంట్ ఉద్దేశం. వివిధ తత్త్వాలతోనూ, భౌతిక శాస్త్రంతోనూ మిళితం చేయకుండా నైతిక సిద్ధాంతాలు విడిగా, ప్రత్యేకంగా ఉండాలని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాంట్ అభిలాష.[9] నైతిక భావాలన్నింటికీ మూలం హేతువులోనే ఉన్నదని, హేతువుకి కట్టుబడిన మానవుడు మాత్రమే నీతిమంతుడు కాగలడని కాంట్ విశ్వాసం. హేతువాదియైన క్రిస్టియన్ వుల్ఫ్, ఆశావాదియైన లెస్సింగ్‌ల అభిప్రాయాలు కూడ మానవతావాదాన్ని ప్రోది చేసేవే. 'According to wolf, the fundemental rational principle of Morality is : Do whatever makes you and your condition and that of all your fellow men more perfect.'[7]

అగస్ట్ కోంట్ యొక్క 'ప్రత్యక్ష జ్ఞానవాదం' మానవ నిర్వహణ దక్షత యొక్క స్వభావాన్ని ఉచ్ఛదశకు తీసుకుని పోయింది. మానవక్షేమాన్ని, అభివృద్ధిని దృష్టిలో వుంచుకుని నైతిక, రాజకీయ విధానాలను పునర్వ్యవస్థీకరించటమే దార్శనికుని లక్ష్యమై ఉండాలని కోంట్ అభిప్రాయ పడ్డాడు. మానవతావాదాన్ని ఆయన ఒక మతంగ విస్తృతపరిచాడు. ఒక స్థాయిలో జ్ఞానం కన్నా కూడా అనుభూతులకు ప్రాధాన్యమిచ్చాడు. కోంట్ ప్రత్యక్ష జ్ఞానవాదంతో (పోజిటివిజమ్) ప్రభావితులైన జె. ఎస్. మిల్., ఫ్రెడరిక్ హారిసన్‌లు అతను ప్రతిపాదించిన మానవతావాద మతానికి మాత్రం దూరంగానే వున్నారు. ప్రముఖ ఫ్రెంచి తత్త్వవేత్త జీన్‌పాల్ సార్త్రే కూడా కోంట్ మానవతా మతం ఫాసిజంలోనికి మారుతుందని భావించాడు.

సార్త్రే అస్తిత్వ మానవతావాది (Existential humanist). సార్త్రే అస్తిత్వవాదాన్ని మానవతావాదం యొక్క ఒక రూపంగా వివరించారు. అయితే మానవతావాదంలో వలె 'మనిషే అన్నింటికీ ప్రమాణము' అని అస్తిత్వవాదం అంగీకరించదు. అస్తిత్వవాదం మానవీయమైన జీవిత విలువలన్నింటికీ మానవుణ్ణి కర్తగా భావిస్తుంది. అంతవరకు అది మానవతా వాదమే. అయితే మానవుడు తనను తాను అంతిమ లక్ష్యంగా పరిగణించుకుని గిరిగీసికోకూడదని, తనను తాను అధిగమించడానికి నిరంతరం యత్నించాలనీ, అప్పుడే నిజమైన మానవునిగా పరిణమించగలడని అస్తిత్వవాదం బోధిస్తుంది.[10]

విలియం జేమ్స్ ప్రతిపాదించిన వ్యావహారికసత్తావాదంలో (Pragmatism) మానవతావాద భావనలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. జేమ్స్‌తో ప్రభావితుడైన ఎఫ్. సి.ఎస్. షిల్లర్ మానవతావాదాన్ని, ఒక ప్రత్యేక తత్త్వంగా రూపొందించాడు. షిల్లర్ అభిప్రాయంలో ఈ ప్రపంచంలో శాశ్వత విలువలంటూ లేవు. కాలానుగుణంగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విలువల్లో మార్పులు రావటం అతి సహజం. వ్యక్తిని వ్యక్తిగా గ్రహించాలి. అతని లోని మంచి చెడులన్నిటితోనూ మనిషిని అంగీకరించాలని షిల్లర్ భావించాడు.

అత్యాధునిక కాలంలో మార్క్స్ రూపొందించిన గతితార్కిక భౌతికవాదం విశ్వమానవ సౌఖ్యాన్ని ఉపలక్షించేదే. సామాజిక న్యాయంకోసం పోరాడేదే. అయితే మార్క్సిజంలో వ్యక్తి కన్న సమాజానికి ప్రాధాన్యమివ్వబడింది. వ్యక్తికి అసలు అస్తిత్వమే లేకుండా పోయింది. మానవతావాద విలువలైన వ్యక్తి స్వేచ్ఛకు, నీతికి ఈ తత్త్వంలో తగిన స్థానం లేదు. మార్క్సిజాన్ని నిరసిస్తూ ఎమ్. ఎన్. రాయ్ నవ్య మానవవాదాన్ని (Radical humanism) ప్రతిపాదించారు. వ్యక్తి స్వేచ్ఛకు, శ్రేయస్సుకు భిన్నంగ సంఘశ్రేయస్సు, సంఘస్వేచ్ఛ అనేవి మనలేవని రాయ్ విశ్వాసం. మానవతావాదం క్రొత్త ఆలోచన కాదనీ, అన్ని యుగాల్లోనూ మానవతా ధోరణి వున్నదనీ, చారిత్రక సంధి యుగాలన్నిటిలోనూ మానవతావాదం తలెత్తుతూనే ఉన్నదని రాయ్ ఉద్ఘాటించారు.

మానవతావాదం - వివరణ*

మానవతావాదం ఒక తత్త్వముకాదు. ఒక మతమూకాదు. అది నిత్య నూతనంగా ప్రవర్తిల్లే జీవన దృక్పథం. మానవతావాదం ఒక సిద్ధాంతం కాదు. సకల సిద్ధాంతాలనూ విశ్లేషించి వాటిలోని మానవాభ్యుదయ ప్రోద్బల భావాలను నిరంతరంగా తనలో సంలీనం చేసుకుంటూ సాగే విశాల దృక్పథం. మానవతావాదానికి మతరూపం ఇవ్వడానికి ప్రయత్నించినా, లేక దానిని తత్త్వంగా పరిగణించినా, దానిలోని సహజత్వమూ, ఔన్నత్యమూ లోపిస్తాయి. ఆ రకమైన ప్రయత్నం మానవతావాదానికి మరణ సదృశమే.[11]

దైవాన్ని నమ్మటంగాని, నమ్మకపోవటంగాని, దైవభావనను అసలు పరిగణనలోకి తీసుకోపోవడం గాని- వీటిలో ఏదీ మానవతావాద లక్షణంగా పరిగణించదగినదికాదు. మతం, దైవం గురించిన భావనలు వ్యక్తిగత విశ్వాసాలుగ ఉంచుకుంటూ,

---

* ఈ భాగం వ్రాయడంలో Blackham, H.J. 'On Humanism', Roy M.N. 'Radical Humanism', Julian Huxley 'The humanist frame' అన్న పుస్తకాలు ఉపకరించినవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మానవ శక్తియుక్తులపైన విశ్వాసం కలిగియుండటం, మానవ శ్రేయస్సును ఆకాం క్షించటం మానవతావాద లక్షణంగా పేర్కొనవచ్చును.

మానవతావాదం సృష్టిలో మానవుల స్థానాన్ని గురించీ, ప్రాముఖ్యాన్ని గురించీ, వారి స్వభావాలను గురించీ వివరిస్తుంది. ప్రతిమనిషీ గౌరవనీయుడే అని చెపుతుంది. ప్రతి ఒక్కరిలోనూ ఔన్నత్యం, శక్తి ఉన్నవనీ, మనుష్యులందరూ ఒకరి నొకరు గౌరవించుకోవాలనీ చెపుతుంది. మానవతా వాదులందరూ తమ అధ్య యనానికి కేంద్రం 'మనిషి' అని అంగీకరిస్తారు.

మనిషి జీవితానికి సంబంధించినంత వరకు అతడే కర్త. అతని అభివృద్ధీ, ఆనందమే ఏ ఆలోచనకైనా పరమావధి, అని మానవతావాదం బోధిస్తుంది. మానవ జీవన సాఫల్యం ముక్తిని పొందటంలోనే ఉన్నదనే తత్త్వాలనూ, మతాలనూ మాన వతావాదం త్రోసిపుచ్చుతుంది. మానవతావాదం ఎప్పటికప్పుడు మానవ జీవితాన్ని సమీక్షిస్తూ, సమాజంలోని కాలం చెల్లిన విలువలను త్రోసిపుచ్చుతూ, మానవక్షేమ దృష్టితో క్రొత్త విలువలను రూపొందించుకుంటూ నిరంతరంగా, నిత్యనూతనంగా సాగిపోయే చైతన్య దృక్పథం.

మానవతావాదం 'మనిషి'నే అన్నింటికీ ప్రమాణంగా పరిగణిస్తుంది. సమాజం సాధించిన ప్రగతినీ, సమాజంలో ఉన్న స్వేచ్ఛనూ, నైతిక విలువలనూ అంచనా వేయటానికి 'మనిషి'నే ప్రమాణంగా తీసుకుంటుంది.

దేశ, కాల, పాత్రలను అధిగమించిన విలువలు కొన్ని ఉంటాయని మాన వతావాదం చెపుతుంది. అవి స్వేచ్ఛ, హేతువు, నీతి, సహనం, ప్రేమ, సాంఘిక న్యాయదృష్టి. ఈ విలువలు మానవుని ఆలోచనలలో, జీవితంలో నిష్పన్నం కావాలని మానవతావాదం ప్రబోధిస్తుంది.

మానవతావాద విలువలు :

స్వేచ్ఛ : మానవ జీవితంలో అతి ముఖ్యమైన విలువ స్వేచ్ఛ. స్వేచ్ఛా న్వేషణ మానవునిలో అంతర్గతంగా నిక్షిప్తమై ఉన్న భావన. స్వేచ్ఛపట్ల మానవుని కున్న ఆసక్తి అపారం. అధికాధికంగా స్వేచ్ఛను పొందటానికి మానవుడు చేసే ప్రయత్నం మానవ చరిత్రలో ప్రతిఫలిస్తున్నది. "The struggle for freedom

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

is a Continuation of the biological struggle for existance on the higher level of intelligence and emotion. In Other words freedom is the progressive removal of all restrictions on the unfolding of human potentialities"[12] అని ఎమ్. ఎన్. రాయ్ స్వేచ్ఛను నిర్వచించారు. మానవుని వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేయడం స్వేచ్ఛకున్న ప్రధానమైన విలువ, అని జె. ఎస్. మిల్. అభిప్రాయం. మానవుడు పొందే స్వేచ్ఛ ఆధారంగా సమాజంలోని స్వేచ్ఛను, సమాజం యొక్క ప్రగతిని అంచనా వెయ్య వచ్చును. మానవతావాదం స్వేచ్ఛను అతి ప్రధానమైన విలువగ పరిగణిస్తుంది. స్వేచ్ఛనుండే అన్ని విలువలు ఉద్భవిస్తాయి. స్వేచ్ఛ లుప్తమైన మానవ జీవితానికి అర్థమే లేదు.

హేతువు : మానవతావాదంలో అతి ముఖ్యమైన మరో విలువ హేతువు. సత్య జ్ఞానాల అన్వేషణలో మానవుని కుపకరించే అమోఘమైన సాధనం హేతువు. సోఫిస్టులు యింద్రియాల కనుభూతమైన దానినే సత్యంగా, జ్ఞానంగా పరిగణించారు. సోఫిస్టుల వాదాన్ని ప్లేటో అంగీకరించలేదు. సత్యాన్ని అవగాహన చేసుకోవడానికి హేతువును ప్రాతిపదికగా ప్లేటో సంభావించాడు. సోక్రటీసు భావనలో హేతువుకు అత్యధిక ప్రాధాన్యతఉన్నది. 'An unexamined life is not worth living' అనే ఆయన అభిప్రాయం. అనుభవాల నుండి, హేతువు నుండి సత్యావిష్కరణ చేసే పద్ధతి గ్రీకు నాగరికతతోనే అంతరించి పోయింది. తరువాత ఇంచుమించు 15 శతాబ్దాలపాటు మనిషి విశ్వాసానికి, మౌఢ్యానికి బానిస అయ్యాడు. మానవ సహజ లక్షణాలైన హేతువును, సృజనాత్మక శక్తిని మతం అణిచి వేసింది. పునరుజ్జీవన యుగంలో మానవతావాద పునరావిష్కరణంతో హేతువుకూ, అనుభవజ్ఞానానికి తిరిగి చోటు దొరికింది. వికాసయుగంలో హేతువుకు పట్టాభిషేకం జరిగింది. మానవుని ఆలోచన హేతుయుతంగా సాగుతుందనీ, హేతుబద్ధంగా ఆలోచించగల శక్తి మానవునికున్నదనీ మానవతావాదం భావిస్తుంది. హేతుత్వం కారణంగానే మనిషి తన శక్తినీ, పరిమితులనూ, సమాజాన్నీ కూడా అర్థం చేసుకోగలడు. మంచి చెడులను విశ్లేషించగలడు. హేతువాది అయినప్పుడే తన అనుభవజ్ఞానాన్ని, విజ్ఞానాన్ని ఉపయోగించుకుని ఉత్తమ జీవితాన్ని లక్షించగలడు.

నీతి : మానవ జీవితంలో 'నీతి'కి అత్యంత ప్రాధాన్యమున్నది. వ్యక్తులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నైతికంగా దిగజారిపోవడంతో, సమాజ సుస్థిరతకు చేటు కలుగుతుందని జిజ్ఞాసువుల భావన. సోఫిస్టులు నీతిని - బలాన్ని, గొప్పతనాన్ని కట్టిపడేసేందుకు బలహీనులు కనిపెట్టిన సూత్రంగా భావించారు. సోక్రటీసు ఈ భావనను వ్యతిరేకించారు. నైతిక విలువలు అవసరం. అయితే ఆ విలువలు దైవంమీద నమ్మికపైనో, మత విశ్వాసాల మీదనో ఆధారపడి ఉద్భవించినవి కాకూడదు. మత సిద్ధాంతాలపైన ఆధారపడని నైతిక వ్యవస్థను నిర్మించుకోవాలని సోక్రటీసు భావించారు. మనిషి జ్ఞానవంతుడు అయినట్లయితే తన ఆలోచనల యొక్క కోరికల యొక్క పేరను అర్థం చేసుకోగలిగితే, తన చర్యలు భవిష్యత్తులో ఎలాంటి ఫలితాలకు దారితీయగలవో వివేచించుకోగలిగితే, నీతిగ ప్రవర్తించగలడని ఆయన అభిప్రాయపడ్డారు. నీతిని నిర్దేశించగలిగింది మానవ ఆంతర్యమే. కనుక వ్యక్తులే నీతిని అనుసరించగలరు. మనిషి నీతిమంతుడు కాగలగడానికి అతనిలోని దైవాంశ కారణమని క్రైస్తవం వివరిస్తుంది. మతం యొక్క, చట్టం యొక్క అధికారానికి లోబడి మాత్రమే నీతిగా ప్రవర్తించగలడనేది మానవశక్తి మీద అపనమ్మికను సూచిస్తుంది. మానవతావాదం దీనిని అంగీకరించదు. నీతికి పునాది మానవ స్వభావంలోనే వుందని, స్వీయ క్షేమం గురించిన ఆలోచన, స్వీయక్షేమం సంఘక్షేమంతో ముడిపడి వుందన్న అవగాహన మనిషికి వున్నది కనుకనే మానవుడు నీతిగా ప్రవర్తించగలుగుతున్నాడని మానవతావాదుల అభిప్రాయం. మనిషి హేతువంతుడు కనుక నీతివంతుడు కాగలడు. నీతిగా ఉండాలి, అనే హేతువు నుండే మనిషి నీతిగా వుండటం నేర్చుకోవాలనీ, మరొకరి అధికారానికి లోబడి నీతిగా ప్రవర్తించటం సరిపోదనీ, అలాంటి ప్రవర్తనను నీతి అనకూడదనీ కాంట్ అభిప్రాయం. స్వేచ్ఛ, హేతువు, నీతి - ఈ మూడు మానవతా వాదపు విలువలు అన్యోన్యాశ్రయాలు.

సహనం : సహనం మానవత్వపు ఉత్తమ లక్షణం. విభిన్న తాత్త్విక దృక్పథాలూ, నమ్మకాలూ రాజ్యమేలుతున్న సంఘంలో ఐక్యతను సాధించేందుకు సహనం అత్యవసరం. మనిషిలోని సహనం సామాజిక శాంతిలో ప్రతిభాసిస్తుంది. మనిషిలోని అసహనం సమాజంలోని అల్లకల్లోలాలకు కారణమౌతుంది. ఈ సామాజిక కల్లోలాలే మానవ జీవన శాంతిని నాశనం చేస్తాయి. శాంతియుత నైతిక జీవనం సంఘంలో ప్రభవించడానికి సహనం తప్పనిసరి. మానవులందరిలోనూ పెక్కు దౌర్బల్యాలున్నాయి. ఒకరినొకరు సహజంగా క్షమించుకోగలగాలి. దీనిని ప్రకృతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యొక్క తొలి శాసనంగా ఓల్టేరు పరిగణించారు. "మానవులు మత, తాత్త్విక, రాజకీయ అభిప్రాయ భేదాలపట్ల సహనం ప్రదర్శించటం నేర్చుకునేంత వరకు సమాజంలో శాంతి నెలకొనడానికి ఆస్కారమే లేదని"[13] ఓల్టేరు విశ్వాసం. అసహనాన్ని ప్రోదిచేసే నిరంకుశత్వం నశించినప్పుడే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమౌతుంది. అయితే సామాజిక ప్రగతి యొక్క నిరాటంక గమనానికి శాంతియుత సహజీవనానికి ఉపకరించే గుణంగా మాత్రమే సహనాన్ని సంభావించటం సరిపోదు. మానవత్వపు ఉత్తమ లక్షణమైన సహనం మానవుడు అంతరంగికంగా సాధించిన ఉన్నతిని ప్రకటిస్తుంది.

ప్రేమ : విశ్వమానవ సౌభ్రాత్రానికి మానవతావాదంలో ముఖ్యమైన స్థానం వుంది. మానవ సహోదరభావం ఏర్పడటానికి మానవుల మధ్య ప్రేమ భావం నెలకొనవలసి వుంటుంది. ప్రేమ అనేది స్త్రీ పురుషుల మధ్య కనిపించే కామానికి, వ్యామోహానికి భిన్నమైనది. మానవక్షేమానికై ఆరాటపడి, మానవ దుఃఖాలకు, స్పర్ధలకు పరిష్కార మార్గంగా క్రీస్తు, బుద్ధుడు, కన్‌ఫ్యూషియస్, మొహమ్మదు, జిడ్డు కృష్ణమూర్తులు ప్రేమ భావనను సూచించారు. ప్లేటో,'He whom love touches not walks in darkness' అని భావించాడు. సూర్యరశ్మిలా, మలయ మారుతంలా ప్రేమభావం మానవలోకాన్ని అలుముకోవాలన్న ఆకాంక్షను తత్త్వవేత్తలందరూ వ్యక్తపరిచారు. వీరందరు ప్రబోధించిన ప్రేమ మానవుల పరస్పర అవగాహన నుంచి, సహానుభూతుల నుండి ఉద్భవిస్తుంది. ఈ ప్రేమ ఆత్మను నిష్కల్మషంగా ఉంచగలుగుతుంది. మానవుని ఆటవిక ప్రవృత్తిని నాశనంచేసి, స్వార్థాన్ని నిర్మూలించి మనిషిని మనిషిగా నిలబెట్టగలదు.

లక్ష్యసాధనాలు : మానవతావాదం లక్ష్యసాధనాల మధ్య ఐక్యతను ప్రతిపాదిస్తుంది. లక్ష్యసాధనాలను వేరుచేసి చూడటం సరికాదనీ, ఒకే సత్యానికి రెండు రూపాలుగా వాటిని పరిగణించవలసి వుంటుందనీ జాన్‌డ్యూయీ అభిప్రాయం. లక్ష్యం మంచిదయితే చాలును. అదే ముఖ్యం, అంటూ సాధనాన్ని సమర్థించుకునే ప్రయత్నం మానవ స్వభావంలోనూ, కొన్ని తత్త్వాల్లోనూ కనిపిస్తుంది. మానవతావాదం ఈ భావాన్ని అంగీకరించదు. లక్ష్యం ఉత్తమమైనదీ, సమర్థనీయమైనదీ కావచ్చును, అయితే అపసవ్యమైన సాధనంతో ఉత్తమమైన లక్ష్యాన్ని సాధించలేం,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పైపెచ్చు ప్రతి చర్యనూ సమర్థించుకోవటానికి లక్ష్యం ముసుగుగ ఉపయోగపడే అవకాశమున్నది. మానవతావాదంలో స్వేచ్ఛ, జ్ఞానం, నీతి లక్ష్యాలు ఈ లక్ష్యాలను సాధించాలంటే లక్ష్యసాధనాల మధ్య ఐక్యత ఉండాలి. ఉదాహరణకు, స్వేచ్ఛ లక్ష్యమైనపుడు స్వేచ్ఛాయుతమైన ఆలోచనే సాధనం కాగలదు. జ్ఞానం లక్ష్యమైనపుడు హేతువు సాధనం కావాలి. నీతిలక్ష్యమైనపుడు నీతివంతమైన చర్యల ద్వారానే దానిని సాధించుకోగలం. హేతుమంతుడైన వ్యక్తి మాత్రమే నీతిమంతుడు కాగలడు. నీతిమంతుడైనపుడు మాత్రమే లక్ష్యసాధనాల మధ్య ఐక్యత ఉంటుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. తెలుగు సాహిత్యంలో మానవతావాదం

(నన్నయ నుండి గురజాడ వరకు)

ప్రాచీనాంధ్ర సాహిత్యంలో విస్పష్టంగ గోచరించే మౌలిక లక్షణం సాహితీ సృష్టి యావత్తూ మతావలంబనమై ఉండటం. ఈ లక్షణం ఒక్క తెలుగు సాహిత్యానికి మాత్రమే పరిమితం కాదు. ఇతర భారతీయ సాహిత్యాలన్నిటా ఇది ద్యోతకమౌతున్నది. నన్నయ యుగం నుండి శ్రీనాథయుగం వరకు వెలువడిన రచనలన్నీ దైవభావనను, మతాన్ని కేంద్రంగ చేసుకున్నవే. బౌద్ధ, జైన మతాలను గురించిన సాహిత్యం తెలుగుభాషలో లభ్యం కావడం లేదు. కనుక ప్రాచీనాంధ్ర సాహిత్యం హైందవ మతావలంబనమై సాగిందని స్పష్టంగ చెప్పవచ్చు.

ప్రబంధయుగం నుండి దక్షిణాంధ్ర యుగం వరకు స్వతంత్ర కావ్యాలు వెలువడ్డాయి. వాటిలో ఆయా కవుల తాత్త్విక సిద్ధాంతాలు అంతర్లీనమై ఉన్నా కావ్యవస్తువు మారింది. రాజులు కావ్య నాయకులయ్యారు. నాయక పాత్రలకు అపూర్వ గుణాలు ఆపాదించబడ్డాయి. సాహిత్యంలో 'మనిషి'కి స్థానం లభించిన మాట వాస్తవమే కాని ఆ 'మనిషి' ఉన్నత వర్గానికి, అధికార వర్గానికి చెందినవాడే. సామాన్య మానవుడు కాదు. సామాన్య మానవుని కష్టనిష్ఠూరాలు, అనుభూతులు ఆ కవుల దృష్టిని ఆకట్టుకొనలేదు. జానపద కవుల కవితలలో, గేయాలలో కూడ పురాణ పురుషులే చోటు చేసుకోవడం గమనించదగిన అంశం. జానపద కవుల రచనలలోని భాష ప్రజలకు సన్నిహితంగా ఉన్నా వస్తువు మాత్రం దైవం, మతం కేంద్రాలుగా ఉన్నది.

ప్రాచీనాంధ్ర సాహిత్యంలో భక్త, తత్త్వకవుల రచనలలో మాత్రమే మనిషికి ప్రాముఖ్యం ఉన్నది. ఈ కారణంగ మానవతావాద దృక్పథ పరిశీలనకు భక్త, తత్త్వకవుల రచనలు మాత్రమే గ్రహించబడ్డాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భక్తకవులు

భక్తకవులు కర్మకాండలను, యజ్ఞయాగాదులను నిరసించారు. ఆచార వ్యవహారాల కన్నా అంతర్యానికి ప్రాధాన్యమిచ్చారు. భక్తకవులలో రెండు రకాలవారున్నారు. భక్తిని కేంద్రభావనగా చేసుకున్నా, మతప్రచారం, సంఘ సంస్కరణ ముఖ్యోద్దేశంగా భక్తిఉద్యమం నడిపినవారు బసవన* (కన్నడకవి), పాల్కురికి సోమనాథాది శివకవులు. నిర్మలమైన భక్తితో ముక్తిని పొందగోరినవారు కృష్ణమాచార్యులు, అన్నమయ్య, కంచెర్ల గోపన్న (భక్తరామదాసు), త్యాగయ్య మొదలైన కవులు.

హైందవమతంలోని కులవ్యత్యాసాలు, హింసాత్మకమైన యజ్ఞయాగాదులు బౌద్ధ, జైన మతాలలో లేవు. మానవాళికి సహనాన్ని, ప్రేమను, సమానత్వాన్ని, బోధించిన ఈ అవైదిక మతాలు సామాన్య ప్రజలలో బహుళ ప్రాచుర్యాన్ని పొందాయి. ప్రజలలో బౌద్ధ, జైనాల ప్రాబల్యాన్ని నాశనం చేసి తమ మతాల పునరుద్ధరణకు హైందవమతశాఖలు నడుముకట్టాయి. తమ మతాలు ప్రాముఖ్యం సాధించటానికి వాటిని సంస్కరించుకోవలసిన అగత్యం ఎంతైనా ఉన్నదన్న విషయాన్ని శైవులు, వైష్ణవులు కూడ గ్రహించారు. మత సంస్కరణలో భాగంగా - కర్మకాండలకన్నా, ఆచార వ్యవహారాలకన్నా భక్తి ఉత్తమోత్తమ మార్గమనీ; చిత్త నైర్మల్యం అభిలషణీయమనీ; కులభేదాలు కూడవనీ; శైవ, వైష్ణవ మతాలు రెండూ ప్రబోధించాయి.

బసవన నాయకత్వంలో శైవం ప్రజల మన్ననల నందుకుంది. కులరాహిత్యాన్ని ప్రవచించి బసవన అట్టడుగువర్గాల వారిలో ఒకడుగా తనను తాను పరిగణించుకొన్నాడు. 'కాయకవే కైలాస' (శ్రమయే స్వర్గం) సిద్ధాంతాన్ని బోధించాడు. వైష్ణవ మతాచార్యుడైన రామానుజాచార్యులు కూడ కులాన్ని నిరసించి ఆలయగోపుర మెక్కి ప్రజలందరికీ తిరుమంత్రం ఉపదేశించాడు. ఈ రెండు మతాలు మనుషులపట్ల చూపించే ప్రేమ, గౌరవం, సమానత్వం మొదలైన ఉత్తమ లక్షణాలన్నీ ఆయా

* బసవన వీరశైవ మత స్థాపకుడు బసవన భావాలు, ప్రవచనాలు, తెలుగు శివకవులను అమితంగా ప్రభావితం చేసినవి. ఈ కారణంగా బసవన భావాలను ఇక్కడ పరిశీలించటం జరిగింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మతావలంబకులకు మాత్రమే పరిమితం. శైవులందరూ సమానమని శైవమతం, వైష్ణవులందరూ సమానమని వైష్ణవమతం బోధించాయి. మానవు లందరూ సమానులు అనేంతవరకు ఆ మతాలు పయనించలేదు.

బసవన తన వచనాల్లో సాంఘిక దురాచారాలనన్నిటినీ నిరసించాడు. ఉచ్చ, నీచకుల విభజన కూడదన్నాడు. తాను జన్మతః బ్రాహ్మణుడైనా, ఉద్యోగరీత్యా ఉన్నత పదవిలో ఉన్నా అట్టడుగువర్గాల వారిలో ఒకడుగ మెలిగాడు. మతాలన్నింటికీ మూలం భూతదయ అనీ, ఆ దయ లేనప్పుడు మతాచారాలన్నీ వ్యర్థమనీ బసవన అభిప్రాయం. పైన వివరించబడిన బసవన మానవతావాద దృక్పథం ఈ క్రింది వచనాల్లో ప్రతిధ్వనిస్తోంది.

'కసాయి మాదిగ; నీచు
మెసవు వాని దుచ్చకులము
ఏది ఉచ్చ నీచమేది'[1]

'కక్కయ ఆ చర్మకారి
కన్నతండ్రియైన నాకు
చెన్నయ నా తాతయైన
ధన్యజన్మ కాదె నాది'[2]

'చేత చీపురుకట్ట తలగుడ్డ పిరిచుట్ట
నేనింటి పనిమనిషి బిడ్డను
స్వామి కూడలసంగమ దేవదేవ'[3]

'ఏమి మతమది స్వామి
ఎదను దయ లేకున్న
దయ సకల ప్రాణిసం
తతి యెడల బరగు క్రియ
మతములన్నిటి మూల
మగు గాదె భూతదయ!'[4]

ఆలోచనకు, ఉపదేశానికి, ఆచరణకు మధ్య పూర్తిగా సామరస్యం ఉండటం బసవనలో గొప్పదనం. ఈ గొప్పదనమే ఆయన ప్రభావం నాటి సమాజంలో సామాన్య ప్రజలపై మిక్కుటంగా ఉండటానికి కారణమైంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బసవేశ్వరునిచే ప్రభావితుడై ఆయనకు దాసానుదాసుడనని ప్రకటించుకున్న తెలుగుకవి పాల్కురికి సోమనాథుడు. పాల్కురికి కూడ కులనిరసన చేసాడు. శివునికే కులం లేనప్పుడు శివభక్తునికి కులం అంటగట్టడం అవివేకమని అవహేళన చేసాడు. పాల్కురికి రచనలన్నీ శివభక్తులను కీర్తించేవిగ, శైవమత ప్రాశస్త్యాన్ని ఉగ్గడించేవిగా ఉన్నాయి. బసవనలో కనిపించని పరమతదూషణ (తెలుగు) శివ కవులలో అధికాధికంగా చోటు చేసుకోవడంతో ఆ సాహిత్యం ప్రజలందరి ఆదరణను పొందలేదు. శైవేతరుణ్ణి చూడటం, మాట్లాడటం, అనాచారంగా భావించినవాడు పాల్కురికి, శివునికన్న అధికుడైన దైవం లేదని అతని ప్రగాఢ విశ్వాసం.

'భవిజన దర్శన స్పర్శనాలాప
వివిధ దానాదాన విషయదూరఁగుడ
శుద్ధ భక్తిస్థల శ్రుతి మతాచార
సిద్ధ వీరవ్రత శీలాన్వితుండ'[5]

పాల్కురికి వ్రాసిన పై ద్విపదపాదాలలో పాల్కురికి యొక్క పరమత అసహనము, సంకుచితత్వము వెల్లడి అవుతున్నాయి. శివభక్తులను కీర్తించడంలో ప్రసంగవశంగ మనిషిని పొగడినా, కులనిరసన, ఆచార నిరసన చేసినా శివభక్తుని పూజించితే చాలు అన్న భావాన్ని వెలిబుచ్చినా, అవన్నీ కూడ మతావేశంలో ఉద్భవించినవే కాని మానవత్వ ప్రేరణతో కాదు.

స్వీయభక్తి మార్గానికి చెందిన కవులలో స్వామి - భృత్య సంబంధంగా, పితృ - పుత్ర సంబంధంగా, సఖీ - ప్రియ సంబంధంగా, స్నేహసంబంధంగా, భక్తి వివిధ రూపాల్లో గోచరిస్తుంది. ఈ కోవకు చెందిన కృష్ణమాచార్యులు, అన్నమయ్య, కంచెర్ల గోపన్న, త్యాగయ్య మొదలైన వారందరూ వైష్ణవులే కావడం గమనించ దగిన అంశం.* వీరిలో పరమత దూషణ గోచరించదు. భక్తిక్షేత్రంలో కులంపేరిట హెచ్చు తగ్గులను వీరూ నిరసించారు.

---

* త్యాగయ్య జన్మతః శివకేశవులను అభేద భావంతో చూసే స్మార్త కుటుంబానికి చెందినా, విష్ణ్వవతారంగా పరిగణించబడే రామునికి భక్తుడు కావడంవల్ల ఆయనను కూడ వైష్ణవ భక్తకవిగా పరిగణించవచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'విష్ణుభక్తి లేని విద్వాంసుని కంటెను
హరికీర్తనము సేయునతడె కులజుండు
శ్వపచుండైననేమి? ఏ వర్గంబైననేమి?
ద్విజుని కంటె నతడె కులజుండు'[6]

అని కృష్ణమాచార్యులు,

'ఎలమి హరిదాసులేజాతి యైననేమి?
తలమేల? కులమేల? తపమె కారణము'[7]

అంటూ అన్నమయ్య కులనిరసన చేసారు. అయితే ఇతర శైవాలను, మతాలను అనుసరించేవారిపట్ల, నాస్తికులపట్ల* వీరి భావన లెలాంటివో తెలియడంలేదు. నోరు విప్పి పరమత దూషణ చేయకపోయినా వారి సహిష్ణుత, విశాలదృక్పథం, వైష్ణవ మతస్థులకు మాత్రమే పరిమితం అనిపిస్తున్నది.

భక్తకవులందరూ ఆచార్య వ్యవహారాలకు, కర్మకాండలకు విలువ నివ్వ లేదు. ఆత్మార్పణ, ప్రపత్తి ముఖ్యమని భావించారు.

'హరిభక్తి కలిగితే అన్నియు ముఖ్యముగాక
పిరసాచారములెల్ల వృథా వృథా!'[8]

అంటూ అన్నమయ్య ప్రబోధించారు.

'సంధ్యావందనాది నిత్యకర్మానుష్ఠానంబులు
దప్పక నడిపిననేమి? చతుర్వేద షట్చాస్త్రములు చదివిననేమి
మా సింహగిరి నరహరిదాసులకు దాసునైనంగాని లేదుగతి'[6]

అని కృష్ణమాచార్యులు భావించారు. ఈ వచనంలో ఆచారాల కన్నా, వేద శాస్త్ర జ్ఞానాల కన్నా మానవసేవ చేయడం గొప్పది అన్న ప్రబోధం ఉన్నది. రామకృష్ణ వివేకానందు లిరువురు ప్రవచించిన 'మానవసేవయే మాధవసేవ' అన్నంత విశాల భావన కాకపోయినా, వైష్ణవులకే పరిమితమైనా ఆనాటి సాంఘిక పరిస్థితులను పురస్కరించుకొని చూస్తే అది మెచ్చుకోదగిన దృక్పథమే.

* పూర్వం వేదనిరసన చేసేవారిని నాస్తికులనేవారు. ఈ కాలంలో దైవాన్ని నమ్మనివారు నాస్తికులుగా పరిగణింపబడుచున్నారు. ఈ అర్థంలోనే ఇక్కడ ఈ పదం వాడబడింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజులను, అధికారులను ఆశ్రయించుకుని లౌకికంగ సుఖవంతమైన జీవితం గడపటానికి ఈ కవులెవ్వరూ అర్రులు చావలేదు. కోరకనే రాజానుగ్రహం లభించినా నిరాకరించారు. తనపై శృంగారపదం చెప్పనందుకు సాళ్వ నరసింహరాయల ఆగ్రహానికి గురి అయి అన్నమయ్య చెరసాల పాలయ్యాడు. భక్తరామదాసు కీర్తనలలో కూడ ధూర్తులైన రాజుల, అధికారుల నిరసన కన్పిస్తున్నది.

7994

'దుర్బుద్ధిచేత నేను దండించగలనని చాలా
చెండతనమున పరుల దండింప గోరెడువాడు
నిక్కనా భువిలో ధన్యుడా'

రామభక్తుడై రాజధనాన్ని గోపుర నిర్మాణానికి వెచ్చించినా, వయఃపరిపాకముతో బాటు మానసికౌన్నత్యాన్ని గడించుకున్న రామదాసు భగవంతుని పూజించడం కన్న భాగవతులను కొలిస్తే చాలు అని భావించాడు. గోపుర నిర్మాణాల కన్న, యజ్ఞయాగాది క్రతువులకన్నా కూడ సాటి మనుషుల కష్టాలలో చేయూతనివ్వడం మిన్నగా భావించాడు.

'పరగ దీనజనులయందు పక్షముంచితే చాలు
పరమాత్మయందు ప్రీతినెట్టనేలనే మనసా'[10]

'అతిథివచ్చి ఆకలన్న యన్నమింత నిడిన చాలు
క్రతువు సేయవలెననే కాంక్ష యేటికే మనసా'[10]

'దొరకని పరుల ధనము దోచకయుండితె చాలు
గురుతుగాను గోపురము గట్టనేటికే మనసా'[11]

ఇత్యాది చరణాలు రామదాసు మానవతా దృక్పథాన్ని చాటుతున్నాయి.

భక్తకవుల రచనలన్నీ పరిశీలిస్తే మానవతా దృక్పథం ప్రతిఫలించే భావాలు కనిపిస్తున్నాయి. కాని రాశిలో అలాంటి రచనలు చాలా తక్కువ. వారి దృష్టి ప్రధానంగా ముక్తిమీద కేంద్రీకృతమై ఉన్నది. దానికి భక్తి సాధనం. మనుషులందరూ భక్తి ప్రపత్తులు అలవరచుకొన వలసిందనే వారి బోధ ప్రజల కష్టనష్టాలు, సాంఘిక దురన్యాయాలు, అసమానతలు, మౌఢ్యాలు తొలగించాలనేది వారి ముఖ్యోద్దేశంకాదు. మానవ జీవితంలోని ఈ కోణాలపై వారి దృష్టి ప్రసరించలేదు. మానవతావాద లక్షణాలైన సాంఘిక న్యాయం, స్వేచ్ఛ, హేతువులను గురించిన ప్రసక్తి వారి రచన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లలో లేదు. భక్తకవులందరూ చూపిన విశాలదృక్పథం మత ప్రచారాన్ని ఉద్దేశించి ఉద్భవించిందే అని చెప్పవచ్చును. సి. ఆర్. శర్మగారన్నట్లు "Their egalitarian Outlook was born out of ecstasy of devotion but not from sense of social justice"[12]

తత్త్వకవులు

భక్త, తత్త్వకవుల సాంఘిక దృక్పథంలో సామ్యమున్నది. సామాన్య ప్రజానీకాన్ని కూడగట్టే ప్రయత్నం, ప్రజల భాషలో పాడుకునేందుకు వీలుగా రచనలు చేయడం, కులతత్వాన్ని, కర్మకాండలను, ఆచార వ్యవహారాలను నిరసించడం, స్త్రీలకు పురుషులతో సమాన ప్రతిపత్తిని యివ్వడం మొదలైన అంశాలలో భక్త, తత్త్వకవుల ధోరణిలో ఏకత్వం కనిపిస్తున్నది. తత్త్వకవులు మరొక అడుగు ముందుకు వేసి మతసామరస్యాన్ని కూడ ప్రబోధించారు. కాని భక్తకవులవలెనే తత్త్వకవుల దృష్టి కూడ జీవన్ముక్తి మీదనే. ఐహిక జీవితాన్ని, గృహస్థాశ్రమాన్ని గౌరవించినా, తామరాకుమీది నీటిబొట్టులా మనుషులు లౌకిక జీవితాన్ని గడుపుకోవాలనే ప్రబోధం, బౌద్ధ సిద్ధుల చర్యాగీతాలలో వలె సంకేతాత్మకమైన మార్మికత వీరి తత్త్వాలలో చోటు చేసుకుంది.[13]

తెలుగు సాహిత్యంలో మొట్టమొదటి తత్త్వకవిగ పోతులూరి వీరబ్రహ్మం పరిగణింపబడుతున్నారు. ఈయన 17వ శతాబ్దానికి చెందినవాడు. ఏగంటి లక్ష్మయ్య కూడ 17వ శతాబ్దానికే చెందినవాడని, వీరబ్రహ్మానికి సమకాలికుడై ఉంటాడని పలువురు అభిప్రాయపడుతున్నారు. వేమనకూడ వీరబ్రహ్మానికి సమకాలికుడనే ఊహ ప్రబలంగా ఉంది. పోతులూరి వీరబ్రహ్మం, ఏగంటి లక్ష్మయ్య, దూదేకుల సిద్దయ్య, ఈశ్వరమ్మ, కుమ్మరి సిద్దప్ప, ప్రకాశదాసు, ఖ్వాజా అహమదుద్దీన్, జనాబ్ సయ్యదలీ మొదలైనవారు తత్త్వకవులుగా వినుతికెక్కారు.*

తత్త్వకవు లందరూ వివిధ వృత్తులకు చెందినవారు. వారు తాత్త్విక బోధనలు చేసినా జీవితాంతమూ వృత్తులను కొనసాగిస్తూనే ఉండటం గమనించదగినది. ఒక

---

* వేమన కూడ తాత్త్వికుడే అయినా అతని పంథా తత్త్వకవులకు భిన్నమైనదనే భావనతో వేమన మానవతావాద దృక్పథం గురించి విడిగా తరువాత చర్చించడం జరిగింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పీఠాన్ని నెలకొల్పి శిష్యగణం ఏర్పడిన తరువాత కూడ వీరబ్రహ్మం తన జీవన వృత్తులైన కమ్మరం, వడ్రంగం చేస్తూనే గడిపారు. ఇతరులకు ప్రబోధించటమే కాక తమ దైనందిన జీవితంలో ఆచరించి చూపిన తత్త్వకవుల బోధనలు సామాన్య ప్రజల నెంతో ప్రభావితులను చేసాయి వృత్తికారులకు, సన్నకారు రైతులకు ఆత్మ విశ్వాసం పెరిగింది. వీరందరికీ జీవితలక్ష్యం బోధపడింది. శ్రమకు విలువ నివ్వడం లోనూ, వృత్తికారులను ఏకం చేయడంలోనూ, హరిజనుడైనా, బ్రాహ్మణుడైనా, వ్యక్తిని వ్యక్తిగా గౌరవించడంలోనూ బసవన తీరు తత్త్వకవులలో కనిపిస్తుంది. 'కక్కయ ఆ చర్మకారి కన్నతండ్రియైన నాకు చెన్నయ నా తాతయైన ధన్యజన్మ కాదె నాది' అన్న బసవన భావనకు దగ్గరగా ధ్వనిస్తున్న కుమ్మరి సిద్దప్ప రచనను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుంది.

'ఏ కులంబని నన్ను ఎరుకతో నడిగేరు
నాకులంబు చెప్ప నాకు సిగ్గు
తండ్రి బొందిలివాడు తల్లి దాసరవనిత
మా తాత మాలోడు మరియు వినుడి
మా యత్త మాదిగది మామ ఎరుకలివాడు
మా బావ బల్జకడు మానవతుడు
కాపువారి పడుచు కాంత దొమ్మరి వేశ్య
భార్యగావలె నాకు ప్రాణహంత.'[14]

వీరబ్రహ్మంగారి శిష్యులలో వివిధ కులాలవారు, మతాలవారు కూడ ఉండేవారు. అంత్యజుడైన కక్కయ్య, పలుగురాళ్ళపల్లె కరణం గోవిందయ్య, ముస్లిము అయిన దూదేకుల సిద్ధయ్య ఆయన శిష్యకోటిలోనివారు కావడం వీరబ్రహ్మంగారి కుల, మత రాహిత్య దృక్పథాన్నీ, సమదృష్టినీ తెలుపుతోంది.

'ఈ కులమే వ్యాకులమూ
లోకులమే మా కులమూ'[14] (అహమదుద్దీన్)
'నేనూ తురకౌతే నా యాత్మా తురకౌనా ?
నా యాత్మా తురకౌతే పరమాత్మా తురకౌనా'[14]
(జనాబ్ సయ్యద్ అలీ)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పై తత్త్వాల్ని పరిశీలిస్తే కుల వాదాన్నే కాకుండా మతభేదాలను కూడ తత్త్వకవులు ప్రశ్నించారనీ, మనిషిని మనిషిగ గౌరవించడానికే ప్రాధాన్యత నిచ్చారనీ విదితమవు తోంది. ప్రజల మౌఢ్యాలను ప్రశ్నించిన తత్త్వాలు కూడ తత్త్వకవుల రచనల్లో ఉన్నాయి.

'శిలా ప్రతిమకు పూజ శ్రీకరంబుగా జేసి
పడి ప్రదక్షిణచేయు పడతులకును
నల్ల సరవుగుండు నడుగ సంతాన
మిచ్చునా వెఱ్ఱి యింతులకును'[15] (కుమ్మరి సిద్ధప్ప)

తత్త్వకవులు పురుషునితో స్త్రీకి సమాన ప్రతిపత్తి నిఇచ్చి గౌరవించారు. వీర బ్రహ్మం తన ఆధ్యాత్మిక వారసురాలిగా తన మనుమరాలైన ఈశ్వరమ్మను ప్రకటించారు. అర్హానర్హతల ఆలోచనే తప్ప స్త్రీయా, పురుషుడా అన్న ప్రశ్నే వీర బ్రహ్మంగారిలో తలెత్తలేదు. తత్త్వకవులలో స్త్రీలెందరో ఉన్నారు. వీరిలో ఈశ్వ రమ్మ, దార్ల సుందరీమణి ముఖ్యంగా పేర్కొనదగినవారు. దార్ల సుందరీమణి రచన లలో వేమన రచనా ధోరణి కనిపిస్తున్నది. ఆమె నిష్కర్షగ కులభేదాలను, కర్మ కాండలను విమర్శించింది.

'గొప్పకులము గాదు గొప్ప ధనము గాదు
గొప్ప విద్యకాదు కోటియేల
మాట నిల్పనేని మాదిగైనను గొప్ప
పాప భయ విభంగ భావలింగ'[16]

'పతితవానినైన గాల్ మొక్కవచ్చును
సోమయాజి ముఖము చూడరాదు
పాపుడైనవాడు పశువుల చంపునా
పాప భయ విభంగ భావలింగ'[16]

తత్త్వకవులు విగ్రహారాధనను నిరసించినట్లుగ పలువురు పేర్కొంటున్న ఈ క్రింది పద్యాలలో విగ్రహారాధన నిరసనతోపాటు వారి తాత్త్విక ప్రబోధం కూడ ఇమిడి ఉంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'శివుడంటే నేమి? కేశవుడంటే నేమి
శివకేశవుల మీది శిఖరమై వెలిగే
చిన్మయరూపుని చేరగల్గితిమేని'[17] (వీరబ్రహ్మం)

'చిల్లర రాళ్ళకు మొక్కుతుంటే చిత్తము చెడురా ఒరేఒరే
చిత్తము నందున చిన్మయరూపుని జూచుచునుండుట సరేసరే'[18]
(వీరబ్రహ్మం)

'ఏక ధ్యాస ఉంచలేక శోకమోహమందు జిక్కి
మాకేమేం గొప్పోయని లోకేశుని గానకను
తిక్కబుట్టి తిరిగి రాళ్ళ మొక్కుటెందుకు ధరలో'[15]
(అహమదుద్దీన్)

శంకరుడు బోధించిన అద్వైతమే తత్త్వకవుల తాత్త్విక దృక్పథంలో గోచరిస్తుంది. నిర్గుణ పరబ్రహ్మజ్ఞానాన్ని పొందటమే ముక్తి అని వారి విశ్వాసం. దైవానికి నామరూపాలివ్వటం వ్యర్థమనీ, విగ్రహారాధన మౌఢ్యమనీ వారు బోధించారు. చిత్తములో ఉన్న చిన్మయరూపుని దర్శించమనే వారి ప్రబోధం. బ్రహ్మజ్ఞానమని వారు వివరించుతున్నది, అధ్యాత్మికంగా ఉన్నత శిఖరాల నధిష్టించిన ఏ అతి కొద్దిమందికో అనుభూతమవుతుందేమో కాని మనుషులందరికీ అర్థం కాని విషయం. మానవుని దైనందిన జీవితాన్ని, సామాజిక జీవితాన్ని, నీతివంతమూ, సుఖవంతమూ చేయటంలో ఆ బ్రహ్మజ్ఞాన ప్రబోధం ఏ రకంగానూ ఉపయోగపడదు.

తత్త్వకవులలో పోతులూరి వీరబ్రహ్మం, ఈశ్వరమ్మలు కాలజ్ఞాన మహిమలు చెప్పటం జరిగింది. సాంఘిక, మత, ఆర్థిక జీవన పరిస్థితులు అల్లకల్లోలంగ ఉన్న సమయంలో క్రుంగిపోతున్న ప్రజలకు ఒకింత ఓదార్పును, భవిష్యత్తు పట్ల ఆశను వీరబ్రహ్మంగారి కాలజ్ఞానం తాత్కాలికంగా ఇచ్చి ఉండవచ్చును. ఎవరో వచ్చి తమకేదో మేలు చేయబోతారని ప్రజ ఎదురు చూడటం జరిగింది. పరిస్థితులను ఎదుర్కొనేందుకు సమాయత్తం కావటానికి బదులు ప్రజ ప్రళయం తర్వాత రాబోయే మంచి కాలం గురించి చెప్పుకుంటూ చేతులు ముడుచుక్కూర్చోవటాని కవకాశం కూడ కాలజ్ఞానం ఇచ్చిందనటం నిస్సందేహం. కాలజ్ఞానమన్నది ఏ ఉద్దేశంతో బోధించినా విధివ్రాత అనే నమ్మికకు చోటిచ్చి ప్రజలను నిర్వీర్యులుగా, పలాయనవాదులుగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మార్చడానికే తోడ్పడింది. మనిషి ఆత్మవిశ్వాసానికి, పురోగతికి గొడ్డలిపెట్టు అయింది.

తత్త్వకవుల రచనలలో మానవతావాద లక్షణమైన సర్వమానవ సమానత్వ ప్రతిపాదన ప్రస్ఫుటంగ కానవస్తోంది. అయినా వారి దృష్టిలో పరబ్రహ్మ జ్ఞానానికి ప్రథమ స్థానం, మనిషికి, ఇహలోక జీవితానికి ద్వితీయ స్థానమే అనటం నిస్సందేహం. వారి రచనల్లో కూడ ఈ రకమైన వారి తాత్త్విక దృక్పథం అమితంగా చోటు చేసుకున్నది. ఈ తాత్త్విక దృక్పథ ప్రచారమే తత్త్వకవులను మానవతావాద కవులుగ పరిగణించడానికి అడ్డుగా నిలుస్తున్నది.

వేమన :

ప్రాచీన తెలుగు సాహిత్యాన్ని తరచి చూస్తే భక్త, తత్త్వకవుల రచనలలో మాత్రమే మానవతా దృక్పథం కన్పిస్తున్నది. కాని భక్త, తత్త్వకవులు ఆశించింది జీవన్ముక్తి కావడం వల్ల వారి రచనలలో ప్రతిఫలించిన మానవతా దృక్పథాన్ని మానవతావాద దృక్పథంగాను, ఆ కవులను మానవతావాదులు గాను పరిగణించడం సబబుకాదని నిర్ణయించడం జరిగింది. వేమన కూడ తత్త్వకవుల కోవలోకే వస్తాడు. అయితే మిగిలిన తత్త్వకవుల వలె తన తాత్త్విక దృక్పథ ప్రచారానికి అతను సమకట్టలేదు. తన చుట్టూ ఉన్న సమాజంలోని మనుషుల కష్టసుఖాలకు ప్రతిస్పందించాడు. ప్రజల భాషలో ప్రజల కొరకు కవిత్వం చెప్పాడు. ఆయన అవలంబించిన ఛందమూ దేశీయమైనదే. 'విశ్వశ్రేయః కావ్యం', 'వాక్యం రసాత్మకం కావ్యం' అన్న నిర్వచనాల ప్రకారం వేమన రచనలను కావ్యాలనటానికి ఎవ్వరూ సందేహించనక్కరలేదు. కాని ఆలంకారిక నియమాలను అనుసరించని వేమన కవిత్వాన్ని కవిత్వంగాను, వేమనను కవిగాను బ్రౌన్‌కు* పూర్వపు పండితులెవ్వరూ గుర్తించలేదు. ప్రాచీన తెలుగు సాహిత్యంలో కావ్యాలు వెలయించిన మహాకవులెందరో ఉన్నా ప్రజాకవి అన్న ప్రశంసకు అర్హుడు వేమన ఒక్కడే అన్నది నిస్సంశయం. సమాజాన్నీ వ్యక్తినీ సంస్కరించే ప్రయత్నం వేమన కవిత్వంలో గోచరిస్తుంది. 'తన కాలంనా

* సి. పి. బ్రౌన్ ; మొట్టమొదటిసారిగా వేమన పద్యాలను సంకలనం చే 1829 లో అచ్చువేయించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సమాజంలో నెలకొన్న కుల, మత, వర్గ వైరుధ్యాలను నిరసిస్తూ సాంఘిక సమానత్వం కొరకు వేమన ప్రయత్నించాడు. వేమన తాత్త్విక దృక్పథం ఎలాంటిదైనా ఆయన ఆలోచనలకు కేంద్రం మానవుడే కనుక వేమనను మానవతావాది అనడం సత్యసన్నిహితం.

వేమన పద్యాలను పరికిస్తే వివిధ అంశాలను గురించి ఆయన వెలిబుచ్చిన విరుద్ధ అభిప్రాయాలు గోచరిస్తాయి. ఈ కారణంగానే వేమన వ్యక్తిత్వాన్ని అంచనా వేయడానికి ఆయన దృక్పథం ఇదమిత్థమని నిర్ణయించడానికి విమర్శకులకు కష్టతరమౌతున్నది. వేమనను కొందరు యోగిగ, మరికొందరు రసవాదిగా, ఇంకా కొందరు పలాయనవాదిగానూ, అరాచకవాదిగానూ ఎవరికి నచ్చినట్లుగా వారు చిత్రించడం జరుగుతోంది. విభిన్న మానసిక స్థాయిలలో, వివిధ అనుభవాలతో వేమన ఆలోచనలలో కలిగిన పరిణామక్రమమే ఈ వైరుధ్యాలకు కారణం.

వేమన ఆధ్యాత్మికవాది. వేమన ఆలోచనలలో గోచరమయ్యే భావ పరిణామక్రమం అతని ఆధ్యాత్మిక దృక్పథంలోనూ కన్పిస్తున్నది. వేమన పద్యాలలో

'ఆరు మతముల పయి నధికమైన మతము
లింగమతము కంటెలేదు జగతి'[19]

అని వీరశైవమతాన్ని ప్రస్తుతించేవీ,

'మొదల తన మతము వదలక
తుదకెవ్వరి మతమునైన దూషింపకయున్
బదిలుడయి కోర్కి గోరక,
ముదమున జరియించు వాడె ముఖ్యుడు వేమా'[20]

అంటూ మతసహిష్ణుతను ప్రబోధించేవీ,

'శైవ వైష్ణవాది షణ్మతంబుల కెల్ల,
దేవుడొక్కడనుచు దెలియలేరు
తమకు భేదమైన తత్వంబు భేదమా'[21]

అని ప్రశ్నిస్తూ సకల మత సమత్వాన్ని స్థాపించే పద్యాలా కనిపిస్తున్నవి. ఇవే కాక కేవలం ఆచార ప్రదర్శనగ మిగిలిపోయిన స్థాయికి దిగజారిన శైవ, వైష్ణవ మతాలనూ, ఆ మతస్థులనూ అవహేళన చేసిన పద్యాలు కూడ లభ్యమౌతున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'వైష్ణవులనియెడ వార్త మాత్రమే కాని
ప్రజల చెరుతురయ్య భ్రష్టునిగను
రాతి బసవని రంగుగా మ్రొక్కుచు
గునుక బసవని గని గుద్దుచుంద్రు
బసవ భక్తులెల్ల పాపులు తలపోయ'[22]

మతాచార విమర్శనతో, అపహేళనతో సరిపెట్టక వేమన అసలు మతాన్నే కంట గించుకున్నట్లు ధృవపరచే రచనలు కూడ లభ్యమౌతున్నాయి

'మర్మమెరుగ లేక మతముల గల్పించి
యుర్వి దుఃఖులగుదు రొకరి కొకరు
గాజుయింట కుక్క కళవళ పడురీతి
విశ్వదాభిరామ వినురవేమ'[23]

'మతములో నున్న మతములన్నియు గోసి
ఘతములోన నున్న ఘనుని దెలిసి
ఘనత నిల్పుచుండ ఘనతత్వ యోగిరా'[24]

వేమనలో కనిపించే భావ పరిణామ కారణంగానే ప్రారంభంలో అనగా 1824 లో వ్యాస వేదాంత సాంప్రదాయానికి చెందినవాడు వేమన అని భావించిన బ్రౌను 1829 నాటికి ఆ అభిప్రాయాన్ని మార్చుకుని వీరశైవానికి దగ్గరగా ఉన్నాడని నిర్ణయించాడు.[25] 1839 లో వేమన తాత్త్వికతను గురించి మరింత గాఢంగా పరిశీలించిన తరువాత 'Vemana indeed belonged to no Sect' అనే తీర్మానించాడు.[26] ఏటుకూరి బలరామమూర్తిగారు అభిప్రాయపడినట్లు, 'ప్రాచీన తాత్త్విక పరిజ్ఞానంలో తనకు నచ్చిన నిగ్గును స్వీకరించి ఆత్మనైర్మల్యం, సమాజ సంస్కారాలకు ఉపయోగ పడే తాత్త్వికత కొరకు జీవితమంతా అన్వేషణ చేసిన యోగి వేమన'[27] అని పిస్తుంది.

మతనిరసన చేసినంత మాత్రాన వేమనను నాస్తికునిగా పరిగణించకూడదు: మతరహిత ఆధ్యాత్మికవాది అనడం సబబు. నిజానికి మతాలు, మతాచారాలు సామాన్యుల కొరకు తాత్త్వికులు నిర్దేశించిన నియమావళి అనవచ్చును. ఆయా మతాలకు ప్రాతిపదిక అయిన తాత్త్వికజ్ఞానం ప్రజల అనుభవంలోకి రాకపోగా మతాచారాలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనుషుల ఆలోచనలను సంకుచితం చేయడం వేమన గమనించాడు. కనుకనే మతాలను నిరసించాడు. వేమన దృష్టి మనిషి మీదనే కేంద్రీకృతమయిందని పేర్కొనడానికి ఇది ఒక నిదర్శనం.

ఆధ్యాత్మికవాది, యోగి అయినా వేమన జీవితం నుంచీ, మనుషులనుంచీ వైదొలగిపోలేదు. మనిషి అనుభూతులు, కష్టనష్టాలు అన్నింటితో వేమన తనను తాను ఐక్యపరచుకున్నాడు. వేమన ఆధ్యాత్మిక దృక్పథం ఏదైనా కావచ్చును. ఆయన అనుసరించిన పంథా యోగమైనా, అచలమైనా, మరొకటైనా కాని, ఆయన ఆలోచనలకు కేంద్రం మనిషి. 'మానవతకు సంబంధించిన దానిని దేనిని గాని వేమన నిర్లక్ష్యం చేయలేదని' బ్రౌన్‌నేట్[28] అభిప్రాయపడటానికి కారణమిదే. మానవతకు మచ్చ అనదగిన కుల వ్యవస్థను వేమన కంటగించుకున్నాడు.

'దర్శనంబులందు ధర షణ్మతములందు
వర్ణకాశ్రమముల వదలకెపుడు
తిరుగుచుండువాడు ధరలోన నంధుండు'[29]
'ఉర్వివారికెల్ల నొక్కకంచము బెట్టి
పొత్తు గుడిపి కులము పొలయజేసి
తలను చెయ్యిబెట్టి తగనమ్మ జెప్పరా'[32]

అని కులనిర్మూలనా విధానాన్ని ప్రబోధించాడు.

సమాజంలోని అసమానతలకు, అవ్యవస్థితకు, వ్యగ్రతకు, కులమతాలతో పాటు వర్గభేదాలు కూడా కారణాలని వేమన గ్రహించాడు.

'సముదయంబునందు సర్వమొక్కటియైన
వైరమొదవదేని వారలైన
ఎచ్చుతగ్గులందు ఏర్పడనే హాని'[31]

'ఆకటికి వొలంగు నావార విధులెల్ల....' అని స్పష్టంగా తెలిపినా, అన్నదానాన్ని, అన్నదాతల్ని అరకొరలు లేకుండా ప్రశంసించినా ఆకలిబాధ తీరడమొక్కటే సరిపోదనీ పేదరికం మనిషిని నైతికంగా దిగజార్చుతుందనీ వేమన ఉద్దేశం.

'ధనములేమి శుచిని తగబుట్టనియ్యదు...'
'ధనములేక యున్న ధైర్యంబు చిక్కదు...'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'పరగ లేమిచేత బంధువులు పగవారు...'
'పరగ లేమిచేత పరపతి తప్పురా...'[31]

అయితే, లేమి ఎంతగా మనిషిని క్రుంగదీస్తుందో కలిమి కూడ మనిషిని అంతగా దిగజారుస్తుందని వేమనకు తెలుసు. లేమి మనిషిని హీనుడిగా మారిస్తే కలిమి మనిషిని అహంకారిగా, క్రూరునిగా మారుస్తుంది.

'ధనమెచ్చిన మదమెచ్చును
మదమెచ్చిన దుర్గుణంబు మానక హెచ్చున్'[32]

కలిమిలేములు రెండూ మానవత్వాన్ని మంటగలపగలవు గనుక వాటిని రూపుమాపి మధ్యతరగతి మర్యాద, మంచితనం నెలకొల్పాలని వేమన ప్రయత్నించాడు. "మానవత్వము పరిపుష్టి పరిపాకములనందుటకు కలిమిలేములకు మధ్యస్థితి మంచిది, మేలైనదిగా మనీష (వేమన) భావించినాడు. అతడు లక్షించిన మానవుని ఆర్థిక స్థితి మధ్యతరగతి మర్యాద సంసారితనమని నిష్కర్షగా చెప్పుకోవలసియున్నది."[33] కలిమిలేముల మధ్య అగాధాన్ని పూడ్చడానికి,

'ద్రోహబుద్ధి నింక దొంగరికమునైన
నటలనైన సాహసమునైన
సంపదధికువలన సాధించి ధనమును
బడుగునకు నొసంగ బాగు వేమా'[34]

అని ఉపదేశించిన వాడే దొంగతనాలతో అరాచకం ప్రబలిపోతుందనే భయం వల్లనో లేక 'ప్రయోజనం తాత్కాలికం, పగశాశ్వతం' అన్న ఉద్దేశంతోనో పై అభిప్రాయాన్ని మార్చుకుని దానమే తరుణోపాయంగా భావించాడు. దానం చేసినవారికి భావి జీవితంలో అంతకంతా లాభించగలదనీ చివరకు కన్నకొడుకులకు కూడ ఇవ్వకుండా ఇతరులకు దానం చేయడం వల్లనే ఫలితం ఉంటుందనీ ప్రలోభపెట్టి దానాలను ప్రోత్సహించాడు.

'ధనము చాల గూర్చి ఘన దాన ధర్మముల్
తగిలి చేయకిచ్చు తనయులకును
తేనె కూర్చి ఈగ తెరువరుల కీయదా...'[35]

ఈ విధంగా వేమన ఆస్తి పరంపరా సంక్రమణాన్ని నిరసించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వర్గ భేదాలు తొలగించడానికి సమకట్టడమూ, ఆస్తి పరంపరా సంక్రమణాన్ని నిరసించడమూ, స్వార్జితం ఉత్తమం అని ప్రబోధించడమూ వేమన ఆర్థిక దృక్పథం లోని మెచ్చదగిన అంశాలు. కాని ఆయన సూచించిన దానధర్మాలు ఆశించినంత ప్రయోజనాన్ని ఇవ్వలేదు. అంతేకాక భావి జీవితం కోసం దానం చేయమన్న ప్రబోధం మనిషిని మరొక మౌఢ్యంలోకి నెట్టుతుంది. ఈ ప్రబోధాలు వేమన పరిమితిని సూచిస్తున్నాయి.

మానసిక నైర్మల్యానికి, నీతికి వేమన అత్యధిక ప్రాధాన్య మిచ్చాడు. మనోవాక్కాయ కర్మల మధ్య ఏకీభావన ఉండాలని బాహ్యాడంబరాల కన్నా, ఆచారాల కన్నా నిర్మలమైన అంతఃకరణ ముఖ్యమనీ వేమన విశ్వాసం.

'ఆత్మశుద్ధి లేని ఆచారమది యేల
భాండశుద్ధి లేని పాకమేల
చిత్తశుద్ధి లేని శివపూజ లేలరా'[36]

'కరక కాయలు తిని కాషాయ వస్త్రములు
బోడి నెత్తి కలిగి పొరయుచుండ్రు
తలలు బోడులైన తలపులు బోడులా'[37]

అజాత శత్రువుగ, సత్యవాదిగ పేరుపడిన ధర్మరాజు కూడా వేమన నైతిక ప్రమాణాల ముందు నిలువలేకపోయాడు.

'కులము నీరు జేసి
గురువును వధియింప
పొసగ ఏనుగంత బొంకు బొంకె
పేరు ధర్మరాజు పెనువేపవిత్తయా'[38]

చిత్తశుద్ధి లేని ఆచారాలను ఎంతగ తెగిడాడో హేతుబద్ధం కాని మౌఢ్యాలను అంతకు రెట్టింపు తీవ్రంగ నిరసించాడు. అర్థంలేని వైదిక కర్మకాండలను నిరసించడంలో చార్వాకుల ధోరణి ఉన్నట్లుగ భావించబడుతోంది.[39] కాని చార్వాక తత్త్వం వేద నిరసన చేయడానికి, బ్రాహ్మణ అధికారాన్ని త్రోసిపుచ్చడానికి సమకట్టినటు వంటిది. కాగా వేమన విమర్శనా దృష్టి ప్రధానంగ మనుష్యుల మౌఢ్యం పైన కేంద్రీకృతమైనది. పిండ ప్రదానం ఆచారాన్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'క్రొత్తకుండ దెచ్చి కోరి వంటలు చేసి
కాకులకు నిడెదరు కర్మలార
పెంట దినెడు కాకి పెద్ద ఎలాగయ్యె'[40]

అంటూ దుయ్యబట్టాడు.

వివాహ ముహూర్తాలను గురించీ,

'విప్రులెల్ల గూడి వెర్రికూతలు కూసి
సతిపతులను గూర్చి సమ్మతమున
మును ముహూర్తముంచ ముండెట్లు మోసెరా'[41]

అని అవహేళన చేశాడు.

అలాగే శకునాలను గురించీ,

'బల్లి పలుకులు విని ప్రజ తమ పనులెల్ల
సఫలములగు ననుచు సంతసించి
కానిపనులకు కర్మమటందురు'[41]

అంటూ అపహాస్యం చేశాడు.

దైవ భావనను వేమన అంగీకరించినా విగ్రహారాధనను మాత్రం మౌఢ్యం గానే పరిగణించాడు. దైవం పేరిట, కొలుపుల పేరిట జరిగేదంతా పట్టె కోలా హలంగా భావించాడు. సాటిమనిషి అన్నార్తుడై అలమటిస్తుంటే రాతి బొమ్మలకు కుంభాలు పోయడాన్ని వేమన భరించలేకపోయాడు. పైగా వేమన మనిషిలోనే దైవత్వాన్ని దర్శించాడు.

'రాతిబొమ్మ కేల రంగైన వలువలు
గుళ్ళు గోపురములు కుంభములును
కూడు, గుడ్డ, తాను కోరునా దేవుడు'[43]

'తోలు కడుపులోన దొడ్డదేవుడుండగ
రాతిగుళ్ళ నేల రాశిపోయ
రాయి దేవుడైన రాసులు మ్రింగదా'[44]

లలాట లిఖితం దాటరానిది అనే విశ్వాసం, అంతా కర్మఫలం అని సరిపెట్టు కునే స్వభావం మనిషి అభ్యుదయానికి అవరోధాలు. మనిషి కష్టసుఖాలకు, సుఖ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుఃఖాలకు మనిషే బాధ్యుడు అని వేమన భావించాడు. మానవుడు తన శక్తియుక్తులతో, అలవరచుకున్న నీతితో తన జీవితాన్ని తానే మలచుకోవాలని ప్రబోధించాడు.

'వ్రాతకంటె హెచ్చు వరమీడు దైవంబు
చేతకంటె హెచ్చు వ్రాతలేదు
వ్రాతకజుడు కర్త; చేతకు తా కర్త'[45]

డాక్టర్ ఈశ్వర్ టోపా మాటల్లో

"The cultural ideal of Vemana has been built upon the edifice of humanized principles. In the sublimation of human personality, man himself has to work up his own way. No nonhuman factors come to his rescue as in his living personality, sublime forces are hidden. What is needed is to realize the importance of the culturization of human qualities for the well being of man."[46]

మానవతావాదపు విలువలలో ఒకటైన సహనమే మనిషిని మనిషిగ నిలబెట్టేది. సాటిమనిషి లోటుపాట్లను సాదరంగ చూడగలిగే శక్తినిస్తుంది. సహనం అలవరచుకోవడం ఎంత అవసరమో, అది ఎంత కష్టసాధ్యమో కూడ వేమనకు తెలుసు.

'బహుళ కావ్యములను బరికింపగా వచ్చు
బహుళ శబ్ద చయము పలుకవచ్చు
సహన మొక్కటబ్బ చాల కష్టంబురా'[47]

ఒక మనిషి ఎంతటి క్రూరుడైనా సరే ఆ మనిషి పట్ల సహనం, ఆర్ద్రిత చూప గలిగితే అతనిలో మానవత మేల్కొనే అవకాశం ఉన్నది. హృదయ పరివర్తనకు మార్గం ఏర్పడుతుంది. అందుకే హాని చేసిన శత్రువుకు సైతం వీలైతే మేలు చేయమనే వేమన ప్రబోధించాడు.

'చంపదగిన యట్టి శత్రువు తన చేత జిక్కెనేని
కీడు సేయరాదు. పొసగ మేలుచేసి పొమ్మనుటే చాపు'[48]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మానవత్వం లోపించిన మనిషిలో మానవత్వాన్ని పాదుకొల్పటానికే ప్రయత్నించా అని వేమన ఉద్దేశం.

మానవునిలో సహకారం, సహానుభూతి మెచ్చదగిన గుణాలని, మనిషి వాటిని పెంపొందించుకోవాలని ఆయన ప్రబోధం.

'అన్యులకు వచ్చు నాపద
తనదిగా నెన్నువాడు భువిని నున్నవాడు
ఎన్నువారిలోన ఇహపరంబుల లెస్సగన్నవాడు
మిగుల ఘనుడు వేమ'[49]

'పరుల కుపకరింప పట్టుగొమ్మ
పరుల కుపకరింప బలిమి వేమ
దిక్కులేని వాని దీనత బాపిన
పురుష దేహమునందె పూజ్యుడగు'[50]

"ప్రతి మానవుడూ తన తోడి మానవులతో అభేదత్వాన్ని, సమత్వాన్ని దర్శింపగలిగి నప్పుడు మాత్రమే తాను నిజమైన మానవత్వాన్ని దర్శించగలుగుతాడు. అదే వేమన సాధించిన మానవనీతి" అని ఎస్. వి. బ్రహ్మం అభిప్రాయపడుతున్నారు.[44]

మనిషి స్వేచ్ఛకు, వ్యక్తిత్వానికి, ఆత్మగౌరవానికి వేమన ఇచ్చిన ప్రాధాన్యత అపారం. తస్కరించిగాని, తిరిపమెత్తిగాని, మోసగించిగాని తెచ్చిన సొమ్మును దానం చేస్తే దోషమంటదని ఒకవైపు ప్రబోధించినా, ఏ వ్యక్తీ తనకోసం దొంగి లించడం, ఆత్మగౌరవాన్ని కుదువబెట్టి వెట్టిచేయడం కూడదని నిష్కర్షగ శాసించాడు.

'వెట్టి గొల్వరాదు, విభుడెంత ఘనుడైన............'[51]

ఇంతకు మునుపు పేర్కొన్నట్లుగా వేమన ఆలోచనలకు కేంద్రం మనిషి. మానవ జీవితం నీతిమంతమూ, సుఖవంతమూ కావాలనే తపన ఆయన కవిత అంతటా విస్తరించుకుంది. మానవీయమైన ప్రతి అంశమూ ఆయన కవితా వస్తువైంది. మానవాళి పట్ల ఇంతటి శ్రద్ధను ప్రదర్శించిన వేమన స్త్రీల విషయం వచ్చే సరికి సంకుచితంగ ఆలోచించాడు. తల్లిని, గుణవతియైన ఇల్లాలిని మెచ్చుతూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెప్పిన పద్యాలు ఉన్నా, స్త్రీలను నిందించే పద్యాలే ఎక్కువ. స్త్రీ అభివృద్ధి నిరోధకురాలిగ, భోగవస్తువుగ వేమనకు కనిపించింది. మెచ్చుకోలులో యజమాని–సేవక సంబంధ భావమే ఉన్నది. స్త్రీలను నిందించడానికి కారణం ఆయనకు పరిచయమైన స్త్రీలలో అధిక శాతం అవినీతిపరులు కావడమేనని, స్వానుభవాలు ఆయన ఈ దృష్టికి కారణం కావచ్చునని వివరించడానికి ప్రయత్నించిన విమర్శకులు ఉన్నారు. ఇది సమంజసం అనిపించదు. పురుషులలోని దౌష్ట్యం, అవినీతి, వేమనకు అపరిచితాలా ? కావుగదా! పురుషుల పట్ల చూపిన సహనం స్త్రీల పట్ల మృగ్యం కావడానికి ప్రధాన కారణం స్త్రీల విషయంలో వేమన పురుషాధిక్య సాంప్రదాయానికి చెందిన వాడుగ మిగిలిపోవడమే.

తెలుగుదేశంలో కన్యాశుల్కాన్ని నిరసించిన మొదటి సంఘసంస్కర్త వేమన అని కొల్లా వెంకయ్యగారు అభిప్రాయ పడుతున్నారు.[52] కాని ఏ ప్రయోజనాన్ని ఆశించి ఆయన ఆ ఆచారాన్ని నిందించారు ? అన్నది పరిశీలిస్తే త్రిపురనేని వెంకటేశ్వరరావుగారు భావించినట్లు 'పేద యువకులకు పెండ్లిండ్లగుట కష్టమైపోయి నదనీ కన్యకలు కలిగినింట యువకులకో, వృద్ధులకో యిల్లాండ్రుగ దక్కుచున్నారన్న భావము ముఖ్యముగా నెరపిన సంస్కరణము వేమనది. కన్యా, వృద్ధ వివాహాలవల్ల పాతివ్రత్య ధర్మము భంగమై పురుషుని అభిమానము దెబ్బతినుచున్న భావమే'[53] వేమనది.

సంస్కృతాంధ్ర శతకాల్లో సహజంగా స్త్రీ నిరసన భావాలెక్కువ, అంటూ ఉదాహరణ లిచ్చి ఆ కవులెవ్వరికీ అంట గట్టని నారీద్వేషి అన్న ముద్ర వేమనకు మాత్రం ఎందుకు ? అన్న ధోరణిని గుర్రం వెంకటరెడ్డిగారు[54] కనబరిచారు. చల్లని తల్లినో, సుగుణవతియైన ఇల్లాలినో పొగడిన పద్యాలను చూపించి జారిణుల పట్ల, వారకాంతల పట్ల, గమ్యాశి భార్యల పట్ల మాత్రమే వేమన అక్కసు అని సరిపెట్టుకోజూడటం అసంగతం. పొగడ్త ఆయా స్త్రీల నుండి పొందే శాంతి సౌఖ్యాల కారణంగానే గానివారిని సాటి వ్యక్తులుగ పరిగణించిగాదు. వయసుపొంగులో సాంఘిక దుష్ప్రభావానికి లోనై వెలయాలి వెంట తిరిగినా ఆ చేదు అనుభవాలతో, మనస్తాపంతో వారకాంతను దూషించినా, పరిణతుడైన తరువాత కూడా వారి పట్ల సహనం చూపిన తార్కాణాలు కనిపించడం లేదు. కొంతమంది స్త్రీలను వారకాంతలుగ, జారిణులుగ త్రొక్కేస్థాయికి దిగజార్చిన వ్యవస్థని తప్పు పట్టలేదు. స్త్రీలకో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

న్యాయాన్ని, పురుషులకో న్యాయాన్ని చూపే సామాజిక ప్రభావం నుంచి వేమన బయట పడలేదు. వేమనను ప్రజాకవిగా, సంఘసంస్కరణ కవిగా, మానవతావాదిగ, ప్రగతిగామిగ అభివర్ణిస్తున్నప్పుడు స్త్రీల పట్ల ఆయన ధోరణి అభ్యుదయకరం కాదని నిష్కర్షగ చెప్పుకోవాలి. అది వేమన దృక్పథంలో పరిమితిగ అంగీకరించాలి.

'ఇహంలో హేమకారక విద్య, పరానికి బ్రహ్మం' అని స్థిరీకరించటం కూడ వేమన పరిమితినే సూచిస్తున్నది.

పైన ఉదహరించిన కొన్ని పరిమితులు వేమనలో కానవస్తున్నా, ఆయన పద్యాలు చాలావాటిలో మానవతావాదపు లక్షణాలే ప్రముఖంగ కన్పిస్తాయి. అందువల్ల వేమన ప్రదర్శించిన మానవతావాదానికి ఈ పరిమితులు ప్రతిబంధకం కావు. తెలుగు సాహిత్యంలో మొట్టమొదటి మానవతావాదకవిగ వేమనను పరిగణించవచ్చును. వేమనను గురించి, వేమన కవిత్వం గురించి నార్ల వెలిబుచ్చిన అభిప్రాయం గమనించదగినది.

"Sincerely and passionately, he wants man to be rid of all stupidities, superstitions and fears. He wants man to live freely in a free world. Indeed, he is one of world's best poet - philosophers of human liberty, equality and dignity."[55]

వేమన తరువాత ఇంచుమించు రెండు శతాబ్దాలపాటు తెలుగు సాహిత్యంలో మానవతావాద లక్షణాలు కనిపించవు. 19వ శతాబ్ది తొలి సంవత్సరాలలో తెలుగు సాహిత్యం అనే నీటివాగులోకి క్రొత్త ఆలోచనాధార వచ్చి కలిసింది. ఆంగ్ల సాహిత్య పఠనంతో ప్రభావితులైన విద్యావంతుల నూత్న భావనలతో తెలుగు సాహిత్యంలో చైతన్యం చిగురులెత్తింది. పాశ్చాత్య దేశాలలో తలఎత్తిన రినైజాన్స్ (పునరుజ్జీవన) యుగం వంటిది తెలుగు దేశంలో సామినేనితో ప్రారంభమైంది. రినైజాన్స్ యుగపు లక్షణాలన్నీ వేమనలో ఏనాడో కనిపించినా, కాలానికి ఎదురీదిన ఆ కవిని కవిగానే తెలుగు సాహితీ లోకం పరిగణించక పోవటంతోను, కేవలం నీతి పద్యాలు వ్రాసిన శతకకర్తగానే ఆయన మిగిలిపోవటంతోను వేమన ప్రభావం తరువాతి కవులపై మృగ్యమని చెప్పవచ్చు. మరల 19వ శతాబ్దపు తొలి భాగంలో సామినేని ముద్దునరసింహనాయుడుగారిలో కనిపించిన హేతువాద, మానవతావాద

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దృక్పథాలు ఆంగ్ల భాషా సాహిత్య పరిచయంతో తలెత్తినవేనని నిస్సంశయంగ చెప్పవచ్చు.

ఈ యుగంలో పునరుజ్జీవనయుగ లక్షణాలతో ప్రభావితులైన తెలుగు రచయితలు సామినేని, వీరేశలింగం, గురజాడ, గిడుగు ప్రభృతులు. ఈ రచయితల కాలాలను పరిగణనలోకి తీసుకుంటే సామినేని తప్ప మిగిలిన యిరువురు గురజాడకు సమకాలికులు. రినైజాన్స్ ఆలోచనా ధోరణితో ప్రభావితుడైన మొట్టమొదటి తెలుగు రచయిత సామినేని. సామినేని ప్రభావం వీరేశలింగంగారి పైన వున్నది. కనుక మొదట సామినేని మానవతావాదాన్ని గురించి పరిశీలించటం జరిగింది. గురజాడ మానవతావాద దృక్పథాన్ని గురించి తరువాతి ప్రకరణంలో విపులంగ పరిశీలించబడుతుంది. కనుక గురజాడ సమకాలికులైన వీరేశలింగం, గిడుగులను గురించి మాత్రమే ఈ ప్రకరణంలో 'సామినేని' తరువాత చర్చించబడుతుంది.

సామినేని ముద్దు నరసింహనాయుడు*

19వ శతాబ్దపు తొలినాళ్ళలోనే మానవాభ్యుదయాన్ని దృష్టిలో ఉంచుకుని రచన చేసినవారు సామినేని ముద్దు నరసింహనాయుడు. వారి 'హితసూచని' గ్రంథం నాటి దేశీయ సమస్యలకు చక్కని పరిష్కారమార్గం. 'గత దశాబ్దపు తొలిసగంలో యావద్భారతంలో పొడచూపిన సకల సంస్కరణలకు, గాఢ విచారణకు, తలమానిక మనదగినట్టి ప్రకాశిక-జాతి పునర్నిర్మాణ పథకము అది'[56]

సామినేని ముద్దునరసింహనాయుడుగారి కాలం 1810-1856 అని ఆరుద్ర గారు నిర్ణయించారు.[57] అసైలం ప్రెస్‌వారి మద్రాస్ ఆల్‌మెనాక్ వార్షిక సంపుటాలను ఆధారంగ చేసుకొని 1848-56 మధ్య రాజమండ్రి జిల్లా న్యాయశాఖలో పని చేశారని, 1856లో మరణించి వుంటారనే నిర్ణయానికి వచ్చారు. హితసూచని

---

* ముద్దు నరసింహ నాయుడుగారు తమ 'హితసూచని' పీఠికలో ఇంటిపేరు 'స్వామినీన' అని వ్రాసుకున్నారు. వారి మునిమనుమడు ముద్దుకృష్ణ మాత్రం 'సామినేని' అని వ్యవహరించారు. త్రిపురనేని వెంకటేశ్వరరావు, అక్కిరాజు రమాపతిరావు వంటి రచయితలు కూడ 'సామినేని' అనే రూపాన్ని ఉపయోగించారు. ఈ కారణంగ ఈ సిద్ధాంత వ్యాసంలో కూడ 'సామినేని' అనే వాడబడింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముఖపత్రం మీద రాజమండ్రి ఫస్టుక్లాస్ మున్సిఫ్‌గా నున్న సామినేని ముద్దునరసింహ నాయుడు రచించినట్లు పేర్కొనబడి ఉన్నది. మద్రాసు ఆల్ మెనాక్ వార్షిక సంపుటాలలో సామినేని 1851 వరకు రాజమండ్రిలో సెకండ్‌క్లాసు మున్సిఫ్‌గానూ, 1853లో ఫస్టుక్లాస్ మున్సిఫ్‌గానూ, 1854 నుండి 56 వరకు థర్డ్‌క్లాసు మున్సిఫ్‌గానూ నమోదయి ఉన్నది. ఈ వివరాల ఆధారంగ 1853 నాటికి హితసూచని ప్రచురణకు సిద్ధంగ వున్నట్లు స్పష్టమవుతున్నది.

హేతుత్వం, నీతి-నిజాయితీ, సహనమూ కొరవడిన కాలంలో హితసూచని రచన సాగింది. సంఘంలోని ప్రతి సమస్య, ప్రతి మూఢనమ్మకమూ ఈ గ్రంథంలో యుక్తియుక్తంగ చర్చించబడినది. ఈ రచనను పరిశీలించి చూస్తే ఏ మతమూ, ఏ తత్వమూ దీనికి నేపథ్యాన్ని కూర్చలేదనీ, రచయితలోని మానవతావాద దృక్పథమే ఈ రచనకు ప్రేరణ అనీ భావించవచ్చు. సామినేని ఆంగ్ల విద్యాభ్యాసం చేసి ఉండటం వల్లనూ, మున్సిఫ్ హోదాలో ఆంగ్లేయులతో స్నేహపూర్వకంగా సంచరించి ఉండటం వల్లనూ ఆంగ్లేయుల తార్కికమైన ఆలోచనా ప్రభావం సామినేనిపై ఉండవచ్చునని భావించబడుతున్నది. వారి మధ్య జరిగిన సంభాషణలలో హిందూ సమాజంలోని మౌఢ్యాల గురించిన ప్రసక్తికి అవకాశం వున్నది. కాని జాతి సమస్యలను, లోపాలను గుర్తించటంలోనూ, వాటిని చర్చించి తరుణోపాయాలను సూచించడంలోనూ, హితసూచనికర్త అవలంబించిన తీరుతెన్నులు, సూచించిన పరిష్కార మార్గాలు స్వీయమైన ఆలోచనలతో నిగ్గుతేలినవే. ఈ సందర్భంలో గిడుగు రామమూర్తి ముద్దుకృష్ణతో చెప్పిన మాటలు సంభావించదగినవి. 'సంఘ సంస్కారము, వితంతు వివాహము, బ్రహ్మసమాజము ద్వారా బంగాళాదేశం నుండి ఆంధ్రదేశంలోకి దిగుమతి కావడం కాదు. అంతకు పూర్వమే మన తెలుగువాడొకడు ఈ ఉద్యమాన్ని తలపెట్టి ప్రచారం చేసినవాడున్నాడు, అని ఋజువు చేయడానికి ఈ హితసూచని ఆధారం.'[57] ఈ మాటలు హితసూచనికర్త ఆలోచనా విధానం ఎంత మౌలికమైనదో వెల్లడిస్తున్నవి. వైధవ్య నిరసన చేసినా, మౌఢ్యాన్ని ప్రశ్నించినా సామినేని మానవతా దృష్టితో హేతువును ఆధారంగా చేసుకునే చేసారు. 'ఆ వైధవ్య నిరసన మానవ హృదయంతోను, హేతువాదంతోను వెలివరచారే గాని శాస్త్రసమ్మతి నన్వేషించినవారు కారు. అనగా ఆయన వైఖరి వంగేయుల భావ ప్రభావ ఫలితం కాదు. అది వారి సొంత గొంతుక'[56].

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సామినేని హితసూచని గ్రంథంలో విద్య, వైద్య, సువర్ణ, మంత్ర, వివాహ ప్రమేయములను విపులంగా చర్చించారు. రోగలక్షణాలు, నివారణోపాయాలను గురించి ఎలాంటి అవగాహన ప్రజలకు లేకపోవడంవల్ల ప్రజల అజ్ఞానాన్ని, అందోళనను స్వలాభం కోసం ఉపయోగించుకునే పూజారులు, మిడిమిడిజ్ఞానం ఉన్నవైద్యుల వల్ల ప్రజలు మరింత మౌఢ్యంలోనికి దిగిపోయి రోగ నివారణకు వైద్యం మీద ఆధారపడకుండా దేవతలను కొలవడం సామినేని గమనించారు. ఈ రకమైన మౌఢ్యంవల్ల సకాలంలో వైద్యసహాయం అందక ప్రాణనష్టం విపరీతంగ జరిగేది. దీనిని అరికట్టేందుకు సామినేని వైద్యం గురించిన సామాన్యజ్ఞానం ప్రజలందరు గలిగి ఉండాలని, రోగనివారణకు దేవతలను కొలవడం సరికాదని, ఏ మతంలోని ఏ దేవతలను కొలిచినా ఔషధ సహాయం లేకుండా వ్యాధినివారణ జరగదని నిర్ద్వంద్వంగా చెప్పారు.

మంత్రతంత్రాలను విశ్వసించడం అసంబద్ధమైన విషయంగా సామినేని భావించారు. పాము కాటుకు వేసే మంత్రం కేవలం ప్రజలను భ్రమలో పెట్టేందుకు ఉపయోగించేదే కాని దానికి ఏమీ మహత్తు లేదని, వైద్యం జరగడం కారణంగానే విషం విరుగుతుందని వారి అభిప్రాయం. పురాణాలలోని 'తక్షక ప్రశంస'ను ఆధారంగ చేసుకొని మంత్రాలను నమ్మటం ఎంత అర్థరహితమో నిరూపించారు.

మరణానంతరం మనుషులు భూతప్రేతాలు అవుతారని జీవించి ఉన్నవారిని ఆవహిస్తారని సామినేని కాలంలో ఎక్కువశాతం ప్రజలు నమ్మేవారు ప్రజల ఈ నమ్మకాలను, భయాలను పురస్కరించుకుని భూతవైద్యులు జీవిక సాగించేవారు. ప్రచారంలో ఉన్న కథలను ఆధారంగ చేసుకుని యుక్తియుక్తంగ ఆ నమ్మకాలు, పిండప్రదానాలు మొదలైన ఆచారాలు ఎంత అర్థరహితాలో సామినేని ఋజువు చేశారు.

మనుషులు దివ్యదృష్టి కలిగి ఉండటం అసాధ్యమని సామినేని నొక్కి వక్కాణించారు. హేతువుకి నిలవనటువంటి జ్యోతిష్యం, సాముద్రికం మొదలైన శాస్త్రాలలో నమ్మకాలు ప్రజల మేలుకు ఏ విధంగానూ ఉపయోగపడకపోగా వారి ఆత్మ విశ్వాసాన్ని కృంగదీసి మనిషిని నిరాశావాదిగ చేస్తాయని సామినేని ఉద్దేశం. మానవతావాదియైన సామినేనికి మనిషిమీద, అతని శక్తిమీద విశ్వాసం ఉన్నది. ఆ విశ్వాసమే ఆయనను మంత్రతంత్రాలకు, జాతకాలకు, సాముద్రికాలకు దూరంగానూ ప్రజల జీవితానికి, వారి కష్టనష్టాలకు దగ్గరగానూ తీసుకువెళ్ళింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనిషి శక్తిమీద విశ్వాసంతో పాటు ఆశక్తికి పరిమితులు కూడ ఉన్నాయని సామినేనికి స్పష్టమైన అవగాహన ఉన్నది. ఆయన హేమకారక విద్యను బూటక మన్నారు. అసాధ్యమన్నారు. రసవాదంపై నమ్మకమున్నవారిని సహితం ఒక్క క్షణం ఆలోచింపచేస్తుంది సామినేనివారి వాదం. "సృష్టిలో సహజముగానున్న ఒకే వస్తువును సహజముగానున్న వేరొక వస్తువుగా చేయడం మనుష్యునకు సాధ్యంకాదు. అలాగే ఒక లోహాన్ని మరొక లోహంగ మార్చడం సాధ్యంకాదు. రంగులను, రూపాన్ని మార్చవచ్చును. కాని పదార్థం యొక్క మూలకణ ధర్మాలను మార్చడం సాధ్యంకాదు."[58] అని ఆయన ఆనాడే చెప్పిన వివరణను బట్టి రసాయనికశాస్త్రంతో ఆయనకు పరిచయం ఉన్నదని అనిపిస్తున్నది.

హిందూమతంలో ఉన్న కులవ్యవస్థ కారణంగా మనుష్యుల మధ్య ఏర్పడిన సాంఘిక అసమానతలు తొలగించడానికి సామినేని ఆశించింది సర్వకుల సమానత్వాన్ని కాదు. కులరాహిత్యాన్ని. కులరహిత సమాజం ఏర్పడటానికి నాందిగ సామినేని "వృత్తిలో, సంస్కారంలో, నాగరికతలో, అలవాట్లలో సమీపంగా ఉండే కులాల మధ్య ముందుగా పెళ్ళిళ్ళకు పూనుకోవాలి. చివరికి విద్య, నాగరికత పెరిగే కొలది సర్వవర్ణాంతర వివాహాలు, అనులోమ వివాహాలు జరిగేటట్టు చూడవలెనని"[56] అన్నారు. హిందూ వివాహ వ్యవస్థని తరచి చూసిన సామినేని దాని లోపాలను అన్నింటిని సంస్కరించడానికి ప్రయత్నించారు. స్త్రీ, పురుష పరస్పర అంగీకారం తోనే వివాహాలు జరగాలని ఉద్ఘాటించారు. ఆయన సూచించిన విధంగ యుక్తవయసు వచ్చిన తర్వాత స్త్రీ పురుషుల పరస్పర అంగీకారంతో వివాహాలు చేయడం జరిగినట్లయితే బాల్యవివాహాలు, కన్యాశుల్కాలు, బాల-వృద్ధ వివాహాలు మొదలైన సమస్యలన్నీ ఆ కాలంలోనే పరిష్కరించబడి ఉండేవి. సామినేని తరువాతి సంస్కర్తలు, బాల్యవివాహం, కన్యాశుల్కం, విధవావివాహం మొదలైన సమస్యలను విడివిడిగ సంస్కరించ పూనుకున్నారే గాని, ఆ సమస్యలకు మూల కారణాలను వివాహ వ్యవస్థ నుండి తొలగించడానికి పూనుకోలేదు. అందువలననే వారి పాక్షిక సంస్కరణలు తాత్కాలిక ప్రయోజనాల నిచ్చాయి. సమస్యలు మరో రూపం దాల్చాయే గాని పరిష్కరింపబడలేదు. నేటికీ అదే పరిస్థితి కొనసాగుతోంది.

సంఘ సంస్కరణలవల్ల, బోధనలవల్ల, వెనుకబడినవారికి రాయితీలు కల్పించడంవల్ల ప్రజలకు పాక్షిక న్యాయం, తాత్కాలిక అభివృద్ధి మాత్రమే చేకూరుతాయి. ప్రజలు తమంతట తాము మౌఢ్యాలనుండి బయట పడినప్పుడే వారి జీవితాలు సుఖ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పంతమవుతాయి. అందుకు విద్య ఒక్కటే తరుణోపాయమని ముద్దు నరసింహం విశ్వసించారు. మనిషిని ఆలోచనాపరునిగ, నీతిమంతునిగ తీర్చిదిద్దగలిగేది విద్యయే, అని వారి అభిప్రాయం. అందుకే విద్య గురించి విస్తృతమైన ప్రణాళికను రూపొందించారు. విద్యాబోధన, ప్రతి విషయంలోని యుక్తిని, నీతిని విద్యార్థులకు విశ్లేషించి చూపే పద్ధతిలో జరగాలనీ, రచయితలు 'విశ్వ శ్రేయః కావ్యం' అన్న న్యాయాన్ని మరువకూడదనీ, సత్యగుణాత్మక రచనలే అందరూ చదవాలనీ ప్రబోధించారు. పురుషునితో సమానంగా స్త్రీకి విద్యావకాశాలు కలిగించాలనీ, అన్ని శాస్త్రాలను స్త్రీ అభ్యసించాలనీ, అప్పుడే బానిసత్వం నుంచి స్త్రీ విముక్తురాలు కాగలదనీ సామినేని సూచించారు. వాడుక భాషలోనే రచనలు చేయాలనీ, 'వాక్య గ్రంథాలు' వ్రాయబడాలనీ ఉద్బోధించారు. ఉచ్చారణకు, వాడుకకు దగ్గరగ కావ్యభాష ఉండాలని ఆయన ఉద్దేశం. గిడుగు రామమూర్తి సామినేనిని మొట్టమొదటి వ్యావహారిక భాషా వాదిగ పరిగణించారు.[57]

ఇతరులకు సూచించడమే కాకుండా ఆచరణలో కూడ ఆయన పరుల హితం కొరకు పాటుపడ్డారు. ఉదాహరణకు కలరా, మశూచి వ్యాధులు ప్రబలినపుడు మందులివ్వడం, ఉచితంగా వైద్యం చేయడం పేర్కొనవచ్చును. ఒక బాల వితంతువును వివాహానికి సిద్ధపరచి, ఆమెను పెండ్లాడితే జీవయాత్రకు కావలసినట్టి ఆస్తి ఇస్తానని ప్రకటించారట. అయినా ఎవరూ ముందుకు రాలేదు.[56]

హితసూచనిలో 125 సంవత్సరాల క్రితం ఇవ్వబడిన సూచనలు అమలు జరిగినట్లయితే సమాజం అన్నిరకాలా ముందుకు వెళ్ళి ఉండేది. కాని విద్యావంతులు, ఉపాధ్యాయులు అనబడేవారిలోనే హేతువు, నీతి లుప్తం కావడం మూలంగా సమాజం నేటికీ మౌఢ్యాల నుండి విముక్తం కాలేకపోయింది.

వృత్తిపరంగా న్యాయవాది అయినా, విద్య, వైద్య, వివాహాది రంగాలలో సంస్కర్తగ, మేధావిగ సామినేని ప్రయోజనాత్మకమైన సూచనలివ్వగలగడానికి కారణం నిరంతరం మనిషి సమస్యల గురించి, పరిష్కార మార్గాల గురించి ఆలోచించటమే — వారి మానవతావాద దృక్పథమే.

కందుకూరి వీరేశలింగం:

ఆంగ్ల సాహిత్య ప్రభావంతో తెలుగు సాహిత్యంలో తలయెత్తిన పునరుజ్జీవన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యుగంలో కందుకూరి వీరేశలింగంగారి (1848-1919) పాత్ర విశిష్టమైనది. కందుకూరికి పూర్వంనుంచీ సంఘసంస్కరణ కొరకు అభ్యుదయకరమైన ఆలోచనలు, ప్రణాళికలు, ప్రయత్నాలు కొనసాగుతున్నా ఆచరణలో ఫలవంతం కావడం మాత్రం కందుకూరి ద్వారానే అని చెప్పవచ్చు. "సమకాలీన సంఘంలో చైతన్యం సాధించి, మార్పు నిరూపించి పరిణామం తెచ్చి సంస్కరణ సంతరించిన కందుకూరికి తన సాహిత్యం ఆయుధం అయింది."[59]

కందుకూరినాటి సమాజాన్ని నార్ల క్రింది విధంగా చిత్రించారు. "It was in brief a soulless society, cynical, cruel and perverse. It was given to double think and double dealing with one set of morals for men and another set for women; one for the priveleged few and another for the rest of the people. Its very atmosphere was oppressive. It throtled all free thought and humane impulses."[60] అలాంటి సమాజంలో కందుకూరి పోరాటం సాగించి సమాజానికి క్రొత్త ఊపిరి నిచ్చారు. తెలుగునాట పునరుజ్జీవనయుగం అనగానే కందుకూరి స్మరణకు వస్తారు.

కందుకూరి ఆస్తిక మానవతావాది. ఆయనకు మానవత్వంపైనా, మానవ శక్తియుక్తులపైనా అపారమైన విశ్వాసం ఉన్నది. ఆస్తికత్వం ఆయనలోని మానవత్వానికి బలాన్ని చేకూర్చిందే తప్ప మానవ ప్రయత్నం మీద నమ్మకాన్ని సన్నము చేయలేదు. మనిషిలో ఆశను, మంచితనాన్ని, నీతిని పెంచే ప్రతి ఆలోచననూ కందుకూరి హృదయపూర్వకంగా ఆహ్వానించారు.

సామాజిక జీవనమంతటా ప్రతిఫలించే పురుషాధిక్యతను వీరేశలింగంగారు కంటగించుకున్నారు. సమాజ శ్రేయస్సు స్త్రీ మేలుతో ముడిపడి ఉందని వారి విశ్వాసం. "నాకు మొదటినుండియు స్త్రీ విద్యయందభిమానము. స్త్రీల స్థితి బాగుపడినగాని దేశము బాగుపడదని నా నమ్మకము" అని స్వీయచరిత్రలో[61] కూడ వ్రాసుకున్నారు. ద్వంద్వప్రమాణాలు, ద్వంద్వనీతులు సంకుచితత్వానికి తార్కాణాలు. స్త్రీలు పురుషులతో సమాన స్థాయిని పొందినప్పుడే నిజమైన ప్రగతిని సాధించగలమని కందుకూరి విశ్వసించారు.

ఆంధ్రభాషాసంజీవనిలో ప్రచురింపబడిన 'స్త్రీలకు విద్య కూడదు' అన్న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యాసానికి ప్రతిఘటనగా 'పురుషులకు విద్య కూడదు' అనే వ్యాసాన్ని వ్రాశారు. 'స్త్రీలకు స్వేచ్ఛ కూడదు' అన్న భావాన్ని వ్యతిరేకిస్తూ 'అర మకళూళం' అన్న వ్యంగ్య రచనలో 'పురుషునికి స్వేచ్ఛ కూడదు' అన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చారు 'వేశ్యా విషయ సంవాదము' అనే ప్రహసనంలో స్త్రీలలో వేశ్యావృత్తిని అవలంబించే వారున్నప్పుడు పురుషులలో కూడ వేశ్యావృత్తి సాగించేవారుండాలి అని సహేతుకంగ వాదించారు. ఈ వ్యంగ్య రచనల ద్వారా స్త్రీ పురుషులకు ఒకే నీతి, ఒకే న్యాయం, ఒకే విలువలు ఉండాలని కందుకూరి ఖండితంగ ప్రతిపాదించారు.

'వితంతు పునర్వివాహం కూడును. అది శాస్త్ర సమ్మతమే' అన్న దృక్పథాన్ని రచనల ద్వారా, ఉపన్యాసాల ద్వారా ప్రజలలో నాటుకునేటట్లు చేశారు. తమ ప్రబోధాలలో స్పందించి చైతన్యవంతులైన ప్రజలను కూడగట్టుకుని ప్రప్రథమంగా విధవా వివాహం* జరిపించిన ఘనత కందుకూరి వారిదే. వితంతు వివాహాలలో స్త్రీల ఇష్టానిష్టాలకు చోటులేకపోవడం, వివాహానంతరం ఆ దంపతులు ఎదుర్కొన్న ఇబ్బందులు మొదలయిన విషయాలు విమర్శకు గురి అయినా, వితంతు వివాహం సముంజసం, అవసరం అన్న అవగాహన సంఘంలో ఏర్పడటానికి కారణం వీరేశలింగంగారు నడిపిన వితంతు వివాహములే.

1874 లో తాను ప్రారంభించిన వివేకవర్ధని అనే పత్రికను వేదికగ చేసుకుని అధికారుల, అనధికారుల అవినీతిని, వేశ్యాలంపటత్వాన్ని దుయ్యబట్టారు. నాటి సమాజంలో పాతుకుపోయిన ప్రతి మూఢనమ్మకాన్ని అవహేళన చేస్తూ వ్యాసాలు వ్రాశారు. భూతప్రేతాలను గురించీ, శకునాలను గురించీ ప్రజల నమ్మకాలు నిర్హేతుకమని తమ వ్యాసాలలో నిరూపించారు. హస్త సాముద్రికం, జ్యోతిషం, కొందరికి బ్రతుకుతెరువు మాత్రమేననీ, వీటిమీద ప్రజలు మానసికంగా ఆధారపడటం మానవ ప్రగతికి అవరోధమనీ కందుకూరి ఉద్దేశం. ప్రజలు హేతుజ్ఞానంతో వివేచించి చూసిన తరువాతనే ఏ విషయమునైనా అంగీకరించాలని ఆయన ప్రబోధించారు.

---

* 1881 డిసెంబరు 11 న తొలి వితంతువివాహం కందుకూరి వీరేశలింగం గారి ఆధ్వర్యంలో వారింట్లోనే జరిగింది. వరుడు: గోగులపాటి శ్రీరాములు, బందరు దగ్గర మల్లనోలు స్వగ్రామం. వధువు: శీతమ్మ, తిరుపూరు దగ్గర రేపూడి స్వగ్రామం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సామాజిక చైతన్యానికి ఇంతగా కృషి చేసిన కందుకూరి రాజకీయ విషయాలలో పూర్తిగ మితవాది. తాను నడిపిన భావవిప్లవాలకు నాటి బ్రిటిషు ప్రభుత్వం యొక్క చేయూత లభించడంతోనూ, ఆంగ్లేయులకు పూర్వులైన మహమ్మదీయుల పరిపాలనతో ఆంగ్ల పాలనను పోల్చుకోవడంతోనూ, ఆంగ్లేయుల పాలన ధర్మపాలన అని విశ్వసించే స్థాయికి కందుకూరి వెళ్ళారు. నిర్ద్వంద్వంగ బ్రిటిష్ ప్రభుత్వం కొనసాగవలసిన అవసరం ఉందనీ, స్వాతంత్ర్యానికి భారతీయులింకా సిద్ధంగా లేరనీ నమ్మారు. ఈ భావాలు రాజకీయంగ వీరేశలింగంగారి పరిమితులను చూపుతాయి.

కందుకూరి వ్యక్తిత్వంలో కూడ కొంత సంకుచిత్వం కనిపిస్తుంది. బ్రహ్మ సమాజికుడైన తరువాత కూడ కులాన్ని విడిచిపెట్టలేకపోయారు. ఆయన సాగించిన విధవావివాహాలన్నీ కులపరిధికి లోబడి జరిపించబడినవే. వర్ణాంతర వివాహాలను ఆయన సమర్థించలేదు. వధూవరులు సిద్ధంగా ఉన్న సమయాలలో కూడ వర్ణాంతర విధవా వివాహం జరిపించలేదు.[62]

1862 లో ప్రచురింపబడిన స్వామినీనవారి హితసూచని ప్రభావం పంతులు గారిపై ఉన్నదనిపిస్తుంది. వీరేశలింగంగారు నిర్వహించిన వివేకవర్ధని పత్రికలో హితసూచనిలోని ప్రమేయము లాధారముగ ఎన్నో విషయాలు చర్చించబడినవి. వీరేశలింగంగారి స్వంత గ్రంథాలలో హితసూచని ప్రతి ఒకటి ఉండటం కూడ పేర్కొనదగింది. దిగవల్లి వెంకటశివరావుగారు, 'పంతులుగారికి కలిగిన ఆధునిక భావములకు హితసూచనిలోని చర్చలే మూలకారణములగుట నిస్సందేహము'[63] అని అభిప్రాయపడుతున్నారు. వీరేశలింగంగారిపై పరిశోధన జరిపిన అక్కిరాజు రమాపతిరావుగారు కూడ పంతులుగారిపై హితసూచని ప్రభావమున్నదనే నిర్ణయానికి వచ్చారు.[64] జియ్యరు సూరిగారి 'శ్రీ కళాకల్లోలిని' గ్రంథములో స్త్రీ విద్యాభివృద్ధికినీ, విజ్ఞానమునకునూ ఉపకరించే వ్యాసాలు 69 ఉన్నవనీ, పంతులుగారు 'సతీహిత బోధిని' లోనూ, 'వివేకవర్ధని'లోనూ ప్రచురించిన వ్యాసములపై జియ్యరు సూరిగారి 'కళాకల్లోలిని' ప్రభావమున్నదనీ రమాపతిరావుగారు పేర్కొన్నారు.[65] వీరేశలింగం గారు తమను ప్రభావితులను చేసిన గ్రంథంగా కేశవ చంద్ర సేనుల ఉపన్యాసముల సంపుటిని మాత్రమే పేర్కొన్నారు. కాని పంతులుగారు చేపట్టిన సంస్కరణలకు స్వామినీన, జియ్యరు సూరి, కేశవచంద్ర సేనులు ముగ్గురూ మార్గదర్శకులనడం సబబు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హేతువు, నీతి, సాంఘిక న్యాయం, సమానత్వం మొదలైన మానవతావాద విలువలను సమాజంలో పెంపొందించటానికి, సమాజం అభ్యుదయ మార్గం వైపు పయనించటానికి వీరేశలింగంగారు గణనీయమైన కృషి చేశారు. పంతులుగారి మానవతావాద దృక్పథమే వారి కృషికి అనుక్షణం ఉత్తేజం కలిగించిందని చెప్ప వచ్చును.

గిడుగు వెంకటరామమూర్తి:

గిడుగు వెంకటరామమూర్తి (1863-1940) గురజాడకు సమకాలికుడు, ఆజన్మ మిత్రుడు. గురజాడ గిడుగులు మెట్రిక్యులేషన్ వరకు సహాధ్యాయులు. ఆ స్నేహం, సహకారం, సహాధ్యయనం గురజాడ బ్రతికున్నంత కాలమూ సాగడం ఆసక్తికరమైన విషయం. భాష, చరిత్ర, శాసన పరిశోధనల పట్ల ఇద్దరికీ గణనీయ మైన ఆసక్తి ఉంది. గురజాడను లోకం కవిగ గౌరవించింది. గిడుగు భాషావేత్తగ, శాసన పరిశోధకుడిగ మన్ననలు అందుకున్నారు. తమ విద్యతో, విజ్ఞతతో ఇరువురూ తమ దృష్టిని విశాలం చేసుకున్నవారే. మానవాభ్యుదయకాంక్ష వారి ఉద్య మాలకు, కృషికి ప్రేరణ నిచ్చింది.

తెలుగు భాషను చైతన్యవంతం చేసిన ఘనత గిడుగు రామమూర్తిగారిదే. గిడుగువారి కాలంలో పండితులు వ్రాయటాని కుపయోగించే తెలుగు భాష వేరు (గ్రాంధికం), ప్రజాసామాన్యంలో వాడుకలో ఉన్న తెలుగు భాషా స్వరూపం వేరు. ప్రజల మధ్య అడ్డుగోడలను తొలగించి ఏకోన్ముఖులను చేయడంలో భాష ముఖ్య మైన సాధనం కాగలదని గిడుగువారు గుర్తించారు. సామాన్యులకు దురవగాహనమైన గ్రాంధిక భాషను సాహిత్య రచనలో ఉపయోగించకూడదని, అక్షరాస్యులందరూ కూడ అర్థం చేసుకుని ఆస్వాదించగల వాడుక భాషలోనే సాహిత్య రచనలన్నీ సాగా లనే ఉద్దేశంతో 'వ్యావహారిక భాషోద్యమం' నడిపారు.

1919 లో 'తెలుగు' అనే మాసపత్రికను ప్రారంభిస్తూ ఉపోద్ఘాతంలో ఆయన చెప్పిన మాటలు పరిశీలిస్తే ఏ ఆదర్శంతో రామమూర్తిగారు వ్యావహారిక భాషో ద్యమం నడిపారో తెలుస్తుంది. "We believe in the uplift of the masses. Is there not this reform of language the surest means of spreading light among the poor and the needy ? Is not our beautiful living tongue a true Vehicle for message'[66]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బాల్కాను రాష్ట్రాలలో వలె వాడుక భాషలో విద్యాబోధన జరిగితే చాల తక్కువ వ్యవధిలో ప్రజలలో నిరక్షరాస్యత తొలగించడం సాధ్యమని గిడుగు విశ్వసించారు. ప్రజలు విద్యావంతులు కాకపోవడం వల్లనే రకరకాల మౌఢ్యాలకు లోనవుతున్నారనీ, విద్యావంతులయినప్పుడే ఏ సంస్కరణ అయినా సాధ్యమనీ ఆయన నమ్మారు. సామాన్య ప్రజలు కూడ విద్యావంతులయినప్పుడే సమసమాజం ఏర్పడటానికి అవకాశం ఉంది. విద్యా, విజ్ఞానాల వల్ల అందే సౌఖ్యాలు ఏ కొందరికో పరిమితం కాకూడదనీ, ప్రజలందరికీ అందాలనీ గిడుగువారు ఆకాంక్షించారు. 1940 జనవరి 15 న ప్రజామిత్ర ఆఫీసులో ఆయన చేసిన ప్రసంగాన్ని బట్టి విద్యా ప్రయోజనాన్ని గురించి ఆయన అభిప్రాయం స్పష్టమవుతోంది "సంఘంలో నిరక్షరకుక్షులు ఎక్కువగా ఉన్నంత కాలం సంఘం వృద్ధిలోకి రాదు. సౌఖ్యమన్నది సంఘంలోని భాగ్యవంతులు, పెద్దలు, సామాన్య ప్రజలతోపాటు సమానులుగా అనుభవించవలసినదే గాని తామొక్కరే అనుభవించవలసింది కాదు. ప్రజలలో విద్య వ్యాపిస్తే గాని సంఘం వృద్ధిలోకిరాదు."[66] గిడుగు రామమూర్తిగారు వెలిబుచ్చిన ఈ భావాలు ఆయన మానవతావాద దృక్పథాన్ని చాటి చెప్తున్నాయి.

ఆ రోజుల్లో సాగుతున్న స్వాతంత్ర్యోద్యమానికి వాడుక భాషలో ప్రచారం ఎంత బలం ఇస్తుందో గిడుగు గ్రహించారు. స్వరాజ్య ఉద్యమంతో ప్రజలు ప్రభావితులు కావడానికి కరపత్రాలు మంచి ప్రచార సాధనాలు. వాడుక భాషలో కరపత్రాలు ప్రచురిస్తే ప్రజాసామాన్యాన్ని ఒక మాసం రోజులలో జాతీయోద్యమం గురించి పూర్తిగా విద్యావంతులను చేయవచ్చునని ఉన్నవ లక్ష్మీనారాయణగారికి వివరించారు.[67]

సభ్య సమాజానికి దూరంగా కొండలలో నివసించే సవరజాతులకు రామమూర్తిగారు చేసిన సేవ గణనీయమైనది. విద్యాగంధానికి నోచుకోకుండా రకరకాల మూఢనమ్మకాలతో సవరజాతివారు 20 వ శతాబ్దంలో కూడ బ్రతకటం ఆయనను బాధించింది. వారి పరిస్థితిని మెరుగుపరిచేందుకు, వారు దేశ ప్రజలలో కలిసిపోయేందుకు, ఆ కాలంలో ప్రజలు అనుభవిస్తున్న శాంతి, సౌఖ్యాలను వారికి అందించేందుకు మార్గాలకోసం ఆయన అన్వేషించారు. సమరసంగ సవరలను సంస్కరించడానికి మార్గం వారిని విద్యావంతులను చేయడమేనని గ్రహించారు. ఈ భావనే సవరభాషను గురించిన అధ్యయనానికి దారితీసింది. సవర భాషకు ఒక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యాకరణ గ్రంథాన్ని, సవర - తెలుగు నిఘంటువును, సవరవాచకాలను రచించారు. సవర భాషపైన రామమూర్తిగారు చేసిన పరిశ్రమను గురించి, అదే భాష మీద పరివర్తన వ్యాకరణాన్ని రచించిన స్టాన్‌స్టారోస్టా మాటలు గిడుగువారి వైదుష్యాన్ని, అంతటి పరిశ్రమ చేయడానికి ప్రేరణ నిచ్చిన మానవతావాద దృష్టిని తెలుపుతున్నవి. "Ramamurthy wrote his manual and d ctionaries not just to describe a language but to teach it and not just to teach for personal gain or to satisfy some bureaucratic regulation, but rather because he had a deep feeling for the Savara people, a tremendous sympathy for them because of the injustices and oppression they had suffered and were still suffering, a great respcet for their Culture and for them as human beings and a single - minded determination to do something about improving their lot"[68]

రామమూర్తిగారికి భాష తరువాత అభిమాన విషయం చరిత్ర. సాధారణంగా శాసన పరిశోధకులు శాసనాల ద్వారా లభ్యమైన ఆధారాలతో పాలకుల చరిత్రను తెలుసుకోవడానికి, భాషా పరిణామాన్ని అధ్యయనం చేయడానికి ప్రయత్నిస్తుంటారు. గిడుగు అంతటితో తృప్తిపడకుండా శాసన లభ్యమైన ఆధారాలతో నాటి ప్రజల జీవితాలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించారు. ముఖలింగ శాసనాన్ని గురించి వ్రాసిన వ్యాసంలో కళింగ రాజ్యం గురించి విపులంగా చేసిన చర్చ ఇందుకు తార్కాణం.[69]

గిడుగు రామమూర్తిగారి వ్యక్తిగత జీవితాన్ని పరిశీలిస్తే ఆయన సమకాలిక సంఘ సంస్కరణ భావాలతో ప్రభావితులైనారనిపిస్తుంది. వీరేశలింగం గారి లాగా సంఘ సంస్కరణోద్యమాన్ని నడపకపోవచ్చు. గురజాడలా ప్రజలలో భావ పరివర్తనకు దోహదకారిగా సాహిత్య సృష్టి సాగించకపోవచ్చు. కాని ఆ కాలంలో సాగిన ఉద్యమాలకు, సంస్కరణలకు, సాహిత్యానికి, ప్రేరణ నిచ్చిన హేతువాద, మానవతా వాదాలతో గిడుగు రామమూర్తిగారు ప్రభావితులైనారని చెప్పవచ్చు. అడపా రామకృష్ణారావుగారు [70] అన్నట్లు తమ విశ్వాసాలకు, ఆశయాలకు అనుగుణంగా జీవించి తద్వారా తమ సంఘ సంస్కరణ ప్రియత్వాన్ని ఆచరణలో చూపే వ్యక్తుల కోవలోకి గిడుగు వస్తారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గిడుగు వారిపై వీరేశలింగంగారి ప్రభావం పడినట్లు గిడుగు వెంకట సీతాపతి గారి అభిప్రాయం. పర్లాకిమిడిలోని పఠనమందిరంలో (రీడింగ్ రూమ్) జరిగిన సభలలో వితంతు వివాహాలను సమర్థిస్తూ, స్మృతుల నుండి ప్రమాణాలనిస్తూ గిడుగు వారు ఉపన్యసించే వారనీ, బంకుపల్లి మల్లయ్యశాస్త్రిగారి వితంతు కుమార్తెకు పునర్వివాహం చేసే సమయంలో రామమూర్తిగారు కన్యాదానం చేసారనీ సీతాపతిగారి వ్యాసం వల్ల తెలుస్తున్నది.[71] అంటరానితనం బహుళంగ పాటించబడుతున్న ఆరోజులలో వెనుకబడిన జాతులకి చెందిన సవర జాతిలో కూడ అస్పృశ్యుడుగా పరిగణించబడే పైడి కులస్తుణ్ణి ఇంట్లో ఉంచుకుని అతని ద్వారా సవర భాషను అభ్యసించడం, సవరలతో నేస్తం కట్టడం, సవరల కోసం స్వంత ధనాన్ని వెచ్చించి బడులు పెట్టడం మొదలైనవి ఆయన మానవత్వానికి, కుల నిరసనకు ప్రబల చిహ్నాలు. పంచముల కోసం పెట్టిన పాఠశాలలో పర్యవేక్షణ చేయడానికి బ్రాహ్మణ ఉపాధ్యాయులందరూ నిరాకరించినపుడు, గిడుగువారు మాత్రం సహర్షంగా ఆ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగేదట. మనిషికీ మనిషికీ మధ్య అంటరానితనం నిరర్థకమైన ఆచారమని ఆయన మాటలలో, వ్రాతలలోనే కాక చేతలలోకూడ నిరూపించారు.[70]

హేతుబద్ధం కాని విషయాలను రామమూర్తిగారు అంగీకరించేవారు కాదనటానికి జ్యోతిషశాస్త్రమును ఆయన నమ్మకపోవడమే నిదర్శనం. పర్లాకిమిడి రాజావారి సభలో తన విద్వత్తును ప్రదర్శించడానికి వచ్చి తాను దైవజ్ఞుడనని, త్రికాలవేదినని చెప్పుకున్న జ్యోతిష్కునితో "కేవలం ఖగోళశాస్త్ర పరిజ్ఞానంతో, గణితం సహాయంతో మీరు జాతకచక్ర ఫలితములు చెప్పగలుగుతున్నారే గాని, జాతక చక్రమును చూడగానే చెప్పలేక పోతున్నారు" అని నిలదీసారు. దేవుణ్ణి గురించి అభిప్రాయమడిగితే 'ఏమో' అని మాత్రమే సమాధానమిచ్చే వారని చేకుమళ్ళ కామేశ్వరరావుగారు వ్రాసారు.[72]

గిడుగు వారి వ్యక్తిత్వంలో కనుపించే మరో ఆసక్తికరమైన విషయం ఆయన నిర్భీతి. తనకు నచ్చని విషయాలను గురించి రాజీపడటం, లాభనష్టాలను బేరీజు వేసుకుని లౌక్యంగా బ్రతకడం ఆయనలో కనిపించవు. ఆయన ఆలోచనా విధానం, ఆచరణ ఒకే మార్గాన పయనించాయి. పర్లాకిమిడి రాజావారి పిల్లలకు ట్యూషన్ చెప్పేటప్పుడు ఆనాటి ప్రాంతీయాచారాన్ని అనుసరించి మకర సంక్రాంతికి మనుష

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లకు మరకవేసే పద్ధతిని నిరసించడంలోనూ, విజయనగర సంస్థానంలో ట్యూటరుగ ఉన్నప్పుడు పాఠ్యబోధనా పద్ధతిని గురించి రాణీగారి ఆజ్ఞలను నిరసిస్తూ ఉద్యోగమే మానుకోవటంలోనూ, గిడుగువారు ఆత్మగౌరవాన్ని కాపాడుకొనేందుకు ఎట్టి పరిస్థితులనైనా ఎదుర్కొంటారని విదితమవుతున్నది.

మానవాభ్యుదయ కాంక్ష నుండి పొందిన ఉత్తేజంతోనే గిడుగు అచంచల దీక్షతో తమ పోరాటాలను సాగించగలిగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. గురజాడ - మానవతావాదం

గురజాడ జీవిత వివరాలు :

గురజాడ వేంకట అప్పారావు 1862 సెప్టెంబరు 21వ తేదీన విశాఖపట్టణం జిల్లాలోని రాయవరం గ్రామంలో మాతామహులైన గొడవర్తి కృష్ణయ్యపంతులు గారింట జన్మించారు.[1] తండ్రి వేంకట రామదాసు. తల్లి కౌసల్యమ్మ. వేంకట రామదాసు విజయనగర సంస్థానానికి చెందిన కుమరాం తాణాలో గుమాస్తాగా జీవితం ప్రారంభించారు. కుమరాంలో సరైన వసతులు లేకపోవడం వల్ల దగ్గరలో వున్న గులివిందాడ గ్రామంలో కాపురం పెట్టారు. అప్పారావు బాల్యం గులివిందాడలోనూ, తాతగారి స్వగ్రామమైన రాయవరంలోనూ, తాతగారు ఉద్యోగం చేసిన యలమంచిలి లోనూ గడిచింది.

అప్పారావు అక్షరాభ్యాసం రాయవరంలో తాతగారింట్లో జరిగినా ప్రాథమిక విద్య మాత్రం గులివిందాడలో వెలివల రామమూర్తిగారనే ఒక ప్రయివేటు టీచరు దగ్గర మొదలైంది. ఆ గురువు ఆంధ్ర, ఆంగ్ల, సంస్కృత భాషలలో పండితుడు కావటమే కాక ఉత్తమ అధ్యాపకుడు కూడ కావటంతో అప్పారావు విద్యాభ్యాసానికి చక్కని పునాది పడిందని చెప్పవచ్చు. రెండేళ్ళ తరువాత తండ్రి రామదాసుగారికి చీపురుపల్లి బదిలీ కావడంతో చీపురుపల్లి ప్రాథమిక పాఠశాలలో అప్పారావుగారి విద్య కొనసాగింది. పదేళ్ళ ప్రాయంలో ప్రాథమిక విద్య ముగియటంతో ఉన్నత విద్యాభ్యాసానికి విజయనగరం వెళ్ళారు. 1897 జనవరి 5వ తేదీన ఆయన డైరీలో 'విజయనగరంలో పాతికేండ్లు' అన్న ఆరోపాన్ని బట్టి గురజాడ అప్పారావు 1872 లో విజయనగరం చేరినట్లు ఊహించవచ్చు. 1872 నుండి 1915 వరకు అప్పారావు గడిపింది విజయనగరంలోనే. ఈ 43 సంవత్సరాల కాలంలోనూ విద్యార్థిగా, ఉపాధ్యాయునిగా, హెడ్‌క్లర్కుగా, ఆస్థాన పరిశోధకునిగా, రీవా మహారాణి ఆంతరంగిక కార్యదర్శిగా, రకరకాల వాతావరణాల్లో ప్రపంచాన్ని గురించి, మానవ జీవితాన్ని గురించి ఎన్నో విషయాలు అప్పారావు నిరంతరంగా నేర్చుకుంటూనే వున్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విజయనగరంలో విద్యార్థిగ గడిపిన రోజులలో ఆయనకు, సహాధ్యాయి గిడుగు వెంకట రామమూర్తితో స్నేహం కలిసింది. ఈ స్నేహం వయసుతోపాటు బలపడింది. గిడుగు, గురజాడల మధ్య వున్న స్నేహబంధం అపూర్వమైనదీ, అపురూపమైనదీ కూడా. చరిత్ర అధ్యయనం శాసన పరిశోధన ఇరువురికీ ఆసక్తికరమైన విషయాలే. వ్యావహారిక భాషోద్యమ విజయానికి గిడుగు గురజాడ లిరువురూ కారకులని నిస్సందేహంగా చెప్పవచ్చు.

అప్పారావుగారు 1881లో మెట్రిక్యులేషను పరీక్ష ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయి ఉపకార వేతనం పొందగలిగారు. కాని ఎఫ్. ఎ. పరీక్ష బొటాబొటీ మార్కులతో పాసుకావటం మూలంగా ఉపకార వేతనం నిలిచిపోయింది. ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా బి.ఎ.లో చేరకుండా కొద్దినెలలపాటు హైస్కూలు ఉపాధ్యాయుడిగా పని చేశారు. ఆ తరువాత బి.ఎ.లో చేరి 1886లో ఉత్తీర్ణులయ్యారు. మెట్రిక్యులేషను చదువుతున్నప్పుడే 'కకూ' అనే గేయం ఆంగ్లంలో వ్రాసారు.[2] విజయనగరం నుండి వెలువడే Indian Leisure hour' అనే పత్రికలో 1882లో ప్రచురితమయిన 'కకూ' గేయం గురజాడ మొదటి రచనగా పరిగణింపబడుతున్నది. ఆయన ఎఫ్. ఎ చదువుతున్నప్పుడు ఆంగ్లంలోనే వ్రాసిన 'సారంగధర'[3] పద్యకావ్యం ఆయన సాహిత్య జీవితంలో ఒక మైలురాయి. ఈ రచన ద్వారానే శంభుచంద్ర ముఖర్జీ వంటి మేధావితో పరోక్ష పరిచయం ఏర్పడింది. ఆయన వలన పొందిన ప్రోత్సాహం, ఉత్తేజమే గురజాడ తెలుగు సాహిత్యంలో నూతన పంథాను ఏర్పరచగలిగిన మహాకవిగా లబ్ధప్రతిష్ఠుడు కావడానికి దోహదమయ్యాయి. కకూ, సారంగధర గేయాల మూలంగానే గురజాడ విజయనగర కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖరశాస్త్రి, సంస్థానాధీశుడు ఆనందగజపతిగార్ల అభిమానం చూరగొన్నారు. గురజాడ అధ్యయనం పాఠ్యపుస్తకాలకు మాత్రమే పరిమితమైనది కాదు. సాహిత్యం, చరిత్ర, మతం మొదలైన విషయాలలో ఆయనకున్న అపరిమితమైన ఆసక్తి కారణంగా - బహుముఖంగా సాగిన అధ్యయనం గురజాడను ఆలోచనాశీలియైన వ్యక్తిగా, విలక్షణమైన రచయితగా తీర్చిదిద్దింది.

బి.ఎ. పట్టం పొందిన తరువాత 1886లో గురజాడ విజయనగరం కాలేజీలో ఎనిమిదో అసిస్టెంటుగా చేరారు. నెల జీతం 25 రూపాయలే కావడంతో అసంతృప్తి కలిగి కాలేజీ నుండి లీవ్ తీసుకుని కలెక్టరాఫీసులో హెడ్‌క్లర్క్‌గా చేరారు. చైతన్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వంతమైన ఆయన ప్రవృత్తికి ఆ వృత్తి సరిపడలేదు. స్కూళ్ళ ఇన్స్పెక్టర్ నాగోజీరావు, ప్రిన్సిపాల్ చంద్రశేఖరశాస్త్రి గారల ప్రోద్బలంతో ఆనందగజపతి ఆహ్వానించగా తిరిగి 1887లో విజయనగరం కాలేజీలో 4వ లెక్చరర్‌గ చేరారు. అనారోగ్యరీత్యా డాక్టర్ బ్రౌనింగ్ సలహా మేరకు అధ్యాపక వృత్తిని వదలి 1896లో ఆనందగజపతి సంస్థానంలో శాసన పరిశోధకునిగ చేరారు. ఆనందగజపతి మరణానంతరం 1898 జూన్ నుండి 1912 వరకు రీవారాణి ఆంతరంగిక కార్యదర్శిగ పనిచేశారు. 1912లో రీవారాణి చనిపోయాక రెండు నెలలు మాత్రం సంస్థాన వ్యవహారాలుచూసి 1913 ఫిబ్రవరిలో ఉద్యోగ విరమణ చేశారు. తత్ఫలితంగా చాలా కాలంగా ఎదురుచూస్తున్న విశ్రాంతి లభించటంతో సాహిత్యకృషి, చరిత్ర రచన సాగిద్దామని ఎంతగానో అభిలషించారు. ఆరోగ్యం తృప్తికరంగా లేకపోవడంతో ఆయన కోరిక నెరవేరలేదు. జీవితంలో మరణాన్ని కూడ ఒక ఘటనగ మాత్రమే భావించిన ఆ మనిషి చిరునవ్వు నవ్వుతూ 1915 నవంబరు 30వ తేదీన ఈప్రపంచం నుండి నిష్క్రమించారు.[4]

53 సంవత్సరాల జీవిత కాలంలో అంతంతమాత్రపు ఆరోగ్యంతో గురజాడ సాధించిన ఘనకార్యాలు ఆయన సంకల్పబలానికి ప్రతీకలు. అనారోగ్యంతో బాధపడుతూ, సంస్థాన వ్యవహారాలతో, లావాదేవీలతో తలమునకలవుతూ వీలుచిక్కినపుడు అడపాదడపా వ్రాసిన రచనలు తెలుగు సాహిత్యానికి ఆధునికతను చేకూర్చి నూతన పథ నిర్దేశాలు కావడం గమనించదగిన అంశం. కథానికా రచనలో, నాటక రచనలో, గేయ రచనలో, వాడుకభాషా ప్రయోగంలో గురజాడ తరువాతి తరాలకు మార్గదర్శకులయ్యారు. ఆయన రూపొందించుకున్న సాహిత్య ప్రణాళికను పరిశీలిస్తే జీవితం అయనకు మరికొంత కాలాన్ని ఇచ్చి ఉన్నట్లయితే చరిత్ర రచనలో, వ్యాకరణ రచనలో కూడా ఆయన పథనిర్దేశకులు కాగలిగి ఉండేవారనిపిస్తుంది.

★ గురజాడ జీవిత వివరాలు వ్రాయడానికి 1). గురజాడ. మాటా - మంతీ అవీ : యివీ. విశాలాంధ్ర ప్రచురణ. విజయవాడ. 1958. 2) కె.వి. రమణారెడ్డి. మహోదయం విశాలాంధ్ర. విజయవాడ. 1969. 3) సెట్టి ఈశ్వరరావు. మహాకవి - మహాపురుషుడు గురజాడ అప్పారావు ప్రజాశక్తి కార్యాలయం. విజయవాడ. 1945; సంప్రదించబడినవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గురజాడపై వివిధ ప్రభావాలు

చంద్రశేఖరశాస్త్రిగారి ప్రభావం :

అప్పారావును విద్యార్థి దశలో ప్రభావితం చేసిన వ్యక్తి విజయనగర కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖరశాస్త్రి. విద్యాబోధనను ఒక తపస్సులా నిర్వహించిన ఆ విద్యాధికుని మనస్సు నవనీతం లాంటిది. ఎంతోమంది తెలివైన, పేద విద్యార్థులకు పితృసమానుడైనాడు. ఔదార్యం, విద్వత్తు, నీతి రూపుకట్టిన ఆ గురువు అప్పారావుగారికి మొట్టమొదటి ఆదర్శపురుషుడు. 'కహా' గేయరచనతోనూ, మెట్రిక్యులేషన్ పరీక్షలో అత్యున్నతశ్రేణి పొందడంతోనూ, శాస్త్రిగారి దృష్టిలో పడిన అప్పారావు ఆయన కుటుంబ సభ్యులలో ఒకరయ్యారు. ఆ తరువాత అప్పారావుగారి జీవితంలోని ప్రతి సంఘటనలోనూ చంద్రశేఖరశాస్త్రిగారి హస్తం ఉన్నది. అవసరమైనప్పుడల్లా ఆ చేయూత అప్పారావుకు అందింది.

అప్పారావును ఆనందగజపతికి పరిచయం చేసింది చంద్రశేఖర శాస్త్రిగారే. బి.ఎ. పూర్తికాగానే విజయనగరం కళాశాలలోనే ఉద్యోగం రావడానికీ, అప్పారావుకు ఎల్లాప్రగడ సన్యాసిరాజుగారి అమ్మాయితో వివాహం జరగడానికి కూడా కారకులు చంద్రశేఖరశాస్త్రిగారే. చదువు పేరిట తల్లిదండ్రులకు దూరంగా ఉన్న అప్పారావుకు ఆ గురువే తల్లీ, తండ్రీ అయ్యారు. శాస్త్రిగారి వ్యక్తిత్వం అప్పారావును ఎంతగానో ప్రభావితం చేసి ఉండాలి. ఆయనను మించిన వ్యక్తి లేరని, ఉండరని అప్పట్లో గురజాడ ఉద్దేశం. అందువల్లనే చంద్రశేఖరశాస్త్రిగారు బ్రతికి ఉన్న రోజుల్లో ఆనందగజపతి మహారాజును దర్శించాలన్న కోరిక అప్పారావుకు కలిగేది కాదు. ప్రిన్సిపాలుగారితో సరిపోల్చిచూస్తే మహారాజువారు ఏమంత గొప్పవారు కారనుకునేవారు.[5]

చంద్రశేఖరశాస్త్రి కలిగించిన విద్యాతృష్ణ అప్పారావులో జీవిత పర్యంతమూ ఉండిపోయింది. అప్పారావు కనిపించిన ప్రతి పుస్తకమూ చదివేవారు. ఆయనకు విస్తృతమైన గ్రంథపరిచయం కలగడానికి పరోక్షంగా శాస్త్రిగారి ప్రోత్సాహం కొంతవరకు కారణమనవచ్చు. ఆంగ్ల విద్యాభ్యాసం వల్ల జాతిలో క్రొత్త జవజీవాలు ఉద్భవిస్తాయని నమ్మి కృషిచేసిన వ్యక్తి చంద్రశేఖరశాస్త్రి. గురజాడలోనూ ఆ నమ్మిక ఉన్నది. ఆ పునరుజ్జీవనం కోసం ఎదురుచూశారు గురజాడ. దానికై

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరిశ్రమ చేశారు. విద్యాబోధన గురించి, విద్యాప్రయోజనాలను గురించి నిర్దుష్టమైన అభిప్రాయాలు గురజాడలో ఏర్పడటానికి చంద్రశేఖరశాస్త్రిగారి ప్రభావం ఉండి ఉండాలి.

శంభుచంద్ర ముఖర్జీ ప్రభావం :

శంభుచంద్రముఖర్జీ (1839-94) ప్రఖ్యాత రచయిత. సాహితీ విమర్శకుడు. పండితుడు. మహామేధావి. ఆంగ్ల భాషపై ఆయనకు గల అధికారం ఎన్నదగినది. 1872లో స్వంతంగ ఆంగ్ల భాషలో 'ముఖర్జీ మాగజైన్' అనే పత్రికను ప్రారంభించారు. 1882లో ఆంగ్ల భాషలోనే ప్రారంభించిన 'రీస్ అండ్ రయ్యత్' అనే వార పత్రికలో 'ముఖర్జీ మాగజైన్'ను సంలీనం చేశారు.[6] 'రీస్ అండ్ రయ్యత్' ఆ రోజుల్లో విద్యావేత్తలందరూ శ్రద్ధాసక్తులతో పఠించే సాహిత్య రాజకీయ పత్రిక.

విజయనగరం నుండి వెలువడే 'ఇండియన్ లీజర్ అవర్' పత్రికా సంపాదకుడు గుండుకుర్తి వేంకటరమణయ్య తమ పత్రికలో ప్రచురితమయిన గురజాడ ఆంగ్ల పద్యకావ్యం 'సారంగధర'ను పునర్ముద్రణ కోసం ముఖర్జీకి పంపటం జరిగింది. 'సారంగధర'ద్వారా గురజాడలోని సృజనాత్మకశక్తిని ముఖర్జీ గుర్తించారు. 'సారంగధర నిజంగా చెప్పుకోతగ్గ కల్పన. కవికి ఎంతో భవిష్యత్తు ఉందని అది ఋజువు చేస్తున్నది. సారంగధరను మా పత్రికలో ప్రచురించబోతున్నాము', అని వేంకటరమణయ్యగారికి లేఖ వ్రాసారు.[7] అపరిచితుడైన ఆ యువకవి పట్ల అభిమానాన్ని వ్యక్తంచేస్తూ, ఉత్సాహపరుస్తూ అభినందన లేఖ వ్రాసారు. ఆ లేఖ గురజాడ సాహిత్య జీవితంలో ముఖ్యమైన మలుపుకు కారణం అని ఊహించవచ్చు.

యువకవీ, విద్యార్థీ అయిన అప్పారావుకి ఆ ప్రాయంలో అందవలసిన ఉత్తేజం ముఖర్జీనుండే అందింది. ముఖర్జీ నిర్దేశించిన మార్గమే అప్పారావుకు ఆదర్శమైంది. గురజాడ రచనల కాలాలను పరిశీలిస్తే అప్పుకొకటి, అప్పుకొకటి రచించబడినట్లు తెలుస్తుంది. ఆయన రచనా వ్యాసంగం కుంటుపడుతూ సాగడానికి అప్పారావుగారి బహుముఖమైన ఆసక్తులు, వ్యక్తిగత పరిస్థితుల దృష్ట్యా ఆయన ఎన్నుకున్న జీవన విధానం కారణాలని చెప్పవచ్చు. నిర్విరామంగా సాగిన ఆ జీవన వేగంలో కూడ సాహిత్య రచన తన ముఖ్య కర్తవ్యమని గుర్తుచేసుకుంటూ, తనను తాను వెన్ను తట్టుకుంటూనే గడిపారు గురజాడ. ముఖర్జీ సలహా ననుసరించి రచనా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పద్ధతి గురించీ, రచనా ప్రయోజనాలను గురించీ నిరంతరం ఆలోచిస్తూ, తన అవగాహనను పెంచుకుంటూ తనకో ప్రత్యేకమైన శైలిని ఏర్పరచుకోగలిగారు.

ముఖర్జీ గురజాడకు వ్రాసిన లేఖలోని విషయాలను గమనిస్తే గురజాడపైన ముఖర్జీ ప్రభావం విదితమవుతుంది. "చదువు. ఆలోచించు. కవిత్వం మాత్రమే కాదు. అన్నిరకాల పుస్తకాలూ చదువు. అన్నిటికీ మించి గమనించు. గమనించు, మనిషినీ, ప్రకృతినీ, మనిషి పనులనూ, ప్రకృతి పనులనూ. అవకాశం దొరికితే దేశం తిరుగు. లేదా నీ దగ్గర పరిసరాల్లోనే తిరుగు. మారుమూల పల్లెల్లోకీ, అడవుల్లోకీ, కొండల్లోకీ వెళ్ళు. సముద్ర తీరానికి వెళ్ళు. సూర్యుణ్ణీ, చంద్రుణ్ణీ గమనించు. మబ్బుల్నీ, తుఫానుల్నీ గమనించు; సూర్యకిరణాల్నీ, మంచు బిందువుల్నీ గమనించు; ఆకాశంలోని నక్షత్రాలను గమనించు; పురాతన సముద్రంలోని అలల్ని గమనించు; జలపాతాల్నీ, సెలయేళ్ళనూ గమనించు. దివ్యమానవాకారంలోని అందమైనదాన్నీ, అందహీనమైనదాన్నీ గుర్తించడం మర్చిపోవద్దు. చివరి విషయం, హృదయ స్పందనల్ని గమనించు - నీవీ, ఇతరులవీ. వాటి బలాబలాలు తూకం వెయ్యి. ఈ విషయం మీద ఇతరులేం చెప్పిందీ జ్ఞాపకం పెట్టుకో"[8]

గురజాడ వ్రాసిన 'ప్రకృతి అనే పుస్తకం'[9] అన్న రచనలోని అంశాలను గమనిస్తే ఆయన ముఖర్జీ లేఖలోని సూచనలను తు.చ. తప్పకుండా పాటించారనిపిస్తుంది. కనిపించిన ప్రతిదృశ్యాన్నీ, తారసిల్లిన ప్రతిమనిషినీ పరిశీలించడం, అంచనా వెయ్యడం గురజాడకు ఒక అలవాటుగా పరిణమించింది. ప్రకృతినీ, మనిషినీ ఎంతో సునిశితంగా పరిశీలించడం వల్లనే గురజాడ రచనలలోని పాత్రలు అంతటి సజీవత్వాన్నీ, చైతన్యాన్నీ నింపుకున్నాయి. విభిన్న మానవ ప్రవృత్తుల పరిశీలన, మంచిచెడ్డల తూనిక, గురజాడలో సహనాన్నీ, సాటి మనిషిపట్ల సహానుభూతినీ పెంచాయి. ఆయనను మహాకవిగా, ఉత్తమ నాటకకర్తగా తీర్చిదిద్దాయి. శంభుచంద్ర ముఖర్జీ గురజాడకు సాహిత్యగురువు అని నిస్సంశయంగా చెప్పవచ్చు.

ఆనందగజపతి ప్రభావం :

విజయనగరం మహారాజా ఆనందగజపతి (1848-97) ప్రభావం గురజాడపై గణనీయమైనది. 1895 లో డా॥ బ్రౌనింగు సలహా మేరకు కళాశాలలో అధ్యాపక వృత్తిని గురజాడ వదలవలసి వచ్చింది. ఆనంద గజపతి ఆయనకు సంస్థానంలో శాసన పరిశోధకునిగా ఉద్యోగమిచ్చారు. తండ్రి ద్వారా బాల్యం నుండీ పరోక్ష

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంబంధముండిన సంస్థానంతో ప్రత్యక్ష అనుబంధ మేర్పడింది. అప్పటికే ఆనంద గజపతి సుహృద్భావాలను, ఔదార్యాలను, ప్రోత్సాహాలను గురజాడ అందుకుని ఉన్నారు. శాసన పరిశోధకునిగా క్రొత్త బాధ్యతను సహర్షంగ స్వీకరించారు. ప్రజ్ఞావంతుడు, సహనశీలి అయిన ఆనంద గజపతి సంస్థానంలో స్వేచ్ఛావాతావరణం ఉండేది కనుకనే గురజాడ ఆయన దగ్గర పనిచేయగలిగారు. 'ఆనంద గజపతి - దర్బారు వింతలు' అన్న శీర్షిక క్రింద గురజాడ వ్రాసుకున్న అంశాలు అందుకు సాక్ష్యమిస్తాయి. "తమవద్ద పనిచేసే వారికి పూర్తి స్వేచ్ఛను ఇస్తారు."[10] "తమ చెంత నున్న వారికి తాము మహారాజులమనే భావం తమ మాటలలో కానీ చేష్టలలో కానీ కలగనీయరు."[11] "అన్నిటిని మించిన గుణము ఆయన మంచితనం. ఆయన సరళ స్వభావులు. కాఠిన్యమెరుగరు. ఆర్ద్ర హృదయులు. సచ్ఛీలవంతులు. జ్ఞాని. అందువల్ల ఆయన చెంత ఉన్నప్పుడు ఎవరికైనా తాము అల్పజ్ఞులమనే భావం కలుగుతుంది. ఆయన పట్ల పూజ్యభావముదయిస్తుంది."[12] ఆనంద గజపతి వ్యక్తిత్వాన్ని గురజాడ అభిమానించారు. బహుముఖ ప్రజ్ఞావంతుడు, స్థితప్రజ్ఞుడు అయిన ఆనంద గజపతి సల్లాపాలు గురజాడ పాలిట ఉపదేశాలే అయ్యాయి. శంభుచంద్ర ముఖర్జీ సాహిత్య గురువుకాగా, ఆనందగజపతి జీవిత గురువు అయ్యారు.

ఆనందగజపతి మాటలను ఉపదేశాలుగా భావించినా, ఆయనపట్ల గౌరవ మర్యాదలు ప్రదర్శించినా వ్యక్తిగా ఆనందగజపతిని అంచనా వెయ్యడంలో గురజాడ ఎలాంటి పక్షపాత వైఖరినీ ప్రదర్శించలేదు. ఏ స్థాయిలోనూ తన వ్యక్తిత్వాన్ని గురజాడ పోగొట్టుకోలేదు. ఆనంద గజపతి మహారాజు కావడం, గురజాడ ఆయన దగ్గర ఉద్యోగి కావడం కేవలం యాదృచ్ఛికం. వారిరువురి మధ్య అల్లుకున్న అనుబంధానికి కారణం వారి అభిరుచులలో, ఆలోచనలలో ఉన్న సాదృశ్యమే. తత్త్వం పట్లా, సాహిత్యంపట్లా, అన్నిటికన్నా జీవితంపట్లా ప్రేమ, అవగాహన ఉన్న వ్యక్తులు వారిరువురూ. రాజు పరిధి మరింత విశాలం కావడంతో ఆయన ద్వారా గురజాడ విశ్వదర్శనం చేసారు. రకరకాల మనుషుల మనస్తత్వాలు, విద్యలు, మతాలు, వివిధ దేశాల ఆచార వ్యవహారాలూ అన్నీ గురజాడ దృక్పథాన్ని విశాలం చేసాయి. కాగా గురజాడకు శృంఖలాలు లేవు. పరిధులు లేవు. ఆయన మానసికంగా ఉన్నత శిఖరాల నధిరోహించగలిగారు. మానవ జీవితాన్ని, విశ్వ చరిత్రను పరిశీలించి పరిణామ శీలతను గ్రహించిన అప్పారావు తాను యుగసంధిలో ఉన్నానని గుర్తించారు. రాబో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తున్న యుగాన్ని గురించి ఊహాచిత్రం ఆ భావుకుడికి స్పష్టంగా రూపుకట్టి వుండాలి. అందువల్లనే సాహితీపరుడిగా నవయుగావిర్భావానికి చేయూత నివ్వడానికి తన మాతృభాషలో ఆయన చేసిన ప్రయత్నం నూత్న సాహితీసృష్టి అయింది. ఆయనకు యుగప్రైతాళికత్వాన్ని సంపాదించి పెట్టింది.

కన్యాశుల్క నాటక రచనకు ప్రేరణను, స్ఫూర్తిని, ఆనంద గజపతి నుండే గురజాడ పొందారు ఆ నాటకంలో అజరామరమైన ఆసక్తిని కలిగించే మానవత్వపు వెలుగుల వెనుక కూడ ఆనంద గజపతి ప్రభావం ఉందనే చెప్పవచ్చు. సంఘంలోని కుటిలత్వాన్ని, లోభాన్ని, నైచ్యాన్ని ప్రదర్శించే పాత్రలపట్ల నాటకకర్త ప్రదర్శించిన సహానుభూతి ఎన్నదగినది. చెడ్డతనాన్ని గుర్తించి, చెడుకు ప్రోద్బలాలైన కారణాలను, పరిస్థితులను విశ్లేషించి ఆ పాత్రలను గురించి అవగాహన చేసుకునే వీలును కలిగించారే తప్ప, అసహ్యమూ, విముఖత్వమూ కలిగే అవకాశం ఇవ్వలేదు. నాటకకర్త పాత్రలను దర్శించి ప్రదర్శించిన తీరులోని గొప్పతనం ఇది. "ఒకరిని మనం కించపరచకూడదు. మనిషిని అల్పుడిగా చూడకూడదు. మనిషన్నవాడు ఒకరివల్ల భంగపాటు చెందడానికి పుట్టలేదు. అందరిలోనూ అంతో ఇంతో మంచి వుంటుంది. ఆ మంచిని ఇతరులు చూడకపోయినంత మాత్రాన వారి మంచికేమీ లోపము రాదు. ఒకరి యోగ్యతా యోగ్యతలు ఎట్టివో నిర్ధారించడం కష్టం. అపుడు మనం పొరబడినా పొరబడవచ్చును. ఇష్టమైతే ఒకరి చెలిమి చేయవచ్చును. కష్టమైతే మానవచ్చును. అంతే కాని వ్యక్తులను హీనముగా చూడకూడదు"[13] అన్న ఆనందగజపతి మాటలను దృష్టిలో ఉంచుకుని పరిశీలిస్తే ఆ మాటలకు గురజాడ ఇచ్చిన వ్యాఖ్యానం 'కన్యాశుల్కం' అనిపించకమానదు.

సంస్థానంలో చాలామంది వేశ్యలు ఉన్నా వారందరూ అతిథుల కొరకేనని గురజాడ అభిప్రాయపడ్డారు. "ధర్మపత్నితో తప్ప ఇతరులతో కామవ్యాపారంఎప్పుడో వదిలాననీ"[14] ఆనందగజపతి స్వయంగా చెప్పడంతో, యౌవనంలో ఎప్పుడైనా వేశ్యా సంపర్కమున్నా పరిణతి చెందిన తరువాత ఆనందగజపతి సరిదిద్దుకుని ఉండవచ్చునని గురజాడ భావించారనిపిస్తుంది. ప్రతివ్యక్తీ జీవితంలో రకరకాల అనుభవాలతో ఆత్మవిశ్లేషణ చేసుకుంటూ తనను తాను సంస్కరించుకుంటూ ముందుకు సాగాలని గురజాడ ఉద్దేశం. లోపరహితుడైన మనిషి వుండడనీ, సరిదిద్దుకునే ప్రయత్నం, సాధన మనిషిని ఉన్నతుడిగా మార్చగలవనీ ఆయన విశ్వాసం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆనందగజపతి మాటలను విశ్వసించి ఆయన గురించి ఒక గొప్ప ఊహాచిత్రాన్ని తన మనసులో చిత్రించుకున్నారు. అది నిజం కాదని రామస్వామిని* రాజా చేర దీయడంతో తేలిపోయింది. తన ఊహాచిత్రం చెదిరిపోయినందుకు గురజాడ చాలా బాధపడ్డారు. "ఆమెను (రామస్వామిని) ఆనందగజపతి చేరదీసారన్న కబురు విని నేను చాలా విచారించాను. ఇంతవరకు ఆయన జీవితంలో ఇటువంటి సంఘటన జరగ లేదనుకుంటాను. ఇదివరకటి జీవితం నా కంతగా తెలియదు. ఏమైనా ఈ సంఘటన నాకు అమిత విస్మయాన్ని కలిగించింది. మిక్కిలి పరితపించాను."[15] రామస్వామితో ఆనందగజపతి సంబంధాన్ని గురజాడ ఎప్పటికీ సమర్థించలేకపోయారు. ఆనంద గజపతి తాను ప్రేమించే వ్యక్తికావడం, ఆ వ్యక్తి తనకు పోషకుడూ, మహారాజూ కావడం కూడ ఆ సంఘటనని గురజాడ నిరసించకుండా చేయలేకపోయింది. అయితే ఆయన ఆ సంఘటనని, వ్యక్తి బలహీనతలను నిరసించారే తప్ప వ్యక్తిపట్ల ఏహ్య భావాన్ని ఏర్పరచుకోలేదు.

గురజాడలోని ఈ సహనభావం ఆయన రచనలన్నిటా ప్రతిఫలిస్తున్నది. రామస్వామి బాధ్యతను స్వీకరించటంలో, ఆమెను అర్థం చేసుకోవడంలో కూడ ఈ సహనమే తోడ్పడింది. సహానుభూతితో ఆయన ఆమెలోని మంచిని, చెడును అర్థం చేసుకున్నారు. ఆమె అనుభూతులను అవగాహన చేసుకోగలిగారు. ఆమె సుఖ పడాలని ఆకాంక్షించారు. "ఆ పిల్లను ఎందుకు నిందించవలెనో నాకు అర్థం కావడం లేదు. అది ఆమె వృత్తి. ఆమె మనస్సు అన్న కిటికీ నుంచి మహారాజా వారిని నేను చూడగలిగాను. ఆయన వ్యక్తిత్వములో అవ్యక్తము కాని అనేక విషయాలను నేను పోల్చుకోగలిగాను. అలా పోల్చుకుంటూనే ఆయన్ని కొన్నిపట్ల గర్హించాను....లేదు. నేనొక వ్యక్తిని గర్హించడమన్నది ఉండదు. అది అసాధ్యం. ఎవరినీ నేను గర్హించ లేదు. కాని ఆమె ఇంకొక చోట సుఖంగా వుండాలని కోరాను. ఇంకొకచోట కాక పోతే ఇక్కడే ఆయన చెంతనైనా సుఖంగా ఉండాలి. ఆమె తన జీవితాన్ని తన చేతులారా భగ్నం చేసుకోకూడదు. ఆమె మాత్రమే కాదు. ఎవరైనా ఇంతే. అందరి జీవితమూ సుఖప్రదము కావాలి. ఇది ముఖ్యం."[15] ఈ మాటలు సాటి మనుషులందరి పట్ల గురజాడకున్న శ్రద్ధను వ్యక్తం చేస్తున్నవి.

---

* ఆనందగజపతి చేరదీసిన ఒక వేశ్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పునరుజ్జీవనయుగపు ప్రభావం

పునరుజ్జీవన యుగ ప్రభావం కనిపించే కొద్దిమంది భారతీయులలో గురజాడ ఒకరని నార్ల భావించారు. పునరుజ్జీవన మానవ లక్షణాలుగ విల్ దురాంట్ వివరణను నార్ల క్రింది విధంగా ఉటంకించారు. "ఇలాంటి వ్యక్తికున్న గుణాలు రెండు కేంద్ర బిందువులను ఆశ్రయించుకుని ఉన్నాయి. బౌద్ధిక సాహసమూ, నైతిక సాహసమూ కలిగియున్న మనసూ; నిశితమూ, జాగరూకమూ, సర్వతోముఖ ప్రజ్ఞాన్వితమూ అయిన మనసూ; ప్రతి భావనకీ చలించేదీ, సౌందర్యానికి స్పందించేదీ, కీర్తి కాంక్ష ఉండేదీ అయిన మనసూ - ఆ తత్త్వ పర్యవసానాలను లెక్కచేయని వ్యక్తివాదమున్న మనస్సు; తన నిద్రాణ శక్తులన్నిటినీ అభివృద్ధి చేసుకోవడానికి పూనుకున్న మనస్సు, సగర్వమైన తత్త్వం కలిగి క్రైస్తవ నమ్రతను అసహ్యించుకునేది, బలహీనతనూ, పిరికితనాన్నీ ఏవగించుకునేదీ, ఆనవాయితీలనూ, నీతులనూ, నిషేధాలనూ, పీఠాధిపతులనూ నిరాకరించేదీ."[16] విల్ దురాంట్ వివరణని 'క్రైస్తవ నమ్రత' అనే పదానికి మారుగ 'హిందూ వేదాంతం' అనే మాటను ఉపయోగిస్తే ఇక ఏ మార్పూ లేకుండా ఆ భాగం గురజాడకు సంపూర్ణంగ, సముచితంగ, వర్తిస్తుందని నార్ల అభిప్రాయపడ్డారు.[16] కాని 'క్రైస్తవ నమ్రతకు' బదులు 'మతము' అనే మాట నుపయోగిస్తే గురజాడ దృక్పథానికి పై వివరణ పూర్తిగ అన్వయిస్తుంది.

పాశ్చాత్య దేశాలలో వచ్చిన రినైజాన్స్, రినైజాన్సు ప్రభావంతో ఆంగ్ల సాహిత్య ధోరణిలో వచ్చిన మార్పులు గురజాడకు సుపరిచితాలు. 'విద్యా పునరుజ్జీవనం' గురించి 'వర్డ్స్‌వర్త్' గురించి గురజాడ వ్రాసిన వ్యాసాలూ, బంకించంద్రుని నవలలను ఆయన విమర్శిస్తున్న తరుణంలో ఆంగ్ల నవలలను గురించి వెలిబుచ్చిన అభిప్రాయాలూ ఇందుకు తార్కాణాలు. ఆంగ్ల సాహిత్య పఠనంతో తెలుగు సాహిత్య చరిత్రలో పునరుజ్జీవన యుగం తలెత్తుతుందని గురజాడ ఆశించారు.[17] అలాంటి పరిణామం కలుగక పోవడానికి కారణాలను అన్వేషించారు. ఈ వివేచన గురజాడకున్న విస్తృతమైన సాహిత్య పరిచయాన్ని తెలుపుతోంది. సంఘానికీ, సాహిత్యానికీ ఉండవలసిన సన్నిహిత సంబంధం గురజాడకు తెలుసును. మనిషి ఆలోచనను, సాహిత్యాన్ని కూడ బంధించిన కాలం చెల్లిన సాంప్రదాయాలను ఛేదించుకుని క్రొత్త యుగానికి ఆహ్వాన గీతికలు పలికారు. వర్డ్స్‌వర్త్ గ్రహించిన కవితావస్తువులోని నవ్యతను, సవ్యతను, రచనా విధానంలోని సార్వజనీనతను అభి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నందించారు.[18] రాబర్ట్స్ బర్న్స్ మనిషి కిచ్చిన ప్రాధాన్యతను గుర్తించారు.[18] రవీంద్రుడు బెంగాలీ భాషా సాహిత్యాలలో సాధించిన విప్లవాన్ని కీర్తించారు.[19] షెల్లీ ప్రేమతత్త్వాన్ని ప్రశంసించారు. షేక్స్పియరునూ, ఇబ్సెన్‌నూ, షానూ క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. ఆయనకు పరిచయమైన సాహిత్యం, సంఘం, మతం, తత్త్వం అన్నీ ఆయన తనదైన దృక్పథాన్ని మలచుకోవడంలో తోడ్పడ్డాయి. అయితే ఆయన వేటినీ గ్రుడ్డిగ అనుకరించలేదు. పాశ్చాత్యమైనదంతా గొప్పదని కానీ, క్రొత్త భావనలన్నీ ఆహ్వానించ దగినవని కానీ, ప్రాచ్య భావనలు, పాత ఆలోచనలు నిరసించ దగినవని కానీ ఆయన భావించలేదు. క్రొత్త పాతల మేలు కలయిక ఆయన రచనలలోనూ, తాత్త్విక దృక్పథంలోనూ కూడ కనిపిస్తుంది.

ఆనందగజపతి ఆస్థానంలోని సంస్కారవంతమైన వాతావరణం లభ్యం కావడం గురజాడ భాగ్య విశేషం. వివిధ సాహిత్యాలతో పరిచయం, విభిన్న తాత్త్విక దృక్పథాల అవగాహన, ఆయన దృక్పథాన్ని మెరుగుపెట్టి ఉండవచ్చు. గురజాడ వ్యక్తిత్వంపై అనేకానేక ప్రభావాలు ఉన్నాయి. అయితే గురజాడ వివిధ దృక్కోణాలను విలీనం చేసుకుని తనదైన వ్యక్తిత్వాన్ని రూపొందించుకున్నారు. ఆ గురజాడే ఆయన రచనలలో పాఠకులకు కనిపిస్తారు.

గురజాడ - మానవతావాదం

చైతన్యం కోల్పోయి మడుగునీటి విధంగా తయారైన తన కాలంనాటి సమాజం మారాలని గురజాడ ఆశించారు. మనిషి తనను తాను సంస్కరించుకుంటూ సాటి మనిషికి చేయూత నిస్తూ మనగలగాలి. మానవునిలో హేతు, జ్ఞానాలు తలెత్తినపుడే అది సాధ్యమవుతుందని నమ్మారు. మనిషిలో ఆలోచనను రేకెత్తించి మార్పును సాధించడమే లక్ష్యంగా రచనలు చేశారు.

సమాజ శ్రేయస్సు లక్ష్యం కావడం వల్ల సమకాలికులైన కందుకూరి వీరేశలింగం, రఘుపతి వెంకటరత్నంనాయుడు, కొమర్రాజు లక్ష్మణరావు, గిడుగు రామమూర్తిగార్ల వలెనే గురజాడ కూడ ఏటి కెదురీదవలసి వచ్చింది. ఈ సంస్కర్తలందరూ కాంక్షించింది మానవాభ్యుదయాన్నే. అయితే వారి వారి వ్యక్తిగత అభిరుచులలోనూ, అవగాహనలోనూ ఉన్న వైవిధ్యమే వారు వివిధ రంగాలను ఎన్ను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కునేందుకు కారణమైంది. గురజాడకున్న మానవతా దృష్టి, సహానుభూతి, ఆర్ద్రతల కారణంగా, మానవుని బలహీనతల పట్ల ఆయన సహనం ప్రదర్శించారు; హాస్యం చేశారే తప్ప నిందించలేదు. దీనితో ఆయన రచనలు విమర్శలకు గురి అయ్యాయి. విజయనగర సంస్థానంతో ఆయనకున్న అనుబంధమూ, నిర్వహించిన పదవులూ ఆధారంగా, ఆయన సామ్రాజ్యవాదాన్నీ, కులీనతనూ సమర్థించారని కొందరు భావించటం జరిగింది. సంఘ సంస్కర్తలను, సంస్కరణలను అవహేళన చేశారు కనుక ఆయన సంఘ సంస్కరణ వ్యతిరేకి అనే విమర్శ కూడ ఉన్నది. కాని ఆ విమర్శలు నిర్హేతుకాలు, అసమంజసాలు. గురజాడ ఆశించింది మౌలికమైన, సమూలమైన మార్పును. తాత్కాలిక ప్రయోజనాలను సాధించే పాక్షిక సంస్కరణలతో ఆయన తృప్తిపడలేక పోయారు. మనిషి ఆలోచనాశీలిగ, మానవత్వం నింపుకున్న మనిషిగ, బాధ్యతాయుతుడైన వ్యక్తిగ ప్రవర్తించగలిగినప్పుడే సమాజం చైతన్యవంతమవుతుంది. అప్పుడే వ్యక్తి సౌఖ్యానికీ, శాంతికీ విలువనిచ్చే స్థాయికి సమాజం ఎదుగుతుంది. ఈ అవగాహనతోనే గురజాడ దైవానికన్నా, మతాలకన్నా, సామాజిక నియమాలకన్నా 'మనిషి'లో మార్పుకు ప్రాధాన్యం ఇచ్చారు.

మనిషిని మనిషిగా నిలబెట్టగలిగేదీ, పునీతుణ్ని చేయగలిగేదీ 'ప్రేమ' అని గురజాడ ఉద్దేశం. మానవుల మధ్య ప్రేమ అంతస్సూత్రం కావాలనీ, కాగలదనీ, అప్పుడే భేదాలన్నీ సమసిపోయి వసుధైక కుటుంబ భావన చోటు చేసుకుంటుందనీ అభిప్రాయపడ్డారు. "ప్రేమ, మానవ జాతికి స్వేచ్ఛను ప్రసాదిస్తుంది. దోషములు ప్రేమారాధన వల్ల క్షాళితమౌతవి - ప్రేమ అనే ధర్మమునకు కట్టుబడిన సమాజము మాత్రమే ఆనందమును ప్రసాదించగలదు."[20] ప్రేమ అన్న పదానికి వాడుకలో ఉన్న అర్థం గురజాడ చెప్పిన 'ప్రేమ భావన'కు సరిపడదు. 'మాటా మంతీ'లో ప్రేమంటే ఏమిటో గురజాడ వాచ్యం చేశారు. "ప్రేమ, హృదయమున పుష్పించిన ఒక కోమల పుష్పం. అది, అజ్ఞానమనే అంధకారాన్ని పోగొట్టి, ఆత్మను తేజోవంతము చేస్తుంది. ఇది ఉన్మాదావస్థను తెచ్చిపెట్టే మోహము మటుకు కాదు."[21]

మత ప్రాతిపదిక మీద మనుషుల్ని ఏకం చెయ్యడానికి శతాబ్దాలుగ విఫల ప్రయత్నాలు జరిగాయి. మతాలు ప్రజలను విడదీస్తాయే తప్ప ఏకం చేయగలిగేవి కావని గురజాడ ప్రగాఢ అభిప్రాయం. బుద్ధుడు, క్రీస్తు, మహమ్మదు మొదలుగా గల ప్రపంచ ప్రవక్తలందరూ తమ కాలాల కనుగుణంగ బోధించిన విషయాలన్నీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రజా క్షేమాన్ని ధ్యేయంగా పెట్టుకొన్నవే. అందువల్లనే అందరి బోధనలలోనూ భూతదయ, ప్రేమ మౌలిక లక్షణాలయ్యాయి. కాని వారి అనుచరులు ఆ బోధనలకు మతరూపాన్ని సంతరించటం జరిగింది. అనుచరుల అవగాహనలలోని పరిమితులూ, స్వార్థం, సంకుచితత్వం కారణాలు కాగా ఆ యా మతాల పరిధులు సంకుచితం కావడం, మూఢ విశ్వాసాలూ, అర్థరహితమైన ఆచారాలూ ఆ మతాల్లో చోటు చేసుకోవడం జరిగింది వ్యక్తిగత ఆధిక్యత కొరకూ, మత ప్రాచుర్యానికీ ఒకవైపు పీఠాధిపతులందరూ పోటీపడుతుండగా, రాజకీయాలు కూడ తోడై మత కలహాలకు దారి తీశాయి. ప్రజలలో హేతు, జ్ఞానాలను ప్రోది చేయడానికి బదులుగా గొర్రెదాటు స్వభావాన్ని మతాలన్నీ పరోక్షంగా ప్రోత్సహించాయి. ఇంతటి అనర్థకారకాలైన మతాలు సమాజ శ్రేయస్సుకు అవరోధాలని, గుదిబండలని గురజాడ భావించారు.

అన్ని మతాలూ బోధించే సత్యమొకటేనన్న అవగాహనతో, పరమత సహనంతో మెలగగలగటం మనిషి చేరవలసిన కనీస స్థాయి అనీ, సోదర మానవప్రేమ అనేది సాధారణ జీవితసూత్రం కావాలనీ, అలా కాగలిగినపుడు మతప్రసక్తి మనిషికి ఏర్పడదనీ, మతరహిత సమాజం నెలకొనే అవకాశమున్నదనీ, ఆ స్థాయికి మనిషి ఎదగాలనీ గురజాడ ఆశ. మతాన్నీ, దైవాన్నీ విమర్శించి మానవాళి పట్ల ప్రేమనూ, భూతదయనూ ప్రబోధించిన బుద్ధుని బోధ గురజాడను అమితంగ ఆకర్షించింది. గురజాడ ఇష్టపడినది బుద్ధుని బోధనలనే కాని ఆ తరువాతి కాలంలో తలెత్తిన వివిధ బౌద్ధమత శాఖలను కాదన్నది స్పష్టం. ఏ బోధనలైనా మతంగా మారితే అందులో సంకుచితత్వం చోటుచేసుకుంటుందనీ, మౌఢ్యానికి దారితీస్తుందనీ నమ్మిన వ్య ఆలోచన. మునిసుబ్రహ్మణ్యానికి వ్రాసిన ఒక లేఖలోని అంశాలు మతంపట్ల గురజాడ దృక్పథాన్ని విశదపరుస్తున్నవి. “మత విశ్వాసాలనేవి ఆచరణకు అసాధ్యమైనవి నిరోధకమైనవి. గుదిబండల వంటివి. మానవుని ప్రేమించడమన్నది అతి సాధారణ జీవితసూత్రం. ఇతరులను ప్రేమించడంవల్ల మానవునికి నిరవధికానందం సిద్ధిస్తున్నది. మనం ఒకరికి ఇచ్చే ప్రేమ మళ్ళీ మనకు ప్రేమను కొనితెస్తుంది. ఒకరినొకరు ప్రేమించుకోవడం ఎంత మహత్తరమైనదని. ఈ భూమి మీదకు స్వర్గం దిగివచ్చినంత! భూలోక స్వర్గమే !”22

పదార్థ విజ్ఞానశాస్త్రాన్ని, జీవపరిణామ సిద్ధాంతాన్ని, అనువంశిక ప్రభావాలను గురించిన ఆధునిక విజ్ఞానాన్ని పూర్తిగా అంగీకరించినా, ఏదో ఒక అతీత శక్తిపట్ల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నమ్మిక అప్పారావులో కనిపిస్తుంది ఆ అతీతశక్తికి రూపాన్ని కల్పించటానికీ, ఆ రూపాన్ని ఆరాధింటానికీ ఆయన ప్రయత్నించలేదు ప్రేమ, మంచితనం ఈ రెండిం టినీ ఆ శక్తికీ, ఆ దైవానికి ప్రతీకలుగా దర్శించారు. 'మంచితనమే దైవము. మంచిని పెరగనివ్వాలి. మంచిని ప్రేమించడమే దైవమును ప్రేమించడము. దుర్గుణములను రోసి ఆత్మ సుగుణ సంపత్తిని పెంపొందించుకుంటున్న కొద్దీ, అది దివ్యత్వమును పొందుతుంది."[21] 'మాటా-మంతీ'లోని ఈ ప్రసంగం చూస్తే మంచితనాన్ని, ప్రేమను దైవత్వంగానూ, చెడ్డతనాన్ని, క్రౌర్యాన్ని రాక్షసత్వంగానూ గురజాడ పరిగణించారని తెలుస్తోంది. మనిషి తనలో పెంచుకోవలసింది ఈ దైవత్వాన్ని అని ఆయన పరిపూర్ణ విశ్వాసం. ఇవే భావాలు 'మనిషి' గేయంలో కూడ ప్రతిఫలిస్తున్నవి.

దైవభావనను అంగీకరించినా, మానవశక్తిమీదా, సంకల్ప బలంమీదా గురజాడకు అపరిమితమైన నమ్మకమున్నది. అనువంశిక ప్రభావాన్నీ, పరిసరముల ప్రభావాన్ని కూడ అధిగమించగల సంకల్పబలం మనిషిలో వున్నదని, మనిషి తన జీవితానికి తానే కర్త అనీ గురజాడ ప్రగాఢ విశ్వాసం. మానవ జీవితం, లోకపు నడత, అన్నీ విధి లిఖితాలు అన్న నమ్మికను ఆయన త్రోసిపుచ్చారన్నది సుస్పష్టం. "మానవుడు కేవలం పరిస్థితులకు బానిస అని తన ప్రవర్తనను తాను నిశ్చయించుకోలేని నిస్సహాయుడని అనుకోవటం పొరపాటు. శారీరక, మానసిక ధర్మముస్తు నిర్ణయించడంలో అనువంశిక ప్రభావాలు అధికంగా ఉన్నా, వాటిని మానవుని మేధాశక్తి సరిదిద్ద గలుగుతుంది. మానవునికి కావలసింది సంకల్పబలం."[23]

ఆస్తికత, నాస్తికత, సంశయాత్మకత మొదలైనవి వ్యక్తిగతమైన అంశాలుగ పరిమితం కావడం మంచిదని గురజాడ ఉద్దేశం. సమాజానికి నిరుపయోగమైన ఆధ్యాత్మిక విషయాలను గురించిన ప్రసక్తీ, ప్రశంస సాహిత్య రచనలో అనవసరమనీ, సంఘంలో వాటికి ప్రచారం కల్పించడానికి ప్రయత్నించడంవల్ల ఒనగూడే మేలుకన్న కీడు అధికమని గురజాడ భావించారు. సమాజంలో నెలకొనవలసింది మనుషుల మధ్య అవగాహన. స్వేచ్ఛ, సహనం, హేతువు, జ్ఞానం, ప్రేమ చోటు చేసుకున్నప్పుడే అరమరికలు లేని అవగాహన ప్రజలమధ్య ఏర్పడేందుకు అవకాశం ఉందని గురజాడ భావించారు. సాధ్యాసాధ్యాలన్న విషయాన్ని అటుపుంచి, పునరుజ్జీవన యుగం తర్వాత పాశ్చాత్య దేశాలలో తలెత్తిన ఆలోచనా ధోరణులను పరిశీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లిస్తే ఆలోచనాశీలురు, మానవతావాదులు కోరుకునే వాతావరణాన్నే గురజాడ కోరు కున్నారనిపిస్తుంది.

మతమౌఢ్యాలను, దురాచారాలను, పీఠాధిపతులను, సాంఘిక దురన్యాయాలను గురజాడ తన రచనలలో దుయ్యబట్టారు. హేతు, జ్ఞానాలు లుప్తమైనప్పుడు ఛాంద సత్వం, మౌఢ్యం తలెత్తి జీవితం నికృష్టమౌతుందని, మానవ ప్రగతి కుంటుపడు తుందని ఆయన అభిప్రాయం. "అంధవిశ్వాసాలు ప్రమాదకరమైనవి. ఇవి వ్యక్తుల కార్యాలను, కార్యవిధానాలను తరచూ నిర్దేశిస్తూ ఉంటాయి. ప్రశ్నించే స్వభావం లేన పుడు గుడ్డినమ్మకాలు కలుగుతూ ఉంటాయి. మనల్ని ఛాందసత్వం తనను ప్రశ్నించ నీయదు. సంశయాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. అణకువతో పడిఉండమంటుంది. ఈ అణకువ పిరికితనానికి లక్షణం. కార్యాచరణ సంబంధజ్ఞానం శూన్యమైనపుడు ఏదో జరిగినా అది కాకతాళీయం, వేళావిశేషం, విధికృతం, యాదృచ్ఛికం, అని వ్యక్తులు ఊహించి సంతృప్తిపడతారు. ఆలోచనకు చోటివ్వరు."[24] హేతువు లోపించితే కలిగే దుష్పరిమాణాలను గురించి చెప్పిన ఈ వివరణ, మనదేశంలో కన్పించే నిర్లిప్తతకీ, నిర్వ్యాపారానికీ, స్తబ్దతకీ, మౌఢ్యానికీ, మెట్టవేదాంతాలకీ చక్కని వ్యాఖ్యానం.

పరిణామశీలమైన ప్రకృతినీ, మానవ చరిత్రనూ గమనించితే జీవన విధాన లోనూ, నైతిక విలువలలోనూ, కాలానుగుణంగ మార్పు అనివార్యమని స్పష్టమవు తుంది. సామాజిక జీవనం సుఖవంతంగ, క్రమబద్ధంగ ఉండటానికి కొన్ని నియ మాలు తప్పనిసరనీ, అయితే సరిదిద్దుకోవలసిన అగత్యం కలిగినప్పుడు వాటి మార్చుకొని తీరాలనీ గురజాడ ఉద్దేశం. సంస్కరించుకోవలసిన తరుణం ఆసన్న మైనపుడు ఛాందసంగ ప్రవర్తించడం, కాలం చెల్లిన విలువలను పట్టుకుని వ్రేలా డటం మూర్ఖత్వమని ఆయన అభిప్రాయం. ముని సుబ్రహ్మణ్యానికి వ్రాసిన ఒ ఉత్తరంలోని ఈ దిగువ భాగాలను పరిశీలిస్తే గురజాడ ఆంతర్యం అవగతమౌతుంది 'సమాజం నిర్ణయించిన నీతిసూత్రాలు మనకు కొన్ని ఉన్నాయి. వాటిని గౌరవించడ మన విధి."[25] "ఈ సాంఘిక శాసనాలు మన కవరోధం కలిగిస్తున్నవని, మనల వెనక్కు లాగుతున్నవని మనకు ఋజువవుతున్నపుడు తప్ప వీటి నతిక్రమించడ ఒక నేరమే. అయితే ఈ సాంఘిక శాసనాలు, ధర్మాలు లోపభూయిష్టంగా ఉన్న ప్పుడు వాటిని మనం బాహాటంగా ఎదుర్కొని సంస్కరించవలసి ఉంటుంది."[25] చారిత్రక నేపథ్యాన్నీ, వర్తమాన కాలాన్నీ అధ్యయనం చేస్తూ మానవక్షేమం దృష్ట్యా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అవసరమయినప్పుడల్లా మార్పు, చేర్పులను ఆహ్వానించాలనే మానవతావాద దృక్పథమే పై వాక్యాలలో ప్రతిఫలిస్తోంది.

స్త్రీ, పురుషులకు వేర్వేరు నైతిక సూత్రాలుండటాన్ని నిరసించిన వ్యక్తి గురజాడ. స్త్రీలకు స్వేచ్ఛ వుండాలని ఆయన తపనపడ్డారు. 'బాలికా పాఠశాల'[26] అన్న రచనను పరిశీలిస్తే పరిహాసాల మాటున ఆ పాఠశాలలోని విద్యాప్రణాళిక పట్ల ఆయనకున్న అసంతృప్తి కనిపిస్తుంది. బాలికలు ఇంటా బయటా చేయవలసిన ప్రార్థనలు నేర్పడం, చూపవలసిన వినయ విధేయతలు బోధించడం, కుట్టుపని, అల్లికపని, వంటపనులలో శిక్షణ నివ్వడం - ఈ రకమైన విద్యా కార్యక్రమాలు స్త్రీలను సంప్రదాయ విధేయులుగా తయారుచేస్తాయని భావించి వాటన్నిటిని అపహాస్యం చేశారు. స్త్రీలకు ఒక ఆదర్శాన్ని, లక్ష్యాన్ని చూపించడానికి తన రచనల ద్వారా ప్రయత్నించారు. ఆయన వేసుకున్న ఒక నవలా ప్రణాళికలో ఒక పాత్ర ద్వారా స్త్రీకి ఇంటిచాకిరీ నుండి విముక్తి కలగాలనీ, స్త్రీ ఆత్మరక్షణకు ఖడ్గవిద్య నేర్వాలనీ చెప్పిస్తారు.[27] బెంగాలీ వాళ్ళతో ముచ్చటిస్తూ స్త్రీ స్వేచ్ఛను గురించి ఆయన వెలిబుచ్చిన అభిప్రాయాలు ఈ సందర్భంలో గమనించదగినవి. "గాలీ, వెలుతురూ సోకకుండా మీ ఆడవాళ్ళను జనానా కొట్లలో ఎంపకలా బంధిస్తారు. కోళ్ళగంపల్లో కుక్కితే కోళ్ళు సైతం ఉక్కిరిబిక్కిరవుతాయే. మరి మనుష్యుల మాట చెప్పేదేమిటి ? స్వేచ్ఛ లేకపోతే ఎలాగ ? ముందుతరాలవాళ్ళు గొప్పవాళ్ళు కావాలంటే ఇప్పటి ఈ ఆచారాలు మారవద్దా ?[26] స్వేచ్ఛ అభ్యుదయానికి మూలం అన్న గురజాడ అభిప్రాయాన్ని పై సంభాషణ వెల్లడి చేస్తున్నది. మానవునిలోని అపరిమిత శక్తులు స్వేచ్ఛా వాతావరణంలోనే ప్రభవిస్తాయి. స్వేచ్ఛ కొరవడిన సమాజంలో మనిషి కీలుబొమ్మ లాంటివాడు. తన రచనల ద్వారా మనిషి స్వేచ్ఛ కొరకు గురజాడ తీవ్ర పోరాటం జరిపారు.

తరతరాలుగ హిందూ సమాజంలో పాతుకుపోయిన కులవ్యవస్థను అప్పారావు నిరసించారు. మతాలను మొదలే త్రోసిపుచ్చారు. "శూద్రుడని శూద్రునకు అవమానం లేదు. కులీనతను పూజ చెయ్యకూడదు. కులములు పనికిరావు."[28] అయితే వర్గ విభేదాలు కూడా లేని సమసమాజాన్ని ఆశించేంత వరకూ ఆయన వెళ్ళడు. ప్రజాస్వామ్యం ప్రవర్తిల్లాలని మాత్రం కోరుకున్నారు. మనిషి 'మనిషి'గా వర్తించబడాలనీ, గౌరవించబడాలనీ ఆకాంక్షించారు. "పాటకపు జనుల స్థితిగతులను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చక్కదిరచి వారిని అభివృద్ధికి తేవడం ప్రజాస్వామికపు లక్షణంగా భావించారు."[29]
ఆయన అభిలషించిన ప్రజాస్వామ్యం భవిష్యత్తులో సమసమాజంపై పు పయనించే
మనుష్యుల మధ్య విభేదాలు మాసిపోయి ప్రేమ, అవగాహన నెలకొన్నప్పుడు
విభేదాలు మరీ తారాస్థాయిలో ఉండే ప్రమాదం ఉండదు. శ్రమ దోపిడీ జరుగ
కనుక వర్గ భేదాలు నెమ్మదిగ తరిగిపోవచ్చునని గురజాడ భావించారనుకోవచ్చు.

ప్రేమ, స్వేచ్ఛ, హేతువు, నీతి, సహనం, సాంఘిక న్యాయదృష్టి, అన్ని
కన్నా ముఖ్యంగా మానవ మేధస్సుపైనా, మానవ సంకల్పబలంపైనా విశేషమై
నమ్మిక కలిగి ఉండటం - ఇవన్నీ మానవతావాదపు లక్షణాలుగా మొదటి అధ
యంలో సూత్రీకరించడం జరిగింది. ఈ విలువలన్నీ గురజాడ ఆలోచనలలోను
దృక్పథంలోనూ, రచనలలోనూ ప్రస్ఫుటమవుతున్నవి.

గురజాడ మానవతావాదంపై కాొమ్టే ప్రభావం ఉన్నదని నార్ల ఊహించారు.[3]
తన ఊహకు ఆధారాలుగ ఆయన కొన్ని కారణాలను సూచించారు. గురజాడకు కా
రచనలతోనూ, భావధోరణితోనూ పరిచయం ఉందనడంలో సందేహంలేదు. ఐతే
గురజాడ వాటితో ఎంతవరకు ప్రభావితులయ్యారనేది పరిశీలించవలసిన అంశ
"అవును. కామ్టే అనే పాజిటవిస్ట్ తత్త్వవేత్త మానవత్వాన్ని ఒక మత విశ్వాసం
విస్తృతపరచాడు. మానవత్వమంటే ఆయన ఏ విధంగా విస్తృతపరచాడో అదే
తిని తు.చ. తప్పకుండా నేను దానిని పరిగణించను. ఏమంటావా, మతవిశ్వాసాల
ఆచరణకు అసాధ్యమైనవి. నిరోధకమైనవి. గుదిబండల వంటివి. మాన
ప్రేమించడమన్నది అతి సాధారణ జీవితసూత్రం.'[22] మునిసుబ్రహ్మణ్యానికి
జాడ వ్రాసిన ఉత్తరంలోని ఈ మాటలవల్ల కామ్టే మానవతా మతాన్ని గుర
అంగీకరించలేదన్నది స్పష్టమవుతోంది. అప్పారావుగారి ప్రేమ భావనను నిర్వచి
వివరించుతూ కామ్టే మానవతావాద మతభావన కంటె భిన్నమైనదని రమణా
పేర్కొన్న అంశాలు ఈ సందర్భంలో గమనించదగినవి. "మనిషిని మనిషితో
కలిపి, మనస్సును మనస్సుతో అతికి విడివిడి అణువుల నుండి సంఘాన్ని నిర్మి
హృదయ పదార్థాన్ని ప్రేమ అని పిలిచాడు అప్పారావు. లోక నిర్వాహక
సూత్రం ఇది. సమిష్టికి పునాది అయినా, వ్యష్టిని ఆశ్రయించుకొనింది లేక వ్య
అండగొన్నది గనుకనే సమిష్టికి పునాది కాగలిగింది. ప్రతి ఒక్కడూ అనునిత్య
ఆచరించడానికి వీలుగా నాగరికతాసారంగా ఇది సర్వజన సాధ్యమౌతున్నది-కో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(కాస్టే) మానవతావాద మతభావన కంటె భిన్నమైనది: లోకజ్ఞానంతో ఏర్పడి ఆచరణీయమైన ప్రవర్తనా సరళి మాత్రమే."[31] మానవతావాదమన్నది ఒక దృక్పథం. అది తత్త్వమూ కాదు. మతమూ కాదు. మానవ క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, కాలానుగుణంగా మార్పులను, చేర్పులను అంగీకరిస్తూ క్రొత్త రూపాలను సంతరించుకుంటూ నిరంతరంగ సాగే చైతన్య స్రవంతి. కాస్టే దానికి మతరూపాన్ని ఇవ్వడానికి ప్రయత్నించడాన్ని గురజాడ ఆమోదించలేదు. సార్త్రే కూడ ఈ కారణంగానే కాస్టే తత్త్వాన్ని నిరసించడం గమనించదగిన విషయం. "We have no right to believe that humanity is some thing to which we could set up a cult, after the manner of Augste comte. The cult of humanity ends in Comtian humanism, shut-in upon itself, and - this must be said - in Fascism."[32]

గురజాడ మానవతావాదానికి ప్రాతిపదికలు కాస్టే. పాజిటివిజమ్‌లో కనబడతాయనటానికి నార్ల చూపించిన కారణాలు ఈ దిగువ పరిశీలించడం జరిగింది.

1. "కాస్టే పాజిటివిజమ్ నాస్తికత్వం కాదు. కానీ నాస్తికత్వం వైపు మొగ్గేది. గురజాడ మానవతావాదం కూడ అదే."[30]

గురజాడ ఆస్తికుడు. మత నిరసన, ఆచార నిరసన, విగ్రహారాధన నిరసన ఆయన రచనలలో ద్యోతకమవుతున్నా దైవభావనను ఆయన అంగీకరించారన్నది విస్పష్టం. గురజాడ మానవతావాదం నాస్తికత్వం వైపు మొగ్గేది అనడం సముచితం కాదు.

2. "పతిత స్త్రీలను కాస్టే అసహ్యించుకోలేదు. వారిపట్ల సానుభూతి కనబరచారు. నిజానికి అతను వివాహమాడింది సన్మార్గానికి మారిన ఒక వేశ్యకాగా గురజాడ ఉత్తమోత్తమ సాహితీసృష్టి మానవతా దృక్పథాన్ని పుణికి పుచ్చుకున్న ఒక వేశ్య పాత్ర." 30

నిర్దిష్టుడు, క్రీస్తుల బోధనలలోని ప్రేమ, సహన భావాలు గురజాడను ప్రభావితం చేయి. ఆనందగజపతి ద్వారా పరిచయమైన రామస్వామి అనే వేశ్య జీవితాన్ని చాలా దగ్గరగా పరిశీలించడంతో గురజాడ దృక్పథం విశాలమయింది. మనిషిని మనిషిగా గౌరవించగల స్థాయికి చేరుకున్నారు. కనుకనే గురజాడ వేశ్యలపట్ల అంత సానుభూతితో కన్యాశుల్కం, కొండుభట్టీయం నాటకాలలను తీర్చిదిద్దారు. పతిత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్త్రీల పట్ల గురజాడ ప్రదర్శించిన సానుభూతి కాస్టే ప్రభావ ఫలితం అనడం అసమ
జసం.

స్త్రీలు నైతికౌన్నత్యం కలవారనే విశ్వాసం, క్రొత్తపాతల మేలు కలయి
వసుధైక కుటుంబం గురించి కలలు కనడం వంటి లక్షణాలు కాస్టే, గురజాడ రి
పురిలో కనుపించే సామాన్య లక్షణాలు. అయితే ఇవి కాస్టే ప్రభావంతో గురజా
ఆలోచనలలో చోటుచేసుకున్నాయనటం నిరాధారం.

గురజాడ మానవతావాదం యూరపులో తలెత్తిన పునరుజ్జీవన యుగ ప్రభ
జనితం. రినైజాన్సు తరువాత ననలెత్తిన ఆలోచనా ధోరణులన్నీ మానవకేం
భావనతో సాగినవే. ఫ్రాన్సిస్‌బేకన్, జాన్‌లాక్, వోల్టేర్, జె. ఎస్. మిల్, అగ
కాస్టే, ఇమ్మాన్యుయల్ కాంట్ మొదలైనవారి తాత్త్విక ధోరణులన్నిటిలో
మూలకందంగా మానవతావాద భావన కనిపిస్తుంది. తత్త్వశాస్త్రంపట్ల అభిరు
తోడు, తత్త్వశాస్త్ర బోధకుడుగా పనిచేసే అవకాశంకూడ రావడంతో పాశ్చా
తాత్త్వికుల భావనలనూ బౌద్ధ, జైన, హైందవ మత తత్త్వాలనూ గురజాడ లోతు
అధ్యయనం చేసారు. ప్రాచ్య పాశ్చాత్యాలయిన వివిధ తాత్త్విక చింతనలలో తన
నచ్చిన అంశాలన్నింటినీ స్వీకరించారు. వివిధ దృక్పథాలను విలీనం చేసుకుని
దైన ఒక ఆలోచనా ధోరణిని రూపొందించుకున్నారు. అదే గురజాడ మానవ
వాదం. రినైజాన్సుతో పాశ్చాత్యలోకంలో విజృంభించిన మానవతావాద మహో
మమే గురజాడ దృక్పథములో అంతస్స్రోతముగా ప్రవహించిందనే అభిప్రాయా
సి. నారాయణరెడ్డిగారు వెలిబుచ్చారు.[33]

ఆవుల సాంబశివరావుగారు గురజాడ రచనా ధోరణిని గురించి చేసిన
లన ఈ సందర్భంలో ప్రస్తావించదగినది. "తన రచనా వస్తువుగా సాంప్రదాయక
వస్తున్న దేవుణ్ణి, ఆయన లీలల్ని గురజాడ స్వీకరించలేదు. మనిషినీ, అతని
తాన్నీ, సమాజాన్నీ, అందులోని విలువల్నీ, కావాలని వస్తువులుగా ఏరుకున్నా
మనిషి అనుభవిస్తున్న సంకటాలను ఎత్తి చూపదలచాడు. ఇవి మనిషిలో అం
తంగా దాగిఉన్న మంచితనాన్ని కప్పివేస్తున్నవని చూపెట్టాడు. తన శక్తిని, యు
మానవుడు గుర్తించగలిగినప్పుడు అతనికి ఆత్మవిశ్వాసం ఏర్పడుతుంది. స్వంతబ
మీద తన బ్రతుకుబాటను నిర్మించుకోవడానికి పూనుకుంటాడు. ఈ శక్తిని అతని
ప్రేరేపించడానికి అతనికి వికాసాన్ని అందించాలి. వివేకాన్ని, విచక్షణను కలి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చాలి. తన్ని పీడిస్తున్న మౌఢ్యాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని అతనిలో సృష్టించాలి. ఇది అప్పారావుగారి ధ్యేయము, కార్యక్రమమూను."[34] ఇలాంటి ధ్యేయానికి స్ఫూర్తి, ఆవేశం అందించింది యూరపులోని రినైజాన్సు ఉద్యమ పరిచయంవల్లనే అని ఆవుల సాంబశివరావుగారి అభిప్రాయం. "సంఘంలోని కుళ్ళును కడిగివెయ్యాలనీ మనిషిలో ధైర్యాన్నీ, వివేకాన్నీ పెంచాలనీ ఆయన సంకల్పం. ఆ మానవతే గురజాడ ఆవేశం"[34] అన్న సాంబశివరావుగారి అంచనా నూటికి నూరుపాళ్ళు నిజమనిపిస్తుంది. గురజాడ రచనలంతటా విస్తరించుకున్న తాత్త్వికదృక్పథం మానవత్వం వినా మరేమీ కాదు.

గురజాడ వ్యక్తిత్వంలో మానవతావాద దృక్పథం ఎంతగా విలీనమైపోయిందో నార్ల వారి విశ్లేషణలో విదితమవుతోంది. "He was a humanist of rare sensibility. Humanism was to him more than an intellcctual Conviction: it was the quintessence of all beauty, charm and poetry of life. His inner being was so much suffused with the spirit of humanism that it made him a poor hater. One who is incapable of passionate hatred can not be a cru:ader for any cause, however worthy. Is it any wonder, then, that Gurajada failed as a crusader for political, social or religious or any Other mafor rejorm, while he achieved success as a Poet with a vision that stretched to the very ends of the earth, and a love that embraced the whole of humani y ?"[35]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. గురజాడ రచనలు - మానవతావాదం

గురజాడ సాహిత్య జీవితం 1882వ సంవత్సరంలో ఆంగ్లభాషలో వ్రాసిన 'కకూ' గేయంతో ప్రారంభమయింది. భావుకతా, సృజనాత్మకతా కలిగి ఆంగ్ల సాహిత్య పరిచయం ఉన్ననాటి మేధావులలో చాలా మంది వలెనే గురజాడ కూడ ఆంగ్లకవిగా గుర్తింపు పొందాలనే తపనతో ప్రారంభంలో ఆంగ్లభాషలో సాహిత్య రచన చేసారు. 1882-83 సంవత్సరములలో కకూ, సారంగధర గేయరచనలతో గురజాడ పాఠకుల ప్రశంసనూ, శంభు చంద్ర ముఖర్జీ వంటి మేధావి అభిమానాన్నీ చూరగొన్నారు. గురజాడ తొలి తెలుగు రచనగా పరిగణించబడే 'కన్యాశుల్కం' నాటకం 1892 లో ప్రదర్శించే నాటికే ఆంగ్లకవిగా ఆయన లబ్ధప్రతిష్ఠులు. సాహిత్య ప్రయోజనాలను గురించి నిర్దుష్టమైన అభిప్రాయాలు ఏర్పడటం మూలంగా ఆయన తెలుగు భాషలో వ్రాయడం మొదలుపెట్టారు. తెలుగు కవిగా గుర్తింపు పొందాలనే కోరికతో కాక ఆంధ్రుడిగా, ఒక వ్యక్తిగా తన జాతి జనులను మేల్కొల్పవలసిన బాధ్యత తనకున్నదని గుర్తించి గురజాడ తెలుగు భాషలో రచనలు చేసారు. గురజాడ తన సాహిత్య వ్యాసంగంలో కథ, కవిత, నాటకం, వ్యాసం ఇత్యాది ప్రక్రియలను చేపట్టారు. చేపట్టిన ప్రతి ప్రక్రియా గురజాడ చేతిలో పరిపుష్టం కావడం గమనార్హం. భాషలో, వస్తువులో, శైలిలో, సందేశంలో - అన్నింటా ఆయన నవ్యతను సాధించారు.

అయితే గురజాడ రచనలలో కొన్ని సాంప్రదాయక ధోరణిలో వ్రాసినవి ఉన్నాయి. ఈ కోవకు చెందిన సుభద్ర, మాటల మబ్బులు, మెరపులు ఇత్యాది రచనలలోనూ, నీలగిరి పాటలలోనూ మానవతావాద దృక్పథం మృగ్యమయిన కారణంగా మానవతావాద దృక్పథ పరిశీలనకు ఆ రచనలను గ్రహించలేదు.

జానపద ఫణితికి దగ్గరగా ముత్యాలసరమనే సరిక్రొత్త ఛందస్సుతో తెలుగు మాటల తియ్యదనాలను రంగరించి ఆధునిక భావాల వెలుగు వెల్లువలో నవ్య ప్రపంచానికి గురజాడ ఆహ్వానగీతి పలికారు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'గుత్తునా ముత్యాలసరములు
కూర్చుకొని తేటైన మాటల
కొత్తపాతల మేలు కలయిక
క్రొమ్మెరుంగులు జిమ్మగా'!!

ప్రాచీనమైనదంతా గొప్పదనే మౌఢ్యమూ, నవీనమైనదంతా ఆచరణ యోగ్యమనే త్వరపాటూ లేకుండా గురజాడ కొత్తపాతలలోని మంచిని తన రచనలలో కలబోశారు. జనజీవాలు నింపుకున్న భాషా, సాహిత్యమూ, ప్రగతిశీలక శాస్త్రీయ దృక్పథమూ అందించి ప్రజలను జ్ఞానపథం వైపు నడిపించటానికి ఆయన ప్రయత్నించారు. గురజాడవారి కాసులు, ముత్యాల సరములు, దేశభక్తి, మనిషి, దించులంగరు, లంగరెత్తుము మొదలైన గేయాలలో ఈ ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తుంది. పూర్ణమ్మ, కన్యక గేయాలలో వ్యవస్థ కబంధ హస్తాలలో చిక్కుకున్న స్త్రీల విషాద గాథలను హృదయం కరిగేలా చిత్రించారు. సహనం, ప్రేమ, సమానత్వం వంటి మానవత్వపు లక్షణాలు ఆయన గేయాలన్నింటా చిత్రితమయ్యాయి.

గురజాడ ఆధునిక తెలుగు సాహిత్యంలో తొలి కథానికా రచయిత.[2] 1910 లో ఆయన వ్రాసిన 'దిద్దుబాటు' మొదటికథ (కథానిక). కథానికా ప్రక్రియ ఆంగ్ల సాహిత్య ప్రభావంతో తెలుగులో వేళ్ళూనినదే. వస్తువు దృష్ట్యా, శిల్పదృష్ట్యా కూడ కథానిక ప్రాచీన సాహిత్యంలో కనిపిస్తున్న కథలకన్నా భిన్నమైనది. దీని ప్రారంభమూ, ముగింపూ, ఉత్కంఠతనూ, ఆలోచననూ, ఆశ్చర్యాన్ని రేకెత్తించేవిగా ఉండాలి. మానవ జీవితానికి సంబంధించిన ఏదో ఒక సంఘటనను ఇతివృత్తంగా స్వీకరించి రచయిత దానిని పాఠకుడి కళ్ళెదుట నిలుపగలగాలి. సంక్షిప్తత కథానికకు ప్రాణం. తాను వ్రాసిన మొదటి కథలోనే (దిద్దుబాటు) గురజాడ ఈ లక్షణాలన్నింటిని చాలా అద్భుతంగా పరిపోషించారు.

గురజాడ నోట్సులలో, డైరీలలో చాలా కథలకు ప్రణాళికలు కన్పిస్తున్నాయి. అయితే ఆయన వ్రాసినవి అయిదు కథలు: తెలుగులో నాలుగు, ఇంగ్లీషులో ఒకటి. ఐదేఐదు కథలతో తెలుగు కథానికా ప్రక్రియకు ఒరవడి పెట్టిన ఘనత గురజాడది. వీటిల్లో మెటిల్డా, దిద్దుబాటు కథలు స్త్రీ సమస్యలను చిత్రించేవిగా ఉన్నాయి. 'మీ పేరేమిటి' శైవ వైష్ణవ మత కలహాలను గురించి చర్చిస్తుంది. 'మతము - విమతము'హిందూ - ముస్లిము విభేదాలను దృష్టిలో ఉంచుకుని వ్రాయబడిన కథానిక.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'సంస్కర్త హృదయం' గురజాడ కాలంనాటి సంస్కరణలను, సంస్కర్తలను గురించిన విమర్శనాత్మక రచన.

సుషుప్తావస్థలో ఉన్న జాతిని జాగృతం చేసేందుకే గురజాడ సాహిత్య వ్యాసంగాన్ని సాగించారు. కథ, కవిత, నాటకం అన్నీ మహత్తర ప్రయోజనోద్దిష్టాలే కావడం పేర్కొనదగినది. గురజాడవారి కన్యాశుల్కం, కొండుభట్టీయం (అసంపూర్ణం) నాటకాలు సమాజానికి సమగ్ర చిత్రణలు. ఈ నాటకాలలో ప్రదర్శితమైన గురజాడ సహనమూ, సహానుభూతీ, సాంఘిక న్యాయదృష్టి అపూర్వమైనవి. మరో అసంపూర్ణ నాటకమైన 'బిల్హణీయం' వాడుక భాషా ప్రాశస్త్య స్థాపనకు ఉద్దేశించబడిన రచన. దీనిలో మానవతావాద ఛాయలు చాలా తక్కువ.

గురజాడ మునిసుబ్రహ్మణ్యంగారికి వ్రాసిన ఒక లేఖలోని అంశాలు ప్రత్యేకంగా గమనించదగినవి. "తెలుగులో నవ్యరీతులకు నూతన ప్రమాణాలకు ప్రయత్నించిన మొదటి కవిని నేనే. నా కావ్యకళ నవీనం. కావ్య ఇతివృత్తాలు భారతీయం. కవితలో నేను ఉత్తమ ప్రయోజనాలను ఉపలక్షించాను. జీవితాన్ని నూత్న దృక్పథంతో దర్శించి కథాకవితా రూపంలో దాని తత్త్వాన్ని అన్వయించడానికి ప్రయత్నించాను. నా కా కళలపట్ల, జీవితంపట్ల కొన్ని ఆదర్శాలు ఉన్నాయి."[3]

ఆత్మప్రత్యయం ప్రతిఫలిస్తున్న ఈ మాటలలో ప్రసక్తమయిన 'నూత్న దృక్పథం' మానవతావాదమే. మానవతావాదపు వెలుగులో గురజాడ రచనలను పరిశీలించి ఆయా రచనలలో ప్రతిభాసించే మానవతావాద దృక్పథాన్ని విశ్లేషించడానికి ఈ అధ్యాయంలో ప్రయత్నించటం జరిగింది.

కవితలు :

ముత్యాల సరములు

తోకచుక్క ఆవిర్భావం కథావస్తువుగా ఉన్న ఈ గేయం ఆంధ్ర సాహిత్యాకాశంలో తోకచుక్కలాగే భాసించింది. హేతుదృష్టి, శాస్త్రీయ దృక్పథం పూర్తిగా లోపించిన ఛాందసులూ, సనాతనులూ తోకచుక్క మానవాళికి అరిష్టమని అభూత కల్పనలు చేస్తూండగా ఆ తోకచుక్క గురజాడ దృష్టికి 'సంఘ సంస్కరణపతాక'గా కన్పించింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆకసాన అరుదైన వింతగా తోకచుక్క కనిపించగానే అరిష్టమని భావించడం, ముప్పు వాటిల్లబోతోందని భీతి చెందడం అర్థరహితం. కవుల ఊహాశక్తి వాస్తవానికి కల్పనలను జోడిస్తుంది. వర్ణనల చాటున, అభూత కల్పనల మాటున నిజమనేదీ క్రమ్మడిపోతుంది.

'కవుల కల్పన కలిమినెన్నో
వన్నెచిన్నెలు గాంచు వస్తువు
లందు పెట్టి పురాణ గాథలు
నమ్మజెల్లునె పండితుల్'

విద్యావంతుడైనవాడు సాహిత్యాన్ని, పురాణాలను యథాతథంగా నమ్మవచ్చునా? వాటిలో వాస్తవమెంత? కవికల్పన ఎంత? అన్న హేతుదృష్టితో, చారిత్రక దృక్పథంతో అన్వయం చేస్తేనేగాని సరైన అవగాహనకు రాలేమని గురజాడ ఉద్దేశం. చరిత్ర పరిశోధకునిగా హేతుదృష్టిని అలవరుచుకోవడం ఎంత అవసరమో గమనించారు గురజాడ. హేతువు జ్ఞానానికి దారితీస్తుందనీ, విద్యావంతుడైన ప్రతివ్యక్తీ హేతుదృష్టిని పెంచుకోవాలనీ ప్రబోధించారు.

'కన్నుకానని వస్తుతత్త్వము
కాంచనేర్పరు లింగిరీజులు
కల్లనొల్లరు; వారి విద్యల
కరచి సత్యము నరసితిన్'

ఆంగ్లేయులు కంటికి కన్పించని వస్తువుయొక్క తత్త్వాన్ని కూడ తెలుసుకోగల శాస్త్రీయ పరిజ్ఞానమున్న వారు. వారు హేతువాదానికి నిలిచిన దానినే యథార్థంగా పరిగణిస్తారు. కట్టుకథలను నమ్మరు. ఆంగ్ల విద్యను అభ్యసించటం వల్లనే హేతుత్వాన్ని అలవరుచుకొని సత్యాన్ని తెలుసుకొనగలిగానని భావించారు కవి. గురజాడకు ఆంగ్ల సాహిత్యాధ్యయనం పట్ల ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది ఈ చరణం. గ్రీకు, లాటిను సాహిత్యాధ్యయనం యూరపుదేశాలలో పునరుజ్జీవనానికి దారితీసినట్లుగానే, ఆంగ్ల విద్యాభ్యాసం భారత దేశంలోని విద్యావంతులలో అలాంటి మార్పుకు దారితీస్తుందని గురజాడ ఆశించారు. అనుకున్నంత ప్రయోజనం సిద్ధించకపోవడానికి కారణం పఠన పాఠనాలు సక్రమంగా జరుగకపోవడమేనని భావించారు.[4] మనదేశంలో పునరుజ్జీవన ప్రవేశం సరైన స్థాయిలో జరుగలేదు. చాలామంది విద్యా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వంతులు పునరుద్ధరణవాదులుగానే మిగిలిపోయారు. తెలుగుదేశంలో పునరుజ్జీవనం ప్రారంభమయింది గురజాడ అప్పారావు, కందుకూరి వీరేశలింగంగార్లతోననే చెప్పవచ్చు.

'దూర బంధువు యితడు భూమికి
దారి బోవుచు చూడవచ్చెను
డబ్బదెనుబది యేండ్లకొక తరి
నరుల కన్నుల పండువై'

తోకచుక్క ఆవిర్భావం గురించి గురజాడ చేసిన శాస్త్రీయ విశ్లేషణ ఆయన ఆధునిక దృక్పథాన్ని సూచిస్తోంది. ఈ సందర్భంలో తాపీ ధర్మారావుగారు అన్న మాటలు గమనించదగినవి. "ఈనాడు ఆర్మ్‌స్ట్రాంగ్ మొదలైన వ్యోమగాములు ఋజువు చేస్తున్న సత్యాన్ని వ్యక్తీకరించారు. దానితోపాటు వారి శాస్త్రవిజ్ఞానం, ఆధునిక దృక్పథం తెలియపరిచారు."[5]

విద్య మౌఢ్యాన్ని నాశనం చేసి జ్ఞానమనే కాంతిని ప్రసాదిస్తుంది. ఆ వెలుగు వెల్లువలో భేదాలన్నీ కరిగిపోయి అనుమానపు తెరలన్నీ తొలగిపోతాయి. విశ్వమానవ సౌభ్రాత్రమనే ప్రేమభావం జగతిని చుట్టివేయగా వర్ణభేదాలు తొలగిపోతాయి. మతాలన్నీ మాసిపోతాయి. వసుధైక కుటుంబం ఏర్పడుతుందని గురజాడ ఊహించారు.

'చూడు, మునుముందు మేటి వారల
మాట లనియెడి మంత్ర మహిమను,
జాతి బంధములన్న గొలుసులు
జారి నంపద లుబ్బెడున్.'

'యెల్ల లోకము వొక్క యిల్లై,
వర్ణ భేదము లెల్ల కల్లై
వేల నెరుగని ప్రేమ బంధము
వేడుకలు కురియ,'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'మతము లన్నియు మాసిపోవును,
జ్ఞాన మొక్కటి నిలిచి వెలుగును:
అంత స్వర్గ సుఖంబు లన్నవి
యవని విలసిల్లున్.'

పై చరణాలలో వెల్లడవుతున్న గురజాడ భావనలను గురించి ఆచంట జానకిరామ్ అన్న మాటలు అప్పారావుగారి మానవతా దృష్టిని అంచనావేసి చూపుతున్నవి. "Gurajada Apparao has anticipated by some decades the idea of the League of Nations, the Atlantic Charter and the United Nations."[6]

"సుదూరంలో మానవాళి ఉజ్జ్వల భవిష్యత్తును దర్శిస్తుంది. సంఘ సంస్కరణలకు మొదటి మెట్టుగ జాతి మత విచక్షత లేకుండా విందు జరిగింది" అని సంతోషపూర్వకంగా నాయకుడు చెప్పగా, కినుకను ప్రదర్శిస్తూ వ్యంగ్యంగ అతని భార్య పలికిన పలుకుల్లో కూడ ఆలోచనీయమైన భావాలు ప్రతిఫలించాయి.

'కలిసి మెసగిన యంత మాత్రనె
కలుగబో దీ యైకమత్యము;
మాల మాదిగ కన్నె నెవతెనొ
మరులుకొన రాదో ?'

కలిసి మెలిసి భుజించినంత మాత్రాన కుల విభేదాలు సమసిపోవు. హరిజన యువతి నెవరినైన ప్రేమించి పెళ్ళాడరాదా ? అప్పుడేగదా నిజమైన స్నేహం, ఐకమత్యం సాధ్యమౌతాయి - అని వెటకారం చేస్తుంది భార్య. ఆ పరిహాసోక్తి వెనుక పైపై సంస్కరణల కన్న సమూలమైన మార్పు రావాలనే కవి సందేశం అంతర్లీనమై ఉంది. సహపంక్తి భోజనాలు పైపై కలయికను సూచిస్తాయే గాని కులతత్త్వాలను నాశనం చేయవు. కుల వ్యవస్థ మాసిపోవాలంటే వివిధ కులాల మధ్య వియ్యం, నెయ్యం పెంపొందాలి. కులాంతర మతాంతర వివాహాలు జరగాలి. అప్పుడే కుల వ్యవస్థ అనే మహావృక్షం కూకటివ్రేళ్ళతో పెళ్ళగిల్లి పడిపోతుంది. గురజాడ ఆశించిందిదే. కనుకనే ప్రేమ పునాదిగ 'లవణరాజు కల'లో కులాంతర వివాహాన్ని నడిపించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గురజాడ మానవతావాద దృక్పథం ఆయన దృష్టిని విశాలం చేసింది. ఆయన క్రొత్త లోకాన్ని దర్శించేటట్లు చేసింది. జాతి కుల మతాల కతీతమైన విశ్వ కుటుంబాన్ని దర్శించారు ఆయన. హృత్కమలంపు సౌరభమైన ప్రేమ ఒక్కటే బ్రతుకు సుఖానికి రాజమార్గమని ఆయన విశ్వాసం. మంచీ, చెడూ అనేవి రెండే మనుషుల్లో ఉన్న కులాలు. మంచిని పెంచుకుంటూ సౌహార్ద్రంతో, స్నేహంతో సహజీవనం సాగిస్తే లోకంలో చెడు అనేది లేకుండా పోతుంది. ప్రేమ, జ్ఞానం అనే మానవత్వపు విలువలతో అవని స్వర్గ ఖండంగ విలసిల్లుతుందని గురజాడ ఆశ. తన ఆశలను, ఆశయాలను కలబోసి గీతాలాపన చేయబూనిన ఈ వైతాళికుడు 'ముత్యాల సరములు' (తోకచుక్క) గేయం ద్వార శ్రీకారం చుట్టారు. ఈ గేయం గురజాడ కవిత్వ తత్త్వానికి 'మానిఫెస్టో' లాంటిది.

తోకచుక్క ఆవిర్భావం అరిష్ట సూచకమని, లోకానికి ఆపదలు వాటిల్ల బోతున్నాయని పండితలోకం ప్రజలను మౌఢ్యం వైపుకు నెట్టుతుండగా అదే తోక చుక్కను తాను సంఘ సంస్కరణ పతాకగా భావిస్తున్నానని గురజాడ ప్రకటించారు. తాను దర్శిస్తున్న నూతన విశ్వాన్ని ప్రజల కళ్ళముందు నిలిపి పదండి ముందుకు అని ప్రజలను ప్రోత్సహించారు. అభ్యుదయం వైపుకు ప్రజల దృష్టిని మళ్ళించేం దుకు యత్నించారు.

కాసులు[7]

గురజాడ దృష్టిని పరిపూర్ణంగ ఆకట్టుకున్న మహత్తరమైన భావన ప్రేమ మానవజీవితంలోని ఉన్నత శిఖరాలను అందుకోవడానికి 'ప్రేమ' దారి చూపుతుందని ఆయన విశ్వసించారు. "ఆరాధించదగ్గ నిజమైన ప్రేమ మానవ ప్రేమ" అని ముని సుబ్రహ్మణ్యంగారికి వ్రాసిన ఉత్తరంలో నొక్కి చెప్పడంలో కూడ ఈ భావన ప్రతిఫలిస్తోంది. 'ప్రేమ' అనే పదానికి లౌకికంగా ఉన్న అర్థం వేరు. సాహిత్య పరంగ కూడ గురజాడకు పూర్వం శృంగారానికి పర్యాయపదంగ వాడబడింది. కాని గురజాడ దృష్టిలో ప్రేమ అంటే పూర్తిగ వేరు. 'ప్రపంచం యొక్క అచ్చ మైన తత్త్వం స్వార్థ త్యాగంలో, పరోపకారంలో ఉంది' అని భావించారు గురజాడ. స్వార్థ త్యాగానికి దారితీయగల ప్రేరణ ప్రేమకు మించి ఉందా? అని ప్రశ్నించి "మానవాత్మ పూసిన అత్యంత ఉజ్జ్వలమైన పుష్పం ప్రేమ. వెర్రి ప్రేమ కామ. వ్యామోహం కాదు. అందమైన ఆత్మసౌందర్యాన్నీ, స్ఫటిక స్వచ్ఛతనూ మెచ్చు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కోవడం. పరోపకారగమూ, దయా, శాంతీ, నిశ్చలత్వమూ మనోహరమైన రూపు రేఖల ద్వారా తొణికిసలాడే సౌందర్యం"[8] అంటూ వివరించారు గురజాడ.

గురజాడ కవితలలో ప్రతిఫలిస్తున్నది ఈ ప్రేమ భావనే. అప్పారావుగారి కృతులను ప్రచురించే ప్రయత్నంలో ఉన్న గురజాడ రామదాసుగారితో గిడుగు రామమూర్తిగారు అన్న మాటలు కూడ ఈ భావాన్ని బలపరుస్తున్నాయి. "మీ నాయన ప్రేమ అనే అంశమును తీసుకొని అది మానవ జీవితంలో ఏఏ రూపాన ఉంటుందో, ఏఏ సందర్భంలో ఎట్టి పరిణామాలు పొందుతుందో, వాటన్నింటినీ పద్యరూపంలో వ్రాయుటకు పథకం వేసికొని వాటిలో కొన్ని మాత్రమే రాశాడు. వాటిని Psychological order లో ఉంచలేదు. ముత్యాల సరములు, కాసులు, దమను - పితియసు, లవణరాజుకల యివి అన్నియూ యీ కోవలో చేరినవే." *

గురజాడ ప్రేమ తత్త్వానికి 'కాసులు' గేయం దర్పణం పడుతోంది. ఈ గేయంలో, నగలు తేలేదని అలిగిన భార్యను లాలిస్తూ, "అన్ని సంపదలకన్నా కోరతగింది ప్రేమ. ఆ హృత్కమలంపు సౌరభమే బ్రతుకులో పరిమళాలు నింపుతుంది. అది లేకపోతే బ్రతుకు చీకటి" అని భర్త వివరిస్తాడు. బ్రతుకు సుఖానికి రాజమార్గమైన ప్రేమ ప్రాశస్త్యం ఈ గేయంలో వర్ణింపబడింది. 'కాసులు' గేయంలో గురజాడవారు పవిత్రమైన దంపతీ ప్రేమకు పట్టాభిషేకం చేశారని సి. నారాయణరెడ్డి అభిప్రాయపడ్డారు.[9] దంపతీ ప్రణయం అప్పారావు సాంఘిక తత్త్వసౌధంలో ఒకానొక అంతస్తు మాత్రమే అంటూ కె. వి. రమణారెడ్డి గురజాడ ప్రేమతత్త్వానికి చెప్పిన వ్యాఖ్యానం ప్రస్తావించదగినది. "ఆయన ప్రపంచించి ప్రవచించిన ప్రేమ తత్త్వం దినుసులోనే భిన్నమైనది, ఉదాత్తమైనదిన్నీ. చెలి దానికి వెలికాను కాని అదే సర్వస్వమూ కాదు. మానవ మహాసమాజాన వ్యక్తుల పరస్పర సహాయ సహకారాలకు, సమష్టి పుష్టికీ మూలకందమైన దే భావమో: దానినే మరొక మాటేదీ లేనట్లు ప్రేమ అన్నాడు కవి."[10]

గురజాడ ఆశించింది విశ్వ శ్రేయస్సునే. ఆరాధించింది మానవ ప్రేమనే. భార్యాభర్తల మధ్యనైనా, స్నేహితుల మధ్యనైనా, అసలు మనిషికే మనిషికీ మధ్య

---

* రమణారెడ్డి, కె. వి. వారి 'మహోదయం' లోని 289-290 పుటలలోని పాదపీఠికలలో ఈయబడిన వివరణ ఆధారంగా వ్రాయబడింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉండవలసిన ప్రేమనే ఆయన వర్ణించారు. మానవాళికి కుదురు కుటుంబమే. మానవ లోకం ప్రేమ లోకం కావాలంటే మనుషుల మధ్య ప్రేమ, అవగాహన నెలకొనాలంటే మొదట కుటుంబం ప్రేమకు నిలయం కావాలి. అందునా మొట్టమొదట భార్యాభర్తల మధ్య ప్రేమలత నవలెత్తాలి. భార్యాభర్తల మధ్య కూడ ప్రేమ కామప్రేరితమైనది కాకూడదు. స్త్రీ పురుషుల మధ్య లైంగిక వాంఛలు వేరు, ప్రేమ వేరు. కేవలం ఆకర్షణ, కోరిక, నిజమైన ప్రేమకు పునాది కాలేవు. మరులు తాత్కాలికం. యౌవనంతోనే అవి మరుగున పడతాయి గానీ ప్రేమ అలా కాదు. కాలంతోపాటు, జీవితంలో రకరకాల అనుభవాలను పంచుకోవడంతో మరింత బలపడుతుంది. మాయా మర్మం లేకుండ అధికారానికి, భయానికి చోటివ్వకుండ, ఆకర్షణ ప్రేరిత మయినది కాకుండా హృదయ స్పందనతో కూడిన స్నేహభావమే భార్యాభర్తల మధ్య నెలకొనాలి. అదే ప్రేమ. బ్రతుకు సుఖానికి రాజమార్గమదే.

'మరులు ప్రేమని మది దలంచకు;
మరులు మరలును వయసు తోడనె:
మాయ, మర్మములేని నేస్తము
మగువలకు మగవారి కొక్కటె
బ్రతుకు సుకముకు రాజమార్గము.'

అని ప్రేమకు నిర్వచనం ప్రవచించారు గురజాడ. అది కూడ మగువలకు, మగ వారికి ఒక్కటే సుమా అని నొక్కి చెప్పారు. స్త్రీ కొక న్యాయం, పురుషుని కొక న్యాయం సరికాదు అని సూచించారు. ఏ చిన్న అవకాశం లభించినా గురజాడ స్త్రీ పురుష సమానత్వాన్ని ప్రతిపాదిస్తూనే ఉన్నారు. "స్త్రీ పురుషులను వేరు వేరు విధంగా విమర్శించే ద్వంద్వ ప్రయోగాలను ఆయన తప్పు పట్టారు"[8] అన్న నార్ల అభిప్రాయం ఎంతైనా నిజం.

భర్త ప్రభువు భార్యను పాలించేవాడు అన్నది పాత రోజుల నాటి మాట. పాలకుడు, పాలితుల మధ్య ఉండేది అధికారమే. స్నేహానికి, ప్రేమకు చోటుండదు. భార్యాభర్తల మధ్య ఉండవలసింది స్నేహబంధం. ప్రాణమిత్రుల సంబంధం, అని గురజాడ అభిప్రాయం.

'మగడు వేల్పన పాత మాటది;
ప్రాణమిత్రుడ నీకు,........'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని నాయకుడు చెప్పటంలో ఈ భావనే కన్పిస్తోంది. పురుషాధిక్య సమాజంలో నివసిస్తూ తాను పురుషుడై ఉండీ స్త్రీ పురుష సమానత్వం గురించీ, సాంఘిక న్యాయం గురించీ అంతగా ఆలోచన చెయ్యడం ఆయన మానవతావాద దృక్పథానికి తార్కాణం.

'ప్రేమనిచ్చిన ప్రేమ వచ్చును.
ప్రేమ నిలిపిన ప్రేమ నిలుచును.'

ప్రేమ తలెత్తవలసింది మొదట తనలో, ప్రేమను నింపుకోవలసింది మొదట తన హృదయంలో అని ప్రతి వ్యక్తి భావించగలిగిననాడు, మనస్సు ప్రేమ భాండమైన నాడు అది ఎదుటివాడిలో ప్రేమను మేల్కొలుపుతుందని కవి భావన. తాను ప్రేమించకుండా ఎదుటివాడి ప్రేమను ఆశించడం స్వార్థానికి చిహ్నం. అపరిపక్వతకు గుర్తు. అలాంటి మనిషిలో ఉండేది ప్రేమకాదు.

ప్రేమను మించిన సంపద లేదు. గాలి పీల్చినంత సహజంగ ప్రేమించడం అనేది జరగాలి. ప్రేమను నిల్పుకోవడానికి, పెంచుకోవడానికి శాస్త్రాలు ఉపకరించవు. ఉపాధ్యాయులు అసలే ఉండరు. ప్రేమను శోధించి సాధించుకోవలసింది ఎవరికివారే. ఆ హృత్కమలంపు సౌరభాన్ని నింపుకోవలసింది మనిషే అని గురజాడ ప్రగాఢ విశ్వాసం. మానవతావాద స్ఫూర్తితో నిండిన గురజాడ ప్రేమతత్త్వం 'కాసులు' గేయంలో ప్రతిఫలిస్తోంది.

దేశభక్తి[11]

ఆంగ్లేయుల పాలనకు ముందు భారతదేశంలో రాజభక్తి, దేశభక్తి అనేవి పర్యాయపదాలుగ వాడబడేవి. రాజభక్తి కలిగి ఉండడమే విశిష్ట లక్షణంగ పరిగణింపబడేది. భారతదేశం చిన్న చిన్న రాజ్యాలుగ ఉండటం వలన 'దేశమంతా ఒకటి' అనే దృష్టి రాజులకూ లేదు; ప్రజలకూ లేదు. ఆంగ్లేయుల పరిపాలనా ఫలితంగానే భారతదేశంలో రాజకీయంగా ఏకత్వదృష్టి ఏర్పడిందనవచ్చు.

'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి' అన్న భావం తరతరాలుగా వినవస్తున్నా, వీరుల గాథలు, యుద్ధ చరిత్రలు గానం చేయబడుతున్నా, యూరోపియను సాహిత్యంలో కనుపించే పేట్రియాటిక్ పొయిమ్స్ వంటివి బ్రిటీషు పాలనకు ముందు భారతీయ సాహిత్యంలో కనుపించవు. ఆంగ్ల సాహిత్య ప్రభావంతోనే దేశభక్తి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గేయాలు భారతీయ సాహిత్యంలో చోటుచేసుకున్నవనవచ్చు. డా॥ రామ్‌బహాల్ తివారి అభిప్రాయంలో[12] బెంగాలుకు చెందిన ఈశ్వరచంద్రగుప్తా (1812-1859), రంగాలాల్ బెనర్జీ (1877-1887) దేశభక్తి గేయాలురచించిన మొదటి భారతీయ కవులు.

"Swadesher kukur puji
Bidesher Thakur feliya"[12]

(నా దేశపు కుక్కలైనా పూజిస్తా
పరదేశపు రాజులైనా పారద్రోలుతా)

—ఈశ్వరచంద్రగుప్తా

"Swadhinata hinatay ke banchite chay he
Ke banchite chay ?
Dasatwa, Shrinkhal balo ke paribe pay he
Ke paribe pay ?"[12]

(స్వేచ్ఛలేని జీవితం కోరేదెవరు ?
తన కాళ్ళను బానిసపు గొలుసుతో కట్టుకునేదెవరు ?)

—రంగాలాల్ బెనర్జీ

తెలుగులో మొదటి దేశభక్తి పూరిత రచన చిలకమర్తి లక్ష్మీనరసింహంగారి కలం నుండి వెలువడింది. [13] 1895వ సంవత్సరంలో ప్రభుత్వపు పన్నులను గర్హిస్తూ ఆయన చేసిన రచనకు ప్రోద్బలం దేశభక్తియే.

'నేల దున్నుదమన్న, జాల తరము పన్ను
నీరు గావలెనన్న నీటిపన్ను
వాణిజ్య మొనరింపవచ్చు బడికి పన్ను
సరకు లమ్ముదమన్న సంతపన్ను....
ఉన్నమట్టుకు తినకుండ నుప్పు పన్ను
ననెడు పన్ను వెదిగదీసె జనులనెల్ల'[13]

1897వ సంవత్సరంలో చింతామణి పత్రికలో ప్రచురింపబడిన పి. రామశాస్త్రిగారి రచన దేశభక్తి అంటే ఏమిటో, దేశభక్తుడెలా ఉండాలో వివరిస్తూ ప్రజల సామూహిక శక్తిముందు రాజులూ, చట్టాలూ నిలువలేవని ప్రబోధించింది. చెన్నాప్రగడ భాను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూర్తిగారి 'భారత ధర్మదర్శనము' అనే రచనలో పారతంత్ర్యంలో దేశం ఎంతగ నిర్వీర్యమైపోతుందో, ప్రతి చిన్నదానికీ యితర దేశాలమీద ఎంతగ ఆధారపడి వున్నదో అద్భుతంగ చిత్రించబడింది. బెంగాలు విభజనను నిరసిస్తూ బిపిన్ చంద్ర పాల్ రాజమహేంద్రవరంలో ప్రసంగిస్తున్నప్పుడు అపువుగ ఉత్తేజంతో చిలకమర్తి వారు పాడిన 'భరత ఖండంబు చక్కని పాడియావు....' అన్న పద్యం ఆంధ్ర ప్రజలను ఉత్తేజపరిచింది.

'భరత ఖండంబు చక్కని పాడియావు
హిందువులు లేగదూడలై యేడ్చుచుండ
తెల్లవారను గడుసరి గొల్లవారు
పితుకుచున్నారు మూతులు బిగియగట్టి'[14]

గురజాడ, రాయప్రోలు, గరిమెళ్ళ, దువ్వూరి, జాషువా మొదలైన తెలుగు కవులందరూ తమ తమ బాణీలలో దేశభక్తి గీతాలను రచించారు. బెంగాలు విభజనతో కుబుసం విడిచిన జాతీయోద్యమ గమనం మరింత వేగవంతమైంది. ఉద్యమాల నడుమ, ఉద్రేకాల కతీతంగ, శాంతిగ, విలక్షణంగ ధ్వనించింది గురజాడవారి దేశభక్తిగేయం. ఆలోచనతో, అవగాహనతో అభ్యుదయంపైపు పయనించమంది. ఎల్లలను అధిగమించి విశాల విశ్వంపైపు దృష్టి మరలించమంది. మానవతకు హారతి పట్టింది. 1913లో ప్రచురింపబడిన గురజాడ 'దేశభక్తి' గేయ రచనాకాలం 1908-1910 మధ్య జరిగి ఉండవచ్చు.

గురజాడవారి దేశభక్తిగేయ పరిధి చాలా విశాలమైనది. అసలు పరిధులే లేవనడం సముచితం. దేశంలో జాతీయ భావాలూ, స్వదేశాభిమానమూ బలం పుంజుకుంటున్న రోజుల్లో బంకించంద్రుని వందేమాతరం గేయంతో ప్రజ ఉప్పొంగుతున్న రోజుల్లో వెలువడింది అప్పారావుగారి ఈ రచన.

దేశంలో సాగుతున్న జాతీయోద్యమానికి కవిగా, వ్యక్తిగా ఎలాంటి చేయూత నివ్వలేదని ఆరోపిస్తూ గురజాడ దేశభక్తిని, జాతీయాభిమానాన్ని కొందరు శంకించటం జరిగింది. ఆయన వ్రాసిన 'దేశభక్తి' గేయంలో విలక్షణంగ ప్రతిఫలించే విశ్వైక్య దృష్టి కూడ చాలామందికి ఆశ్చర్యకరమైన ప్రశ్నగానే మిగిలింది. నిజానికి జాతీయోద్యమం పట్ల గురజాడకు ఎలాంటి చిన్నచూపు లేదు. 1889లో స్థానిక కాంగ్రెస్ సభలో ఆయన ఉపన్యసించటం కూడ జరిగింది. కాకపోతే కాంగ్రెస్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాయకులలో లోపించిన చిత్తశుద్ధి, ప్రజాసంక్షేమం పట్ల ఉన్న అలసత్వం ఆయన అసహనానికి కారణాలనుకోవచ్చు. 1908లో మద్రాసులో జరిగిన కాంగ్రెసు మహాసభకు హాజరయి కాంగ్రెసు వాదుల ఆంతరంగిక కలహాలను, శుష్కోపన్యాసాలను గమనించి 'కాంగ్రెస్ మహాసభ' అన్న ఆంగ్లవ్యాసంలో వ్యంగ్యంగ విమర్శించారు.[15] గురజాడకు కాంగ్రెస్ సమావేశాలు ఎంతగా నిరాశను కలిగించాయో అంతకు రెట్టింపుగా స్ఫూర్తినీ, ఉత్సాహాన్నీ యిచ్చింది, 'ఆల్ థీయిస్టు కాన్ఫరెన్సు'లో సరోజినీ నాయుడు చేసిన ఉపన్యాసం. "తన దేశ ప్రజల ఎదుట ఆమె ఒక మహోన్నతమైన ఆదర్శాన్ని ఉంచింది. రాజకీయ విముక్తికి వేది వాస్తవికమైన ప్రాతిపదికో ఆ ఆదర్శాన్ని ఆమె విప్పి చెప్పింది. అదే సోదరత్వమనే ఆదర్శం".[15] తాను గాఢంగ అభిమానించి విశ్వసించే అభిప్రాయాలే శక్తివంతంగ సరోజినీనాయుడు ముఖతః వెలువడటంతో ఆయన ప్రతిస్పందించారు. బెంగాలు విభజనతో ప్రభంజనంలా రేగిన వందేమాతరం ఉద్యమం, స్వదేశీ ఉద్యమం, అన్నిటికీ మించి నానాటికి నిర్వీర్యమై పోతున్న జాతికి పునరుజ్జీవనం కలగాలన్న గురజాడ తపన ఆయన 'దేశభక్తి' గేయానికి ప్రేరణ నిచ్చాయి.

'దేశమంటే మట్టి కాదోయి
దేశమంటే మనుషులోయి!'

దేశమంటే కొన్ని ఎల్లల మధ్య పరచుకున్న సువిశాల భూభాగంకాదు. ఆ భూభాగంలో వ్యాపించి వున్న కొండలూ, పర్వతాలూ, నదులూ, సముద్రాలూ కావు. దేశమంటే మనుషులు. జీవ చైతన్యం తొణికిసలాడే మనుషులు. దేశంలోని భూమిలో విలువైన ఖనిజాలు ఉండవచ్చు. రత్నరాసులుండవచ్చు. ఆ భూమి జీవ నదులతో సస్యశ్యామలంగ ఉండవచ్చు. కాని దేశమనగానే మొదట స్ఫురణకు రావలసింది మనుషులు. కష్టించి పంటలు పండించి పదిమందికి తిండి పెట్టగలిగే వాళ్ళు. ఖనిజాలను శోధించి సాధించి దేశాన్ని సుసంపన్నం చేసేవాళ్ళు. చేతనా చేతనమైన ప్రకృతికి సార్థకత నిచ్చేది మనుషులు. దేశమంటే మట్టి కాదయ్యా మనుషులు అని గురజాడ నిర్వచించి,

'దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని ప్రబోధించారు. దేశాన్ని ప్రేమించడమంటే మనుషులను ప్రేమించడమే. గురజాడ దృష్టిలో మనిషి అంటే సాటి మనిషే. ధనికుడైనా, దరిద్రుడైనా; ఉన్నతుడైనా, హీనుడైనా సరే మనిషి కాబట్టి ప్రేమించదగినవాడు అని గురజాడ ఉద్దేశం. ఆ మనిషి జాతి వేరైనా, కులం భిన్నమైనా, మతం విభిన్నమైనా అతను ప్రేమార్హుడే. మనిషిని చూడగానే సాటివాడన్న సోదర భావం కలగాలేగాని అతని కులం, జాతి, మతం జ్ఞప్తికి రాకూడదు. సాటివారిని ప్రేమిస్తూ, మంచితనాన్ని పెంచుతూ, జీవనం సాగించడమే ప్రతి వ్యక్తి లక్ష్యమూ అయ్యుండాలి.

శుష్కమైన ఉపన్యాసా లివ్వడం ఆపి సమర్థతను, మంచితనాన్ని చేతలలో చూపాలి. కేవలం దేశాభిమానముందని, దేశభక్తులమని చాటుకుని ప్రయోజనంలేదు. సాటి మనుషులకు ఉపయోగించే సత్కార్యం ఏదైనా చేసి చూపించాలి. వందబోధనలు చెయ్యలేని పనిని ఒక చేత చేసి చూపిస్తుందనే గురజాడ నమ్మకం. కాంగ్రెసు సమావేశాల్లో గొంతుచించుకుని నాయకులు చేసే ప్రసంగాలు ప్రజలను ప్రభావితం చెయ్యడంలేదని గురజాడ గమనించారు. ఉపన్యాసకులలో చిత్తశుద్ధి, కార్యాచరణ లోపించడమే కారణం అని అభిప్రాయపడ్డారు. అందుకే దేశభక్తి గేయంలో

'వొట్టిమాటలు కట్టిపెట్టోయి
గట్టిమేల్ తలపెట్టవోయి !'

'దేశాభిమానం నాకు కద్దని
వట్టి గొప్పలు చెప్పుకోకోయి;
పూని యేదైనాను వొకమేల్
కూర్చి జనులకు చూపవోయి !'

అని కపట దేశభక్తులను హెచ్చరించారు.

సృష్టిలో అన్ని జీవాలవలె మనిషికి కూడ మొదట తీరవలసింది క్షుద్బాధ. కడుపునిండా తిండి ఉన్నప్పుడే కండ కలుగుతుంది. కండ కలిగినవాడే నిజంగా మనిషి. ఆ మనిషి మాత్రమే తన బ్రతుకు తాను బ్రతుకుతూ, సాటి వ్యక్తికీ, సమాజానికీ కూడ ఏదైనా చేయగలడు. అర్ధాకలితో మాడిపోయే మనిషిలోని శక్తియుక్తులన్నీ అణగారిపోతాయి. అతను జీవచ్ఛవం లాంటివాడు. దేశంలో తిండి ఉన్నప్పుడే మానవ సమాజానికి మనుగడ ఉన్నట్లు. శారీరకవార్ధ్యం కలగడానికి, మేధస్సు పెరగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దానికి పుష్టికరమైన ఆహారం మనుషులందరికీ అందాలని గురజాడ అభిమతం. అందుకే పాడిపంటలు పొంగిపొర్లేలా పాటుపడమని పిలుపు నిచ్చారు.

'పాడిపంటలు పొంగిపొర్లే
దారిలో నువు పాటుపడవోయి;
తిండి కలిగితె కండకలదోయి
కండకలవాడేను మనిషోయి !'

మనుషులు నీరసంగా, నిర్వీర్యంగా ఉన్నప్పుడు దేశ ప్రగతిని ఆశించలేం. అందరూ కష్టించినప్పుడే దేశం పాడిపంటలతో తులతూగుతుంది. నిండైన జవ సత్వాలతో ఉత్సాహంతో ఉరకలు వేస్తారు ప్రజలు. అలాంటి ప్రజలే దేశక్షేమంకోసం మరింత పాటుపడగలుగుతారు. సాంకేతిక కళలు అభ్యసించి స్వదేశీ పరిశ్రమలను నెలకొల్పుకోవాలి. దేశాన్ని సుసంపన్నంగా, స్వయం సమృద్ధిగల దేశంగా తీర్చిదిద్దు కోవాలని గురజాడ అభిప్రాయం.

'యీసురోమని మనుషులుంటే
దేశమేగతి బాగుపడునోయి ?
జల్దుకొని కళలెల్ల నేర్చుకు
దేశి సరుకులు నించవోయి !'

అయితే అంతటితో తృప్తిపడకూడదు. అంతర్జాతీయ వాణిజ్యంలో కూడ ముందడుగు వెయ్యాలని ఉత్సాహపరిచారు. అంతేగాక ధనార్జన చెయ్యలేని వారికి గౌరవ మర్యాదలు లభ్యంకావు సుమా అని హెచ్చరించారు.

'అన్నిదేశాల్ క్రమ్మవలె నోయి
దేశి సరుకుల నమ్మవలెనోయి;
డబ్బు తేలేనట్టి నరులుకు
కీర్తి సంపద లబ్బవోయి !'

ఆదర్శాల మబ్బులలో పయనించేవారు గురజాడ హెచ్చరికకు విస్తుపోవచ్చు. గురజాడ వంటి భావుకుడు ఇలా ఎందుకు వ్రాశాడా అని ఆశ్చర్యపోవచ్చు. కాని గురజాడ ఆలోచనలకు కేంద్రం మనిషి, అతని ప్రగతీ. ఆర్థిక హైన్యత వ్యక్తినైనా దేశాన్నైనా ఎంతగా దిగజారుస్తుందో, నైతిక పతనానికి ఎంతగా దోహదం చేస్తుందో తెలుసును కనుకనే ప్రజాకవి ఇలా వ్రాశారనిపిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రమశక్తిపట్ల గురజాడకు అపారమైన గౌరవం, నమ్మకం ఉన్నాయి. తన డైరీలో గురజాడ వ్రాసుకున్న మాటలే 'పని' పట్ల ఆయనకున్న విశ్వాసాన్ని తెలుపుతున్నాయి. "పనిమీదనే నాకు ధ్యానం. పరిపూర్ణ విశ్వాసం. పనీపాటూ లేకుండా బాగుపడాలనుకునే వాళ్ళమీద నాకు సానుభూతి వుండదు. నిరంతరం పనిచేయడం నాకొక అలవాటు. పనికి పనే పరమావధి ఫలితం మాట తరువాత"[16]

మానవ మనస్తత్వంలోనే గత స్మృతులను తలుచుకొని ఆనందించడంద్వారా వర్తమానంలోని కష్టాలను భరించేందుకు, వీలైతే విస్మరించేందుకు ప్రయత్నించే లక్షణం అంతర్గతమై వుంది. గురజాడ కాలంనాటి కవులు, స్వాతంత్ర్యోద్యమాన్ని నడుపుతున్న నాయకులు కూడ భారతదేశ గతవైభవాన్ని ప్రస్తుతించారు. గత వైభవాన్ని పునరుద్ధరించుకుందామన్న అభిమానాన్ని ప్రజలలో రేకెత్తించేందుకు ప్రయత్నించారు. గురజాడ కది రుచించలేదనిపిస్తుంది. ఆయన కోరుకున్నది పునరుద్ధరణ కాదు, పునరుజ్జీవనం. గత వైభవాన్ని తలచుకొన్నందువల్ల ప్రయోజనం శూన్యమని గురజాడ అభిప్రాయం. అందుకే

'వెనక చూసిన కార్యమే మోయి ?
మంచి గతమున కొంచెమేనోయి
మందగించక ముందు అడుగేయి
వెనుకపడితే వెనకేనోయి !'

అని హెచ్చరించారు. గురజాడ ప్రగతిశీలక దృక్పథానికీ, జాతిని చైతన్యవంతంగా, నిత్యనూతనత్వం వేపు నడిపించాలనే ఆకాంక్షకూ అద్దంపడుతోంది ఈ చరణం.

గురజాడ కత్తి వైరానికివ్యతిరేకి. ఆయన యుద్ధాలను కంటగించుకున్నారు.చరిత్ర పరిశోధకునిగా వ్యర్థకలహాలు, ఓర్వలేమి తనం చరిత్ర రూపురేఖలను ఎలామార్చాయో గురజాడ అధ్యయనం చేసారు. మనిషి జీవితం సంకుచితంగా, దుఃఖమయంగా, నికృష్టంగా మారటానికి కూడ స్పర్ధలూ, ఓర్వలేనితనమూ ముఖ్యకారణాలని గమనించారు. స్పర్ధలూ, వైరాలూ విద్యా వ్యాపారాలలో తప్ప మిగిలిన విషయాలలో వినాశ హేతువులు. ఓర్వలేమితనం పిశాచం లాంటిది. మానవతను నాశనం చేసి నరకాన్ని సృష్టించగలదు. ఇందుకు భిన్నంగా పరస్పర సహకారం, ఐకమత్యం మానవ జీవితాన్ని సుఖవంతం చేస్తాయి. ఈ భావనతోనే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ఓర్వలేమి పిశాచి దేశం
మూలుగులు పీల్చేసెనోయి;
ఒరుల మేలుకు సంతసిస్తూ
ఐకమత్యం నేర్చవోయి !'

అన్నారు గురజాడ. సాటివారి మేలులో మన మేలును చూడగలగాలి. ప్రతి వ్యక్తీ తన సౌఖ్యాన్ని కొంచెమైనా తగ్గించుకొని ఎదుటివానికి తోడ్పడాలి. సాటి మనిషికి అండగా నిలబడటంలోనే మానవత్వానికి సార్థకత ఉందని గురజాడ విశ్వాసం. కను కనే ఆ మానవతావాది

'స్వంతలాభం కొంతమానుకు
పొరుగువాడికి తోడుపడవోయి'

అని అర్థించారు. స్వార్థత్యాగం అందరూ చెయ్యలేని పని. అందుకే స్వార్థాన్ని పూర్తిగా త్యాగం చేయమనలేదు గురజాడ. కొంత త్యాగం చేసి పొరుగువాడికి తోడుపడమని కోరారు.

దేశభక్తి గేయంలో గురజాడ విశ్వమానవ ప్రేమను ప్రబోధించారు. అడ్డు గోడలను తొలగించి మానవజాతిని ఒక త్రాటిమీద నిలపగలిగే మహాశక్తి ప్రేమ ఒకటే అని గురజాడ విశ్వాసం. మనిషిని మనిషిగా చూడగలిగినప్పుడు, ప్రేమించ గలిగినప్పుడు వైషమ్యాలన్నీ తొలగిపోతాయి. కులం, జాతి, మతం, దేశం మొద లైన వాటిని పురస్కరించుకుని చేసే యుద్ధాలకు, అనర్థాలకు తావే ఉండదు. అందుకే ఆ మానవతావాది

'దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా' అని కోరారు.
'చెట్టపట్టాల్ పట్టుకుని
దేశస్థులంతా నడవవలెనోయి
అన్నదమ్ముల వలెను జాతులు
మతములన్నీ మెలగవలె నోయి !' అని ఆకాంక్షించారు.

విశ్వమానవ ప్రేమ సూత్రంతో మానవు లందరూ బంధితులైన రోజునే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మానవతావాద లక్షణాలనదగిన స్వేచ్ఛ, సహకారం, సహనం, సాంఘిక న్యాయం, సమాజ సహజ లక్షణాలవుతాయి.

గురజాడకు పూర్వం, గురజాడ కాలంలోనూ, గురజాడకు అనంతరం, తెలుగులోనూ, యితర భాషలలోనూ చాలా దేశభక్తి గేయాలు వెలువడినవి. ఆ గేయాలన్నిటిలోనూ విలక్షణత్వాన్ని సంతరించుకుంది గురజాడ దేశభక్తి గేయం.

గురజాడకు పూర్వం వెలువడిన బంకించంద్రుని 'వందేమాతరం' గేయం జాతీయోద్యమానికి బాసటగ సభల్లో, సమావేశాల్లో ఆలాపించబడింది. బంకిం భారత దేశాన్ని మాతృమూర్తిగ దర్శించారు. భారతదేశ భౌగోళిక సౌందర్యాన్ని భక్తితో కీర్తించారు.

రవీంద్రుడు గురజాడకు సమకాలికుడు. రవీంద్రుని 'Where the mind is without fear' గేయం[17] కూడ దేశభక్తి గేయాల కోవలోనికి చెందినదే. స్వేచ్ఛాయుత సత్యానికి, అవధులు లేని విజ్ఞానానికి, భయాలులేని విశాల ప్రపంచంలోనికి, మౌఢ్యాలకు తావివ్వక హేతువుకి బ్రహ్మరథం పట్టే చోటికి, ఆ స్వాతంత్ర్య భూమికి తన దేశ ప్రజలందరూ పయనించాలని కోరుకున్నారీ గేయంలో. ఈ గేయంలో రవీంద్రుడు కోరిన స్వాతంత్ర్యం ఆయన మానవతావాద దృక్పథాన్ని చాటి చెపుతోంది. రవీంద్రుని 'జనగణమన' గేయం మాత్రం భారతదేశాన్ని ఉద్దేశించి వ్రాయబడింది. హిమాచలం నుండి కన్యాకుమారి వరకు పరచుకున్న విశాల భూభాగంలోని వివిధ రాష్ట్రాలు, కొండలు, నదులూ ఈ గేయంలో స్మరించబడ్డాయి.

ఇక్బాల్ వ్రాసిన 'తరానా-ఇ-హిందీ' అన్న గేయం కూడ ఈ సందర్భంలో పరిశీలించదగింది. "సారే జహాసే అచ్ఛా హిందూస్తాన్ హమారా' అని భారత దేశాన్ని కీర్తించారు ఈ కవి. ప్రపంచంలోనే అత్యుత్తమమైన ఈ దేశంలో వేలాది నదులు ఒడిలో బిడ్డలై ఆడుకుంటున్నాయని, స్వర్గానికే అసూయ కలిగించే రమణీయమైన ఆరామమని, ఆ తోటలోని బుల్బుల్ పిట్టలే ప్రజలని, ద్వేషంతో కాక సఖ్యాభావంతో సంచరించమని ఆయన ప్రబోధించారు.

తమిళకవి సుబ్రహ్మణ్య భారతి 1908 లో 'స్వదేశ గీతంగళ్' రచించారు. భారతి ముందుచూపునకు, స్వాతంత్రేచ్ఛకు, జాతీయతకు, మానవతావాద దృక్పథానికి నిదర్శనాలు ఆయన గేయాలు. 'భారతదేశం' అన్న గేయంలో భారతి దేశాన్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అఖండ భారతంగా దర్శించారని స్పష్టమవుతోంది. ఉన్న భేదాలను అంగీకరిస్తూ, ఒకరి నొకరు ప్రేమించుకుంటూ, గౌరవించుకుంటూ, యిచ్చి పుచ్చుకుంటూ ఒక తల్లి బిడ్డలవలె వివిధ జాతులూ, మతాలూ కలసి బ్రతకాలంటూ భారతి దేశ ప్రజలను 'వందేమాతరం' అనే గేయంలో ఇలా హెచ్చరించారు.

'ఎన్నో జాతులు మనలో వుండేను
ఏమది న్యాయం యితరుల జోక్యం?
ఒక తల్లి పిల్లలు కలహించుకున్నా
అన్నదమ్ములే వారెన్నటికీ
కలసి గట్టుగ ఉంటేనే మనముండేము
సఖ్యత తప్పిస్తే అవమానం మిగిలేను'[18]

గురజాడ, భారతి యిరువురూ కూడ జాతి కంతటికీ అరమరికలు లేని స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లభించాలని వాంఛించారు. ఇరువురూ జాతి, మత భేదాలు కూడదని చెప్పారు. మంచి చెడులు రెండే కులాలన్నారు. ఐకమత్యాన్ని మించింది లేదని ప్రబోధించారు.

గురజాడ వ్రాసిన దేశభక్తి గేయంపైన టెన్నిసన్ రచనల ప్రభావం ఉంటి ఉండవచ్చునని సి. నారాయణరెడ్డి, కె. వి. రమణారెడ్డిగారలు అభిప్రాయపడ్డారు. టెన్నిసన్ వ్రాసిన 'Love thou they land' గేయాన్ని అప్పారావుగారు చూసి వుండవచ్చు అంటూ నారాయణరెడ్డిగారు పోలికలు, భేదాలు చూపారు.[19] టెన్నిసన్ వ్రాసిన 'Ode sung at the opening of the international exhibition' గేయం కూడ అప్పారావుగారికి కొంత స్ఫూర్తిని కలిగించి వుండవచ్చునని రమణా రెడ్డిగారు ఊహిస్తున్నారు.[20] ఈ విమర్శల కారణంగ టెన్నిసన్ భావాలు గురజాడను ఎంతవరకు ప్రభావితం చేశాయో పరిశీలించటం జరిగింది. కవితా దృష్టితో పరిశీలిస్తే టెన్నిసన్ మహాకవి. జీవితకాలంలో అంతటి ప్రాభవాన్ని, ప్రాచుర్యాన్ని పొందిన కవులు తక్కువ. అయితే తరువాతి తరాలవారు టెన్నిసన్ పట్ల చులకన, అనిష్టత పెంచుకున్నారు. దానికి కారణాలు ఆయన సంకుచితత్వం, సామ్రాజ్యతత్త్వం. రాజకీయంగ సామ్రాజ్యవాదానికి ఎసరుపెట్టే ఏ విప్లవాన్నీ ఆయన హర్షించలేదు. అసలు ప్రజాస్వామ్యంలోనే టెన్నిసన్‌కు విశ్వాసం లేదు. టెన్నిసన్ గీతాలలో ప్రతిఫలిం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చిన దేశభక్తి సంకుచితమైనది. తన దేశం, తన ప్రజలు, తన నీతి అనే పరిధులను ఆయన దాటలేకపోయారు.

'There is no land like England
Wherever the light of day be
There are no hearts like English hearts
Such hearts of Oak as they be
There are no men like English men
So tall and bold as they be'[21]

కాప్టెన్ - రకెట్ల అభిప్రాయం ఈ సందర్భంలో గమనించదగినది. 'It would have been the better and the sweeter if Tennyson had understood other nationalities as well as had his own race, since cosmopoliton sympathies strengthen in place of weakening the spirit of patriotism'[21]

టెన్నిసన్ సాంఘికపరమైన మార్పులను ఏ రూపంలోనూ ఆహ్వానించలేకపోయారు. స్త్రీల విషయంలో, ప్రేమ భావనలో, సామాజిక నిబంధనల విషయంలో ఆయన పూర్తిగ తన తరానికి ప్రతినిధి. శ్రామికుల, కర్షకుల కష్టాలు టెన్నిసన్‌కు పరిచితాలే. వారి కన్నీటి గాథలను 'ది ప్రిన్సెస్', 'ది చిల్డ్రిన్ హాస్పిటల్', 'రిజాపా' మొదలైన గేయాలలో అక్షరబద్ధం చేశారు. అయితే వారి కష్టాలకు కారణం లోపభూయిష్ఠమైన సామాజిక వ్యవస్థ అనడానికి బదులు వాళ్ళ పాపాలే వారి దైన్యానికి, హైన్యానికి కారణమని వ్రాసాడాయన. స్త్రీ స్వేచ్ఛకు, స్త్రీ పురుషుల సాంఘిక సమానత్వానికి టెన్నిసన్ వ్యతిరేకి. 'ది ప్రిన్సెస్' గేయంలోని ఈ క్రింది చరణాలు అందుకు సాక్ష్యం.

'Man for the field and woman for the hearth
Man for the sword and for needle she
Man with the head and woman with the heart
Man to command and woman to obey'[22]

టెన్నిసన్ రచనలను గురజాడ పఠించి వుండవచ్చు. టెన్నిసన్ గేయాలలోని భావాలవంటివి ఒకటి రెండు చోట్ల గురజాడ గేయంలో కనిపిస్తున్న మాట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాస్తవం. అయితే ఆ భావ సారూప్యం యాదృచ్ఛికం మాత్రమే. నిజానికి ఆ యిరువురి కవుల దృక్పథంలో కనిపించేది వైరుధ్యమే. "ఆధునిక మహిళ చరిత్ర తిరగ రాస్తుంది" అని ఆశించిన ప్రగతిగామి, "దేశమంటే మట్టి కాదోయి దేశమంటే మనుషులోయి" అని ప్రబోధించిన కవి,

'యెల్ల లోకము వొక్క యిల్లై,
వర్ణభేదములెల్ల కల్లై
వేలనెరుగని ప్రేమ బంధము
వేడుకలు కురియ,
మతములన్నియు మాసిపోవును
జ్ఞానమొక్కటి నిలిచి వెలుగును...'

అని ఆకాంక్షించిన మానవతావాది అయిన గురజాడపై టెన్నిసన్ ప్రభావం అంతగా లేదనిపిస్తుంది.

పూర్ణమ్మ[23]

'పూర్ణమ్మ' కథాకావ్యంలో ముక్కుపచ్చలారని ముగ్ధ అయిన పూర్ణమ్మ కథా నాయిక. ఆమె లేత బ్రతుకు కన్యాశుల్కమనే సాంఘిక దురన్యాయానికి పాల్పడి ఎలా వసివాడి పోయిందో ఈ గేయంలో వర్ణించబడింది. పరిసరాలను పరిమళ భరితం చేయవలసిన చిన్నిమొగ్గ పుష్పించకుండానే నేలరాలిపోయింది. ఈ కథ ఒక్క కన్యది కాదు. వేనవేల కన్యల మౌనవేదనకు అక్షరరూపం.

అమాయకత్వమూ, లాలిత్యమూ, పవిత్రతా రంగరించి పూర్ణమ్మకు ప్రాణ ప్రతిష్ఠ చేశారు గురజాడ. మాటలకందని ఆర్ద్రత మనసులో నింపుకుని చేయిజాచి పూర్ణమ్మకు చేయూత నివ్వలేని నిస్సహాయత కళ్ళనీళ్ళు నింపుతోంచే ఏ రూపంలో నైనా మనిషి మౌఢ్యానికీ, నైచ్యానికీ, అమానుష చర్యలకి అమాయకులు, అసహాయులు బలి కాకూడదనే స్థిరనిశ్చయం పాఠకుడిలో కలగడానికి గురజాడవారి పూర్ణమ్మ కథ ఉపకరిస్తుంది.

నిసర్గ రమణీయమైన ప్రకృతి ఒడిలో కొండకోనల నడుమ కొలని గట్టున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వెలసింది దుర్గగుడి. ఆ దేవిని పూజించే పూజారింట పుట్టిన పుత్తడిబొమ్మే పూర్ణమ్మ. జగజ్జననిని ఎనలేని భక్తివిశ్వాసాలతో ఆయా వేళల పూసిన పూవులతో, ఆయా ఋతువులలో పండే పళ్ళతో కొలిచేది పూర్ణమ్మ. నాగరికతకు దూరంగ సహజ సుందరమైన ఆవాతావరణంలో ధనలోభం కరాళనృత్యం చేసింది. ఆచారాన్ని అడ్డంపెట్టుకుని కాసుకు ఆశపడి పూర్ణమ్మను తల్లిదండ్రులు ఒక ముసలికిచ్చి ముడివేశారు. కూతురుపట్ల ప్రేమ అడ్డుపడలేదు. చిన్నపిల్లను ముసలికివ్వడం అన్యాయమనీ తోచలేదు. కన్యాశుల్కం గ్రహించి కన్యనిచ్చి ఎవరికైనా వివాహం చేయడం శాస్త్రబద్ధమనే నమ్మిక ఆ రోజుల్లో ఉండేది. అది ఆచారంగ స్థిరపడటానికి కారణం మనిషిలోని ధనవ్యామోహమే. తమ కన్నబిడ్డలను కాటికి కాళ్ళుచాచిన వాళ్ళకిచ్చి పెళ్ళిచేసి వాళ్ళు వైధవ్యం పొందిన తరువాత విధవలనే పేరిట వాళ్ళ బ్రతుకును మరింత నికృష్టం చేసి అంతా విధి లిఖితం అని తప్పుకునే ప్రబుద్ధులు శాస్త్రాల చాటునా, సంప్రదాయాల మాటునా తమ ధన లాలసతను మరుగుపరిచేవారు.

పెళ్ళిలో భర్తను చూడగానే పూర్ణమ్మలో నవ్వులూ, మురిపాలూ మరుగునపడ్డాయి. ఆటపాటలన్నీ మరచి దుర్గను చేరి విలపించిందామె. తల్లీ, తండ్రీ చేసిన అన్యాయాన్ని అమ్మలగన్న అమ్మకు విన్నవించుకుంది. కాపురానికి తీసుకుపోవచ్చిన భర్తతో పంపటానికి పూర్ణమ్మను సిద్ధపరిచారు. వదినలు చేసిన అలంకారాలు, భర్త తెచ్చిన సొమ్ములు ఆమెను కదిలించలేదు. తల్లిదండ్రుల దీవెనకు మాత్రం పక్కున నవ్వుతుంది.

'పెద్దలకప్పుడు మొక్కెను పూర్ణమ
తల్లీ తండ్రీ దీవించ్రీ:
దీవన పింటూ పక్కున నవ్వెను
పుత్తడిబొమ్మా పూర్ణమ్మ!'

వదినలు అలంకరిస్తున్నప్పుడు, అత్తింటికి పంపటానికి సిద్ధంచేస్తున్నప్పుడు పూర్ణమ్మ నిర్లిప్తంగా ఉండిపోయింది. ఆరాటమూ, ఆలోచనా ఏదీ వ్యక్తం చేయలేదామె. యాంత్రికంగా నుసలుతూన్న ఆమె మనసులో ఏ సుడిగుండాలు తిరుగుతున్నాయో, ఎంత బడబాగ్ని దాగివుందో ఎవరికీ తెలియదు. తల్లిదండ్రుల దీవెన వినగానే పక్కున నవ్వుతుందామె. ఆ నవ్వు ఉప్పెనలా వచ్చింది. ఆమె అంతక్రితం కనబరచిన నిబ్బరమంతా తుఫాను ముందర ప్రశాంతత వంటిది. అంతవరకూ ఆమెలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గూడుకట్టుకున్న విషాదమూ, బడబాగ్ని లాంటి దుఃఖమూ, అశక్తత, నిస్సహాయత అన్నీ ఆ నవ్వులో బహిర్గతములయినాయి. ఏడ్పురూపంలో బయటపడవలసిన ఆమె అలజడి అంతా పక్కన నవ్విన నవ్వు ద్వారానే మరింత శక్తివంతంగా చిత్రీకరించ బడింది. గొప్ప మానసిక శాస్త్రవేత్తలా పూర్ణమ్మ వ్యధను చిత్రించారు గురజాడ.

"అమ్మను అయ్యను కానండీ, అమ్మల కమ్మయైన దుర్గమ్మను భక్తితో కొలవండీ, నలుగురు కూచుని నవ్వే వేళల్లో నా పేరొకతరి తలవండీ" అంటూ పూర్ణమ్మ చెబుతున్నపుడు,

'బలబల కన్నుల కన్నీరొలికెను
పుత్తడిబొమ్మ పూర్ణమ్మకు
కన్నులు తుడుచుకు కలకల నవ్వెను
పుత్తడిబొమ్మా పూర్ణమ్మ.'

అని గురజాడ చిత్రించిన భావచిత్రం పూర్ణమ్మ సంయమనానికి సంకేతం. మనిషి అనుభూతులను గురజాడ ఎంత లోతుగా పరిశీలించారో కూడ ఈ వర్ణన తెలుపు తోంది. అంతలో ఏడ్పు అంతలోనే నవ్వే ఆమె విషాదం ఆత్మీయుల హృదయాలను కలతపరుస్తుంది. ప్రేమాస్పదురాలు, స్నేహశీలియైన పూర్ణమ్మకు వీడ్కోలివ్వవలసి రావడం వారిని బాధపెడుతుంది. ముసలి భర్తతో ఆమె గడపబోయే జీవితాన్ని గురించిన ఆలోచన వారిని కృంగదీస్తుంది. అందుకే వారందరూ కంటతడి పెట్టింది. అయితే పూర్ణమ్మ తన జీవితానికే వీడ్కోలు పలకబోతోందని వారికి తెలీదు. పాఠకు నికి కూడా చివరి వరకూ తెలియదు. పూర్ణమ్మకు మాత్రం తన గమ్యమేమిటో తెలు సును. ఆమెది దృఢనిశ్చయం. తల్లీ,తండ్రీ చేసిన వివాహం పూర్ణమ్మలో విషాదాన్ని నింపింది. అయితే తల్లిదండ్రుల్నీ, ఆ వివాహాన్నీ ఎదిరించి పోరాడగల వయస్సు కాదు ఆమెది. సంప్రదాయాల సంకెళ్ళను విడగొట్టగలిగే స్థైర్యమూ లేదు. కాని ఆమెలో భావుకత ఉంది. కన్నెకు సహజమయిన కలలూ, జీవితం పట్ల ప్రేమ, ఆసక్తీ ఉన్నవి. అందుకే ఆమె జీవచ్ఛవంలా బ్రతకదలుచుకోలేదు. ధైర్యంగ తన సమస్యకు తానే పరిష్కారాన్ని చూసుకుంది. ఆత్మత్యాగం పూర్ణమ్మ విషయంలో బలహీనతను సూచించదు. ఎప్పటిలాగా పూలహారాలతో దుర్గను కొలవడానికి వెళ్ళిన పూర్ణమ్మ తిరిగి రాలేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'కన్నుల కాంతులు కలవల చేరెను
మేలిమి జేరెను మేని పసల్ !
హంసల జేరెను నడకల బెడగులు
దుర్గను జేరెను పూర్ణమ్మ.'

అని పూర్ణమ్మ నిష్క్రమణను కవి సూచించారు.

అపురూపమైన కన్య పూర్ణమ్మ. అసాధారణమైన సౌందర్యం, లలితమైన స్వభావం, ఆ రెంటికే మరింత వన్నెనిచ్చే ప్రేమించగల హృదయం పూర్ణమ్మ సొమ్ములు. తాను మరణించాలని నిశ్చయించుకొని అన్నదమ్ముల నుండి వీడ్కోలు తీసుకుంటూ తన జీవిత వినాశనానికి కారకులైన తల్లిదండ్రులను జాగ్రత్తగ చూసుకోమని చెబుతుందామె. కాసుకులోనై కర్కోటకుడిగ మారాడు కనుకనే తండ్రి అంతటి ప్రేమ హృదయిని పట్ల అంత ద్రోహాన్ని చెయ్యగలిగాడు. ఆత్మీయులందరూ విషాదంలో మునిగి ఉంటే తాను మాత్రం అల్లుడి డబ్బును తలుచుకొని మురిసిపోగలిగాడు.

'కాసుకు లోనై అల్లుని తలుచుకు
ఆనందించెను అయ్యోకడే.'

మనిషి జీవితంలో డబ్బుకి ఉండవలసిన దాని కన్నా ఎక్కువ ప్రాధాన్యం ఉండడమే చాలా అనర్థాలకు హేతువు. మనిషిలోని ధనలోభం, కన్యాశుల్క దురాచారం, పూర్ణమ్మలాంటి కన్యల కన్నీటి గాథలకు హేతువులుగా ఈ గేయంలో గురజాడ చిత్రించారు.

వ్యక్తి స్వార్థాలకు, సంకుచితత్వాలకు వ్యవస్థను అడ్డుపెట్టుకోవడం అనాదీ నుండీ జరుగుతున్నదే. వ్యవస్థను అధికారంతో సంస్కరించవచ్చు కాని ఆ సంస్కరణ అమలులోకి రావాలంటే మనిషిలో మార్పు రావాలి. మనిషిలో మార్పు రాని పుడు సమస్య తాత్కాలికంగా సమసిపోయి తదుపరి రూపాంతరం చెందుతుందే తప్ప సమూలంగా నాశనం కాదు. ఉదాహరణకు గురజాడ కాలంలో స్త్రీలు 'కన్యాశుల్కం' మూలంగా బాధపడ్డారు. ఈ కాలంలో వరకట్నాల మూలంగా పీడించబడుతున్నారు. తార్కికంగా ఆలోచించి చూస్తే 'కన్యాశుల్కం' వల్ల స్త్రీలు బాధితులయినప్పుడు 'వరశుల్కం' వల్ల పురుషులు యిబ్బందులు పడవలసి వుంది. కాని అలా జరగలేదు. ఆ కాలంలో కన్యాశుల్కం కారణంగా ఈడూ జోడూ చూడకుండా ఎవరో ఒకరికిచ్చి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెళ్ళి చేయడం వల్ల స్త్రీ జీవితం నికృష్టమయింది. ఈ కాలంలో 'వరకట్నం' మూలంగా అసలు పెళ్ళి జరగడమే కష్టమై కొంతమంది స్త్రీలు ఆజన్మాంతం కన్యలుగ వుండిపోవలసిన స్థితి తటస్థించటం, మరి కొంతమంది అకాల బాలవన్మరణాలకు గురి కావటం జరుగుతోంది. దీనిని బట్టి ఆచారం ఏదైనా, పురుషాధిక్య ప్రపంచం కావడం మూలంగా స్త్రీలే బాధితులవుతున్నారన్నది స్పష్టం. స్త్రీ పురుషుల సాంఘిక సమానత్వ మొక్కటే స్త్రీల సమస్యలకు నిజమైన పరిష్కారం. స్త్రీ పురుష సమానత్వం సిద్ధిం చాలంటే వ్యవస్థతోపాటు మనిషిలో కూడ మార్పు రావాలని గురజాడ అభిప్రాయం మనిషిలో మార్పుకోసమే ఆయన రచనలన్నీ ఉద్దేశించబడ్డాయి.

గురజాడ అసాధారణ కథాకౌశలం కారణంగా 'పూర్ణమ్మ' కథా కావ్యం పాఠకునిలో ఆర్ద్రతను, సహానుభూతిని నింపుతుంది. ఆర్ద్రత, సహానుభూతి అపూర్వమైన శోధన శక్తి గల మానవత్వపు లక్షణాలు. ఇవి స్వార్థాలను, సంకుచిత త్వాలను కడిగివేసి మానవ హృదయాలను ప్రేమతో నింపగలవు.

కన్యక[24]

'కన్యక' గేయానికి మూలం చరిత్ర ప్రసిద్ధమైన 'కన్యక' వృత్తాంతము. చరి త్రలో కన్యక పెనుగొండను పాలిస్తున్న కుసుమ శ్రేష్ఠి కూతురు కుసుమ శ్రేష్ఠి వేంగీ చాళుక్యులకు సామంతరాజు. విమలాదిత్య విష్ణువర్ధన చక్రవర్తి పెనుగొండకు రాగా వాసవీకన్యక మంగళారతి పడుతుంది. రాజు కన్యకను మోహిస్తాడు. 'కన్యక' పరమే శ్వరి కర్పితమైన గౌరబాలిక. * గౌరబాలికలు బాలనగరులనే * పెళ్ళాడాలని కుల నియమం. అందువలన వైశ్యకులం రాజు కోర్కెను నిరాకరించింది. కాని రాజు పట్టుదల వదలలేదు. దండయాత్ర జరిగింది. కన్యక మరి 102 మంది వైశ్య దంప తులు అగ్ని గుండాలలో ప్రవేశించి ప్రాణ త్యాగం చేశారు. కుల నియమం పట్ల గౌర వంతో, రాజు అహంకారాన్ని అణచాలనే పట్టుదలతో వైశ్యులు భీకరంగ పోరాడారు. రాజు మరణించాడు. దానితో విష్ణువర్ధనుని కుమారుడు రాజరాజ నరేంద్రుడు కన్యక అన్నయైన విరూపాక్షుని క్షమని పొంది అతనిని పెనుగొండకు రాజును చేసినట్లుగ

---

* ఆ కాలంలో తమ బిడ్డలలో కొంతమందిని పరమేశ్వరి కర్పించే సంప్ర దాయముండేది. ఆలా పరమేశ్వరి కర్పితమైన బాలికలను గౌరబాలికలని, బాలురను బాలనగరులని వ్యవహరించేవారు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కథ ప్రచారంలో ఉంది. * చారిత్రకంగా ఉన్న మూలకథాంశాన్ని మాత్రమే గురజాడ గ్రహించారు. గురజాడ చేతిలో కన్యక కథ పూర్తిగ క్రొత్తరూపును పొందింది. గురజాడ గేయకథలోని కన్యక తండ్రి వర్తకుడు. రాజు ఆనగరాన్ని పాలించే రాజు. దేవతార్చనకై దేవళానికి పోతున్న కన్యకను చూచి రాజు అక్రమానికి పాల్పడతాడు. రాజు ప్రవర్తన మూలకథలో కన్న మరింత నికృష్టంగ ఉంది. కన్యక పాత్ర మరింత ఉదాత్తంగ చిత్రించబడింది.

'కన్యక' గేయంలో రాజు అవినీతికి ప్రతిరూపం. అహంకారంతో, మదంతో కళ్ళు మూసుకుపోయిన అతనిలో మంచీ-చెడూ, న్యాయం-అన్యాయం అనే విచక్షణ నశించింది. పట్టపగలు రాజవీధిలో నడుస్తున్న స్త్రీని బలాత్కారం చెయ్యడానికి ప్రయత్నిస్తాడు. చుక్కలలో చంద్రునిలా చెలికత్తెలతో దేవళానికి వెళ్తున్న కన్యకను చూడగానే

'పట్టవలెరా దీని బలిమిని
కొట్టవలెరా మరుని రాజ్యం
కట్టవలెరా గండపెండెం
రసిక మండలిలో'

అనుకోవడంలో రాజు కాముకత్వం, దౌష్ట్యం వెల్లడవుతున్నాయి. జంతువులలో కూడ ఇలాంటి ప్రవృత్తి కనుపించదు; అవి ప్రకృతి న్యాయానికి లోబడి ఉంటాయి. అధికార మదాంధుడైన రాజులో ధర్మాధర్మ విచక్షణ లేదు.

'రాజు తలచిందేను ధర్మం
రాజు చెప్పిందెల్ల శాస్త్రం'

అని అతని అహంకారం. ఎలాంటి వ్యతిరిక్తతా ప్రదర్శించకుండా ధర్మమార్గాన కన్యకను స్వీకరించమని సెట్టి పలికిన పలుకులు కూడ అతని అహాన్ని తృప్తిపరచలేకపోయాయి. కన్యక అతని దృష్టిలో తాను వేటాడిన జంతువు.

'డేగ, పిట్టను పట్టి విడుచున ?
కన్నె, యింటికి మరలి నడుచున'

---

* చారిత్రక ఇతివృత్త వివరణకు ఆధారం : కె.వి. రమణారెడ్డి. సప్తాశ్వాలు. మహోదయం. విశాలాంధ్ర ప్రచురణ, 1969, పేజీ 320.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పట్టపగలు నడివీధిని పట్టబోయిన రాజు దౌష్ట్యం కన్న, తనకు ఎదురైన ఆపదకన్న, సమాజంలో ప్రజల ధన, మాన, ప్రాణాలకు భద్రతలేదన్న విషయం కన్యకను ఎక్కువగా బాధించింది. ఆపదలోకూడ ఆమె చిత్త స్థయిర్యాన్నికోల్పోదు. సామాన్య స్త్రీలా దిక్కుతోచక కంగారుపడదు. పరిస్థితిని ఎదుర్కొనడానికి ప్రయత్నిస్తుంది. సామాజిక పరిస్థితులను గురించి ఆమెకు సరైన అవగాహన ఉన్నది. తండ్రి, యితర కులపెద్దలు, ప్రజలు కనబరచిన భీరుత్వాన్ని, బానిసత్వాన్ని మౌనంగ గమనిస్తుంది.

'ముట్టబోకుడు, దేవకార్యం
తీర్చివచ్చెద, నీవు పట్నం
యేలు రాజువు, సెట్టి కూతుర
నెటకు పోనేర్తున్'

అంటూ యుక్తియుక్తంగా రాజును ఆపుతుంది. దైవకార్యం ముగించి రావడానికి రాజు ఒప్పుకున్న తరువాత శక్తిని పూజించి అగ్నిగుండం దగ్గర నిలిచి తన చుట్టూ వున్నవారిని ఉద్దేశించి,

'ఆలుబిడ్డల కాసుకొనుటకు
ఆశలే దొక్కొ
కులము లోపల ?

'పట్నమేలే రాజు అయితే
రాజునేలే దైవ ముండడొ ?
పరువు నిలపను పౌరుషము మీ
కేల కలగదొకో ?'

అంటూ కన్యక వేసిన ప్రశ్నలు ఆమె ధైర్యాన్ని, విజ్ఞతను చాటుతున్నవి. 'విద్య నేర్చినవాడు విప్రుడు. వీర్యమున్నవాడు క్షత్రియుడు' అన్నది ధర్మం రాజ్యమేలిన రోజులలో ప్రజల భావన. అవన్నీ విస్మరించి ధనం సంపాదించడం, వర్తక వ్యాపారాలు చేయడం మాత్రమే వైశ్యులు చేయదగిన పని అనుకుంటూ డబ్బుతో తృప్తి పడుతూ ధైర్యం లేకుండా, విద్య నేర్వకుండా తెలివి తక్కువగా బ్రతికితే కష్టాలు కలుగవా ? అని తన వారిని ప్రశ్నిస్తుంది కన్యక.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'విద్య నేర్చినవాడు విప్రుడు
వీర్యముండిన వాడు క్షత్రియు
డన్న పెద్దల ధర్మపద్ధతి
మరచి, పదవులకై

'ఆశచేయక, కాసువీసం
కలిగి వుంటే చాలు ననుకొని,
వీర్యమెరగక, విద్య నేర్చక
బుద్ధి మాలినచో,
కలగవా యిక్కట్లు?...'

ఈ ప్రశ్నలు కన్యకలోని హేతుత్వాన్ని, విచక్షణా జ్ఞానాన్ని ప్రదర్శిస్తున్నాయి. తన సమస్యను గురించి కాక సమస్యల మూలకారణాలను గురించి చర్చిస్తుంది. ప్రజలలో లోపించిన ధైర్యాన్ని గుర్తించి అందుకు కారణాలను వారికి విపేచించి చూపుతుంది. భవిష్యత్తులో అలాంటి అవమానాలు రాకుండా

'బుద్ధి బలమును బాహుబలమును
పెంచి దైవమునందు భారం
వుంచి, రాజులలో
రాజులై మనుడయ్య!'

అంటూ కన్యక చేసిన ప్రబోధం తన జాతిని ఉద్దేశించిందే అయినా ప్రజలందరూ గ్రహించవలసిన మంచి అది.

ప్రజలు రాజు అధికారానికి తలవంచారు. రాజు కోరిందే తడవుగా సెట్టి తన కూతురు నివ్వడానికి సిద్ధపడ్డాడు.

'పట్టమేలే రాజ! బలిమిని
పట్టవలెనా? నీదు సొమ్మే
కాద కన్నియ? నీవు కోరుట
కన్న మరికలదా
వైశ్య జాతికి వన్నె?'

అని వేడుకున్నాడు. కుల నియమాలను, ధర్మాన్ని అనుసరించి నడిచే అవకాశం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యిప్పమని ప్రార్థించాడు. చోరుడికన్నా, జారుడికన్నా హీనంగా ప్రవర్తించిన రాజుకు కన్యనిప్పటానికి సిద్ధపడటం, కన్యకను, కానుకలను స్వీకరించి తమ జాతిని కాపాడమని కోరుకోవడం వారి అసమర్థతకు గుర్తు. కన్యక యిష్టానిష్టాల ప్రసక్తే అక్కడ లేదు. పిరికితనంతో, నిస్సహాయతతో కృంగిపోతున్న జాతిని ఉత్తేజ పరిచేందుకు ప్రయత్నించింది కన్యక. తన వారితో మాట్లాడిన తరువాత రాజు నుద్దేశించి ఆమె అన్న మాటలు నిరుపమాన నైతిక ధైర్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. పెచ్చుమీరిన అవినీతిని ఖండిస్తుందామె. 'పట్టపగలు నడివీధిలో అసభ్యంగా ప్రవర్తించిన నువ్వు పట్టణాన్ని పాలించే రాజువా ? కండకావరంతో, మదంతో, రాజుననే అహంకారంతో నువ్వు తలపెట్టిన దుండగాన్ని ఆ దైవం చూస్తూ ఊరుకోదు సుమా' అని రాజును హెచ్చరించింది కన్యక.

'కండకావర మెక్కి నీవీ
దుండగము తలపెట్టినందుకు
వుండడా వొక దైవమంటూ,
వుండి వూర్కొనునా ?

కన్యక ఆస్తికురాలు. ఆపన్నురాలు. అయితే చాలామంది ఆస్తికుల వలె 'ఆ పాపం వాళ్ళదే. ఆ దైవం చూస్తూ వూరుకోడులే' అని పరిస్థితులకు తలవంచ లేదామె. అన్యాయాన్ని ప్రతిఘటించింది. పాపభీతి, దైవభీతి కూడ లేని రాజులాంటి మూర్ఖులను ఎదిరించవలసిన విధానాన్ని బోధించింది. 'కులం పెద్దలున్నారు. అగ్నిసాక్షికి అగ్ని వుంది. కోరుకున్న కన్య యిదుగో, నువ్వు రాజువైతే, పట్టుకోగలిగితే పట్టుకో నన్ను' అని రాజును సవాలుచేసి అగ్నిప్రవేశం చేస్తుందామె.

'కులం పెద్దలు కూడిరదుగో !
అగ్నిసాక్షికి అగ్ని అదుగో !
కన్ను కోరిన కన్నె యిదుగో !
జాల మేలొక్కో ?'

'పట్టమేలే రాజువైతే
పట్టు నన్నిపు'డనుచు కన్యక
చుట్టి ముట్టిన మంటలోనికి
మట్టి తా జనియెన్.'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏ చోటునైతే కన్యక మాన సంరక్షణకై అగ్నికి ఆహుతి అయిందో అక్కడే ఆకాశాన్నంటే సౌధం లేచిందనడం, రాజు గర్వం అణిగిపోయినట్లు, అతని కోట పేటలు నక్కలకు ఆటపట్టైనట్లు వ్రాయడం ద్వారా కవి మంచిని కీర్తించడం, చెడును దూషించడం చేసారు. చెడుకు నాశనం తప్పదని కవి సందేశం.

గురజాడవారి కన్యక, పూర్ణమ్మ లిరువురూ కూడ వ్యవస్థ దురన్యాయానికి బలి అయిన స్త్రీలే. వారిరువురూ ప్రాణ త్యాగం చేసారు. పూర్ణమ్మ తనకు వాటిల్లిన దురవస్థకు మౌనంగా విలపించి మరణం ద్వారా తన సమస్యకు పరిష్కారాన్ని చూసుకొంది. ఇందుకు భిన్నంగా కన్యక అక్రమాన్ని ప్రతిఘటించి, తోడి ప్రజలకు కనువిప్పు కలిగించి కర్తవ్యోన్ముఖులను చేసింది.

7994

'కన్యక' గేయంలో గురజాడ మానవతావాద విలువలలో ఒకటైన నీతికి పట్టం గట్టారు. నీతివంతమైన ప్రవర్తన మాత్రమే మనిషిని ఉన్నతుడిగ, ఆదర్శ ప్రాయుడిగ చేయగలిగింది. సాంఘికంగ, ఆర్థికంగ, ఉన్నత స్థానాన్ని పొందినా, రాజులో నీతి లోపించింది కనుకనే పతనమయ్యాడు. నైతికంగ అత్యున్నత స్థాయి నందుకోగలిగిన విజ్ఞానాలు కనుకనే పురుషాధిక్య ప్రపంచంలో వుంటూ కూడ ఒక సామాన్య వర్తకుని కూతురైన కన్యక ఆదర్శప్రాయురాలు కాగలిగింది. ఏ రకమైన దోపిడీనైనా ప్రతిఘటించటమనేది మానవుని హక్కులలో ఒకటి. ప్రజలు అన్యాయాలను ప్రతిఘటించాలనే బోధనను గురజాడ ఈ గేయంలో కన్యక పాత్ర ద్వారా చేయటం జరిగింది. రాచరిక వ్యవస్థలో వ్యక్తి స్వేచ్ఛకు స్థానం లేదు. సాంఘిక న్యాయాలకు చోటు లేదు. బానిసల్లా అలాంటి వ్యవస్థలో బ్రతకడం చాలా హీనమని, స్వేచ్ఛ కొరకు, ఆత్మ గౌరవాన్ని కాపాడుకునేందుకు ప్రజలు ప్రతిఘటించి పోరాడాలనే ఉద్బోధ ఈ గేయంలో ఉన్నది. రాచరిక వ్యవస్థలో సర్వసామాన్యమైన అక్రమాలను కంటగించుకోవడంలో కవికి వ్యక్తి స్వేచ్ఛ, భద్రతల (ప్రజాస్వామ్యం) పట్ల ఉన్నమక్కువ ప్రదర్శితమవుతోంది.

స్త్రీని భోగవస్తువుగ, ఒక సంపదగ పరిగణించే స్థాయి నుండి మనుషులు బయట పడాలి అన్న గురజాడ వ్యథ ఈ గేయంలో కూడ బహిర్గతమైంది. అయితే సాంఘిక దురన్యాయాలకు గురై మౌనంగా విలపించడం కాకుండా తమ పరిస్థితుల్ని మెరుగుపరుచుకోవడానికి నిరంతరంగా స్త్రీలు ప్రయత్నించాలనే ప్రబోధం ఉన్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లవణరాజు కల [25]

గురజాడ తన భావనా లోకంలో కుల, మత ప్రసక్తి లేని, జాతి భేదాలకు తావివ్వని సమాజాన్ని ఊహించుకున్నారు. కులాంతర వివాహాలు జరిగినప్పుడే కులాలు మాసిపోతాయనీ, అప్పుడే మనుషుల మధ్య నిజమైన ఐకమత్యం చోటు చేసుకోగలదనే సూచనను 'ముత్యాల సరములు'లో చేసిఉన్నారు. 'యోగవాసిష్ఠం'లోని ఇంద్రజాలోపాఖ్యానంలో వర్ణితమైన లవణరాజు - మాతంగ కన్యల వివాహకథ గురజాడను ఆకర్షించింది. అయితే మూలకథలో ఆ అనులోమ వివాహం ఘటిల్లడానికి కారణంగ లవణుని సంకట పరిస్థితులను చూపటం ఆయనకు నచ్చలేదు. అజ్ఞానంతో నిండిన మనస్సు అన్ని భ్రమలకు మూల స్థానమౌతుందనీ — మనస్సును భ్రమలకతీతమైన స్థాయికి చేర్చుకోవాలనే కథా సందేశం కూడా గురజాడకు రుచించినట్లు లేదు. బహుళ ప్రచారంలో ఉన్న లవణరాజు వృత్తాంతాన్ని గ్రహించి అభ్యుదయాత్మక భావాలను ప్రతిపాదిస్తూ గురజాడ 'లవణరాజుకల'ను రచించారు.

మూలకథ* లోని లవణరాజు వివాహంలో కులవ్యత్యాసాలూ, అంతస్థుల తేడాలూ ప్రతిబంధకం కాలేదు. సాధారణ నియమాలన్నీ ఆ వివాహంలో అతిక్రమించబడ్డాయి. అయితే లవణుడు అక్కడ ఆపద్ధర్మంగ మాలెతను పెళ్ళాడటానికి అంగీకరిస్తాడు. అలా కాకుండా ప్రేమ ప్రాతిపదికగా లవణరాజు, మాలెతల వివాహం జరిగితే అన్ని కాలాలకూ ఆదర్శప్రాయమైన కల్యాణమవుతుందని గురజాడ భావించి ఉంటారు. అందుకే 'లవణరాజుకల'లో ప్రేమ ప్రాతిపదికగ లవణుని వివాహాన్ని జరిపి కథకు ఉదాత్తతను చేకూర్చారు. మూలకథలోని జగన్మిథ్యావాదాన్ని ప్రశ్నించి అనుభవ జ్ఞానానికి పట్టం కట్టారు. ఈ మార్పులు గురజాడ మానవతావాద దృక్పథాన్ని ప్రకటిస్తున్నాయి.

ప్రథమ వీక్షణంలో అపరిచిత కన్యపై లవణునికి కలిగింది మోహం కాదు, ప్రేమ - అనే భావాన్ని స్థిరీకరించేందుకు గురజాడ జననాంతర సౌహృద భావనను ఆధారంగ చేసుకున్నారు. మూలకథలోని మిథ్యావాదాన్ని త్రోసిపుచ్చేందుకు, అనుభవ

* మూలకథను గురించిన వివరణకు కె. వి. రమణారెడ్డి 'మహోదయం', సి. నారాయణరెడ్డి, 'ఆధునికాంధ్ర కవిత్వము' పుస్తకాలలో యివ్వబడిన వివరణ ఆధారం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జ్ఞానాన్ని మిన్న చేసేందుకు లవణరాజు స్వప్నానుభవాలు నిజమే అనే ప్రతిపాదనకు బలాన్ని చేకూర్చడానికి కూడ జననాంతర సౌహృద భావనను గురజాడ ఉపయోగించుకుని ఉండవచ్చు. అయితే జగన్మిథ్యావాదం వలెనే జననాంతర సౌహృద భావన కూడ హేతుబద్ధం కానిదే. అలాంటి విశ్వాసానికి తన రచనలో చోటివ్వడం గురజాడ పరిమితిగ పరిగణించవలసి ఉంటుంది.

మూలకథను కేవలం ఆధారంగా గ్రహించి ఔచిత్య పరిపోషణ చేస్తూ గురజాడ 'లవణరాజు కల'ను స్వతంత్ర కావ్యంగ మలిచారు. కొలువు తీరి ఉన్న లవణరాజు ఇంద్రజాల మహిమ వల్ల అపస్మారక స్థితిలో పడతాడు. తెలివి వచ్చిన తరువాత తన అనుభవాలను సభాసదులకు వివరిస్తాడు. చాలా సేపు అశ్వారూఢుడై తిరిగి అలసిసొలసి అరణ్య ప్రాంతంలో నిదురించిన రాజు కనులు విప్పగానే ఒక అపరిచిత కన్య కనిపిస్తుంది. ఆ కన్యతో తనకు జన్మజన్మల అనుబంధం ఉన్నట్లు భావిస్తాడు రాజు. రూపవతీ, గుణవతీ అయిన ఆ స్త్రీ 'మాలెత' అని ఆమె ద్వారా తెలుసుకుని కూడ ఆమెనే వివాహం చేసుకుంటాడు. ఆమెతో ఆనందమయ జీవితం గడుపుతాడు. అంతలో కరువు రావడంతో కన్నబిడ్డలను పోషించలేక, చేయగలిగింది లేక భార్యాసమేతంగ అగ్నిప్రవేశం చేస్తాడు. ఈ విధంగా తన స్వప్న వృత్తాంతాన్ని వివరించి ఆ మాయా దేశం ఎక్కడున్నదో, తన భార్యాబిడ్డలేమైపోయారో అని దిగులుపడుతున్న రాజును చూసి, అదంతా భ్రమ అనీ, అలాంటి అజ్ఞానానికి చోటివ్వరాదనీ పండితులు రాజుకు హితవు చెబుతారు. తనపై గాఢంగ ముద్రితమైన ఆ అనుభూతులను కేవలం భ్రమలుగా త్రోసిపుచ్చిన శాస్త్రజ్ఞులపై రాజు ఆగ్రహిస్తాడు. అనుభవాన్ని భ్రమ అనడం, అంతా మిథ్య అనడం అసంబద్ధమని వాదిస్తాడు. అంతలో యవన దేశాధీశుని కుమార్తె సభలోనికి రావడం, రాజు ఆమెను చూడగానే తన జన్మజన్మల పత్నిగ గుర్తించి స్వీకరించడంతో కథ ముగుస్తుంది.

మాలెత, ఆమె తండ్రి పాత్రలను చిత్రించడంలోనూ, వారి పల్లెను వర్ణించడంలోనూ మూలకథకు భిన్నంగ అప్పారావుగారి రచన సాగింది. సంఘంలో అట్టడుగు కులంగ పరిగణించబడే వ్యక్తులను, వారి జీవిత విధానాలను ఉదాత్తంగ చిత్రించటంలో కవి మానవతావాద దృక్పథం ప్రతిఫలిస్తున్నది.

లవణరాజు కలలోని నాయిక జన్మతః చండాల కన్య. అయినా లోకంలోని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మంచి అంతా ఆమెలో నిండి ఉన్నదనీ, రాజు వంటి వ్యక్తికి ఆమె ముక్తికాంత కాగలదనీ వర్ణించటం జరిగింది.

'ఇహము లోపలి మంచి యంతయు
యిమిడి యున్నది దీని ఆత్మను;
ముక్తి కాంతై తుదకు నీ కిది
ముందు గతి చూపున్.'

అని మాలెత తండ్రి రాజుతో చెపుతాడు. ఆ వర్ణనను నిజం చేస్తూ ఆమెతో లవణుని జీవితం చాలాకాలం ఆనందమయంగ గడుస్తుంది. తరువాత కష్టాలు క్రమ్ముకొన్నప్పుడు కూడ ఆమె తల్లడిల్లలేదు. స్థిమితంగా స్మిత వదనంతో మాట్లాడగలిగింది. ఆమెతో కలిసి చితిలో ప్రవేశించటానికి నిశ్చయించుకున్న రాజు,

'కలుగు భవములు కూడ నీతో
కలిసి గడుపుచు ముక్తి జెందెద -
కలదె నీ ప్రణయాతిరేకము
కన్న సద్గతియున్ ?'

అని తన మనసును వెల్లడిస్తాడు. స్త్రీని పురుషుని కన్న ఉన్నతంగ, భార్యను భర్త కన్న ఉదాత్తంగ చిత్రించడం పూర్వకవుల రచనలలో కనిపించదు. ఉత్తముడైన భర్తను పొందినందుకు ఆనందించడం, అతనే జన్మజన్మలకు తన భర్త కావాలను కోవడం వంటి భావనలే నాటి రచనలలో కనిపిస్తాయి. కాని ఇక్కడ గురజాడ చిత్రణ పూర్తిగా తద్భిన్నంగా నడిచింది. స్త్రీని పురుషునితో సమాన స్థాయిలో నిల బెట్టటంతో సరిపెట్టుకోకుండా ఇంకో అడుగు ముందుకు వేసి గురజాడ పురుషుని కంటె స్త్రీని ఉన్నతంగా చిత్రించారు.

మాలెత, లవణుల వివాహానికి ఆమోదాన్ని ప్రకటిస్తూ మాలెత తండ్రి చేసిన బోధ గమనించదగినది.

'మేలుకొను డొండొరుల; సిరులకు
మిట్టి పడకుడు; కీడు మూడిన
నాడు కుంగకు; డొరుల మేలుకు
పొటుపడు డెపుడున్,'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లోకంలో భర్త భార్యను ఏలుకోవడం సర్వసామాన్యం. ఇక్కడ మాలెత తండ్రి 'ఒకరినొకరు ఏలుకొనమని' ఉపదేశించడంలో, 'భార్యా భర్తల మధ్య ఆరమరికలు లేని స్నేహం ఉండాలి. అధికారానికి, అహంకారానికి చోటుండకూడదు' అనే భావన ఇమిడి ఉన్నది. ఒకరి నొకరు ఏలుకోగలిగిన స్వేచ్ఛ వివాహబంధంలో ఉండాలనే గురజాడ ఆశయం ఇక్కడ ప్రకటితమౌతున్నది.

'ఒరుల మేలుకు పాటుపడు దెపుడున్' అన్న సందేశంలో కూడ మానవతా వాదపు విలువలలో ఒకటైన పరోపకారాన్ని గురజాడ మాలెత తండ్రి పాత్ర ద్వారా ప్రతిపాదించారు.

లవణుని పాత్ర ద్వారా గురజాడ వర్ణ వ్యవస్థను దుయ్యబట్టారు. వృత్తి రీత్యా జంతువులను చంపేవారిని కులహీనులుగానూ, సాటి మనిషిని అంటరాని వాణ్ణిగా చూస్తూ మానసికంగా హింసించేవారిని కులశ్రేష్ఠులుగానూ పరిగణించడాన్ని పరిహసించారు. శారీరక పరిశుభ్రత లోపించిన వారిని మాలలంటూ, మానసిక నైర్మల్యం లుప్తమయిన వారికి ఉన్నత స్థానమిచ్చే వర్ణధర్మం అధర్మ ధర్మమే అని నిర్ద్వంద్వంగా ప్రకటించారు.

'కులము లేదట వొక్క వేటున
పసరముల హింసించు వారికి;
కులము కలదట నరుల వ్రేచెడి
క్రూర కర్మలకున్.'

'మలిన దేహుల మాల లనుచును,
మలిన చిత్తుల కధిక కులముల
నెల వొసంగిన వర్ణ ధర్మ మ
ధర్మ ధర్మంబే'

ఈ భావనలలో గురజాడ మానవతావాద దృక్పథం కనిపిస్తున్నది.

'మంచి చెడ్డలు మనుజు లందున,
యెంచి చూడగ, రెండె కులములు;
మంచి యన్నది, మాలయైతే
మాలనే అగుదున్.'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జన్మ కారణంగానూ, వృత్తి కారణంగానూ మనుషుల్ని వర్గీకరించడం వాంఛనీయం కాదు. మంచితనం, చెడ్డతనం అనే గుణాలను బట్టి మాత్రమే మనిషి వ్యక్తిత్వాన్ని నిర్ణయించాలి. 'మంచితనం' ప్రాతిపదికగానే మనిషిని ఉన్నతుడిగ గౌరవించే స్థాయికి సమాజం ఎదగాలి - అన్న సూచన పై చరణంలో ఉన్నది.

స్వప్నావస్థలోని స్వీయానుభవాలను వర్ణించి ఆ జీవితంలోని తన భార్యా బిడ్డల కోసం విచారిస్తున్న రాజును చూసి 'కలగవల దిది. సర్వం మాయ' అని శాస్త్రజ్ఞులు బోధిస్తారు. ఆ సందర్భంలో లవణుడు వెలిబుచ్చిన అభిప్రాయాలు ఎన్న దగినవి.

'పుస్తకంబులలోని మాటలు
విస్తరించుచు, ననుభవమ్ముల
తత్త్వమెరగక, శుకము లగుదురు
వొట్టి శాస్త్రజ్ఞుల్ !'

'యెప్పటికి అనుభూత మెద్దియొ
అప్పటికి యది నిక్కువంబే -
యెప్పుడో లోకంబు కల్లగు;
ననుట యిపుడెట్లో ?'

అనుభవ జ్ఞానం లేకుండా కేవల పుస్తక పరిజ్ఞానంతో మాట్లాడే శాస్త్రజ్ఞుల మాటలు కేవలం చిలక పలుకులు. ఏ వ్యక్తికైనా తన 'అనుభవాలు' నిజాలే. ఒకరి అనుభవాలు మరొకరికి అనుభూతం కాకపోవచ్చును. ఊహాలుగ కనిపించవచ్చును. అసత్యాలుగ అనిపించవచ్చును. ఆ వ్యక్తికి మాత్రం ఆ క్షణంలో అవి నిజాలే. ప్రస్తుత అనుభవాన్ని త్రోసిపుచ్చే అనుభవం మరోనాడు కలగవచ్చు. అభిప్రాయాలు మారవచ్చు. కాని ఎప్పటికప్పుడు అనుభవజ్ఞానం పైన ఆధారపడి ముందుకు వెళ్ళడమే మనిషి చేయదగినది. 'లోకం మాయ' అనే భావన లవణునికి ఆ సమయంలో అనుభూతం కానిది. మరెప్పుడైనా అనుభూతం కావచ్చునేమో. కాని అలాంటి అనుభవమేమీ కలుగకుండా సర్వం మాయ అనుకోవడం అర్థరహితం. ఎప్పటికప్పుడు సందేహానికి ఆస్కారమిస్తూ, అనుభవ జ్ఞానంతో నిర్ధారించుకుంటూ మనిషి సాగాలన్న కవి అభిప్రాయం ఇక్కడ ద్యోతకమవుతున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డామన్, పితియస్[26] :

కళాశాల విద్యార్థులకు గ్రీసు దేశ చరిత్రను తత్త్వశాస్త్రాన్ని బోధిస్తున్నప్పుడు డామన్, పితియస్ అనే ఇద్దరు గ్రీకు యువకుల స్నేహగాథ అప్పారావుగారి దృష్టిని ఆకట్టుకుని వుండవచ్చు. ఆర్. ఎడ్వర్డ్సు వ్రాసిన నాటిక అప్పారావుగారి ఈ గేయకథకు మూలమనీ, అయితే మూలాన్ని పూర్తిగా విధేయంగా కాకుండ మరింత నాటకీయంగా కథను మలచుకున్నారని కె. వి. రమణారెడ్డిగారు అభిప్రాయపడ్డారు.[27] అప్పారావుగారిలోని నాటకీయత, కథన నైపుణ్యం ఈ గేయ కథకు ప్రాణం పోసాయి.

విజాతీయుల కథను ఆధారంగా చేసుకోవడం వల్ల పేర్లు, నేపథ్యం పూర్తిగా అపరిచితాలు కావడంవల్ల ఈ గేయం తెలుగు పాఠకుల్ని ఆకట్టుకోలేకపోయింది. కాని పరిశీలించి చూస్తే 'అలఘు రాజ్యం ప్రేమ సంపదకలతి' అనే అపూర్వమైన భావనకు ఈ గేయంలో ప్రాణప్రతిష్ఠ జరిగిందని స్పష్టమవుతుంది. ధనం, అధికారం, మనిషిలోని హేతువును, జ్ఞానాన్ని లుప్తంచేసి ఆతనిని దురహంకారిగ మార్చగలవని వాటికి ప్రతిగా ప్రేమ ఒక్కటే మనిషిలోని విచక్షణనూ, విజ్ఞతనూ మేల్కొలిపి నిరహంకారిగా, సాత్వికుడిగా తీర్చిదిద్దగలదనీ, ఆ శక్తి ప్రేమకు ఒక్కదానికే ఉందని గురజాడ డామన్-పితియస్ గేయం ద్వారా నిరూపించారు. మానవతకు గురజాడ ఎత్తిన మరో నీరాజనం డామన్-పితియస్ గేయం అనడం అత్యుక్తికాదు.

సామాజికమైన విలువల పైననే సమాజంలోని మనుషుల మనుగడ,సంస్కృతి ఆధారపడి ఉంటాయి. డబ్బుకూ, అధికారానికీ పెద్ద పీటవేసిన సమాజంలో అహంకారం రాజ్యమేలుతుంది. స్వేచ్ఛ, నీతి, విద్య, ప్రేమలకు స్థానం ఉండదు. అలాంటి సమాజానికి ఏలిక కావడం వల్లనే రాజు అహంకారంతో అకారణంగా డామన్‌కు ఉరిశిక్ష విధించగలిగాడు. రాజుమాట శిలాశాసనం. సబబా, బేసబబా అనే ప్రశ్నలకు చోటు లేదక్కడ.

రాజు విధించిన మరణ శిక్షకు డామన్ చలించలేదు. 'జాతస్య మరణమ్ ధ్రువమ్' అయినపుడు అది ఎక్కడ ఎలా సంభవించినా ఒకటే కదా, అనుకుంటాడు. మరణమన్నది ముందు భవమున కలిగే విభవానికి ప్రవేశ ద్వారం లాంటిది. శిక్ష పేరుతో తనకది సంప్రాప్తించిందనుకున్నాడు. అతను చెడును మంచిగా స్వీకరించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వదేశం వెళ్ళి తన భార్యాపుత్రులను చూసుకొని, యింటి పనులను చక్క బెట్టుకొని వచ్చి, రాజాజ్ఞను తలదాల్చగలనని చెప్పి, అనుజ్ఞను కోరిన డామన్‌ని చూసి రాజు విస్మితుడయ్యాడు. భార్యాపుత్రుల్ని వీడ్కొని వధ్య శిలకు రావడం ఎంత కష్టమైన విషయం! ఆలుబిడ్డల ఆక్రందనల ముందు విద్య, నీతి, ధైర్యం నిలువలేవని రాజు విశ్వాసం. నిజంగా అన్నింటినీ అధిగమించి మాటకు కట్టుబడి డామన్ నీతిని ప్రదర్శించగలడా? విద్య స్థితప్రజ్ఞత్వాన్ని ఇవ్వగలదా? తెలుసుకోవాలన్న ఆసక్తితోనే బహుశ రాజు డామన్ కోర్కెను అంగీకరించి ఉండ వచ్చు. అప్పుడు కూడ గడువులోపల రాలేకపోతే ప్రాణానికి ప్రాణాన్ని ఇవ్వగల వానిని చూపించి వెళ్ళమన్నాడు.

డామన్‌కు హామీగా ఉండటానికి అతని ప్రాణస్నేహితుడు పితియస్ సిద్ధ పడ్డాడు. అతడు సిద్ధపడింది కీర్తిని కాంక్షించి కాదు; కేవలం స్నేహభావంతో. తనకు ఆత్మీయుడు, గురుతుల్యుడు అయిన డామన్ మరణశిక్షను పొందాడు. ఆలుబిడ్డలను చూచి రావాలని అతని కోరిక. ఆ కోరిక నెరవేరేలాగ చూడడం స్నేహధర్మంగా భావించాడు పితియస్. డామన్‌కు వలెనే యితనికీ మరణభీతి లేదు.

'బ్రతికి, చచ్చియు ప్రజల కెవ్వడు
బ్రీతి గూర్చునొ, వాడె ధన్యుడు:
బ్రతికి, డామను ప్రజల నేలును:
చచ్చి, నేనొకడన్.'

డామన్ బ్రతికితే లోకోపకారమని పితియస్ విశ్వాసం. 'లోకంపట్ల అభిమా నంతో కాని, తనకు చిరకీర్తిని ప్రసాదించుదామని గాని ఆ దైవం ఏదో విధంగా తన మిత్రుడైన డామన్ రాకను ఆపగలిగితే' అని ఆశించాడు.

పితియస్ ఎంతటి స్నేహశీలో, అతను చేయదలచిన త్యాగం ఎంత అపూర్వ మైనదో డామన్‌కు తెలుసును. అది లోకానికి తెలియపరచేందుకేనేమో - డామన్ తన ఆలుబిడ్డలతో, బంధుమిత్రులతో విందు ఆరగిస్తూ తన అనుభవాలను వివ రించుతూ తనకు వాటిల్లిన ఆపదను తెలిపి తనకు మారుగా ప్రాణత్యాగం చేయగల వారెవరయినా ఉంటే తాను రక్షింపబడతానని చెప్పి అందుకు ఎవరైనా సంసిద్ధులుగ ఉన్నారా? అని అడుగుతాడు. బంధువుల కళవళపాటు చూచి నవ్వు కుంటాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డామన్, పితియస్ లిద్దరూ విద్వత్తుకూ, విజ్ఞతకూ ప్రతిరూపాలు. కాగా పితియసు భార్య లోకజ్ఞతకు మచ్చుతునక. "అనుబంధాలూ, ఆత్మీయతలూ సౌఖ్యం లోనేగాని ఆపదలలో అడ్డుపడతాయా ? పిచ్చివాడైతే తప్ప ఇంటికి వెళ్ళినవాడు తానై మరణశిక్ష అనుభవించడానికి తిరిగి వస్తాడా ? పోనీ మాట నిలబెట్టుకోవడానికి అతను రావడానికి సిద్ధపడినా ఆతని ఆత్మీయులు అందుకు అంగీకరిస్తారా ?" అని ప్రశ్నిస్తుందామె. అంత కలతలో కూడ ఆమె డామన్‌ని తప్పుపట్టదు. కష్టసుఖాలు పంచుకునే భార్యను గురించిన ఆలోచన లేకుండా ప్రాణత్యాగం చేయడానికి సిద్ధపడడం న్యాయమా ? అని భర్తనే ప్రశ్నిస్తుందామె. భర్త తాత్త్వికసిద్ధాంతాలను తార్కికంగా విమర్శిస్తుంది.

'పండ గలదని కాయ కుడుతురె ?
తిండి యెల్లిది నేడు తిందురె ?
అండ మందున చిలుక కలదని
అరచి జీరెదరే ?'

'బతక వలసిన కాల ముండగ
బతుక నొల్లమి కంటె పుట్టునె
బతుకు దునిమిన బతుకు భారము
పాయదే చెపుడా !'

"పైగా ఆ రాజు చర్యలేమిటి? పగ డామన్ మీద. శిక్ష మరో అమాయకుడికా? ఆ రాజుకు మనిషి చావే అంత ప్రియమైతే ప్రతిరోజు ఎంతోమంది మరణిస్తూనే ఉన్నారు కదా, వాళ్ళ చావుల్ని చూసి తృప్తిపడ లేడా ? సరే, తప్పు ఒకచోట, శిక్ష వేరొక చోట సమంజసమని ఆ రాజుకు అనిపిస్తే మీ బదులు డామన్ కొరకు నేను ప్రాణాలిస్తాను" అంటూ ప్రాణత్యాగం చెయ్యడానికి సిద్ధపడుతుందామె. ఆమె ప్రశ్నలకు పితియస్ వద్ద జవాబులు లేవు. ప్రచ్ఛన్నంగా ఉండి ఈ సంభాషణను విన్న రాజుకి తన ప్రవర్తనలోని అసమంజసత్వం అవగతమయింది. అదే సమయానికి వస్తాడు డామన్. డామన్, పితియస్‌ల స్నేహబంధం రాజును మరింత ఆశ్చర్యచకితుణ్ణి చేసింది. ఆ మిత్రుల విజ్ఞతకు, నీతికి రాజు అంతరంగం నివాళులర్పించింది. వారి ప్రేమ సంపదముందు తనరాజ్యం, రాచరికం ఎందుకూ కొరగావని కీర్తించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విద్యలోని మాయమర్మాలనూ, విద్యకు సైతం అంతుబట్టని ప్రేమలోని ఔన్నత్యాన్ని పితియస్ భార్యనుండి గ్రహించాడు రాజు. అందువలననే

'మనుజు లిద్దరు మగువ యొక్కతె
మాన్యు లీ జగతిన్'

అని వారిని ప్రశంసించాడు.

రాజ్యం కన్న, విద్య కన్న కూడ ప్రేమ గొప్పది. విద్య విచక్షత నిస్తుంది. జ్ఞానాన్ని ప్రసాదిస్తుంది. ప్రాపంచిక జీవితాన్ని గురించి బోధిస్తుంది. వీటన్నిటికంటె ముఖ్యమైనది మనిషికి మనిషికి మధ్య వుండవలసిన ప్రేమ. విద్య మేధకు సంబంధించింది. ప్రేమ హృదయ సంబంధి. విద్య జ్ఞాన ప్రదాయినే. కాని జ్ఞానమొక్కటే తరుణోపాయం కాదు. జ్ఞానానికి ప్రేమ తోడైనప్పుడు ఈ జగతి భూతల స్వర్గం కాగలదు.

డబ్బు, అధికారం కళ్ళను కప్పినప్పుడు నిర్హేతుకంగా రాజు డామన్‌కు మరణ శిక్షను విధించాడు. అతనిలోని ప్రేమ మేల్కొనగానే అహంకారం నశించింది. తత్ఫలితంగా వేసిన శిక్షను కూడ రద్దుచేసి తన తప్పును సహర్షంగా అంగీకరించగలిగాడు. మానవతావాదపు విలువలైన నీతి, జ్ఞానం, ప్రేమల విశిష్టత ఈ కథాగేయంలో ప్రస్ఫుటమైనది.

మనిషి[28] :

సమాజంలో మనిషికుండవలసిన సరైన స్థానాన్ని, మనిషి కివ్వవలసిన గౌరవాన్నీ మనకు గుర్తుచేస్తుంది గురజాడవారి 'మనిషి' గేయం. 'మనిషి' గేయం ద్వారా అప్పారావుగారి మత భావన ఎలాంటిదో కొంతవరకు తెలుస్తుందని కె. వి. రమణారెడ్డి అభిప్రాయపడ్డారు.[29] అప్పారావుగారి దృష్టిలో దైవం అంటే ఏమిటో వ్యక్తం చేస్తుంది ఈ గేయం. మనిషిలోనే దైవం అంతర్గతుడై వున్నాడని ప్రబోధిస్తుంది. రాయి రప్పల్లోనూ, చెట్ల చేమల్లోనూ, గుట్టపుట్టల్లోనూ దైవాన్ని వెదకే అవివేకులకు కనువిప్పు కలిగిస్తుందీ గేయం.

రాతి నుంచి మనిషి మలచిన విగ్రహాన్ని దేవుడనీ, మహిమకలదనీ మొక్కుతున్నారు. మామూలు రాయినీ, రప్పనీ కూడ ఇల్లు కట్టడానికో, మరోదానికో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జాగ్రత్తగా భద్రపరచుకొంటున్నారు. కాని సాటి మనుషుల జీవితాలను నిర్లక్ష్యం చేస్తున్నారు. మనుషుల్లోని స్వార్థం, సంకుచితత్వం, అమానుషత్వం మనిషిని హీనుడిగా, దీనుడిగా దిగజారుస్తున్నాయి.

'మనిషి చేసిన రాయి రప్పకి
మహిమ కలదని సాగి మ్రొక్కుతు
మనుషులంటే రాయి రప్పల
కన్న కనిష్టం
గాను చూస్తావేల బేలా ?'

అని ఈ గేయంలో గురజాడ మానవాళిని నిలదీసి ప్రశ్నిస్తున్నారు. "తోడి మనిషిని రాచి రంపానబెట్టి రాయిరప్పలకు మొక్కడం బేలతనమే గాక మంచిని కుంటించేది కూడ కావడం చేత నిజమైన దైవభక్తికి జరుగుతున్న అనుదినాపచారమే"[29] అన్న రమణారెడ్డిగారి మాటలు ఎంతైనా నిజం. మనిషిలో మానవత్వం నిండిననాడు, 'మనిషి'ని మనిషిగా చూడగలిగిననాడు, సాటి మనిషిని ప్రేమించగలిగిననాడు, ఆకలి బాధలు, మారణహోమాలూ ఉండవు.

మౌఢ్యం మనిషిని గ్రుడ్డివాణ్ణి చేస్తుంది. దేవుడెక్కడో దాగి ఉన్నాడని కొండలూ, కోనలూ గ్రుడ్డిగా వెతుకులాడితే ప్రయోజనం లేదు. హేతువు తలయెత్తిననాడు జ్ఞాననేత్రం విచ్చుకుంటుంది. వెలుగు వెల్లువ కళ్ళకు కడుతుంది. అప్పుడే మనిషి సాటి మనిషిలో ప్రతిఫలించే దైవత్వాన్ని దర్శించగలడు. జ్ఞానం మానవత్వపు విలువలలో అత్యుత్తమమైనది. మానవుడు సాధించవలసిన అత్యున్నత స్థాయి మానవత్వాన్ని నింపుకోవడమే. అది జరిగిననాడు మనిషీ, దేవుడూ ఒకటే. మానవత్వంలోనే దైవత్వాన్ని దర్శించారు గురజాడ. మానవత్వానికీ, దైవత్వానికీ ఏకత్వం సాధించారు. ఆయన తన నోట్సులలో దైవం గురించి రాసుకున్న విషయాలు ఈ భావాన్ని బలపరుస్తున్నాయి. "మంచితనమే దైవం. మంచిని పెరగనివ్వాలి. మంచిని ప్రేమించడమే దైవమును ప్రేమించడము. దుర్గుణములను రోసి, ఆత్మ, సుగుణ సంపత్తిని పెంపొందించుకొంటున్న కొద్దీ, అది దివ్యత్వమును పొందుతుంది."[30]

రవీంద్రనాథ్ టాగూరు రచించిన గీతాంజలిలోని 'Whom dost thou worship in this lonely dark corner...., ...' గేయానికీ, గురజాడవారి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'మనిషి' గేయానికీ భావస్వామ్యం స్పష్టంగా కనిపిస్తోందనీ, అయితే టాగూరు ఇంగ్లీషు గీతాంజలి వెలువడక పూర్వమే గురజాడ 'మనిషి' గేయం రచించబడిందనీ సి. నారాయణరెడ్డి పేర్కొన్నారు.[31] ఆ యిరువురి భావాలలో కనిపించే సాదృశ్యం వారిద్దరూ మానవతావాదులు కావడం వల్లనే. 'మనిషి' గేయాన్ని పరిశీలిస్తూ ఆగేయ రచయితను గురించి నార్ల చేసిన ప్రశంస సంభావించదగినది. 'అచంచలమైన విశ్వాసం, అసాధారణమైన నైతికధైర్యం వుండే కవి మాత్రమే ఆరు దశాబ్దాల క్రితం ఇలా రాసివుండగలడు, తోడి మానవుల్ని కాక, రాళ్ళనూ చెట్లనూ, పాములనూ, చతుష్పాత్తులనూ దేవతలుగ యెంచే మనుషుల మధ్య జీవిస్తూ.'[32]

దించు లంగరు[33] :

'దించులంగరు' గేయం ప్రథమ ప్రపంచయుద్ధం ప్రారంభమయిన వెంటనే వ్రాయబడిన రచన. యుద్ధం వినాశకారి, అనర్థహేతువని విచక్షణాజ్ఞానం గల ప్రతి వ్యక్తికీ తెలుసును. లోకకళ్యాణాన్ని ఆకాంక్షించే మానవతావాదులకు, ఆదర్శవాదులకు అది మరణసదృశం. 'మానవతకే మాయనిమచ్చ యుద్ధం' అని వారి అవగాహన. గురజాడలో యుద్ధవ్యతిరేకత ఎంత బలంగా ఉన్నదో, ప్రపంచ శాంతిని ఆయన ఎంత గాఢంగ ఆకాంక్షించారో 'దించులంగరు' గేయంలో విదితమవుతోంది.

'దించులంగరు దీర్ఘ యుద్ధము
ధర్మపక్షము ముల్లుచూపెను'

'లంగరు' అనే పదం నౌకకు సంబంధించినది. యుద్ధమనే నౌకకు లంగరు దించమని కవి సందేశం. ఇక్కడ 'ధర్మపక్షము' అనే మాట యుద్ధంలో పాల్గొన్న ఏ పక్షాన్నీ సూచించదు. ఆ పదం ధర్మానికి, మానవతకు పర్యాయంగ వాడబడిందనవచ్చు. ధర్మపక్షమన్నది దిక్సూచి అనుకుంటే, ఆ దిక్సూచి ముల్లు శాంతి తీరంవైపు చూపిస్తున్నది. అందుకనే యుద్ధమనే నౌకకు లంగరు దింపమని కవి సూచన.

సంధులు, ఒడంబడికలవల్ల వచ్చే పరిష్కారం తాత్కాలికమే గాని శాశ్వతం కాదు. చాలాసార్లు పాత సంధులే క్రొత్తయుద్ధాలకు కారణమయిన సంఘటనలను చరిత్ర చూపుతోంది. అందుకే గురజాడ అసలు సంధులనే భూస్థాపితం చేయమన్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'పాత సంధులు పాతిపెట్టుము
యుద్ధముల కవి ఉనికిపట్టులు'

యుద్ధమనేది శాశ్వతంగా నశించిపోవాలని గురజాడ ఆశించారు. మానవాళి ఏకమై మమతకు, మానవతకు చిచ్చుపెట్టే యుద్ధాలను నాశనంచేసే రోజు వస్తుందని గురజాడ విశ్వాసం.

'లోకమంతయు ఏకమై
యుద్ధమునె మారణము చేయును'

మానవత్వంమీద ఆయనకున్న ఎనలేని నమ్మకమే అంతటి మారణహోమాల తరువాత కూడా శాంతివృక్షం పెరుగుతుందనీ, యుద్ధమనేదే లేకుండా పోతుందనీ ఆశించేలా చేసింది. మానవుడు హేతుబద్ధమయిన ఆలోచనతో, జ్ఞానంతో, మానవత్వపు విలువలు మూర్తీభవించిన ఉన్నత స్థాయికి తప్పక చేరుకుంటాడనే గురజాడ అచంచల విశ్వాసం ఈ కవితలో ప్రతిఫలిస్తోంది.

'వచ్చెనిదె బంగారు కాలము
వాంచలెల్లను తీరు సుజనుల
కాంగ్లేయుల ధర్మరాజ్యము
జ్ఞానమును స్వాతంత్ర్యమిచ్చుచు
సంతతము వర్ధిల్లుగావుత!'

యుద్ధానంతరం బ్రిటీషువారు భారతీయుల కోర్కెలను తీర్చగలరని నాటి రాజకీయవేత్తలు పెట్టుకున్న ఆశలను పై చరణం ప్రతిబింబిస్తోంది. ఆంగ్లేయులది ధర్మరాజ్యమని ప్రశంసించటానికి కారణం రమణారెడ్డిగారన్నట్లు గ్లాడ్‌స్టన్, రిప్పన్‌ల లిబరల్ రాజకీయ సంప్రదాయం ఆంగ్ల విద్యాధికులైన భారతీయులలో కలిగించిన భ్రమలు ఇంకా మిగిలిపోవడమే. అయితే సంఘానికి మార్గదర్శకులు కావలసినకవులు, మేధావులు భ్రమలకు లోనుకావడం శోచనీయం. దేశాన్ని దోచుకుంటున్న పరప్రభుత్వాన్ని కీర్తించే రచనలు ప్రజలను తప్పుదోవ పట్టించే అవకాశం వుంది. ప్రజలను రాజకీయంగ చైతన్యవంతులను చేయడానికి బదులు ఇటువంటి భావాలు ప్రజలలో స్తబ్ధత, బానిస మనస్తత్వం పెరగడానికి దోహదం చేస్తాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లంగరెత్తుము[34] :

ఏ కవి రచనలోనైనా కవి ఆత్మ ఎక్కడో ఒకచోట ప్రతిఫలిస్తూ ఉంటుంది. వస్త్వాశ్రయరీతి కవిత్వంలో కవి ఆత్మను దర్శించడం కష్టసాధ్యమైన పని. ఈ రీతి కవిత్వంలో స్వీయభావనకు తావులేదు. ఎంచుకున్న కథావస్తువును ఆధారంగ చేసుకుని ఆయా పాత్రల స్వభావానుగుణంగ కావ్యరచన సాగుతుంది. ఎక్కడో మబ్బుచాటున మెరపులా కవి ఆత్మ ఒక్క క్షణం కనుపించి మాయమవుతూ ఉంటుంది. ఆత్మాశ్రయ రీతి కవిత్వం పూర్తిగ భిన్నమైనది. ఈ విధమైన కవిత్వంలో కావ్యవస్తువు కవి ఆలోచనల నుంచి, అనుభవాలనుంచి ఉత్పన్నమవుతుంది. కవి తానే కథానాయకుడై తన భావనలను ఆలాపిస్తాడు. ఆత్మాశ్రయ కవితా ధోరణి ఆంగ్ల సాహిత్య సంప్రదాయము నుండి వచ్చినదే. ఆత్మాశ్రయ కవిత్వం గురించి డబ్ల్యు. హెచ్. హడ్సన్ నిర్వచనం గమనింపదగినది. "The poet goes down in to him self and finds his inspiration and his subjects in his own experiences, thoughts and feelings."[35]

'లంగరెత్తుము' గేయం ఆత్మనాయకాశ్రితమైనది. అప్పారావుగారు 1915 నవంబరు 30వ తేదీన మరణించారు. ఆ సంవత్సరం అక్టోబరులో ఈ గేయ రచన జరిగింది. అనారోగ్యంతో బాధపడుతూ, మృత్యువు ఆసన్నమైనట్లు గ్రహించి గడిచిన తన జీవితాన్ని గురించి చేసిన పర్యాలోకన 'లంగరెత్తుము' గేయంగ రూపు దిద్దుకుంది.

అప్పారావుగారి జీవితం నిశ్చలమైన మడుగు కాదు. చైతన్య స్రవంతి. ఆ జీవితంలో సంఘర్షణ వుంది. ఆశయాలున్నాయి. కలలకు, కన్నీళ్ళకు చోటుంది. ఆ సంఘర్షణల నుంచే ఆయన వ్యక్తిత్వం మరింత నిగ్గుతేలింది. ఆయన ఆశయాలు బలాన్ని పుంజుకున్నాయి. కలలు కల్లలైనా నిరాశ ఆయనలో చోటు చేసుకోలేక పోయింది. మానసికంగ పరిణతి చెందినకొద్దీ తన విఫలమైన కోర్కెలను చూసి నవ్వుకోగలిగారు. కాని మరల క్రొత్తకలలు కనడం, ఆశపడటం మానలేదు. చాపల్యం తనను చివరివరకు అంటిపెట్టుకునే వుందని నవ్వుతూ చెప్పగలిగారాయన. ఎంతో అనుభవంతో పరిపక్వతను సాధించిన వ్యక్తి మాత్రమే గురజాడలా నిజాయితీగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'తీపి విరిగిన చెరుకువలె ఆ
నాటి కోర్కెలు నేడు బెండౌ
తెంచి నవ్వితి; బుద్ధి చపలత
కొత్త కోర్కెల తగిలితిన్.'

అని వ్రాయగలరు.

అప్పారావుగారి జీవితం వడ్డించిన విస్తరేమీ కాదు. కాని ఆయన జీవితాన్ని చూసి భయపడలేదు. ఆ జీవితంలోంచీ పారిపోవాలనీ అనుకోలేదు. పరిపూర్ణంగా జీవితాన్ని అనుభవించారు. కష్టసుఖాల అంచులు చూసారు. మంచిమనుషులతో, స్నేహం కట్టారు. చెడ్డవాళ్ళతో చెలగాటాలాడేరు. ఆలోచనతో, అనుభవజ్ఞానంతో, కాలానుగుణంగ మంచిచెడ్డలను తరచిచూసి నిర్ణయించుకున్నారు. ఏ విషయాన్నైనా అనుభవంతో నిగ్గుతేల్చుకోవాలి. అనుభవజ్ఞాన శూన్యమైన పాండిత్యం వ్యర్థమని ఆయన ఉద్దేశం. గురజాడవారి ఈ అభిప్రాయం 'ముత్యాలసరములు' గేయంలోనూ, 'లవణరాజుకల'లోనూ మనకు కన్పిస్తుంది. అనుభవంతో రాపిడిపెట్టి సత్యాసత్యాలు, మంచిసెబ్బరలు తేల్చుకోవాలి. ఆయన చేసింది అదే. అంతటితో తృప్తిపడకుండా మంచిని పెంచడానికి ప్రయత్నించారు. సాంఘిక దురాచారాలను దుయ్యబట్టడంలోనూ వ్యావహారిక భాషావాదానికి ప్రాణం పోయడంలోనూ జీవితం గడిపారు.

'దేవతలతో జోడు కూడితి
రక్కసులతో కూడి ఆడితి
కొత్తమిన్కుల తెలివి పటిమను
మంచిచెడ్డల మార్చితిన్.'

గురజాడలోని సహనం. సహానుభూతి, ఆదరభావం ఆయన శత్రువులను కూడ మిత్రులుగ మార్చింది. గురజాడ స్నేహసంపదను అన్ని సంపదలకన్న మిన్నగ భావించారనిపిస్తుంది. బహుశ, అందుకేనేమో,

'శత్రుమిత్రులకిచ్చి నెనరులు
స్నేహవార్థిని కొల్లగొంటిని...'

అని వ్రాసుకొన్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'పంజరంబున నున్న కీల్లను
పగలదన్నగ లేక స్రుక్కితి;
నింగి పర్వగలేని జన్మము
నీరసంబని రోసితిన్'

ఇక్కడ పంజరమన్నది గురజాడ దృష్టిలో జీవితం కాదు. జీవితాన్ని చూసి ఆయన ఎక్కడా, ఎప్పుడూ 'ఎందుకొచ్చిన బ్రతుకురా!' అని విసుగుచెందినట్లు కనబడదు. బ్రతుకు బుద్బుదప్రాయమనీ, జీవితం ఎండమావి అనీ, జీవితం పట్ల అనురక్తిని పెంచుకోవడం తగదనీ చెప్పే శుష్కవేదాంతాన్ని గురజాడ నమ్మలేదు. బ్రతుకును పరిపూర్ణంగా అనుభవించాలన్నదే ఆయన అభిమతం. ఎటుతిరిగీ అనుభవించడమనేది అర్థవంతంగ వుండాలి, చైతన్యవంతంగ వుండాలి, స్వేచ్ఛాయుతంగా వుండాలి, అని భావించారు. జీవనాకాశంలో స్వేచ్ఛావిహంగంలా జీవించలేని జన్మ ఏమిటి? అని విసుగుచెందారు. కాలంచెల్లిన సామాజిక నియమాలతో, ఆచార వ్యవహారాలతో, మూఢనమ్మకాలతో ఇరుకైపోయిన సమాజమనే పంజరాన్ని పగలగొట్టలేక బాధపడ్డారు.

సమాజంలోని అజ్ఞానానికి, మౌఢ్యాలకు వ్యతిరేకంగా రచనలద్వారా పోరాటాలలో జీవితంగడిచిందేమో, విజయనగర సంస్థానంతరపున కోర్టు కేసులగురించి తిరగడంలో గడిపారేమో, ఎంతకాలమూ ఈ పోరాటాలూ, ఉద్యమాలేనా, వీటి కంతం లేదా అనే విసుపు క్షణమాత్రం కదలాడిందేమో, 'ప్రాణాలంటే విసిగిపోయినట్లున్నావు. యుద్ధమున్నది కదా. దేశం కోసం పోరాడి ప్రాణాలర్పించు' అని తన మీద తానే ఛలోక్తి విసురుకున్నారు. మరుక్షణమే, 'ఛ, యుద్ధమా, ఇదేమి లోకం, చాలు చాలులే అంగరెత్తు, ప్రయాణం సాగించుదాం దూరతీరాలకు' అనుకున్నారు.

ఈగేయం ద్వారా గురజాడ తన జీవితంలో స్నేహానికి, స్వేచ్ఛకు ఎంతటి స్థానమిచ్చారో తెలుస్తోంది. జీవిత సాఫల్యం ఆ రెంటినీ పొందడంలోనే వుందని అనుకున్నారనిపిస్తుంది. స్వేచ్ఛనూ, స్నేహాన్నీకోరడం, అనుభవజ్ఞానంతో జీవితాన్ని చక్కదిద్దుకొని అర్థవంతం చేసుకోవడం కన్న మానవతావాది అయిన వ్యక్తి కోరుకునేది మరేమీ ఉండదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కథానికలు:

దిద్దుబాటు[36] :

1910లో గురజాడ వ్రాసిన 'దిద్దుబాటు' కథ తెలుగు కథానికా సాహిత్యంలో మొదటి కథ. సహృదయుడు, విజ్ఞుడు అయిన భర్త మానసిక దౌర్బల్యాలకు లోనై అపమార్గం పడుతూవున్న ఛాయలు గమనించి యుక్తిపరురాలూ, సరళ స్వభావినీ అయిన అతని భార్య తన భర్తను చక్కదిద్దుకోవటం 'దిద్దుబాటు' కథలోని ఇతి వృత్తం. మానవతావాదపు విలువలలో ఒకటైన నీతిని ప్రతిపాదించటం, మనిషిలో నిగూఢంగా దాగివున్న దౌర్బల్యాలను ఖండించటం కథా వస్తువులో స్పష్టంగా కనిపి స్తుంది.

కథానాయకుడు గోపాలరావు విద్యావంతుడు, మంచీ-చెడూ విచక్షణ ఉన్న వాడు, సంస్కరణాభిలాషి. కాని దౌర్బల్యాలకు లోనయ్యాడు. సరదాలలో కాలం గడిపి ఆలస్యంగా ఇల్లుచేరి, 'అయ్యో ఎంత ఆలస్యం చేసాను!' అని మథన పడతాడు. 'యాంటీనాచల్లా పోయి సాని దాని పాట సరదాలో మనసు లగ్నమై పోయినది. ఒక్క పాట సరదాతోటి కుదరలేదు. మనిషి మీద కూడ మనసు పరిగెత్తు తూంది. పోకిరీవాడిలాగా ప్రవర్తిస్తున్నాను. మరి వెళ్ళకూడదు. వెళ్ళను' అని నిర్ణయించుకుంటాడు. కాని, దౌర్బల్యానికి లోనై మరుసటి రోజే మరల బయల్దేర తాడు. పైగా తన దౌర్బల్యం భార్యకి తెలియకూడదని ఆరాటం. 'తలుపు తట్టి రాముడిని లేపగల్గితినా చడి లేకుండా పక్కచేరి పెద్దమనిషి వేషం వెయ్యవచ్చును అనుకుంటాడు.

ఇంట్లో భార్య కమలిని కనుపించక పోవడమూ, ఎక్కడకు వెళ్ళిందో నౌకరు చెప్పలేక పోవడమూ గోపాలరావుకు అశాంతినీ, చికాకునూ కలిగించాయి. 'సానమ్మ సరదాలోపడి అమ్మగార్ని ఒంటరిగా చేసారు' అన్న నౌకరు రాముడి నిందకు క్షణికంగా ఆవేశపడి కొడతాడు. కానీ, మరుక్షణమే తన ఆవేశానికీ, తొందరపాటుకూ సిగ్గుపడతాడు. పశ్చాత్తాప పడతాడు. రాముణ్ణి చేత లేవనెత్తి, వీపు నిమిరి, 'కోపం పట్టలేక పశువు వలె ఆచరిస్తిని' అనుకుంటాడు. సాటి మనిషిని (నౌకరైనా సరే) కొట్టడం చాలా హీనమనీ, మనిషి చేయాల్సిన పని కాదనీ గురజాడ సూచించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గోపాలరావు స్వేచ్ఛకు ఆటంకం కానీ, అతనికి అబద్ధాలాడవలసిన అగత్యం కానీ లేకుండా చేయడానికే పుట్టింటికి వెళుతున్నానని భార్య వ్రాసిన జాబు చదివి, 'నేను పశువును, శుద్ధ పశువును. గుణవతి, విద్యావతి, వినయసంపన్నురాలు నా చెడు బుద్ధికి శాస్తి చేసింది'. అంటాడు గోపాలరావు. తన ప్రవర్తనను సమీక్షించుకుని నిజాయితీగ తప్పును అంగీకరించాడు. అతనిలో అహంకారం లేదు. తన నౌకరు తనను నిందించినా, విమర్శించినా, క్షణికావేశంలో విచక్షణ కోల్పోయాడే కాని 'నాకు వీడు చెప్పదగినవాడా' అన్న ప్రశ్న అతనికి రాలేదు.

స్త్రీ వంటింటికి పరిమితమైన రోజులలో, వైవాహిక నిబంధనలు మరీ గడ్డుగ ఉన్న కాలంలో గురజాడ ఈ కథ వ్రాసారు. కాని ఆయన కథానాయకుడు తన చెప్పుచేతులలో ఉండవలసిన భార్య తననిలా నిరసించడమా, అనుకోలేదు. గుణవతి, విద్యావతి అయిన భార్య తనకు తగిన శాస్తి చేసిందనే అనుకుంటాడు. మరల ఈ పొరపాటు జరగనివ్వనని, త్వరగ బయలుదేరి రావలసిందని భార్యను వేడుకుంటాడు. "ఆడదాయి చెప్పకుండా పుట్టినారింటికి యెల్తానంటే చెంపలాయించి కూకోబెట్టాలి గాని మొగారిలాగా రాతలా కోతలా మప్పితే ఉడ్డోరం పుట్టదా బాబూ ?" అన్న రాముడి మాటలకు గోపాలరావు, "భగవంతుడి సృష్టిలో కల్లా ఉత్కృష్టమైన వస్తువు విద్యనేర్చిన స్త్రీ రత్నమే", "పెళ్ళాం మొగుని కన్న దొడ్డది" అంటాడు. సహజంగా ప్రేమ స్వభావురాలు, క్షమాదృష్టి ఉన్న స్త్రీ విద్యావతి అయితే మరింత ఔన్నత్యాన్ని పొందుతుంది, అన్న భావం ఇక్కడ వ్యక్తీకరించబడింది.

రాముడ్ని కొట్టినందుకు కించ మనసులో ఉంది. అది బాధపెడ్తోంది. అందుకే రాముడ్ని ఆ ఊసే ఎత్తవద్దంటాడు గోపాలరావు. క్షమించమని కోరతాడు. కమలిని తో పొరపాటుగానైనా ఆ విషయం చెప్పవద్దని హెచ్చరిస్తాడు. కమలిని తన పనిని నిరసిస్తుందని అతనికి తెలుసు. భార్య దృష్టిలో తాను చులకన కాకూడదు. గోపాలరావుకు తన బలహీనతలు తెలుసును. వాటిని అధిగమించాలనే కోరిక ఉంది. అభ్యుదయ దృక్పథం ఉంది. అందువల్లనే భార్య యుక్తిగ చేసిన పని అతని మీద ప్రభావాన్ని చూపింది. తనను తాను సరిదిద్దుకోవడానికి ప్రయత్నించేట్లు చేసింది.

గురజాడకు పూర్వమూ, గురజాడ కాలంలోనూ స్త్రీలు తమకు భర్తల వల్ల కష్టం కలిగినా, నష్టం కలిగినా, కేవలం విజ్ఞాపనలతో, కలహాలతో, కన్నీళ్ళతో సరిపెట్టేవారు. కాని గురజాడవారి దిద్దుబాటు లోని కథానాయిక అందుకు భిన్నంగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నడిచింది. "నేనింట నుండుటను గదా మీరు కల్లలు పలుకవలసి వచ్చె. నేను పుట్టింట నున్న మీ స్వేచ్ఛకు నిర్బంధమును, అసత్యమునకు అవకాశమును కలుగకుండును", అని పుట్టింటికి వెళ్తున్నానని ఉత్తరం వ్రాసి పెడ్తుంది. భర్త త్రోవకు అడ్డం లేకుండా ఉండటానికి వెళ్తున్నానని వ్రాసినా, త్రోవ మార్చుకోకుంటే తాను రానన్న ధ్వని కూడ ఉంది. భర్త తనను నిర్లక్ష్యం చేస్తున్నందుకు నొచ్చుకున్నా, వ్యక్తిగా అతను దిగజారుతున్న విషయమే కమలినిని ఎక్కువగ కలత పరుస్తుంది. అసత్య మాడటం; డాంబికంగా, నిర్హేతుకంగా ప్రవర్తించడం, నిర్వ్యాపారిగ ఉండడం మనిషిని సమూలంగా నాశనం చేస్తాయి. నైతిక పతనానికి దారితీస్తాయి. కమలిని తన భర్త నైతికంగా ఉన్నతుడిగా ఉండాలని ఆశించింది.

ఈ కథలోని మూడవపాత్ర రాముడు. చేస్తున్నది నౌకరు పనైనా మనసుకు బానిసత్వం లేదు. తన అభిప్రాయాలను వ్యక్తపరచడంలో, యజమానిని విమర్శించ డంలో ఎలాంటి జంకు లేదు. గోపాలరావు అవస్థ చూసి మనసారా నవ్వుకుంటాడు. 'అమ్మగారు ఇంట్లో లేరు. ఇల్లు విడిచి నువ్వెక్కడికి వెళ్ళావురా' అన్న గోపాలరావు ప్రశ్నకు, 'నౌఖరోడికి కాళ్ళొస్తుంది. కడుపు నొస్తుంది. అమ్మగార్ని ఒంటరిని చేసి సానమ్మ సరదాలలో పడ్డారు' అని స్పష్టంగా అంటాడు. అలా అనడంలో అమర్యాద లేదు, నిర్మొహమాటం ఉంది, చనువు ఉంది.

మానవ మనస్తత్త్వాలను గురజాడ ఎంత నిశితంగా గమనించారో ఈ మూడు పాత్రలను పరిశీలిస్తే తెలుస్తుంది. మానవతావాదపు విలువలైన నీతి, సాంఘికన్యాయం దిద్దుబాటు కథలో అంతర్లీనములై ఉన్నాయి.

మెటిల్డా[37] :

స్వేచ్ఛ లేక నైరాశ్యంలో అలమటిస్తున్న ఒక ఇల్లాలి కన్నీటికథ 'మెటిల్డా'. మెటిల్డా సౌందర్యవతి. భర్త ఆమెకన్నా వయసులో చాలా పెద్దవాడు. వికారి. అహంకారి. అనుమానం అణువణువునా జీర్ణించుకున్నవాడు. తన చుట్టూ ఉన్నవారి చేత 'పులి'గా వ్యవహరింపబడేవాడు. భార్యపాలిట నిజంగానే అతను పెద్దపులి. తాను భార్యకు తగడని అతనికి తెలుసును. ఈ ఆత్మన్యూనతా భావం అతనిని అనుమాన పిశాచిగా, కర్కశుడిగా చేసింది. అతని దృష్టిలో భార్య ఒక అందమైన వస్తువు. ఆమె, 'మనిషి' అనీ, ఆమెకూ ఇష్టానిష్టాలు ఉంటాయనీ, అతనికెప్పుడూ తట్టదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'మెటిల్డాని యెక్కువ కాయిదా పెట్టేవాడు. గుమ్మంలోకి రాకూడదు, అని శాసించేవాడు.' ఆ భార్యాభర్తల సంబంధంలో స్వేచ్ఛ, సమానత్వం మచ్చుకి కూడా లేవు.

మెటిల్డా భర్త తన భార్య అందచందాలు ఒక యువకుణ్ణి ఆకర్షించాయని గమనిస్తాడు. నేరుగా అతన్ని యింటికి పిలిచి, 'నా భార్య అందం నీకు నచ్చింది కదా ? ఆవిడ కనబడితే నీకు ఆనందం కదా ? నిజాయితీగా సమాధానం చెప్పు' అని అడిగి, 'అవును' అని సమాధానం రాగానే వుగ్రుడై, 'అయితే ఈ ముండని తీసుకుపో! నీకు దానం చేసాను. తీసుకుపో. నాకు శని విరగడై పోతుంది' అని తన మనసులోని మాటను స్పష్టం చేస్తాడు. తన భార్య 'మనిషి' అనీ, తన యిష్టం వచ్చినట్లు దానం చేయడానికి వస్తువుకాదనే ఆలోచన అతనికి లేదు. భార్యను 'ముండా', 'లంజా' అని సంబోధించి బాధపెట్టే విద్యావంతుడైన ఆ మూర్ఖునిలో ఆలోచనా, సదవగాహనా అనేవి కంచుకాగడా వేసి వెదకినా కనుపించవు.

బయటివారి మాటలవల్లా, చేష్టలవల్లా తన భార్య యోగ్యురాలని తెలుసుకున్నాడట. 'ఆనాటి నుంచి కళ్ళెం వొదిలేశాను' అంటాడు. ఆమె తన సహధర్మచారిణి, కళ్ళెం వదలడానికి కానీ, బిగించి పట్టుకోవడానికి కానీ ఆమె గుర్రమేమీ కాదు, అన్న జ్ఞానం లేదు. నిజంగానే ఆ భార్యాభర్తల మధ్య ఉన్నది గుర్రం, రౌతుల మధ్య ఉండే సంబంధమే. రౌతుకి కోపంవస్తే గుర్రం చెర్నాకోల దెబ్బలు తింటుంది; దయవస్తే గుగ్గిళ్ళు, పచ్చగడ్డి తింటుంది. పైగా 'నా పెళ్ళాం బహుబుద్ధిమంతురాలు. ఇచ్చిన స్వేచ్ఛనైనా పుచ్చుకోలేదు' అని చెబుతాడు మెటిల్డా భర్త. 'స్వేచ్ఛ' అనేది ఒకరు ఇచ్చేది, మరొకరు పుచ్చుకునేది కాదనే అవగాహన అతనికి లేదు. తన భార్యకు చదువు చెపుతున్నాననీ, బయటకు తీసుకువెళుతున్నాననీ, కులాసా చూపించాననీ, స్నేహితుడితో చెబుతాడు. తనకూ, స్నేహితుడికి కాఫీ ఇవ్వమని చెప్పి భార్యతో, 'నీకక్కడ పోసుకో' అంటాడు. ఆమె సంశయిస్తుంటే, 'ఫర్వాలేదు. నువ్వుకూడా తాగు. మన స్నేహితుడు' అంటాడు. 'పోనియ్ కూచో' అని మరల కొంతసేపు గడిచాక 'మరి నువ్వు వెళ్ళిపో' అని భార్యకు చెపుతాడు. మెటిల్డా భర్త ఇలా అనుక్షణం, ఆమె ఏం చెయ్యాలో ఆజ్ఞలు జారీ చేస్తూ ఉంటాడు. ఇదీ అతను ఆమెకు ఇచ్చిన స్వేచ్ఛ.

మెటిల్డా కన్యగా ఏ మధురమైన కలలు కన్నదో కానీ అన్నీ కల్లలయినాయి. పులిలాంటి భర్త సాహచర్యంలో మెటిల్డా దినదిన గండంగా బ్రతుకుతోంది. పేదవి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విప్పే స్వేచ్ఛకూడ లేదు. కాని ఆ బ్రతుకు నుంచి విముక్తి పొందాలనే ఆరాటం, ప్రయత్నం మెటిల్డాలో కనుపించవు. అవధులు లేని రాజీతత్త్వం గోచరిస్తుంది. ఆమెకు ఆర్థిక స్వాతంత్ర్యం లేదు. భర్త వదిలేస్తే బ్రతికే మార్గం లేదు. భర్త తనను వదిలేసినా, తాను భర్త నుండి విడిపోయినా, సంఘం మరోరాయి వేస్తుందే తప్ప ఎలాంటి సానుభూతి చూపించదు; సహకారాన్ని అందించదు. ఈ బ్రతుకు భయమే ఆమెను కీలుబొమ్మలాగా చేసింది. 'మీరూ, మీ నేస్తులూ నా కాపురం మన్ననిప్పరా ? మీకు నేనేం అపకారం చేశాను. తలవంచుకు మీ తోవను మీరు పోతే నే బ్రతుకుతాను. లేకపోతే నా ప్రారబ్ధం' అని ఆమె ఆ యువకుడికి వ్రాయడానికి కారణం బ్రతుకు భయమే.

'మెటిల్డాకు కావలసింది స్వేచ్ఛకాదు. సంరక్షణ. తనకు వ్యక్తిత్వమే అక్కర్లేదు' అన్న రమణారెడ్డిగారి వ్యాఖ్య సరికాదని పిస్తుంది. స్వేచ్ఛను కోరుకోని మనిషంటూ ఉండడు. కాని స్వేచ్ఛ అనేది ఒకరు ఇచ్చేది, మరొకరు పుచ్చుకునేది కాదు. అందువలననే క్రొత్తగా భర్త ఇస్తున్నాననుకున్న స్వేచ్ఛను మెటిల్డా స్వేచ్ఛగా భావించలేదు. యంత్రవతనుగా మిగిలిపోయింది. బ్రతుకిలా గడిచిపోతే చాలనే భావననే సూచిస్తుంది. స్వేచ్ఛ లేనప్పుడు వ్యక్తిత్వం అనే మాటకు అర్థమేలేదు. కథలో రామారావు పాత్రధారి అన్నట్లు, 'మెటిల్డాని యెన్నడైనా ఒక్క దెబ్బ కొట్టాడని విన్నామా ? లేదు. తిండికి లోపంలేదు. గుడ్డకి లోపంలేదు. అతను చెప్పినట్లు మెసులుకుంటే నెమ్మదిగా కాలం వెళ్ళడానికి అభ్యంతరం లేదు' నిజమే దేనికీ లోపంలేదు. ఒక్క స్వేచ్ఛకి తప్ప. అదే ఆమెను బాధపెట్టింది. ఆమె ముఖం ఎప్పుడూ 'ఒక మోస్తరు విచారంగా' ఉండటానికి కారణమదే.

మానవతావాదపు విలువలలో ఒకటైన స్వేచ్ఛ కొరవడినపుడు, మానవ జీవితం ఎంత దుర్భరంగా యాంత్రికంగా మారుతుందో ఈ కథలో చిత్రితమైంది.

మీ పేరేమిటి[38] :

'దేవుడు చేసిన మనుషుల్లారా!
మనుషులు చేసిన దేవుళ్ళారా! మీ పేరేమిటి ?'

రెండే రెండు వాక్యాలలో యితివృత్తాన్ని యిమిడ్చిన గొప్ప కథకుడు గురజాడ అప్పారావు. 'మతాలు గందరగోళమైనవి. ఆచరణయోగ్యం కానివి' అనే గురజాడ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అభిప్రాయానికి అద్దం పట్టిన రచన 'మీ పేరేమిటి'. మతమౌఢ్యం ప్రజలను ఎలా విడదీస్తుందో, మతం పేరిట సంఘంలో ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో చూపించి, 'అన్ని మతాలూ ఒకటే, అందరు దేవుళ్ళూ ఒకటే' అన్న సందేశం ద్వారా ప్రజల్ని ఐక్యం చేయాలనేది ఈ కథ ద్వారా గురజాడ అప్పారావు సాధించదలచిన ప్రయోజనం.

శైవ, వైష్ణవ శాఖలు తమ తమ ఆధిక్యాన్ని ఋజువు పరచుకోవడానికి చేసే వాదాలూ, వేసే ఎత్తులూ, వాటి వెనుక మనుషుల స్వార్థాలూ 'మీ పేరేమిటి' కథలో చిత్రించబడ్డాయి. శైవమతానికి శరభయ్య, వైష్ణవ మతానికి మనవాళ్ళయ్య వకాల్తా పుచ్చుకుని కథ నడిపారు. మతాన్ని పురస్కరించుకుని మనుగడ సాగించడమే కాని నిజానికి వీరిరువురికి మతంపైనా, దేవుడిపైనా నమ్మకం, భక్తి లేవు. శరభయ్య శివాలయానికి పూజారి. తాను వృషభావతారమని చెప్పుకుంటూ ఉంటాడు. ప్రజలు ప్రాణప్రదంగా, భక్తి విశ్వాసాలతో కొలుచుకుంటున్న ప్రతిమను దొరకు అమ్మచూపుతాడు. దొర నలుగురికీ చెపుతాననగానే పలాయనమంత్రం పఠిస్తాడు. దొర పూర్వజన్మలో పరమ మహేశ్వరుడనీ, అందువల్లనే భక్తవత్సలుడైన శివుని ఆజ్ఞ ననుసరించే శరభయ్య ప్రతిమను దొర కివ్వచూపాడనీ, దేవా నుంచి పారిపోయేటప్పుడు వృషభావతారంలో రంకెవేసి మరీ దాటాడనీ శరభయ్య శిష్యులు కట్టుకథ అల్లుతారు. తామేం చెప్పినా మతమౌఢ్యం తలకెక్కిన అమాయకులైన గ్రామ ప్రజలు నమ్ముతారనే ధైర్యమే ఇలాంటి కట్టుకథలు పుట్టించడానికి కారణం.

వైష్ణవ పక్షానికి నాయకుడు సాతాని మనవాళ్ళయ్య. రాముని ధ్వజం మోస్తూ విష్ణుసేవ చేస్తున్న తనలో గరుడాళ్వారి నఖముల తేజస్సు ఆవిర్భవించిందని, అందువల్ల శరభయ్య ఆటలు కట్టించగలుగుతున్నానని మనవాళ్ళయ్య ప్రగల్భాలు పలుకుతుంటాడు.

ఆ పూరి నాయుళ్ళు స్తోమత కలవాళ్ళు. వారిలో సారథినాయడు లక్షాధికారి. దక్షిణదేశంనుంచి వచ్చిన అయ్యవార్లంగారు సారథినాయడికి, మరికొందరు నాయకులకి చక్రాంకితం చేసి వైష్ణవమిచ్చారు. దానితో నాయళ్ళు శివకోవిల వైపు చూడటం మానివేసారు. దానికి ప్రతిగ శరభయ్య హైదరాబాదు నుంచి శివాచార్లని రప్పించారు. శివాచార్లు చేసే అర్చనలూ, అట్టహాసాలూ, ఆర్భాటాలూ చూసి చాలామంది శైవం వైపుకి తిరిగిపోయారు. శైవులు పెద్ద ఎత్తున గుండం త్రొక్కడానికి ఏర్పాట్లు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేయడం కూడా మిగతా వాళ్ళనీ. ముఖ్యంగా సారథినాయుణ్ణి తమ వైపుకు త్రిప్పు కోవడానికి శరభయ్య వేసిన ఎత్తుగడే.

విష్ణ్వాలయానికి పెద్ద ఎత్తున రాగభోగాలు జరిపే సారథినాయడు శైవం వైపుకు తిరిగిపోతే తమ ప్రతిష్ఠ దెబ్బతింటుందని వైష్ణవుల భయం. శైవుల ఎత్తు గడకు ప్రతిగా తామూ ఏదో ఒకటి చేసి జనం వైష్ణవమతం నుంచీ తిరిగిపోకుండా చేయాలి. ఆ రకంగా తన మనుగడ పోకుండా చూసుకోవాలి - అనే ఆలోచనతో వైష్ణవులందర్నీ చేర్చి సభ పెడతాడు మనవాళ్ళయ్య. శైవులలాగే వైష్ణవులు కూడ గుండం త్రొక్కడమే తరణోపాయమని, శ్రీమద్గరుడాళ్వారి అవతారమైన మనవాళ్ళయ్య అందుకు సమర్థుడని పదిమందీ నిర్ణయించడంతో మనవాళ్ళయ్య యిరుకున పడతాడు. కేవలం శరభయ్యను దెబ్బతీద్దామని, వైష్ణవాభిమానం చేత గరుడాళ్వారిని అన్నాను, తప్పేనని అంగీకరించి గుండం త్రొక్కకుండా తప్పించుకో చూస్తాడు. అంతటితో వూరుకోకుండా రామానుజయ్యను యిరికించడానికి ప్రయ త్నిస్తాడు. మున్సబు రామినాయడి బెదిరింపులకు భయపడి, వైష్ణవుడు అగ్ని త్రొక్క కూడదు, కావాలంటే సీతాగుండంలో దూకుతానంటాడు. దానికి కూడా రామినాయుడు ఒప్పక పోయేసరికి శ్రీరాముని ఉత్సవ విగ్రహమొకటి యిస్తే గుండం దాటుతానని ఇంకో ఎత్తుగడ వేస్తాడు. అది సాగేదికాదని, ధర్మకర్త రంగాచార్యులుగారు విగ్రహం యివ్వరని అతనికి తెలుసును. ఉత్సవ విగ్రహాలు శూద్రులు తాకకూడదని రంగా చార్యులుగారు అనగానే, 'బతికానురా దేవుడా!' అనుకుని, పైకి, 'నేను ఉత్సవ విగ్రహాలు ముట్టుకోకూడదు. అందుచేత ఆ విగ్రహం పట్టుకొని అయ్యవార్లంగారే గుండం దొక్కవలసి వుంటుంది' అని సూచిస్తాడు. మనవాళ్ళయ్య ఎత్తుగడలన్నీ అతనెంత కుటిలుడో బట్టబయలు చేస్తున్నాయి. శరభయ్య, మనవాళ్ళయ్య లిద్దరు మతాన్ని ఆధారంగా చేసుకుని ప్రజలని మభ్యపెట్టి బ్రతికేవాళ్ళే. ప్రజలలోని మౌఢ్యమే యిలాంటి కుహనా భక్తుల బ్రతుకు గడవడానికి కారణం.

మనవాళ్ళయ్యను బెదిరిస్తూ మునసబు రామినాయుడు, 'అల్లాండం బెల్లాండం అని తెల్లారకుండగ వొచ్చి, తెగ అరుస్తావుగదా, ఆ ముక్కలన్నీ మావంటోళ్ళని బెదిరించి కూరా నారా లాగడానికేనా ఆటి మయిమం యే కాసింతైనా కద్దా?' అని నిగ్గదీస్తాడు. ఈ మాటల ద్వారా మనవాళ్ళయ్యలాంటి వాళ్ళు మతాన్ని బ్రతుకు తెరు వుగ ఎలా చేసుకున్నారో సూచించారు రచయిత.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మతాల పేర్లు చెప్పి కొట్లాడుకోవడమే కాని వాటిని గురించి ఎలాంటి అవగాహనా లేని ప్రజలే ఎక్కువమంది. రామినాయుడు వైష్ణవుల ప్రతిష్ఠ నిలబెట్టాలని గట్టి పట్టుదల చూపుతాడు. రాముడి పేరు చెప్పి మనమూ గుండం తొక్కక పోతే "మన పెండెం యిరిగిపోదా?" అని ప్రశ్నిస్తాడు. అందుకు నాంచారమ్మ, "మునసబు నాయడా, నీ వియ్యంకుడు సారథినాయడు తిరిగిపోతే ద్వాదశి ద్వాదశికీ 'శక్కర పొంగళం' 'పుళియోర' లేకపోతాయని గదా నీ దుఃఖం?" అని ఎగతాళి చేస్తే కాదని అనడు. పై పెచ్చు, "నా కొక్కడికే అన్నమాటేమిటమ్మా, ఆ రామస్సోం వోరికి మాత్రం పుళియోరం కరువై పోదా?"అంటాడు. వైష్ణవం కన్నా విష్ణుదేవాలయంలోని ప్రసాదాలు రామినాయుడికి బాగా నచ్చాయనిపిస్తుంది.

గురజాడ సృష్టించిన స్త్రీ పాత్రలలో 'మీ పేరేమిటి' కథలోని నాంచారమ్మ పాత్ర విలక్షణమైనది. నైతిక ధైర్యానికి మరోపేరు నాంచారమ్మ. మనవాళ్ళయ్య, తదితరులు చేసే గడబిడకి భయపడి అటకెక్కి దాక్కుంటాడు భర్త. వృద్ధులైన మామగార్ని ధర్మసంకటంలో పెట్టి గుండంలోకి దిగేట్టు చేస్తున్నారు, రామినాయుడు, మొదలైనవాళ్ళు. సహజమయిన దౌష్ట్యానికి తోడు మద్యంకూడా సేవించారు వాళ్ళు. అయినా నాంచారమ్మ కొంచం కూడా జంకదు. మామగార్ని పట్టుకుని వున్న నాయుళ్ళ పంక బాకు చూపించి, "దుష్టుల్లారా ! యీ పరమ పవిత్రమైన బ్రాహ్మణ్ణి వొదుల్తారా. బాకుకు బలి యిచ్చేదా?" అని అడుగుతుంది. శైవులు గుండం త్రొక్కుతున్నారు, వైష్ణవులు త్రొక్కకపోతే అవమానమనీ, వైష్ణవ మహిమ కనబర్చి వైష్ణవమతోద్ధరణ చెయ్యాలనీ అన్నప్పుడు, "రాముడే కాదు యే దేవుడి మీదనయినా నిజమైన నమ్మకమన్నది యేడిస్తే ఒక్క గుండమే కాదు అన్ని కష్టాలూ తరించవచ్చును" అంటుంది. ఆత్మబలం, ఆత్మవిశ్వాసం వున్నట్లయితే ఎలాంటి కష్టాలయినా దాటవచ్చని ఆమె అభిప్రాయం. ఆ రెండూ ఆమెలో నిండుగావున్నాయి. కనుకనే అంత క్లిష్టపరిస్థితులలో కూడా సంయమనంతో ప్రవర్తించగలిగింది. పీరుసాయిబుని గుండం తొక్కమని పురమాయించి, "పీరు అనేది యేమిటనుకున్నారు. శ్రీస్వామివారి తిరునామమే" అంటుంది. కబీరుదాసంతటి భక్తుడు పీరు సాయిబు. అతనిని అనుసరించి నెగ్గుకురండి, అని సలహా చెప్తుంది. మతమౌఢ్యంతో, తాగుడు మత్తుతో యుక్తాయుక్త విచక్షణ నశించిన గుంపును ఎంతో సంయమనంతో నాంచారమ్మ సక్రమమైన మార్గంలో నడిపించగలిగింది. మానవతావాదపు విలువలైన ఆత్మవిశ్వాసం, ధైర్యం, సంయమనాలను కల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బోసి నాంచారమ్మ పాత్రను సృష్టించి గురజాడ స్త్రీ జాతి కొక ఆదర్శాన్ని చూపెట్టారు.

ఈ కథలోని మరో ఉన్నతమయిన పాత్ర రంగాచార్యులుగారిది. శైవవైష్ణవ మత కలహాలతో ఊరంతా కదిలినా చాలా స్థిమితంగా, "యే మతమైనా ప్రపత్తి వున్నవాడికి తోవవుంది. అది లేకుంటే వైష్ణవుడైనా, కార్యం లేదు." అనడంలో రంగాచార్యులుగారి మత సహిష్ణుత, జ్ఞానం కన్పిస్తాయి.

"శివుడన్నా, విష్ణువన్నా, పీరన్నా, బుద్ధుడన్నా, ఆ పరమాత్మ మట్టుకు ఒక్కడే గదా!" అని గురువు పాత్ర చేత అనిపించటంలో, దేవుడొక్కడే, ఇంత మంది దేవుళ్ళు, ఇన్ని పేర్లు మనిషి సృష్టించుకొన్నవే, అన్న రచయిత అభిప్రాయం స్పష్టమవుతోంది. "అందరు దేవుళ్ళూ వక్కరే అయితే, ఆ పీనుగుల్ని అందరినీ ఒక్కచోటే నిలిపి అందరూ కలిసి పూజ తగలెట్టరాదా?" అన్న వెంకయ్య పెంకెను మాటల్లో దేవుళ్ళ పేరిట మనుషుల మధ్య కలహాలుండ కూడదు, అందరూ ఐక్యమత్యంతో మెలగాలి, అన్న రచయిత ప్రబోధం యిమిడి వున్నది.

హేతువు లోపించితే మౌఢ్యం ప్రబలుతుంది. మూఢత్వం అన్ని అనర్థాలకు హేతువు. జ్ఞానమొక్కటే మనిషిని మనిషిగా నిలబెట్టేది, అన్న మానవతావాద దృక్పథం ఈ కథలో ప్రతిఫలిస్తోంది.

మతము : విమతము : [39]

మతం పేరిట కలహించుకుంటున్న హిందువులు - ముస్లిములు సహోదరులే; అన్యులు కారు. మతాల పేరిట కలహించుకోవడం అవివేకం, అజ్ఞానం అన్న యితివృత్తాన్ని పురస్కరించుకుని వ్రాయబడిందీ కథ.

హిందూ దేవాలయాలను పడగొట్టి మసీదులు కట్టడం పరమతసహనం లోపించిన కొంతమంది రాజుల పాలనలో జరిగింది. ఆత్మరక్షణ కొరకు గానీ, పాలకుల ప్రాపకం కోసం గానీ చాలామంది హిందువులు ముస్లిములుగా మారిపోయారు. మతాంతరీకరణ జరిగినప్పుడు కాశీలో వున్న హిందూ పండితుడు స్వదేశం తిరిగివచ్చి, శ్రీకాకుళేశ్వరుని గుడిస్థానంలో మసీదును చూసి ఖేదపడతాడు. తిరిగి కాశీ వెళ్ళిపోదాం అనుకుని కూడ, మసీదు దగ్గరున్న 'ఖుమ్మాం'ను హిందూ దేవాలయం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గురించి, తన దగ్గర బంధువులను గురించి విచారిస్తాడు. పండితుడు, యిమాం, మేనల్లుడు - మేనమామలుగ ఒకరినొకరు గుర్తించుకున్న వెంటనే ఆనందంతో కౌగిలించుకుంటారు. ఇక్కడ పండితుడు హిందువు, యిమాం ముస్లిం. అయినా వారి బంధుత్వం ముందు మతమనే అడ్డుగోడ క్షణంలో కూలిపోయింది.

మనిషి జీవితాన్ని క్రమబద్ధంగా, ధర్మబద్ధంగా నడిపించటానికి ఏర్పడిన నియమావళులు మత రూపాలను సంతరించుకోవడంతో మతమౌఢ్యం తలకెక్కిన ప్రజలు కలహించుకో నారంభించారు. మానవ శ్రేయస్సును కేంద్రంగ చేసుకుని పుట్టిన మతాలే మనుషుల మధ్య అడ్డుగోడలయ్యాయి. మనిషికీ మనిషికీ మధ్య ప్రేమ నెలకొన్నట్లయితే, మానవత్వపు సంబంధం ఏర్పడినట్లయితే ఈ విభేదాలు మాసి పోతాయి, అన్న సందేశం ఈ కథలో ఉన్నది. ఉదాత్త ప్రయోజనమున్న యితి వృత్తం, అద్భుతమైన శిల్పచాతుర్యం, అనన్యమైన సంక్షిప్తత వున్న ఈ కథానిక యే ప్రపంచ ఉత్తమ కథానికా సంకలనంలోనైనా చేరతగిందన్న నార్ల వారి అభిప్రాయం[40] ఎంతైనా నిజం.

సంస్కర్త హృదయం :[41]

గురజాడ తన కాలంలో ఉద్యమంలా సాగిన సంఘ సంస్కరణలకు దూరంగా ఉండిపోవడమే కాక తన రచనలలో సంస్కరణలనూ, సంస్కర్తలనూ కూడ అవహేళన చేశారు గనుక గురజాడ సంస్కరణ వ్యతిరేకి అనే విమర్శ ఉన్నది. కాని నిజానికి గురజాడ విమర్శించింది కుహనా సంస్కర్తలను - తమను తాము సంస్కరించుకోకుండా ప్రక్కవారిని సంస్కరించడానికి బయలుదేరే అవివే కులను, సాంఘిక సమస్యలపట్ల సదవగాహన లేకుండా కేవలం సంస్కర్తలనే పేరు పొందడం కోసం ప్రాకులాడేవారిని. గురజాడ చిన్నచిన్న సంస్కరణలతో తృప్తి పడలేదు. మనిషిలోనూ, సమాజంలోనూ సమూలమైన మార్పు రావాలని ఆశించా రాయన. "గురజాడ సాంఘిక, మతసంస్కరణలను అపహాస్యం చేశారనడం తప్పు. ఆయన కోరింది సంస్కరణను మించింది. సమస్త మానవాళి నూతన శిఖరాలు అధిరోహించేట్లు, నూతన విషయాలు సాధించేట్లు, మన ఆలోచనా విధానాలలో మార్పు రావాలని ఆయన అభిలషించారు" అన్న నార్ల అభిప్రాయం[42] ఈ సంద ర్భంలో గమనించదగినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'సంస్కర్త హృదయం' కథలో సంస్కరణోత్సాహీ, విద్యావంతుడూ, సజ్జనుడూ అయిన ప్రొఫెసరు రంగనాథయ్యరు సంస్కరణాభిలాషా, హృదయ దౌర్బల్యమూ, వైఫల్యాలూ చిత్రించబడ్డాయి. మనిషిలో మానసిక, శారీరక దౌర్బల్యాలున్నాయని వింటేనే ప్రొఫెసరుకు జుగుప్స. అన్యాయాన్నీ, అవినీతినీ ఏ రూపంలో వున్నా సరే ఏరిపారేయాలనే పట్టుదల వున్నవాడు. పూణాలోని యాంటినాచి వుద్యమానికి నాయకుడు పడుపువృత్తి ప్లేగు లాంటిదని అసహ్యించుకోవడమే తప్ప ఆ వృత్తి పుట్టడానికి, పెరగడానికి సమాజమే కారణమన్న ఆలోచన ఆయనకు లేదు. వేశ్యలను ఏవగించుకోవడమే తప్ప వారి హైన్యానికీ, దైన్యానికీ, సంఘమే జవాబుదారి అనే అవగాహన లేదు. పడుపువృత్తిని జీవనాధారంగ చేసుకుని బ్రతుకుతున్నవాళ్ళు మనుషులే అనీ, ఆ వృత్తిని రూపుమాపితే సరిపోదనీ, వేశ్యలు గౌరవంగా బ్రతకటానికి మరో మార్గం చూపించాల్సిన నైతిక బాధ్యత సంఘానికీ, సంఘసంస్కర్తలకూ వున్నదనే విషయం అయ్యరుకు తెలియదు. రచయిత అన్నట్లు, "కొన్ని సిద్ధాంతాలూ, నమ్మకాలూ ప్రొఫెసరుకున్నమాట నిజమే కాని అవి అనంతమైన జీవిత సంఘర్షణ నుంచి జనించినవి కావు. అందువలన బలీయమైనవి కావు". అందుకనే ఉద్యమంలో దెబ్బతిన్నాడు. అదే అతని వైఫల్యాలకు కారణం.

ప్రొఫెసరు ఎంత ఆదర్శవాదో అంత సౌందర్యారాధకుడు. ఈ సౌందర్యారాధన అతనిని దుర్బలుడిని చేసింది. అద్భుత సౌందర్యరాశియైన సరళను చూడగానే అతని మనసు స్థిమితం తప్పింది. ఆమె వేశ్య అని తెలియగానే ఆ కులంపట్ల అతనికి వున్న అలసత్వం అతనికే తెలియకుండా 'తనకు సరళ సునాయాసంగా లభిస్తే' అన్న లోభనీయమైన వాంఛకు కారణమైంది. అతని మానసిక దౌర్బల్యమే అతని నైతిక పతనానికి దారితీసింది. ఏ వేశ్యాసంపర్కం కూడదని చెబుతూ వచ్చాడో, ఏ పడుపువృత్తిని నిర్మూలించాలని నడుంబిగించాడో ఆ రొంపిలో తానే దిగబడ్డాడు. సరళపట్ల తన బలహీనతను సౌందర్యారాధన చాటునా, మానవతాదృష్టి మరుగునా దాచి ఆత్మవంచన చేసుకోవడానికీ, పరవంచన చేయడానికీ సిద్ధపడతాడు. సరళను వేరుగా కలిసినప్పుడు ఆమె మధురగానానికి, అద్భుత సౌందర్యానికి ముగ్ధుడైపోయి ఆమెను చుంబించడంలోనే నిర్వాణం వుందనుకుంటాడు. రంగనాథయ్యరుకు ఆత్మనిగ్రహంలేదు. తనమనసును తాను శాసించుకోలేక కోరికకులొంగుతాడు. తనసుతాను సంస్కరించుకోవడం చేతకానివాడు లోకాన్ని సంస్కరించాలని బయలుదేరి భంగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పడ్డాడు. 'సంస్కరణంటే యిదే ! ఒకరిని లేవనెత్తబోయి మనమే కిందబడ్డం!' అని ఎవరో అన్నట్లు నిపించి ప్రొఫెసరు కంగారుపడతాడు. దగాలోపడ్డాను. మోసం, అను కుంటాడు. నిజానికి అతని అంతర్యమే అతనిని దగాచేసింది.

'సంస్కర్తహృదయం'లోని మరో ముఖ్యమైన పాత్ర సరళ. జన్మతః వేశ్య. విద్య, వివేకమూ ఆమెకు జ్ఞానాన్ని, సంస్కారాన్ని యిచ్చాయి. తన వృత్తి మురికి కూపం అని ఆమెకు తెలుసు. బయటపడేందుకు దోవ కనిపించలేదు. ఆమెకు కావల సింది ధనం కాదు. దయా, జాలీ కావు. కేవలం రక్షణ కూడా కాదు. సరళ కోరు కున్నది ప్రేమ, గౌరవాలతో కూడుకున్న సాహచర్యం. రంగనాథయ్యరు మేధాశక్తి, ఆదర్శాలు ఆమెను నిజంగానే ఆకర్షించాయి. వీలయితే ప్రపంచం చివరి వరకు అత నితో ప్రయాణం చేయాలనే అనుకుంటుంది. సరళకు తానేమిటో, తనకు కావలసిందే మిటో స్పష్టంగా తెలుసును. ఐనాచ్చే దాన్ని పొందే మార్గం దొరకలేదు. ఆ సంది గ్ధతలోనే ఆమె చివరివరకూ వుండిపోయింది. తన వృత్తి హీనమయిందే, అయితే ఆ వృత్తిలో కనీసం స్వేచ్ఛ వున్నది. అలాకాకుండా ఎవరో ఒక ఛండాలుడికి, తాను యిష్టపడనివాడికి పెళ్ళి పేరుతో బానిస కావటం సరళ కిష్టంలేదు. తనకు నచ్చిన వ్యక్తితో ఇల్లాలిగా జీవించాలనే కోరిక సరళలో గాఢంగానే ఉన్నది. ఆమె మార్పును కోరుకుంటున్నది. సంఘం ఆమెకు చేయూతనిస్తే తాను ఊబిలోంచి బయట పడు తుంది. కాని ఆమెకు చేయూతనిచ్చే స్థాయికి సంఘం చేరుకోలేదు. "ఏ సంస్కరణని ప్రవేశపెట్టబోయినా ముందర సంఘంలో మార్పు తీసుకురావాలి. సమాజాని కతీతంగా ఏ మార్పూ, ఎప్పుడూ సంభవించదు."[43] ఈ విషయాన్ని విస్మరించడమే ఏ సంఘ సంస్కరణయినా తాత్కాలిక మవటానికి, కుంటుపడటానికి కారణం.

'సంస్కర్త హృదయం' సంఘ సంస్కర్తలను దృష్టిలో పెట్టుకొని వ్రాయ బడిన కథ. సంస్కర్తలలోని పొరపాట్లను, వాటికి కారణాలను వివరించి సంస్క ర్తలను సంస్కరించడమే ఈ కథ ద్వారా రచయిత ఆశించిన ప్రయోజనం.

నాటకములు :

కన్యాశుల్కం :

కన్యాశుల్కం అనగా కన్యను గ్రహించటానికి వదుడు ఇచ్చే శుల్కం. గుర జాడ కాలంలో బ్రాహ్మణులలో కన్యాశుల్కం తీసుకునే ఆచారం వుండేది. కన్యలకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వెలకట్టడం, ఎవరు ఎక్కువ వెల చెల్లిస్తే వారికి కన్యాదానం చేయడం అనాగరిక తకు గుర్తు. స్త్రీని మనిషిగ గుర్తించకుండా పురుషుడు తన వ్యక్తిగత ఆస్తిగ పరిగ ణించే స్థాయిలో నాటి సమాజం ఉండేదని పేర్కొనడానికి కన్యాశుల్కం ఆచారం ఒక ఆధారం. ఆ రోజులలో అమలులో వున్న వధూ వివాహవయస్సును గురించి పరిశీలించితే బ్రాహ్మణులలో మాత్రమే బాల్యవివాహాలు జరిగేవి అనవచ్చు. మిగిలిన కులాలలో బాలికలకు రజస్వలానంతరమే వివాహం జరిపేవారు.

కన్యాశుల్కం తీసుకునే ఆచారం సమాజంలో బాగా పాతుకుపోయిన తరువాత ఆ ఆచారం ద్వారా లభించే ధనానికి ప్రలోభపడిన వ్యక్తులకు ధనదాహం తప్ప కన్న బిడ్డల మంచిచెడ్డల ఆలోచన లేకుండా పోయింది. వరుని వయో, రూప, గుణాలను గురించి ఎలాంటి శ్రద్ధా చూపకుండా ఎవరు ఎక్కువ శుల్కమిస్తే వారికి కన్యను ఇవ్వడం జరిగింది. బాల్యవివాహాచారానికి ప్రలోభనీయమైన కన్యాశుల్క ఆచారం తోడు కావటంతో ఆడపిల్ల పుట్టగానే సంపద లభించినట్లు భావించడం ప్రారంభించారు. త్వరగ అమ్మి సొమ్ము చేసుకోవాలనే ఆత్రంతో రెండుమూడు సంవత్సరాల పసిపాప లకు కూడా పెళ్ళిళ్ళు చేయడం ఎక్కువైపోయింది. తమ ధనలోభానికీ, దుర్మార్గానికీ శిష్టాచారం పేరుపెట్టి ఆత్మవంచన చేసుకొనేవారు. వ్యవస్థలో ఉన్న ఆచారాలను ఆధా రంగా చేసుకున్నారే తప్ప నిజానికి ఆచారం పట్లగాని, ధర్మం పట్లగాని, వ్యవస్థ పట్ల గాని వారికెలాంటి గౌరవభావం లేదు.

శోచనీయమైన ఈ పరిస్థితి మారాలనీ, స్త్రీలకు విముక్తి కలగాలనీ విజయ నగరం మహారాజా ఆనందగజపతి ఎంతో తపనపడ్డారు. విశాఖపట్టణం జిల్లాలో జరి గిన కన్యాశుల్క వివాహాల జాబితాను తయారు చేయించి దయనీయ స్థితిలో క్రుగ్గి పోతున్న స్త్రీల పరిస్థితిని విపులంగా వివరిస్తూ మదరాసు శాసనమండలిలో కన్యా శుల్కం బిల్లును 1888లో ప్రతిపాదించారు.[44] ఆ బిల్లు శాసనమండలిలో త్రోసి పుచ్చబడినా, కన్యాశుల్క ఆచారం పట్ల ఆనందగజపతికి వున్న వ్యాగ్రత ఆయన ఆస్థానంలో ఉన్న ఆలోచనాపరులందర్నీ స్పందింపజేసి వుంటుంది. విద్యార్థి దశ నుండే సంఘపరిణామాలను జాగ్రత్తగా గమనిస్తూ వస్తున్న గురజాడ ఆనందగజపతి ఆరాటానికి ప్రతిస్పందించారు. 'కన్యాశుల్కం' నాటకం తొలికూర్పు యొక్క అంకిత పత్రంలోని దిగువ వాక్యాలను పరిశీలిస్తే కన్యాశుల్క నాటక రచనకు స్ఫూర్తినిచ్చింది ఆనందగజపతి అన్న విషయం స్పష్టమవుతుంది. "మన స్త్రీజాతిలోని నిస్సహాయమైన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విభాగాన్ని సమాజ అవినీతి క్రిములతో నిండి వున్న బాధాకరమైన దాస్యం నుండి రక్షించే సమస్య, ఘనత వహించిన మీ దృష్టిని పదేళ్ళ క్రితం ఆకర్షించినప్పుడు ఈ చెడుగును ఒక జనరంజకమైన నాటకంలో వెల్లడి చేసి ఈ విషయంపై ప్రజాభిప్రాయాన్ని వుద్దీప్తం చేసేందుకు మీ భృత్యుడొకడు ఒక దుర్బల ప్రయత్నంచేశాడు."[45]

కన్యాశుల్క నాటకం తొలికూర్పుకి వ్రాసిన ముందుమాటలో ఆనందగజపతి ప్రోద్బలంతో సేకరించబడిన కన్యాశుల్క వివాహాల సంఖ్యను, కన్యల వయస్సులను గురజాడ పేర్కొన్నారు. అయిదేళ్ళలోపు పసిపిల్లలకు పెళ్ళి చేయడం, కొన్నిసార్లు కడుపులోని బిడ్డ కోసం కూడా బేరసారాలు జరగడం గురజాడను దిగ్భ్రాంతుడ్ని చేసాయి. "ఇంతటి ఘోరమైన పరిస్థితి సమాజానికి సిగ్గుచేటు. ఇటువంటి దురాచారాన్ని ఎండగట్టి, ఉన్నతమైన నైతిక ప్రమాణాలను వ్యాపింప చేయటానికి మించిన కర్తవ్యం సాహిత్యానికి మరొకటిలేదు. ప్రజాబాహుళ్యానికి పుస్తక పఠనం అలవాటయ్యేదాకా అలాంటి ఆరోగ్యకర ప్రభావ వ్యాప్తికై నాటకరంగాన్ని ఆశ్రయించవలసి వుంటుంది. 'కన్యాశుల్కం' నాటక రచనకు నన్ను ప్రేరేపించినది ఇదే."[46] అని వాచ్యం చేసారు. కన్యాశుల్కం పేరిట కొంతమంది స్త్రీలకు జరిగే సాంఘిక దురన్యాయాన్ని ఖండించటానికీ, ఉన్నతమైన నైతిక ప్రమాణాలను సమాజంలో వ్యాప్తి చేయటానికీ గురజాడ 'కన్యాశుల్కం' రచన చేసారన్నది ఆయన మాటల్లోనే స్పష్టమవుతోంది. ఆ మానవతావాద దృక్పథమే కన్యాశుల్క రచనకు గురజాడను ప్రేరేపించింది.

కన్యాశుల్క నాటకాన్ని ప్రప్రథమంగ 1892 ఆగస్టులో విజయనగరంలోని జగన్నాథవిలాసినీ సమాజంవారు ప్రదర్శించారు. తొలి ప్రదర్శన తరువాత 5 సంవత్సరాలకు 1897లో మొదటిసారిగ ముద్రించబడింది. కన్యాశుల్క నాటక రచనా కాలం గురించి భిన్నాభిప్రాయాలున్నాయి. అంకిత పత్రాన్ని ఆధారంగ చేసుకొని 1887లో రచన జరిగిందనుకోవడానికి అవకాశం వుందని సెట్టి ఈశ్వరరావు[47], కె.వి. రమణారెడ్డి[48] గారలు భావించారు. ప్రజలలో ఆరోగ్యకరమైన ప్రభావ వ్యాప్తికి నాటక రచనను చేసిన గురజాడ 1887లో నాటకాన్ని రచించి ఐదేళ్ళపాటు అనగా 1892 వరకు ప్రదర్శించకుండా, ప్రజల దగ్గరకు తీసుకువెళ్ళకుండా ఉండి ఉంటారనుకోవడం అసంగతమని భావిస్తూ కన్యాశుల్కం రచన 1892 జూన్, జులై నెలలలో జరిగి ఉండవచ్చునని ఆరుద్ర నిర్ణయించారు[49]. ఆరుద్రగారి ఊహ సహేతు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కంగ లేదనిపిస్తోంది. కాలేజీలో అధ్యాపక వృత్తిని నిర్వహిస్తూ ఆనంద గజపతికి అంతరంగికుడుగా మెలగుతూ అంతంత మాత్రపు ఆరోగ్యంతో ఒకటి రెండు నెలలలో కన్యాశుల్కం వంటి మౌలిక నాటకాన్ని గురజాడ రచించి ఉండే అవకాశం లేదు. బహుముఖ వ్యాసంగాల వల్లా, అసక్తుల వల్లా, తాను వేసుకున్న రచనా ప్రణాళికలను పూర్తి చేయడానికి గురజాడకు చాలా వ్యవధి కావలసి వచ్చింది. చాలా రచనలు ప్రణాళిక రూపంలోనే మిగిలిపోయాయి. నాటకం రచించిన వెంటనే దానిని గురజాడ ప్రదర్శింపజేయడం అంత సులువైన పని కాదు. జగన్నాథ విలాసినీ సమాజం వారు సంస్కృత నాటక ప్రదర్శనకు అలవాటు పడిన జట్టు. కన్యాశుల్కం తెలుగునాటకం; అందునా వ్యావహారిక భాషలో రచించబడింది; సాంఘిక ఇతివృత్తం; పాటలూ, పద్యాలూ లేవు - ఒక్క మాటలో కన్యాశుల్కం నాటి రంగస్థలం మీద క్రొత్త ప్రయోగం. ఆ నాటకాన్ని ప్రజలు ఎలా స్వీకరిస్తారోనని ఏ నాటక సమాజమైనా కాస్త పస్తాయించే అవకాశముంది. అందువల్ల రచన తరువాత కూడ ప్రదర్శనకి చాలా జాప్యం జరిగి ఉండవచ్చు. కన్యాశుల్కం తొలి కూర్పులోని అంకితపత్రం ఆధారంగ 1887లోనే గురజాడ కన్యాశుల్క రచనకు ఉపక్రమించినట్లు భావించవచ్చు. ఏ 1890 నాటికో పూర్తిచేసి ఉండవచ్చునని ఊహించవచ్చు.

మానవతావాద రచయిత దృష్టి ఎప్పుడూ మానవ సంక్షేమం మీదనే కేంద్రీకృతమై ఉంటుంది. ఆ కారణంగ రచనలో మానవ జీవిత సమస్యలూ, విలువలూ, అనుభూతులూ చోటు చేసుకుంటాయి. ఆ రచన సమకాలీన సమాజ చిత్రణ అవుతుంది. కన్యాశుల్కం నాటకంలో గురజాడ ప్రధానంగ ప్రయత్నించింది కన్యాశుల్క దురాచారాన్ని ఎత్తిచూపడానికే. అయితే కన్యాశుల్క దురాచారంతో ప్రత్యక్షంగానో పరోక్షంగానో సంబంధం ఉన్న వివిధ సమస్యలు నాటక కథలో చోటు చేసుకున్నాయి. తద్వారా ఆ నాటకం నాటి సమాజానికి సమగ్ర చిత్రణే అయింది. హాస్యభరితంగా, ప్రేక్షక జనరంజకంగా నాటకాన్ని తీర్చిదిద్దుతూనే ప్రేక్షకులు నవ్వులలో మైమరచి పోకుండా పదేపదే కన్యాశుల్క సమస్యను గుర్తుచేసారు. కన్యాశుల్క దురాచారాన్ని అవహేళన చేసారు. ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే కన్యాశుల్కపు ఆచారాన్ని తమ స్వార్థానికి ఉపయోగించుకొనే పాత్రల ద్వారానే ఆ ఆచార దుష్ఫలితాలను హృదయాలకు హత్తుకునేలా వివరించారు.

నాటకంలో కన్యాశుల్కపు ఆచారానికి బలియైన పూటకూళ్ళమ్మ, బుచ్చమ్మ,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మీనాక్షి పాత్రలను, సుబ్బి పెళ్ళి ప్రయత్నాన్నీ పురస్కరించుకొని గురజాడ ఆ ఆచారంలోని నీచత్వాన్ని, దౌష్ట్యాన్ని తేటతెల్లం చేసారు. పూటకూళ్ళమ్మ, బుచ్చమ్మలు పెళ్ళినాడే వితంతువులయ్యారు. అంతటి వయోవృద్ధులతో వారికి పెళ్ళి జరిగిందన్నమాట. పూటకూళ్ళమ్మ వరుడు తాళి కట్టకుండానో, తాళి కట్టిన ఉత్తరక్షణంలోనో చనిపోయాడట. దానితో పెళ్ళి అయినట్టా, కానట్టా అన్న మీమాంసతో పూటకూళ్ళమ్మ సమస్య కోర్టుదాకా వెళ్ళింది. పెళ్ళి కానట్లేనన్న కోర్టు తీర్పుతో భర్త ఆస్తికి వారసురాలు కాలేకపోతుంది. సంఘం మాత్రం ఆమెను విధవగా బ్రతకమని శాసించింది. బ్రతుకు తెరువుకు పూటకూటిల్లు నడుపుతూ నిర్బంధ వైధవ్యం అనుభవిస్తూ సంసారి-సానిగా సంఘం చేత గుర్తించబడుతూ గిరీశంలాంటి వంచకుల చేత మోసగింపబడుతూ ఒక స్త్రీ జీవించవలసి వచ్చింది. ఆమె బ్రతుకు విషాదమయం, పరిహాసభాజనం కావడానికి కారణం కన్యాశుల్క దురాచారమే.

బుచ్చమ్మ తెల్లనివన్నీ పాలు నల్లనివన్నీ నీళ్ళు అని నమ్మే అమాయకురాలు. నలుగురూ సుఖంగ ఉండటం కోసం అవసరమైతే తాను కష్టపడటానికి సిద్ధపడే మంచి మనసు బుచ్చమ్మది. కన్యాశుల్క దురాచారం కారణంగా ఆమెకు అకాల వైధవ్యం సంప్రాప్తమయింది. నైతికంగా స్ఫటిక స్వచ్ఛంగా ఉన్న ఆమె మనసు నిర్బంధ వైధవ్యంలోని కష్టాలను భరించడానికి సిద్ధపడింది. అయితే తనలాగా తన చెల్లెలి జీవితం కన్యాశుల్క దురాచారానికి బలికాగూడదని ఆరాటపడింది. తాను గిరీశంతో లేచిపోయి అతనిని పెళ్ళాడితేనే చెల్లెలి పెళ్ళి ఆగిపోతుందని గిరీశం చెప్పిన మాటలు నమ్మి సాంఘిక నియమాలను అతిక్రమించి అతనితో వెళ్ళిపోయింది. మానవత్వపు లక్షణాలైన మంచితనం, త్యాగం బుచ్చమ్మలో ఉన్నాయి. కాని హేతు, జ్ఞానాలు లోపించినందువల్ల పొరపాటుగా నిర్ణయం తీసుకుంది. ఆమెలో లోకజ్ఞానం పెరగడానికీ, సరైన జీవనపథాన్ని స్వయంగా నిర్ణయించుకోగల స్థాయికి ఆమె ఎదగటానికి వితంతు శరణాలయానికి పంపబడింది.

కన్యాశుల్క దుష్ఫలితమైన మరొక కోణం మీనాక్షి పాత్ర ద్వారా ప్రదర్శించబడింది. నీతిగా, పరువుగా బ్రతకాలనే కోర్కె ఆమెకు ఉన్నది. కాని శారీరకమైన కోర్కెలకు లొంగిపోయి సామాజిక నియమాలను అతిక్రమించింది. ఆ రోజులలో 'సాంప్రదాయాన్ని అతిక్రమించకూడదు. అది పాపం' అనే భావనే ప్రజలను నీతిగా బ్రతికేలా చేసింది. మీనాక్షికి తగిన వ్యక్తితో పెళ్ళి జరిగివుంటే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అకాల వైధవ్యం ప్రాప్తించేది కాదు. అప్పుడు ఆమె కూడ అందరిలాగానే సాంప్రదాయాన్ని అనుసరిస్తూ నీతిగా జీవించి ఉండేది. అయితే ఆమెకు ఆ అవకాశం లేకపోయింది. నిర్బంధ వైధవ్యం మూలంగా ఆమె సామాజిక నియమాలను అతిక్రమించవలసి వచ్చింది. ఆమె అవినీతి మార్గంలో నడవవలసి రావటానికి కారణం కన్యాశుల్క దురాచారమే. కన్యాశుల్కం దురాచారమనే గ్రహింపుకువచ్చిన లుబ్ధావధాన్లు యొక్క స్వగతంలో మీనాక్షి ప్రవర్తనకు వివరణ లభిస్తోంది. "ఇంత డబ్బుండీన్నీ. డబ్బుకి లోభపడి ఒక్కగా నొక్క కూతుర్ని ముసలివాడికి అమ్మాను. నా జీవానికి ఉసూరుమంటూ అది కాని తిరుగులు తిరిగిందంటే దాని తప్పా?"[30]

పూటకూళ్ళమ్మ, మీనాక్షి, బుచ్చమ్మల జీవితాలు అపమార్గంలో పడటానికి కారణం కన్యాశుల్క దురాచారమే. ఈ దురాచారం పరోక్షంగా సమాజంలో అవినీతి ప్రబలిపోవడానికి దోహదం చేసిందని గురజాడ సూచించారు. అవినీతికి ప్రోద్బల కారణమైన కన్యాశుల్క దురాచారం నశించాలని, నీతివంతమైన వాతావరణం సమాజంలో నెలకొనాలనే మానవతావాదపు విలువ ఇక్కడ ప్రతిపాదించబడింది.

కన్యావిక్రయం బానిస వ్యాపారం వంటిదేనన్న అభిప్రాయం గిరీశం పాత్ర ద్వారా వ్యక్తం చేయబడింది. "ఆఫ్రికా దేశంలో స్లేవరీ అని ఉంది. అనగా మనుష్యుల్ని పట్టి పశువుల్లాగా బజారులో అమ్ముతారు. ఎవరు కొనుక్కుంటే వాళ్ళ ఇంట్లో ఆయా మనిషి బతికినన్నాళ్ళూ చాకిరీ చెయ్యాలి. అలాగ్గానే మా అన్న, మీ చెల్లెలిని పెళ్ళి అనే మిష పెట్టి కొంటున్నాడు"[31] అని గిరీశం బుచ్చమ్మతో అంటాడు. మనుషులను పశువుల్లాగానో, వస్తువుల్లాగానో అమ్మే బానిస వ్యాపారం నీచమైనదే. అయితే అక్కడ బానిసలుగ వేరే మనుషులను చూస్తున్నారు. ఇక్కడ కన్యాశుల్క ఆచారం పేరిట కన్నకూతుళ్ళనే విక్రయించుతున్నారు. పెళ్ళిపేరిట కన్నబిడ్డలను విక్రయించడం బానిస వ్యాపారం కన్నా కూడ హీనం.

తోటా, దొడ్డీ అమ్ముకున్నట్లుగా బాలికలను అమ్మటం, ఎలాంటి సంకోచాలూ లేకుండా బేరసారాలు జరగడం గురజాడ వర్ణించారు. కరటకశాస్త్రి తన కూతుర్ని (ఆడ వేషంలో ఉన్న శిష్యుడ్ని) లుబ్ధావధాన్లుకు కుదిర్చిపెట్టవలసినదిగా రామప్పపంతుల్ని కోరి, బేరం కుదిరిస్తే నాల్గవ వంతు పంతులుకు సమర్పించుకోవటానికి ఒప్పుదల ఇస్తాడు. ఆ సందర్భంలో "మహరాజశ్రీ మీ కూతురు లాంటిది,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాస్త మంచీ చెడూ చెప్పండి," అన్న రామప్ప పంతులితో, "అట్లాంటి పెళ్లే నాకు ఉంటే మూడు నాలుగు వేల కమ్ముకుని ఋణాలా, పణాలా లేకుండా కాలక్షేపం చేసేవుందును. దీన్నయినా నాలుగు దిక్కులా అమ్మజూపితే రెండు మూడు వేలు యిదివరకే చేతిలో పడివుండునండి"[52] అంటాడు కరకటకశాస్త్రి. అగ్నిహోత్రావధాన్లు తన చిన్న కూతుర్ని లుబ్ధావధాన్లు కివ్వడానికి 1800 రూపాయలకు బేరం కుదుర్చుకుంటాడు. చిన్న కూతుర్ని అమ్మగా వచ్చిన డబ్బుతో కొడుక్కి పెళ్ళి చేయాలని అతని ఆలోచన. కొడుకులాగా కూతురు కూడ తన కడుపున పుట్టిన బిడ్డ అనీ, అమ్ముకునేందుకు ఆస్తి కాదనే గ్రహింపు లేని మూఢుడతను. అతని లాంటి మూర్ఖుడే లుబ్ధావధాన్లు. "ముసలివాడవు, క్షయరోగివి. కనుక మీ సంబంధం అక్కరలేదు" అని అగ్నిహోత్రావధాన్లు పేరుతో రామప్ప పంతులు బనాయించిన ఉత్తరంలోని మాటలు విని బుద్ధి తెచ్చుకోవలసింది పోయి, "నిలివెడు ధనం పోసి పిల్లని కొనుక్కున్న తరువాత మరి దాని ఘోష, నా ఘోష వాడి కెందుకయ్యా? డబ్బిచ్చుకున్న తరువాత చచ్చిన శవానికైనా కట్టిక తీరదు"[53] అంటాడు. తండ్రికి శుల్కం ఇవ్వడం ద్వారా కన్యమీద సర్వాధికారాలు సంక్రమిస్తాయని అతడి ఆలోచన. వయసుడిగిన తాను ఆమెను సుఖపెట్టబోయేది ఏమీ లేదని లుబ్ధునికి స్పష్టంగా తెలుసును. జాతకంలో జమిలిగ ఉన్నట్లు చెప్పబడుతున్న వివాహ, ధన యోగాలను నిజం చేసుకునేందుకు వివాహ ప్రయత్నం చేస్తాడు. తన ఇంటికి కావలి కాయడానికి, తనకు సేవలు చేయడానికి జీతం, భత్యం లేని నౌకరును, జీవిత కాలపు దాసిను పెళ్ళి పేరిట కొనుక్కోవాలని అతని ఊహ.

ఈ బేరసారాలను చిత్రించడం ద్వారా కన్యాశుల్క దురాచారంలోని హైన్యతను గురజాడ కళ్ళకు-కట్టించారు. కన్నబిడ్డలను అమ్ముకోవడం ఎంత నీచం!, అన్న ఆలోచన తలెత్తేలా చేశారు. సాటి మనిషియైన స్త్రీని వస్తువు లాగానో, జంతువులాగానో పరిగణించడం ఎంత అన్యాయం? శతాబ్దాలుగ మనిషి సాధించిన నాగరికత ఇదా? సిగ్గుపడవలసిన ఈ స్థితి మారాలి, సాంఘిక న్యాయం నెలకొనాలి, అనే భావనను ప్రేక్షకులలో కలిగించడానికి గురజాడ ప్రయత్నించారు.

కన్యాశుల్క దురాచారానికి ఓటమి కలిగేలా, సుబ్బి పెళ్ళి ప్రయత్నం భగ్నమయ్యేలా గురజాడ నాటక కథను నడిపారు. కరటకశాస్త్రి పాత్ర ద్వారా కన్యావిక్రయం మాంసవిక్రయమే నన్న భావాన్ని వెలిబుచ్చారు. "రక్తం మాంసం అమ్ము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుంటున్నప్పుడు ఆ కాని కూడయినా సంతుష్టిగా దొరకడం న్యాయం కదండి"[53] అని కరటకశాస్త్రి రామప్ప పంతులితో అంటాడో సందర్భంలో. కన్యాశుల్కం తక్కువ అన్న ఆశతో లుబ్ధుడు ఆడవేషంలో ఉన్న మొగపిల్లవాడ్ని పెళ్ళాడేలా కథను నడిపించి కన్యాశుల్క ఆచారాన్ని నవ్వులపాలు చేశారు. అలాగే హెడ్డు, డిప్టీ కలెక్టర్ల చేత కూడా ఆ ఆచారాన్ని అపహేళన చేయించారు. "ఈ రోజుల్లో బ్రాహ్మణ్యం ఎక్కడుంది? ఎక్కడ చూసినా పిల్లల్ని ముసలివాళ్ళకి అమ్ముకోడాలా - రండా గర్భాశే కదా"[54] అని హెడ్డు హేళన చేస్తాడు. "గడ్డి తిని పిల్ల నమ్ముకున్నావు సరే కాని, ఇలాంటి ఫోర్జరీలు కూడా చేయిస్తావా?.... నీ దుర్మార్గత వల్ల నీ కుమార్తెను ఈ అవస్థలోకి తెచ్చి మళ్ళీ ఏబ్డక్షన్ (Abduction) కేసు కూడానా!"[55] అంటూ డిప్టీ కలెక్టరు అగ్నిహోత్రావధాన్లును చివాట్లు వేస్తాడు.

సౌజన్యారావు పంతులు అగ్నిహోత్రావధాన్లు లాంటి బండరాయిలో కనికరాన్ని త్రవ్వి తీయడానికి ప్రయత్నిస్తాడు. ఎంతటి చెడ్డవారిలోనూ ఎక్కడో అంతరాంతరాలలో మంచితనం దాగివుంటుంది. ఆ చోటును తాకగలిగితే బండల మధ్య తీయని నీటిజాలు లాగా అన్ని ఆరాటాలను శాంతింపజేసే ప్రేమజల ఉబికివస్తుంది. అప్పుడే మానవ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని విశ్వసించిన మానవతావాది గురజాడ. "పసిపిల్లల్ని కాలం గడిచిన వాళ్ళకి పెళ్ళి చేస్తే వైధవ్యం రాక తప్పుతుందా? నింపాది చేసి కొంచెం యోచించండి." "కన్యలను అమ్ముకోవడం శాస్త్ర దూష్యం కాదా? డబ్బుకి లోభించి పిల్లల్ని ముసలివాళ్ళకి కట్టబెట్టి విధికృతం అనడం న్యాయమేనా?"[56] సౌజన్యారావు అగ్నిహోత్రావధానులుతో అన్న ఈ మాటలు గురజాడ కాలంనాటి ఛాందసుల్ని అందర్నీ ఉద్దేశించి వ్రాయబడినవే.

కన్యాశుల్క దురాచారం వికృతరూపం దాల్చడానికి మానవుల్లోని ధనలోభమే కారణం. డబ్బు కక్కుర్తి మనిషిని ఎంతగా దిగజార్చుతుందో కన్యాశుల్క నాటకంలో చూపబడింది. ఈ నాటకంలోని విషాదానికి కారణం లుబ్ధావధాన్లు, అగ్నిహోత్రావధాన్లు, రామప్పంతులు మొదలైనవారి ధనలోభమే.

"లుబ్ధావధాన్లు ప్రాణానికీ డబ్బుకీ లంకె; డబ్బుకీ వాడికీ స్నేహంగాని మరి యవరితోనూ స్నేహం లేదు"[57] వడ్డీలకు వడ్డీలు పెంచుతూంటాడు. అంత డబ్బుండీ ఒక్కగా నొక్క కూతుర్ని ఒక వృద్ధుడికి అమ్ముకుంటాడు. కూతురి వైధవ్యాన్ని గురించి అతనికి ఎలాంటి చింతాలేదు. కాని విధవకూతురు ఇంట ఉండి సంసారాన్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఢబాయిా చేస్తుందని దిగులుపడుతూ ఉంటాడు. లుబ్ధావధాన్లు కున్న ధనవ్యామోహాన్ని ఆసరా చేసుకునే రామప్పంతులు అతన్ని వివాహానికి సిద్ధపరుస్తాడు. సిద్ధాంతి, పంతు లిద్దరూ వివాహయోగం, తద్వారా ధనయోగం జాతకంలో ఉన్నాయని చెప్పగానే ధనలాభం అన్నమాట లుబ్ధుడిని ఆకర్షిస్తుంది. సంభావ్యం కాని మహాయోగాలు జాతకంలో ఉన్నప్పుడు వాటివల్ల మేలుకి బదులు గొప్ప కీడు, అంటే మారకమో, ధననష్టమో సంభవించే అవకాశం ఉన్నదని వాళ్ళు చెప్పగానే లుబ్ధుడు అంత వృద్ధాప్యంలో కూడా ఎలాగైనా సరే పెళ్ళాడాలనే నిశ్చయానికి వస్తాడు. పెళ్ళి జరిగితే ధనలాభం, జరగకుంటే ధననష్టం అన్న అంశమే అతనిని ఆకట్టుకొన్నది: అదే అతనిని పెళ్ళి ప్రయత్నానికి పురికొల్పింది. తనలోని ఈ డబ్బు కక్కుర్తి కారణంగానే రామప్పంతులు మాయలో పడి ఊరూ పేరూ తెలియని సంబంధం చేసుకుని అనుమానాలతో నలిగిపోయి అవమానాల పాలై చివరికి కూనీ కేసులో ఇరుక్కుంటాడు. మీనాక్షి విషాదానికీ లుబ్ధుని చిక్కులకూ కూడా లుబ్ధుని ధన లోభమే కారణం.

కన్యాశుల్క నాటకంలో ధనలోభం ఉన్న మరోపాత్ర అగ్నిహోత్రావధాన్లుది. పెద్ద కూతురు బుచ్చమ్మను మంచంమీంచి దించెయ్యడానికి సిద్ధంగా ఉన్నవాడికి 1500 కి అమ్ముకుంటాడు. ఆ పిల్ల పెళ్ళిరోజే వైధవ్యాన్ని పొందినా అతనికి బుద్ధి రాలేదు. పైగా, 'అల్లుడు చచ్చిపోతే భూములకు దావా తెచ్చామా లేదా ?' అని సంతోషిస్తాడు. తాను కన్యాశుల్కానికి లోభించినందువల్ల పెద్ద కూతురి జీవితం నాశనమయింది కదా అనే స్పృహ లేకుండా చిన్న కూతురిని లుబ్ధావధాన్లుకి ఇవ్వ డానికి నిశ్చయించుకుంటాడు. గిరీశంతో లేచిపోయిన బుచ్చమ్మకు ఘటశ్రాద్ధం పెట్ట డానికి సిద్ధపడతాడు గానీ ఆమె ఆస్తిని వదలడాని కిష్టపడడు.

లుబ్ధునికీ, అగ్నిహోత్రావధాన్లుకీ ఉన్న ధనలోభాన్ని ఆధారంగ చేసుకుని ఓ పదిరాళ్ళు ఆర్జించుకుందామని కక్కుర్తి పడినవాడు రామప్పంతులు. రామప్పం తులుతో వుండటానికి వచ్చిన మధురవాణి చాలా కొద్దిరోజుల్లోనే పంతులు వాళ్ళకీ వీళ్ళకీ జుట్టు ముడివేసి జీవనం చేస్తున్నాడని పసిగట్టేస్తుంది. కాటికి కాళ్ళు జాచుకుని ఉన్న లుబ్ధావధాన్లుని పెళ్ళికి ప్రేరేపిస్తాడు రామప్పంతులు. దానికోసం అతను ఆడిన అబద్ధాలూ, చేసిన మోసాలూ అన్నీ ఇన్నీ కావు. లుబ్ధావధాన్లు పెళ్ళికి రామప్పం తులు విశ్వప్రయత్నం చేయడానికి కారణం అతని స్వార్థమేనని అనుమానిస్తూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మధురవాణి, "ద్రవ్యాకర్షణ ఎలాగో నాకు బోధపడ్డది. పెళ్ళికూతుర్ని యిలాకా చేసుకుని దాంద్వారా ముసలాడి మూటా ముళ్ళీ లాగేస్తారు"[57] అంటుంది. ఈ ఆరోపణలో ఎంతో కొంత నిజం లేకపోలేదు. గుంటూరు శాస్త్రుల్లు శుల్కధనంలో 5 వ వంతు వాటా ఇవ్వడానికి అంగీకరించేసరికి లుబ్ధావధాన్లుకి తానిదివరకు కుదిర్చిన సంబంధం తప్పించేస్తాడు. కంటె తేంది ఇంట్లోకి అడుగుపెట్టనివ్వనని మధురవాణి బెదిరించటంతో లుబ్ధావధాన్లు మీద కూనీకేసు మోపుతాడు. మళ్ళీ ఆ కేసులోంచి బయటపడేందుకు లుబ్ధుడికి సహాయపడతానంటాడు. కావలసిన సాక్ష్యం పుట్టిస్తానంటాడు. రామప్పంతులికి ఎలాంటి విలువలూ లేవు.

లుబ్ధావధాన్లు, అగ్నిహోత్రావధాన్లు, రామప్పంతులు మొదలైనవారి ధనలోభమే కన్యాశుల్క దురాచారం వికృతరూపం దాల్చడానికి తోడ్పడింది. మీనాక్షి, బుచ్చమ్మ, పూటకూళ్ళమ్మల జీవితాలు విషాదమయం కావడానికి పరోక్షంగా కారణమయింది. మనిషి ఎదుర్కొనే ఎన్నో సమస్యలకూ, నైతిక పతనానికీ లోభం ఎలా కారకం కాగలదో కన్యాశుల్క నాటకంలో వివరించబడింది. మానవత్వపు వ్యతిరేక లక్షణమైన లోభాన్ని విడనాడటం ఎంత అవసరమో కూడ సూచించబడింది.

గురజాడ కాలంనాటి సమాజంలో చట్టపరంగా సాంఘిక న్యాయం ప్రవర్తిల్లేలా చూడవలసిన న్యాయవ్యవస్థే కుళ్ళిపోయింది. న్యాయవాదులలోనూ, న్యాయమూర్తులలోనూ కూడ నీతి, న్యాయం కనిపించవు. ప్రజలకు కోర్టులంటేనూ, పోలీసు లంటేనూ ఉన్న భయాన్ని ఆధారంగ చేసుకుని ప్రతికే కోర్టుపక్షులు, ప్రతి చిన్న తగాయిదాకు కోర్టుకెక్క వకీళ్ళను, దొంగసాక్షులను పోషించి ఆస్తులు కరగించుకునే మూర్ఖప్రజ, అందరూ కన్యాశుల్క నాటకంలో అవహేళనకు పాత్రులయ్యారు. "పెద్ద పెద్ద వకీళ్ళు కూడ సిగ్గుమాలి బరిపెట్టి దొంగసాక్ష్యం చెపుతారు"[58] అంటూ సౌజన్యారావు పాత్ర ద్వారా వకీళ్ళలోని అవినీతిని దుయ్యబట్టటం జరిగింది. దావాలో ఓడిపోయిన అగ్నిహోత్రావధాన్లు "మనం తెచ్చిన దావా లంచం పుచ్చుకుని మున్సబు అన్యాయంగా కొట్టేశాడు.", "మా వకీలు అవతల పార్టీ దగ్గర కతికి మన కేసు ధ్వంసం చేశాడు"[59] అంటూ ఆక్రోశిస్తాడు. ఈ మాటలు నాటి న్యాయవాదులలో, మున్సబులలో ప్రబలిన అవినీతిని వ్యక్తం చేస్తున్నాయి. డబ్బు లంచం పట్టక పోయినా స్త్రీ వ్యసనం ఉన్న డిప్టీకలెక్టరు, ఆయన దగ్గరకు వెళ్ళమని మధురవాణి లాంటి వాళ్ళని కోరి కేసుల్లోంచి బయటపడాలని ఆశించే కరటకశాస్త్రి వంటి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాత్రల ద్వారా నాటి కుళ్ళిపోయిన వ్యవస్థను గురజాడ కళ్ళకు కట్టించారు. ఈ అబద్ధాల నుంచి, అన్యాయాలనుంచి, కొంపలు ముంచే లౌక్యాలనుంచి బయటపడా లంటే ప్రజలలో మంచీ-చెడూ విచక్షణ పెరగాలి. తమను తాము రక్షించుకునే తెలివిడి కావాలి. ప్రజలలో వివేచనను, తెలివిడిని కలిగించటానికే కన్యాశుల్క నాటకకర్త ప్రయత్నించారు.

నాటి సమాజంలో వేళ్ళూనికొని ఉన్న మౌఢ్యాలను, దొంగ బైరాగుల్ని, భూతవైద్యుల్ని గురజాడ కన్యాశుల్కంలో ఆటలు పట్టించటం జరిగింది. "పరమాత్మ కెన్నేళ్ళో అన్నేళ్ళు" అంటూ బైరాగి "తాను రెండు రోజుల క్రితం హరిద్వారం నుంచి, మొన్న ప్రయాగ, నిన్న జగన్నాథం సేవించుకుని వచ్చానని" చెప్తే నమ్మే మూఢప్రజ, తాను కనుక్కోలేని మనిషిని బైరాగి అంజనం వేసి ఒక్క క్షణంలో కనుక్కుంటానంటే ఆశ పెట్టుకునే హెడ్ కానిస్టేబుల్ – వీరందరి నమ్మకాలూ 'గ్రాస్ సూపర్‌స్టిషన్స్, ఇగ్నోరెన్స్' అని గిరీశం చేత అనిపించారు రచయిత. మాయ సుబ్బి ఒక పూరి యింట్లో కుక్కిమంచం మీద కూర్చుని ఏడుస్తూన్నట్లు బైరాగి వేసిన అంజనంలో కనబడిందంటే, "లోకం అంతటా పూరి ఇళ్ళు, కుక్కిమంచాలూ ఉన్నవి గదా - ఏ ఊరని పోల్చడం" అని గిరీశం వేళాకోళం చేస్తాడు. "యవిడెన్సు ఆక్టులో అంజనాలూ, పిశాచాలూ సాక్ష్యానికి పనికొస్తాయటయ్యా" అని ప్రశ్నిస్తాడు.

స్వర్ణవిద్య, అంజనాలు, మంత్రాలు, తంత్రాలు - ఇవన్నీ ఎంత ఆధారరహితమైనవో, ప్రజల మౌఢ్యాలు కొంతమందికి బ్రతుకుతెరువుగా ఎలా మారాయో వివరిస్తూ ఆ మౌఢ్యాలను గురజాడ కన్యాశుల్కంలో అవహేళన చేశారు. మౌఢ్యాలను ఖండించటం ద్వారా హేతు, జ్ఞానాలను ప్రోదిచేయటంలో రచయిత మానవతావాద దృక్పథం కనిపిస్తున్నది.

ఈ నాటకంలో కన్యాశుల్క సమస్యకు అనుబంధమయిన విధవా వివాహ సమస్య కూడ చర్చించబడింది. వితంతు వివాహ సమస్య చిత్రణకు గురజాడ బుచ్చమ్మ, గిరీశం పాత్రలను ఎన్నుకున్నారు. బుచ్చమ్మను లేపుకుపోవడానికి గిరీశం సుబ్బి పెళ్ళిని ఒక అస్త్రంగ ఉపయోగించుకుంటాడు. "నీ చెల్లెలి పెళ్ళి తప్పడానికి ఒక్కటే సాధనం ఉంది. నువ్వు ముందూ వెనుకా ఆలోచించక నాతో లేచి వచ్చి నన్ను పెళ్ళి చేసుకోవడమే - లేకుంటే నీ చెల్లెలి పెళ్ళి తప్పదు"[51] అని గిరీశం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బుచ్చమ్మను ఇరుకున పెడతాడు. గిరీశం లాంటి పాత్రను తీసుకోవడం ద్వారా గురజాడ సంఘసంస్కరణని అపహేళన చేశారనే విమర్శ ఉన్నది. కాని, నిజానికి గురజాడ ఈ నాటకంలో కన్యాశుల్క దురాచారం వల్ల అకాల వైధవ్యం ప్రాప్తించిన అమాయక వితంతువులు గిరీశం వంటి ఆషాడభూతుల వలలో పడడానికి ఎంత అవకాశం వుందో చూపేందుకు ప్రయత్నించారు. నాటి సమాజంలో సంఘసంస్కర్తల వేషంలో ఎన్ని పులులు తిరుగుతున్నాయో వివరించడానికి ఈ విషయాన్ని అవకాశంగ తీసుకున్నారు. వితంతు వివాహం జరిపించాలనే ఉద్దేశంతో ఈ కథాభాగాన్ని నడిపించదలచుకొన్నట్లైతే గిరీశానికి మారుగ ఉత్తమ పాత్రనే తీసుకుని ఉండేవారు. వితంతువైనంత మాత్రాన ఎవరో ఒక అసమర్థుడ్ని, వంచనాపరుడ్ని పెళ్ళాడవలసిన ఆగత్యం లేదు. గిరీశం లాంటి వాడిని పెళ్ళాడటం కన్నా వితంతువులుగా బ్రతకటమే విధవలకు మంచిదన్న భావన గురజాడకు ఉండి ఉంటుంది. అందువల్లనే తగిన వ్యక్తిని ఎంపిక చేసుకోలేని బుచ్చమ్మను వితంతు శరణాలయానికి పంపటం జరిగింది. చదువు పూర్తి చేసుకుని బుద్ధి మార్చుకుని బుచ్చమ్మను పెళ్ళాడటానికి అర్హత సంపాదించుకుని రావలసిందిగ గిరీశానికి హెచ్చరిక ఇవ్వబడింది.

"వేశ్యావృత్తి చెడ్డదని నిరూపించుటకు నేటి మహానగరములలోని రక్తదీప (Red light) ప్రాంతములలోని స్త్రీల పరిస్థితుల వంటి పరిస్థితులు చిత్రింపవలసి యుండును. అది కన్యాశుల్క నాటకమందు జరుగలేదు"[60] అని సర్దేశాయి తిరుమల రావుగారు అభిప్రాయపడ్డారు. కాని కన్యాశుల్క నాటకం వేశ్యావృత్తిని తెగడడానికి ఉద్దేశించబడినది కాదు. నాటకంలో అతి కీలకమైన పాత్ర నిర్వహించిన మధురవాణి వేశ్య కావడం కారణంగా వేశ్యా సమస్యను గురించిన చర్చ ఈ నాటకంలో చోటు చేసుకుంది. మునిసుబ్రహ్మణ్యంగారికి వ్రాసిన ఉత్తరంలో వేశ్యపట్ల గురజాడకున్న సహానుభూతీ, ఆర్ద్రత స్పష్టమవుతున్నాయి. "సానిపిల్లలో ఉండే మానవత్వాన్ని నువ్వు మరచిపోకు. ఆమె సైతం ఒక మానవ వ్యక్తి అనే మాటను విస్మరించకు. ఆమె విచారం, కన్నీళ్ళు, సంతోషం, ఆనందబాష్పాలూ నీ నా సుఖదుఃఖాల వంటివే. మన అనుభూతులకు వలె అవీ గణుతింపదగినవే. గంభీరమైనవే."[61] గురజాడ మానవతావాద దృక్పథం మధురవాణి పాత్ర చిత్రణలో ప్రతిబింబిస్తోంది. 'శ్రీ గురజాడ అప్పారావుగారి డైరీలు' అన్న వ్యాసంలో బుర్రా శేషగిరిరావుగారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"భోగంపిల్ల, కథా సూచనను బట్టి చూడగా, యంతటి నీచవృత్తిలోని వారిలోనైనా మంచి శీలమూ, నిలకడా, సుగుణములూ కనబడవచ్చుననే భావము కన్యాశుల్కము రచించకముందే ఆయనలో దృఢపడినట్లు స్పష్టమగుచున్నది. మనుష్యులలో మంచిని తీసి నజరుగా - లోకోపదేశముగా నాటకములలో చూపవలయునని ఆయన నిశ్చయించుకొనియుండును"* అని వ్రాసారు. కన్యాశుల్కంలో మధురవాణి పాత్ర రూపుదిద్దుకున్న తీరును పరిశీలిస్తే శేషగిరిరావుగారి ఊహ నిజమే అని తోస్తుంది.

వేశ్యావృత్తికి సహజ లక్షణాలుగ సంఘంలో భావించబడుతున్న నీచత్వం, కుటిలతా, డబ్బుకు గడ్డికరవడం మధురవాణిలో కనిపించవు. నిజానికి ఉన్నత కులాలలో జన్మించిన ఎన్నో యితర పాత్రలకన్నా మధురవాణిలోనే మంచితనమూ, కనికరమూ, స్నేహమూ కనిపిస్తాయి. మంచీ, చెడూ అనేవి మనిషి స్వభావాన్ని బట్టి ఉంటాయి తప్ప కులాన్నీ, వృత్తినీ, ఆశ్రయించుకుని ఉండేవి కావన్న గురజాడ అభిప్రాయం కన్యాశుల్కంలో ప్రతిఫలిస్తున్నది.

మధురవాణికి తన వృత్తిపట్ల గౌరవాభిమానాలు లేవు. అయితే వృత్తిలో కొనసాగుతున్నంత కాలమూ ద్రవ్యాకర్షణ లక్ష్యంగా గడిపింది. రామప్పంతులు స్థితిమంతుడు కాడని గ్రహించి "ఈ ఊరు వేగం సవరించి చెయ్ చిక్కినంత సొమ్ము చిక్కించుకుని పెందరాళే మరో కొమ్మ పట్టుకోవాలి" అనుకోవటం దీనికి తార్కాణం. వృత్తి లక్షణంగా మధురవాణి ధనాన్ని సంపాదించినా డబ్బు కక్కుర్తి ఆమెలో కనుపించదు.

ప్రథమాంకంలో మధురవాణి రామప్పంతులుతో "వేశ్య అనగానే అంత చులకనా పంతులుగారూ? సానివానికి మాత్రం నీతి ఉండద్దా?"[62] అంటుంది. కాని ఎవరు ఉంచుకున్నప్పుడు వారిపట్ల నిజాయితీగా ఉండటమనేది ఆమెలో కనుపించదు. మూడవ అంకంలో రామప్పంతులు పనిమీద బయటకు వెళ్ళినప్పుడు "హెడ్డు కనిస్టేబు సౌజ్ఞ చేసి వెళ్ళాడు. అతడు ఇచ్చేదీ చచ్చేదీ లేదు గాని జట్టీకైనా వస్తే ఓ వొడ్డు కాస్తాడు"[52] అని అనుకోవటమే దీనికి నిదర్శనం. ఆరవ అంకంలో డిప్టీ కలెక్టరు దగ్గరకు వెళ్ళనన్న మధురవాణిని కరటక శాస్త్రి "హెడ్ కనిష్టేబు పాటి

---

* 'కన్యాశుల్కం - రెండు కూర్పుల సంపుటం. సంపాదకుడు ఈశ్వరరావు, సెట్టి, విశాలాంధ్ర, హైదరాబాదు. 1986. పుట 260' లో ఉదాహరించబడినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేశాడు కాదా" అని వెటకారం చేసినప్పుడు, "పట్టణం వదిలి పల్లెటూరు రాగానే మీ దృష్టిలో పలచనైతినో? హెడ్డును నౌఖరులా తిప్పుకున్నాను గాని అధికం లేదే?"[63] అనేస్తుందామె. అయితే ఈ మాటలు మధురవాణి తన స్వాతిశయం కాపాడుకోవటం కోసం మాట్లాడినవి గానే గ్రహించాలి. ఈ మాటలను ఆధారంగ చేసుకుని హెడ్డుతో ఆమె సంబంధం పెట్టుకోలేదనుకోవడం సరికాదు. కేవలం మాటల చమత్కారానికి మైమరచి ఆమెకు దాసుడయ్యేందుకు హెడ్డు తెలివితక్కువ వాడు కాడు. ఏ లాభమూ ఆమెనుండి పొందకపోతే మాయసుబ్బి పెళ్ళి విషయంలో అంత సహాయం చేసి ఉండేవాడు కాడు. మధురవాణిలో అంతర్గతంగా నీతిగా ఉండా లనే కోరిక వృత్తి కారణంగా నీతిగా ఉండలేకపోవడమూ కనిపిస్తాయి.

మధురవాణికి స్వాభిమానం చాలా హెచ్చు. తన వృత్తిని ఎవరైనా సరే ఏ మాత్రం కించపరచటానికి ప్రయత్నించినా ఆమె క్షమించలేదు. "పరువయిన ఆడది నీ ఇంటి కెందుకొస్తుంది?" అని గిరీశం అన్నప్పుడు, "పరువైన మొగాళ్ళొచ్చినప్పుడు పరువైన ఆడవాళ్ళెందుకు రాకూడదు" అని అంటిస్తుంది. గిరీశాన్ని వెనుక్కుంటూ మధురవాణి ఇంటికి వచ్చిన పూటకూళ్ళమ్మ "ఎక్కడ దాచావేమిటి?" అని మధురవాణిని ప్రశ్నిస్తే, మధురవాణి "నాకు దాచటం ఖర్మవేఁవి, నేను మొగనాల్ని కాను, వెధవముండనీ కాను. నా ఇంటికొచ్చేవాడు మహారాజులాగ పల్లీగ్గా వస్తాడు" అంటూ స్వాతిశయాన్ని ప్రదర్శిస్తుంది. గిరీశం కొన్నాళ్ళపాటు మధురవాణిని ఉంచుకున్నాడన్నమాట వినగానే "గిరీశం నిన్నుంచుకున్నాడా? వాడికి పెందరాళే ఉద్వాసన చెప్పాలి" అని కరటకశాస్త్రి మధురవాణితో అన్నప్పుడూ, సౌజన్యారావుగారి దగ్గరకు తనను తీసుకు వెళ్ళడానికి ఒప్పనప్పుడూ మధురవాణి అభిమానం గాయపడుతుంది. "క్రొత్త సంగతి వకటి యీనాటికి నాకు తెలిసింది. సృష్టికల్లా వన్నెతెచ్చిన మధురవాణి అనే వేశ్య శిఖామణి గిరీశంగారి వంటి కుక్కల పొత్తుకే తగివున్నదీ గాని సౌజన్యారావుగారి వంటి సత్పురుషులను చూడడమునకైనా అర్హత కలిగియుండలేదు. గిరీశంగారు నాని ఇంట అడుగు పెట్టగానే మీ చెల్లెలుగారి ఇంట అడుగుపెట్టడానికి ఆయనకు యోగ్యత తప్పిందని మీ నిర్ణయం. తమలాంటి పండితోత్తములు మాత్రం కావ్యావసరం కలిగినప్పుడు వూరూవాడా వెతికి మధురవాణి దగ్గర లాచారీ పడవచ్చును."[63] అంటూ కరటకశాస్త్రిని నిలదీస్తుంది. వూరకుక్కలనీ, సీమకుక్కలనీ దూరంగా వుంచదలచుకున్నానని చెప్పిన తరువాత కూడ డిప్టీకలెక్టరు దగ్గరకు వెళ్ళమని ఒత్తిడి చేస్తున్న కరటకశాస్త్రిని "చిత్రగుప్తుడికి లంచం ఇవ్వగలరా? అతడి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దగ్గరకు మధురవాణిని పంపి చేసిన పాపాలు తుడుపు పెట్టించడానికి వీలుండమ కాదోలు"[63] అని చెప్పుదెబ్బ కొడుతుంది.

వృత్తిరీత్యా ద్రవ్యాకర్షణ చేస్తున్నా మధురవాణిలో మంచితనమూ, దయా దాక్షిణ్యాలూ హెచ్చు. లుబ్ధావధాన్లు పెళ్ళి ప్రయత్నం ఆమెకు సుతరామూ నచ్చదు. ముక్కుపచ్చలారని పసిపిల్ల బ్రతుకు లుబ్ధునితో పెళ్ళి పేరిట బుగ్గికాబోతోందే అనే ఆమె విచారం. పెళ్ళికూతురు ఎవరో ఏమిటో తెలియక ముసలి లుబ్ధుని పెళ్ళి సంబంధం తప్పించమని రామప్పంతుల్ని సతాయిస్తుంది. సాటిమనిషి పట్ల జాలి ఆమెను లుబ్ధుని పెళ్ళి తప్పించే ప్రయత్నానికి పురికొల్పుతుంది. కరటకశాస్త్రి తన మేనకోడలి పెళ్ళిని తప్పించడానికి సహాయం అర్థిస్తే వెంటనే తాను చేయగలిగిన దంతా చేయటానికి సిద్ధపడుతుంది. ఎవరెవరిని ఆకట్టుకోవాలో చెప్తుంది. ఇదంతా కేవలం మనిషిగా తన కనీస కర్తవ్యంగా భావించే తప్ప అపని ద్వారా ఏ ప్రతి ఫలమూ ఆశించిరాదు. మీనాక్షిని లోబరచుకుని, పెళ్ళాడతానని ప్రమాణం చేసిన రామప్పంతులు తన వెంటబడి ఇంటివరకూ వచ్చిన మీనాక్షిని వదిలించుకుంటూంటే మధురవాణి "ఆడదానిమీద చెయి చేసుకుంటారు. ఏం? కులం తక్కువా, రూపం తక్కువా? ఆమె బ్రతుకు భ్రష్టు చెయ్యనే చేసారు: పెళ్ళాడి తప్పు దిద్దుకోండి"[64] అని అతని ముఖం తిరిగేటట్లు బుద్ధి చెబుతుంది.

మధురవాణి కరటకశాస్త్రికి, శిష్యుడికి, లుబ్ధావధాన్లుకి ఎలాంటి ఆపదా రాకుండా ఉండేలా కూనీకేసు సమస్యను పరిష్కరించడం తన నైతిక ధర్మంగా భావిస్తుంది. ఈ సమస్యని పరిష్కరించటానికి ఆమెకు కనిపించినవి రెండు మార్గాలు. ఒకటి నాయుడు ద్వారా రాయబారాలు నడుపుతున్న డిప్టీకలెక్టరును సంతోషపెట్టి కేసును మాఫీ చేయించడం, రెండవది కేసులో న్యాయాన్ని కాపాడటం కోసం శ్రమపడు తున్న వకీలు సౌజన్యారావు పంతులుగార్ని కలిసి కేసు లోతుపాతులు తెలిపి ఎవరికీ నష్టం కలుగకుండా చూడటం. మొదటి మార్గం ఆమెకు చాలా సులువైనది. నల్లేరు మీద బండి నడక. అయితే అప్పటికే ఆమెకు తన వృత్తిపట్ల అనిష్టత పెరిగి పోయింది. రెండవ మార్గం చాలా కష్టమైనదని ఆమెకు తెలుసు. సౌజన్యారావు పంతులు యాంటినాచ్చి. సానిపేరు వినడానికి కూడా ఇష్టపడని వాడు. అలాంటి వ్యక్తిని తాను కలవడం, మాట్లాడటం, ఒప్పించటం కష్టసాధ్యం. తన తెలివి తేట లకు, చాతుర్యానికి ఒక పరీక్ష, అయినా మధురవాణి సౌజన్యారావుగార్ని కలవడానికే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిశ్చయించుకుంటుంది. సౌజన్యారావు వంటి మంచి మనిషి అండ తనకు లభించేటట్లు చేసుకుంటే వేశ్యావృత్తి నుంచి బయటపడొచ్చునన్న ఆశ కూడ ఆమెను ఆపనికి ప్రోద్బలం పరిచినట్లు భావించవచ్చు.

మధురవాణి వివేకమున్న వ్యక్తి. తన వృత్తినుంచి బయటపడాలనే కోరిక గాఢంగా ఉన్నది. అయితే జీవనపథాన్ని మలుపు తిప్పేందుకు అవసరమైన గట్టిదనం, నైతికధైర్యం ఆమెలో కొరవడ్డాయి. ఆమెకు కావలసిన నైతికధైర్యం సౌజన్యారావు నుండి అందింది. అందువల్లనే అతనితో మాట్లాడిన తరువాత "నాపృత్తి యొక్క హైన్యత గుర్తెరుగుదును. సత్పురుషుల దయ సంప్రాప్తమైన తరువాత ఉర్వృత్తి యేల ఉంటుంది."[58] అని ప్రకటిస్తుంది. "మధురవాణిలో పరివర్తన మరీ ఉట్టిపాటుగా దొత్తిగా అనవసరంగా ఉంది. క్రొత్త అవతారం యెత్తేట్లు చేయగల బాధాకరమైన అనుభవం ఆమెకేమీ కలుగలేదు" అని నార్లవారు అభిప్రాయపడ్డారు.[65] వ్యక్తి సున్నితత్వాన్ని బట్టి, స్పందించే శక్తిని బట్టి అనుభవాల ప్రభావం మనిషి వ్యక్తిత్వం మీద పడుతుంది. మొండితనం, మూర్ఖత్వం ఉన్నవారికి ఎలాంటి అనుభవాలైనా ఒకటే, దున్నపోతు మీద వర్షం కురిసినట్లే. మధురవాణి ఆలోచనా, మంచి - చెడూ విచక్షణా ఉన్న వ్యక్తి. ఆమెలో అంతస్సంఘర్షణ, క్రమ పరిణామమూ ఉన్నాయి. వేశ్యావృత్తిని వదిలిపెట్టాలని ఎంతోకాలంగా ఎదురుచూస్తూ ఉండి ఉండవచ్చును. సౌజన్యారావుతో పరిచయం వల్ల ఆ వృత్తిని విడనాడటానికి కావలసిన నైతిక ధైర్యం, సంకల్పబలం కలిగాయి. ఆమెలో పరివర్తన హఠాత్తుగా వచ్చినట్లు అనుకో కూడదు. "తన పూర్వ జీవితపు అంధకారకూపం నుండి సన్మార్గానికీ, సజ్జనత్వానికీ హఠాత్తుగా ఎగిరి తేజశ్శిఖరాలను అందుకొన్నదికాదు. మధురవాణి జీవితమార్గంలో పడుతూలేస్తూ కష్టసుఖాలను అనుభవించినది. స్వీయానుభవం వల్ల మంచిచెడ్డలతత్వం తెలుసుకుని తన నడవడికకూ, బ్రతుకుకూ ఒరవడులు దిద్దుకుంది"[66] అన్న సెట్టి ఈశ్వరరావుగారి అంచనా సబబనిపిస్తుంది.

సౌజన్యారావు పంతులు తీవ్ర నైతికవాది. వేశ్యలను పాటకు పిలువకూడదని అతని ఉద్దేశం. అయితే వేశ్యలు ఎలా బ్రతకాలి ? అనే ప్రశ్నకు చాలా తేలిగ్గా పెళ్ళి చేసుకుంటే సరి అనేస్తాడు. "అయితే వేశ్యలు ఎవరిని పెళ్ళాడాలి, తగినవాళ్ళు దొరుకుతారా ? ఎలాంటి వాళ్ళను చేసుకున్నా ఫరవాలేదనా తమ అభిప్రాయం" అన్న మధురవాణి ప్రశ్నకు ఆయన దగ్గర జవాబులేదు. ఈ సంగతి ఇంకా బాగా ఆలోచించ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లేదని అంగీకరిస్తాడు. విద్యలు నేర్చి సత్కాలక్షేపం చేసే వేశ్యల్ని తమవంటి వాళ్ళు పెళ్ళాడరాదా? అని మధురవాణి అడిగితే, "నా ఎత్తు ధనం పోసినా వేశ్యను పెళ్ళాడను అనేస్తాడు. వేశ్యావృత్తి నీచమైనదే, వేశ్యాసమస్య అవశ్యం పరిష్కరించబడవలసినదే కాని అది ఎలా జరుగుతుంది? వేశ్యలను అసహ్యించుకోవడం ద్వారానూ, సమాజం నుంచి వెలివేయడం ద్వారానూ జరిగే పనేనా? సాటి మనుష్యులను వేశ్యలు కాబట్టి అలా చేయడం సమంజసమేనా? పెళ్ళి అయిన తరువాత కూడ వ్యభిచరించే స్త్రీపురుషులు చాలామంది ఉన్నారు. వాళ్ళు వేశ్యలకన్నా ఏ రకంగా ఎక్కువ. నిజానికి వారిలాగా వేశ్య వివాహబంధాలను, సామాజిక నియమాలను అతిక్రమించడంలేదు. కొంతమంది స్త్రీలు వేశ్యలుగా బ్రతకవలసి రావడానికి కారణం సంఘం. కాబట్టి మొదట సంఘం సంస్కరించబడాలని గురజాడ అభిప్రాయం. మధురవాణి సౌజన్యారావును వేసిన ప్రశ్నలు నిజానికి గురజాడ సంఘాన్ని, సంఘ సంస్కర్తలనూ ఉద్దేశించినవే.

"వేశ్యావృత్తి నీచమైనదే. అయితే వేశ్యా జాతిలో చెడుతప్ప మంచి లేదా? చెడులో మంచి ఉండకూడదా? మంచి ఎక్కడున్నా గ్రాహ్యమే కదా!"[58] మధురవాణికి సౌజన్యారావుకి మధ్య మంచి చెడులను గురించి జరిగిన సంభాషణ కవి మానవతావాద దృక్పథమును తెలుపుతోంది. మంచివారి యెడల మంచిగా చెడ్డవారి యెడల చెడ్డగా ఉండమన్న తల్లి ఉపదేశం పాటిస్తున్న మధురవాణికి చెడులో కూడ మంచిని చూడటానికి ప్రయత్నించితే మరింత మంచిదని సౌజన్యారావు బోధిస్తాడు. "మంచివారి పట్ల మంచిగా ఉండటం మంచిదే. కాని చెడ్డవారి పట్ల కూడా మంచిని ప్రదర్శించగలిగితే లోకం అందరికీ మరింత ఆనందమయంగా, నివాసయోగ్యంగా మారుతుంది. అయినా మంచి చెడ్డలను ఏర్పరచడం తేలికకాదు. మంచిలోనూ చెడ్డ ఉంటుంది. చెడ్డలోనూ మంచి ఉంటుంది. పరిపూర్ణమైన మంచితనం భగవంతునిలో ఉంటుంది." అన్నది సౌజన్యారావుగారి అభిప్రాయం.[58] సూత్రప్రాయంగా ఆయనకు మంచి చెడులను గురించి చక్కని విశ్లేషణ ఉన్నది. అయితే అనుభవ పూర్వకంగా మధురవాణి ప్రవర్తన ద్వారానే ఆయనకు చెడులో మంచి ఉంటుందని తెలిసింది.

కరటక శాస్త్రికీ, శిష్యుడికీ ఎలాంటి ఆపదా రాకుండా కాపాడతానంటేనే కేసులోని మెలిక చెప్పటానికి సిద్ధపడటం, వెయ్యిరూపాయలు ఇస్తానన్నా అంగీకరించక సౌజన్యారావునుండి ఒక చిన్నముద్దు కోరి లోకంలోని ధనమంతా ఆ చిన్న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముప్పు అనుకుని కూడ 'చెడనివారిని చెడకొట్టకూడదు' అన్న సిద్ధాంతానికి కట్టుబడి సౌజన్యారావుకి వ్రతభంగం కలుగకుండా చూడటం, గిరీశం మంచివాడు కాకపోతే బుచ్చమ్మ జీవితం పాడవుతుంది కనుక నిజం చెప్పమని నొక్కి అడిగితేనే తప్ప గిరీశం గురించి తనకు తెలిసిన నిజం చెప్పడానికి వెనకాడటం - ఇవన్నీ చూసి మధురవాణిలోని మంచితనానికి సౌజన్యారావు మనసు విన్రమమైంది. అందుకే వేశ్య శరీరం పొరపాటున తగిలితే అంతవరకు కోసుకుంటానన్న సౌజన్యారావు పంతులు ఆ వేశ్యలోని మానవత్వాన్ని గుర్తించి అభినందిస్తూ కరచాలనం చేస్తాడు.

కన్యాశుల్కం నాటకం గురజాడ చేతిలో ఒక కళాఖండంగా రూపుదిద్దుకుంది. అయితే కళకోసం ఆయన వాస్తవాన్ని త్యాగంచేయలేదు. మానవ జీవితాన్ని, అనుభూతుల్ని కళాత్మకంగా ప్రతిబింబింప చేశారు. ఆ కారణంగా కన్యాశుల్కం నాటకం సార్వజనీనతనూ, సార్వకాలికతనూ సిద్ధించుకోగలిగింది.

గురజాడ పేర్కొన్నట్లుగా "కన్యాశుల్కం నాటకం పిలవని పేరంటానికి మా అప్ప పట్టుచీరె కట్టుకొస్తానని బయలుదేరి ఏదో ఒక నైతికోద్దేశాన్ని ప్రత్యక్షంగా బలవంతంగా నెత్తిన రుద్దదు. కాని దానికి ఒక మహత్తర ప్రయోజనమున్నది."[67] - అది ప్రజలను ఆలోచింప చేయడం, మంచీ చెడులను విశ్లేషించి మంచిని పెంచడానికి చెడును తెగడటానికి యత్నించటం. కన్యాశుల్కం నాటకంలో పాత్రల పరిణామాలను పరిశీలించితే మంచిని సాధించడానికి, ప్రదర్శించడానికే గురజాడ ప్రయత్నించారన్నది స్పష్టమవుతుంది, నాటకాంతానికి సౌజన్యారావు పాత్ర తనకున్న కొద్దిపాటి పరిమితుల్ని కూడ అధిగమించి మంచికి ప్రతిరూపంగ నిలిచింది. తనలో మంచిని పెంచుకుంటూ ఇతరులకు మంచిని పంచే పాత్రగ మధురవాణి ఎదుగుతుంది. చెడు ఆలోచనల నుంచి మనసు మళ్ళించుకుందామని కరటకశాస్త్రి నిర్ణయించుకుంటాడు. లుబ్ధావధాన్లు మంచికి శరణాగతుడౌతాడు. ప్రాణ సమానంగ ఎంచుకుంటున్న ధనాన్ని వితంతువుల సమాజానికి వ్రాసేద్దామని ఆలోచన చేస్తాడు. అసహాయతతో అగ్నిహోత్రుడు క్రుంగిపోతే దిక్కుతోచని స్థితిలో గిరీశం పడతాడు. బుచ్చమ్మ, మీనాక్షి వితంతు శరణాలయానికి పంపబడతారు. నాటకంలోని ఎక్కువ పాత్రలు చెడునుంచి మంచివైపుకు సాగాయన్నది స్పష్టం. చెడుకు, అజ్ఞానానికి అపజయమే లభించింది.

"వ్యవస్థ మారినప్పుడే వ్యక్తులు మారుదురు. వ్యవస్థను మార్చు సూచన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాటకమంత లేదు"[68] అని సర్దేశాయి తిరుమలరావు విమర్శించారు. వ్యక్తులలో అవగాహన, వ్యవస్థలో మార్పు - రెండూ ఆవశ్యకాలే. వ్యవస్థను మార్చాలి అన్న బలీయమైన సంకల్పం వ్యక్తిలో కలిగినప్పుడే వ్యవస్థను మార్చడం సాధ్యమవుతుంది. గురజాడ కాలంనాటి రాజకీయ సాంఘిక పరిస్థితులు, ప్రజలస్థాయి, వ్యవస్థలో మార్పుతెచ్చేందుకు అనువుగా లేవు. ఆ ప్రయత్నానికి అవసరమైన కనీస అవగాహన చైతన్యం నాటి సంఘంలో కొరవడ్డాయి. కాబట్టి వ్యవస్థ సంస్కరించబడాలంటే మొదటి మెట్టుగ వ్యక్తి సంస్కరించబడాలి. ఈ ఉద్దేశంతోనే గురజాడ కాలంలోని వివేచనాపరులందరూ భావ విప్లవానికే యత్నించారు.

కన్యాశుల్క నాటక రచనకు గురజాడ గ్రహించిన వస్తువు, ఎన్నుకున్న రచనా ప్రక్రియ, భాష, ఆశించిన ప్రయోజనమూ ఆయన మానవతావాద దృక్పథాన్ని సూచిస్తున్నాయి. అయితే గురజాడ ఆశించిన ప్రయోజనం సిద్ధించలేదనే అభిప్రాయం కొంతమంది విమర్శకులలో ఉన్నది. దానికి వారు చెప్పే కారణం హాస్యరసపోషణ. హాస్యం పాలు మితిమీరిపోయి నాటకం ఒక ఫార్సుగ మిగిలిపోయిందనే వారి వాదన. కానీ, ఇతివృత్తాన్ని వేళాకోళం చేయడానికి గురజాడ హాస్యాన్ని గ్రహించలేదు. "మానవ జీవితంతో నేను చెలగాడటం లేనేలేదు. ఈ సంగతి నా నాటకం చదివితే నీకు తెలుస్తుంది. ఎట్టి తృణీకార భావమూ లేకుండా మానవ జీవితాన్ని గంభీరమైన దానినిగా భావించి ఈ నాటకంలో దానిని యితివృత్తంగా స్వీకరించాను. ఆద్యంతం నవ్వు తొణికిసలాడేటట్టు ఇంత గంభీర ఇతివృత్తాన్ని నిర్వహించడం అంత తేలికైన పనికాదు"[67] అంటూ గురజాడ మునిసుబ్రహ్మణ్యానికి వ్రాసిన లేఖలోని మాటలు ఈ సందర్భంలో గమనించదగినవి. "నిజానికి ఆ హాస్యమే ఈ నాటకాన్ని వట్టి నీతిపుస్తకం కాకుండా కాపాడింది. ప్రహసనాల స్థాయికి దిగిపోకుండానూ, ధర్మశాస్త్ర స్వరూపం దాల్చకుండానూ ఈ నాటకం ఒక విశిష్టమైన స్థానాన్ని పొందగలిగిందంటే కోమలాయుధం వంటి హాస్యప్రసన్నతే కారణం" అని కె. వి. రమణారెడ్డి భావించారు.[69] "హాస్యం వికాసాత్మకమైన విజ్ఞానానికి కారణం. ఉత్తేజం విప్లవానికి కారణం. సంఘం తన లోపాన్ని గ్రహించి విజ్ఞానవంతమైనది అయితేగాని, విప్లవం జరపడానికి అర్హమైనది కాదు. కాబట్టి సంఘం అజ్ఞానావస్థలో ఉన్నప్పుడు ముందు విజ్ఞానం కలిగించాలి. హాస్యం ఇందుకు తోడ్పడుతుంది. అంచేత హాస్యంతోపాటిందు బీభత్సం చూపబడ్డది."[70] అంటూ అయ్యల సోమయాజుల నరసింహశర్మ కన్యాశుల్క నాటకంలోని హాస్యపరిపోషణోద్దేశాన్ని, ప్రయోజనాన్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వివరించారు. గురజాడ కన్యాశుల్కంలో హాస్యరసపోషణ చేయడానికి ఇది ఒక కారణమని అనుకోవచ్చు. ప్రధానంగ, ప్రజాబాహుళ్యానికి ఆకర్షకంగ ఉండటానికి ఆయన హాస్యాన్ని గ్రహించి ఉంటారు. సమాజమంతా ఈ నాటకాన్ని చూడాలి. చూసినవాళ్ళు పదేపదే చూడాలి. కన్యాశుల్కం దురాచారం, దాని దుష్ఫలితాలు వారందరికి అవగతం కావాలి. కన్యాశుల్కం ప్రప్రథమ సాంఘిక నాటకం. నాటకాలలో పిచ్చిసంగీతం, పాటలూ, పద్యాలూ, అసభ్య శృంగారం, కళ్ళు మిరుమిట్లుగొలిపె దుస్తులు, రంగాలంకరణ మొదలైన ఆకర్షణలకు ఆనాటి ప్రజలు అలవాటుపడి ఉన్నారు. కన్యాశుల్క నాటకంలో ఇవేమీ లేవు. అందుకే ప్రజలను ఆకట్టుకునేందుకే గురజాడ హాస్యరస పోషణ చేసి ఉంటారు.

కన్యాశుల్క దురాచారం ఆనాడు ప్రధానంగ బ్రాహ్మణులలో ఉన్నది. అప్పటి సమాజంలో బ్రాహ్మణులలో విద్యావంతుల శాతం హెచ్చు. కాని వారు కన్యాశుల్క ఆచారంలోని అవకతవకలను చూడటానికి ఇష్టపడక కళ్ళు మూసుకున్నారు. అలాంటి అవివేకుల్ని అవహేళన చేయడానికే గురజాడ ప్రయత్నించింది. సమాజంలోని అధిక శాతం ప్రజలలో కన్యాశుల్క ఆచారం లేకపోయినా, ఆ అధిక శాతం ప్రజలు కన్యాశుల్కాన్ని అపహేళన చేస్తే ఆ అపహేళన ప్రభావం కన్యాశుల్క ఆచారాన్ని పాటిస్తున్న ఈ కొద్ది శాతం ప్రజల మీద పడి తీరుతుందని గురజాడ ఊహించి ఉంటారు. కన్యాశుల్క నాటకాన్ని సామాన్య ప్రజలు తండోపతండాలుగ వచ్చి చూసినట్లునాటి పత్రికా సమీక్షలను [71] బట్టి తెలుస్తోంది. నాటకం చూసిన తరువాత పల్లెపల్లెలోనూ ప్రతివ్యక్తీ కన్యాశుల్క ఆచారాన్ని అవహేళన చేసి ఉంటాడని నిశ్చయంగా భావించవచ్చు. కన్యాశుల్క దురాచారం గురించి ప్రజలను ఆలోచింప చేయడం, సమాజంలో ఆరోగ్యకరమైన భావవ్యాప్తి చేయటమే గురజాడ ఆశించిన ప్రయోజనం గనుక ఈ ప్రయోజనం సిద్ధించిందనడంలో ఎలాంటి సందేహమూ లేదు.

కొండు భట్టీయం :-

సంఘాన్ని చైతన్యవంతం చేయాలనుకునే మానవతావాద రచయిత రచన సంక్లిష్ట మానవ జీవిత చిత్రణే అయి తీరుతుంది. యథార్థ జీవిత చిత్రణ చేస్తూనే రావలసిన మార్పులను రచయిత తన రచనలలో నిర్దేశించటం జరుగుతుంది. కన్యాశుల్క నాటకంలో ప్రస్తావనకు రాని సమాజ రుగ్మతలు అట్టే లేవు. అయితే ఆ నాటకంలో 'కన్యాశుల్కం' సమస్య మాత్రమే పరిపూర్ణంగ చర్చించబడింది. కన్యా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శుల్క దుష్ఫలితంగ అకాల వైధవ్యం ప్రాప్తించిన బాల వితంతువు వివాహ ప్రోత్సాహము 'కొండుభట్టీయం'లో కనిపిస్తుంది. కన్యాశుల్క నాటకంలో కన్నా కొండుభట్టీయంలో వేశ్యాసమస్య మరింత లోతుగా పరిశీలించబడింది. కొండుభట్టీయం అసంపూర్ణ నాటకం కావడం మూలంగా వితంతు వివాహం, వేశ్యాసమస్యలలో దేనిని గురజాడ ప్రధాన ఇతివృత్తంగ గ్రహించారో నిర్ణయించడం కష్టం.

శిల్పరీత్యా కొండు భట్టీయంలో పరిపూర్ణత లోపించిందనీ, కన్యాశుల్కంతో పోలిస్తే అది నీరసమైన అనుకరణ కూడా కాదని నార్ల;[72] కొండుభట్టీయం పట్టి పిప్పి ఎముకలగూడు అని రమణారెడ్డి[73] అభిప్రాయపడ్డారు. శిల్పరీత్యా విమర్శకుల పై ఫల్యంగ ఎంచబడుతున్న ఈ నాటకాన్ని వ్రాయడంలో గురజాడ చాలా ఓర్పు చూపారు. 1906లో వ్రాసిన వ్రాతప్రతి కనిపించకుండా పోగా 1908లో మళ్ళీ వ్రా పోగొట్టుకుని మూడవసారి వ్రాయ ప్రయత్నించి 1910లో మూడు అంకాల వరకు వ్రాయగలిగారు. నాటకకర్త ఇన్నిసార్లు ఇంతగా తపనపడి వ్రాయడానికి ప్రయత్నించిన నాటకం అంత తేలిగ్గా త్రోసివేయదగింది కాదనిపిస్తున్నది. అయితే నాటకం అసంపూర్ణం కావడం వల్లనూ దొరకినంతవరకైనా ప్రచురణ యథాతథంగా కాకుండా అతుకులబొంతగ రూపొందడం వల్లనూ గురజాడ ఆశించిన ప్రయోజనం ఇదీ అని నిర్ణయించడం సులభం కాదు.

'వేశ్యాసమస్యకు ఈ నాటకం a Study in depth' అని కె. వి. రమణారెడ్డి భావించారు.[74] గురజాడ కాలంలో ప్రభంజనంలా సాగిన యాంటీనాచ్ ఉద్యమమూ, ఆ ఉద్యమ కర్తలలో లోపించిన సహానుభూతీ, వారి అవగాహనా పరిమితులూ గురజాడ దృష్టిని దాటిపోలేదు. విజయనగర సంస్థానంలో పనిచేస్తూ వేశ్యల జీవితాలను సన్నిహితంగా పరిశీలించే అవకాశం రావడంతో వేశ్యల పట్ల గురజాడ దృక్పథం మరింత విశాలమైంది. వేశ్యల పట్ల ఆయన ప్రదర్శించిన సహానుభూతీ యాంటీనాచ్ ఉద్యమకారుల పట్ల ఆయన కున్న అవహేళనా ఆధారంగ గురజాడ సంస్కరణ వ్యతిరేకియేమో, వేశ్యావృత్తిని ఆయన సమర్థిస్తున్నారేమో అన్న సందేహాలు కొంతమందిలో కలిగాయి. వేశ్యావృత్తిని సమర్థిస్తావా? అన్న గిడుగు రామమూర్తి ప్రశ్నకు, "లేదు గర్హిస్తాను. ఆ వృత్తిని గర్హించినా ఆ కులంలో పుట్టి సనాతనంగా ఆ వృత్తి ధర్మాన్ని సాగిస్తున్న వేశ్యలను చూచి దుఃఖిస్తాను గాని, వ్యక్తిగతంగా వారినెవ్వరినీ నిందించను. పెండ్లిచేసుకొని మగనాలిగా ఉన్న స్త్రీ వ్యభిచరిస్తే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గర్హిస్తాను గాని నిందించను.[75] అని అప్పారావు ఇచ్చిన సమాధానాన్ని బట్టి ఆ సందేహాలు నిరాధారాలని స్పష్టమౌతున్నది.

కొండుభట్టీయం వేశ్యల జీవితాలకు దర్పణం పడుతోంది. ఆ జీవితాలలో ఉండే హైన్యతను, వారిలోని వ్యగ్రతను ప్రదర్శిస్తోంది. కొండుభట్టీయంలోని మంజువాణి పాత్ర కన్యాశుల్కంలోని మధురవాణి పాత్రకు భిన్నమైనది. మంజువాణి జన్మతః వేశ్య కులానికి చెందింది కాదు. కరువు కాలంలో ఆశ్రయం కోసం తన ఇంట వదల బడ్డ శూద్రుల పిల్లయిన మంజువాణిని కొండుభట్లు రామసాని అనే వేశ్యకు అమ్మి వేస్తాడు. రామసాని మంజువాణిని పెంచి వేశ్యావృత్తిలో దింపి ఆమె ద్వారా ధనార్జన చేస్తుంది. కాలం సవ్యంగ ఉంటే ఇల్లాలిగ, తల్లిగ, పనిపాటులు చేసుకుంటూ గౌరవంగ బ్రతకవలసిన మంజువాణి డబ్బిచ్చే ప్రతివాడికీ భోగవస్తువైంది. మనుషుల చేతిలో మోసపోయిన మంజువాణిలో వ్యగ్రత, కక్ష చోటు చేసుకున్నాయి. "పెంపుడు తండ్రి లాంటి, పై పెచ్చు భూసురుడైన వాణ్ణి పాదతాడనం చేసి మరీ సరసమాడే మంజువాణి మధురవాణిలోని 'నీతి' మినహా మిగిలిన గుణాలనన్నిటినీ ప్రోది చేసుకున్న వేశ్య"[76] అన్న అభిప్రాయాన్ని కె. వి. రమణారెడ్డి వెలిబుచ్చారు. పెంపుడు కూతురు లాంటి మంజువాణిని వేశ్యకు అమ్మి వేశ్యగా జీవిస్తున్న ఆమెకే తార్పుడుగాడై ఆ సంపాదన మీద బ్రతుకుతున్న 'భూసురుడు', కొండుభట్లు మంజువాణి నుంచి అంతకన్నా ఎక్కువ మర్యాదను పొందటానికి అర్హుడు కాడు.

మంజువాణి వేశ్యావృత్తిని అసహ్యించుకున్నది. తనను కొన్న రామసాని మూలంగానే తప్పనిసరిగ వృత్తిని అనుసరించింది. సంఘం తనను 'వేశ్య' అని చులకనగా చూడటం ఆమె సహించదు. కొంతమంది కుటుంబ స్త్రీలు చాటుమాటుగా వ్యభిచరిస్తూ కూడా గౌరవించబడటం, తప్పనిసరిగ వేశ్యావృత్తిని సాగిస్తున్న తన లాంటి వారు అమర్యాదకు గురికావడం మంజువాణి భరించలేదు. తోళ్ళసాయిబు మంజువాణి ఇంటికి రావడం గురించి నరహరిరావు పంతులు గొడవపెట్టినప్పుడు అతని పెత్తనాన్ని మంజువాణి అంగీకరించదు. "నేను వేశ్యను. నావృత్తి మానను" అని స్వాభిమానాన్ని ప్రదర్శిస్తుంది. పైగా "మీ ఇంట్లోని సంసారి వేశ్యను ఖాయిదా పెట్టుకోండి" అని పంతుల్ని చెప్పతీస్తుంది. "సంఘంలో లెక్కలేని వ్యభిచారులైన భర్తలూ, భార్యలూ ఉన్నారు. స్పష్టంగా తన వృత్తిని తెలియజేసే వేశ్య వారందరి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కన్నా అధమురాలెట్లా అవుతుంది"[61] అన్న గురజాడ భావమే మంజువాణి వెటకారంలో ధ్వనిస్తోంది.

రామసాని చనిపోవడంతో తాను పంజరం నుంచి బయటపడినట్లు భావిస్తుంది మంజువాణి. స్వేచ్ఛగ బ్రతుకుతానని ప్రకటిస్తుంది. "నమ్మకసామి ద్రోహంచేసి నన్ను అమ్మి కొండుభట్లూ, డబ్బిచ్చికొని రామసానీ నాలుగేళ్ళు ఈ చెరలో పెట్టారు. దేవుడు ఇన్నాళ్ళకి చెరవదిల్చాడు. ఇక స్వేచ్ఛగా బ్రతుకుతాను"[77] అనుకుంటుంది మంజువాణి. సవ్యంగానో అపసవ్యంగానో సంపాదించినధనం ఉంది. రామసాని నుంచి సంక్రమించినఆస్తిఉంది. ఆ సంపదపట్లకంటే మంజువాణి దృష్టి స్వేచ్ఛపైననే కేంద్రీకరింపబడి ఉండటం గమనించదగిన అంశం. గాలీ, నీరూలాగా మనిషికి స్వేచ్ఛ జన్మహక్కు. మంజువాణి యొక్క ఆ హక్కును రామసాని బలవంతగా రద్దు చేసి ఆమెను వేశ్యావృత్తి అనే పంజరంలో బంధించింది. రామసాని చనిపోగానే మంజువాణి పంజరం తలుపులు తెరుచుకుని జన్మహక్కైన స్వేచ్ఛను తిరిగి పొందాలనుకోవడంలో మనిషి యొక్క బలమైన కోరిక ఏమిటో తెలుస్తోంది. మానవతావాదపు విలువైన స్వేచ్ఛకు జీవితంలో ఉన్న ప్రాముఖ్యత ఇక్కడ ప్రతిపాదించబడింది.

మంజువాణికి ధనలోభం లేదు. తనని ఉంచుకున్న నరహరిరావు పంతులు నుంచీ, ఇతర విటుల నుంచీ లౌక్యంగ డబ్బు, బంగారం గుంజుతూనే ఉన్నా, అది తనను ఒక భోగవస్తువుగా ఉపయోగించుకుంటున్న సంఘం మీది కసితోనూ, అసహనంతోనే కాని ధనలోభంతో కాదు. తాను సంపాదించిన ఆ ధనం పట్ల ఆమెకి ఎలాంటి లక్ష్యమూ లేదు. బంగారపు గొలుసు తయారు చేసే సందర్భంలో, బంగారం కరిగించడంలో మంజువాణిని మోసం చేయవచ్చునని అక్కాభత్తుడికి సూచిస్తూ "మంజువాణి డబ్బు లక్ష్యంగాని, డబ్బు జాగ్రత్తగానీ ఉన్న మనిషి కాదు" అంటాడు కొండుభట్లు. రామసాని చనిపోయిన తరువాత ఆమె డబ్బు దోచడానికి వచ్చి రత్నాంగి చేతికి చిక్కిన కొండుభట్లు ఆమెను కూడ తనతో కలుపుకోవడానికి యత్నిస్తూ "మంజువాణి డబ్బు విలువ ఎరగదు. మనం ఎంత ఉడాయించినా పోల్చ లేదు" అని అనటంలో కూడా మంజువాణికి ధనలోభంలేదని స్పష్టమవుతోంది. మంజువాణి, రత్నాంగిల మధ్య ఉన్న స్నేహం, నమ్మిక ఎన్నదగినవి.

కొండుభట్లు డబ్బుకోసం గడ్డికరవడానికైనా సిద్ధపడే మనిషి. తన స్వార్థం ముందు ఉచ్ఛనీచాలు, మంచిచెడులు అతనికి కానరావు. మంజువాణినే కాదు అవసర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మైతే స్వంత మేనకోడలైన పార్వతిని కూడ సానిగా మార్చటానికి వెనుకాడని స్వభావం కలవాడు. ఎవరైనా విమర్శిస్తే కార్తేయుడ్ని, వామాచార తత్పురుడ్ని అని సమర్థించుకుంటాడు. పదియాపాయలు పడేస్తే పాపం పరిహారమయి పోతుందంటాడు. మనిషిలోని నీచత్వాన్ని కొండుభట్లు పాత్ర ద్వారా గురజాడ అరకొరలు లేకుండా విమర్శించారు. ధనార్జన కోసం శరీరాన్ని అమ్ముకునే పాత్రలలో ఔన్నత్యాన్ని ఎత్తి చూపుతూ ఉన్నత కులస్థులుగ సంఘంలో గౌరవమర్యాదలను పొందే కొండుభట్లు లోనూ, శెట్టిలోనూ ఉన్న ధనలోభాన్నీ, నైచ్యాన్నీ ప్రదర్శిస్తూ, సంస్కారమనేది మనిషిని బట్టి ఉంటుంది కాని కులాన్ని, వృత్తిని ఆశ్రయించుకుని ఉండదన్న విష యాన్ని గురజాడ కొండుభట్టీయంలో కూడా స్పష్టంచేశారు.

కొండుభట్లుని సంస్కరించడానికి తోళ్ళసాయిబు పాత్ర ఉద్దేశించబడినదని పలువురు వూహించినట్లు సూర్యారావుగారు పేర్కొన్నారు. "ఈ నాటకమున వచ్చు సాహేబు నిజముగా సాహేబు కాడని, కొండుభట్లును సంస్కరించుటకు వచ్చిన మారువేషధారి అనీ, అదే తలంపుతో కథ నడిపారనీ కొందరు పెద్దలు చెప్పడం కద్దు."[78] కొండుభట్లుని సంస్కరించడంతో పాటు వేశ్యావృత్తిని విడనాడి స్వేచ్ఛగా జీవించదలచుకున్న మంజువాణికి సహాయపడటానికి కూడ ఈ పాత్ర ఉద్దేశింపడిన దేమోననిపిస్తుంది. కొండుభట్లు పీడ వదిలించుకునేందుకు, అతనికి గుణపాఠం నేర్పేం దుకు మంజువాణి సాహేబు సహాయం తీసుకుందని ఊహించవచ్చు. కొండుభట్లు తెచ్చిన విటుడిలా సాయిబు తృతీయ, చతుర్థ రంగాలలో ప్రవర్తించినా, సప్తమ రంగంలో మంజువాణి ఇంటి ఛాయలకు పోవద్దని కొండుభట్లుని హెచ్చరించడం, అష్టమ రంగంలో ఆ మాటను పెడచెవిన పెట్టిన కొండుభట్లుని తన్నడం కూడ జరుగుతాయి. చీకట్లో దెబ్బలు తప్పించుకుంటూ హైరానపడుతున్న కొండుభట్లు వేడు కుంటున్నా వినకుండా దీపంతెచ్చి సాయిబు వెనుక దాక్కొని "శాస్త్రిల్లుగారు మంచం క్రిందినుంచి విజయం చెయ్యండి" అన్న మంజువాణి పరిహాసం గట్టి పట్టుకొమ్మ దొరికిన స్త్రీ చేయుగల్గినదే. రామసాని చనిపోయిన తరువాత సానెరికం మాని స్వేచ్ఛగ బ్రతుకుదామని ఆశపడ్డ మంజువాణికి ఆసరా తోళ్ళసాయిబునుండి అందింది. కనుకనే వుంచుకున్న పంతుల్నీ, విటులను తెచ్చే కొండుభట్లునీ కమ్చీదెబ్బలు కొట్ట గలిగింది. ఎవరైతే వేశ్య నికృష్టానికి కారకులో వాళ్ళను వేశ్యచేతనే కొట్టించటంలో ఈ నాటక రచయిత అభ్యుదయ దృక్పథం వెల్లడవుతోంది. సాంఘిక దురన్యాయా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లకు గురిఅవుతున్న మనుషులనుండే తిరుగుబాటు రావాలనీ, అప్పుడే వారికి సాంఘిక న్యాయం జరుగుతుందనే రచయిత సూచన కూడ కనిపిస్తున్నది.

